# ఆంధ్రప్రదేశ్ శాసన సభ కార్యకలాపాలు

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

OFFICIAL REPORT

బుధవారం, ఆగస్టు 27,2014

**WEDNESDAY, 27TH AUGUST, 2014**

14వ శా.స. 2 వ సమావేశం, వాల్యూం-3 నంబరు-2

**14TH L.A. II – SESSION, VOL—3 NO.-2**

శక సంవత్సరం-1936, భాద్రపద-5

**5-Bhadra, 1936 – S.E.**

శాసన సభ సచివాలయం

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు- 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS, NAMPALLY**
**HYDERABAD - 500 004.**

## ఆంధ్రప్రదేశ్ శాసన సభ
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | ః | డా. కోడెల శివప్రసాదరావు |
| ఉప సభాపతి | ః | శ్రీ మండలి బుద్ధప్రసాద్ |
| కార్యదర్శి(ఇంచార్జ్) | ః | శ్రీ కె.సత్యనారాయణ రావు |
| ఉప కార్యదర్శులు | ః | శ్రీ పి.బాలకృష్ణమాచార్యులు<br>శ్రీ ఎం. విజయరాజు |
| సహాయ కార్యదర్శులు | ః | శ్రీ పి.వి.సుబ్బారెడ్డి<br>శ్రీ కె.రాజకుమార్<br>శ్రీమతి ఆర్.వనితారాణి<br>శ్రీ పి.నరసింహ<br>శ్రీ బి.కమలాకర్<br>డా. వై.కామేశ్వరి<br>శ్రీ ఇ. సంజీవరావు<br>శ్రీ కె.వెంకటేశ్వరరావు<br>శ్రీ డి.జగన్‌మోహన్‌రావు<br>శ్రీ బి.ప్రభాకర్‌రావు |
| చీఫ్ రిపోర్టర్ | ః | శ్రీ శ్రీనివాస్ అల్లాడి |

---

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

అధికార నివేదిక

(14వ శాసన సభ)
(రెండవ సమావేశము : ఎనిమిదవ రోజు )

**బుధవారం, ఆగష్టు 27, 2014**
**సభ ఉ.గం.09.00.లకు ప్రారంభమైనది**
**(గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు)**

---

# విషయ సూచిక


| | | | పుట సంఖ్య |
|---|---|---|---|
| 1. | సభా సమావేశం (ఉ.గం.9.00.) | ..... | 5 |
| 2. | వాయిదా తీర్మానం – తిరస్కృతి (విద్యార్థుల ఫీజు రీయింబర్సుమెంటు) | ..... | 5 |
| 3. | నక్షత్రపు గుర్తు ప్రశ్నలు మరియు సమాధానాలు | ..... | 5–38 |
| 4. | సభా సమక్షంలో ఉంచిన పత్రములు | ..... | 38 |
| 5. | 2014–15 ఆదాయ–వ్యయాల పట్టిక (బడ్జెట్) పై సాధారణ చర్చ | .... | 38–108 |
| 6. | ప్రభుత్వ ఆర్థిక పద్దులు (డిమాండ్లు) సభకు సమర్పించుట | ..... | 108 & 109 |
| 7. | సభ వాయిదా (మ. గం.2.15 లకు) | ..... | 109 |

**ఆంధ్రప్రదేశ్ శాసన సభ**

**14వ శాసనసభ, 2వ సమావేశం**

**బుధవారం,27వ తేది ఆగష్టు, సం.2014.**

*** * ***

**(సభ ఉదయం సమయం 09.00గం.లకు సమావేశమైనది.**
**గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)**

* * *

MR. SPEAKER : First, let me read out the notice given for the Adjournment Motion. వాయిదా తీర్మానం. రాష్ట్రంలో మరియు తెలంగాణ రాష్ట్రంలో నివసిస్తున్న ఆంధ్ర విద్యార్థుల ఫీజు రియంబర్స్‌మెంటు పై అమరనాథ్‌రెడ్డి మరియు ఇతర సభ్యులు ఇచ్చిన వాయిదా తీర్మానాన్ని తిరస్కరించడమైనది.

**Now we will go to the question hour.**

శ్రీ ఎస్.అమరనాథ్‌రెడ్డి(పలమనేరు) : (మైక్ లేకుండా) చాలా ఇబ్బంది ఉంది సార్, ఇక్కడ చదువుతున్న విద్యార్థులందరూ చాలా ఇబ్బందుల్లో ఉన్నారు సార్.

మిస్టర్ స్పీకర్ : అమరనాథ్‌రెడ్డి గారూ.. ఈ వాయిదా తీర్మానం SNQ రూపంలో starred question రూపంలో అడ్మిట్ అయ్యింది. In due course of time we will get itimmediately. తప్పకుండా దాంట్లో వస్తుంది. Now we will go to the Question Hour.

శ్రీ ఎస్.అమరనాథ్‌రెడ్డి (పలమనేరు): (మైక్ లేకుండా)ఇది విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన సమస్య సార్, షార్ట్ డిస్కషన్‌లో చాలా అంశాలు ఉన్నాయి.

MR.SPEAKER: It is admitted. Any time it may come క్వశ్చన్ అవర్‌లో మాట్లాడుదురు గానీ. Please be seated. Question No.139.

శ్రీ జి.శ్రీకాంత్‌రెడ్డి (రాయచోటి): (మైక్ లేకుండా) అధ్యక్షా, విద్యార్థులకు సంబంధించిన సీరియస్‌నెస్‌నైనా చెబుతాము అవకాశం ఇవ్వండి సార్.

MR.SPEAKER: Please be seated. It is disallowed It will come in the form of either SNQ or Starred Question. We will discuss them. Then your clarifications would be answered.

శ్రీ జి.శ్రీకాంత్‌రెడ్డి (మైక్ లేకుండా) : ఆ అంశాన్ని సభ దృష్టికి తీసుకువచ్చే అవకాశం ఇవ్వండి సార్.

మిస్టర్ స్పీకర్ : దయచేసి కూర్చోండి.

శ్రీ జి.శ్రీకాంత్‌రెడ్డి (మైక్ లేకుండా) : ఇది సీరియస్‌నెస్ ఉన్న అంశం సార్.

MR.SPEAKER: Yes, I told that the matter is coming in the form of either SNQ or a Starred Question. Now, Question Hour.

**ప్రశ్న నెం.139 (61)**

**సర్వశ్రీ చింతల రామచంద్రారెడ్డి, డా.పెద్దిరెడ్డి గారి రామచంద్రారెడ్డి, ఎం.ఎల్.ఏలు.**

**గౌరవనీయులైన దేవాదాయ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః**

అ) 'టిటిడి'కి చెందిన విలువైన ఆస్తులు అన్యాక్రాంతమైన విషయం వాస్తవమేనా?

ఆ) మిగిలిన అన్యాక్రాంత ఆస్తులను స్వాధీనం చేసుకోవడానికి టిటిడి చేపడుతున్న చర్యలతోపాటు ఇంత వరకు టిటిడి స్వాధీనం చేసుకున్న అన్యాక్రాంత ఆస్తుల సంఖ్య ఎంత?

ఇ) భవిష్యత్తులో దాతలు టిటిడికి ఇచ్చే ఆస్తులను పరిరక్షించడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేమిటి?

ఈ) ప్రస్తుతం టిటిడి ఆధీనంలోని ఆస్తుల విలువ ఎంత?

**దేవాదాయ శాఖ మంత్రి (పి.మాణిక్యాలరావు)**:

అ) అవునండీ.

ఆ) కొన్ని భూ ఆస్తులను ప్రైవేటు వ్యక్తులకు కాకుండా నిర్దిష్ట ప్రయోజనాల కోసం మాత్రమే ప్రభుత్వ సంస్థలకు కేటాయించడమైంది. అందువల్ల భూములను తిరిగి తీసుకోవడానికి ఎటువంటి చర్య ప్రారంభించలేదు.

ఇ) దాతలు ఇప్పటికే ఇచ్చిన లేదా ఇవ్వబోయే ఆస్తుల పరిరక్షణకు టిటిడి అవసరమైన చర్య తీసుకుంటున్నది.

ఈ) ప్రస్తుతం టిటిడి ఆధీనంలోని భూ ఆస్తుల ప్రస్తుత మార్కెట్ విలువ దాదాపు రూ.9800 కోట్లుగా ఉంది.

శ్రీ చింతల రామచంద్రారెడ్డి(పీలేరు) : అధ్యక్షా, దేశవ్యాప్తంగా తిరుమల తిరుపతి దేవస్థానానికి దేవుడి మీద ప్రగాఢ విశ్వాసంతో నమ్మకంతో శ్రీ వెంకటేశ్వర స్వామికి కానుకల రూపంలో విలువైన భూములను, విలువైన భవనాలను భక్తులు ఇస్తున్నారు. తిరుమల తిరుపతి దేవస్థానంలో ముగ్గురు ఐఏఎస్, ఒక ఐపిఎస్ అధికారితోపాటు 16 వేల మంది ఉద్యోగులు పని చేస్తున్నారు. ఈ ఆస్తులను ఎవరైతే భక్తులు కానుకగా ఇచ్చారో ఆ ఆస్తుల మీద సరైన పర్యవేక్షణ లేదు. ఈరోజున చూస్తే టిటిడి ఆస్తులు మద్రాసు, బెంగళూరు, హైదరాబాద్, కలకత్తా, ముంబాయి వంటి ప్రధాన నగరాల్లో కోట్లాది రూపాయల విలువైన ఆస్తులను భక్తులు ఇచ్చారు. చాలా కోర్టుల్లో కేసులు పెండింగులో ఉన్నాయి. టిటిడిలో ఒక లా డిపార్ట్‌మెంటు ఉంది. ప్రాపర్టీ సెల్ ఉంది. ఇంత విస్తృతమైన అధికార యంత్రాగం ఉన్నప్పటికీ టిటిడీ ఆస్తులను ఎందుకు పరిరక్షించలేకపోతున్నారని తమరి ద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. అదే విధంగా తమరి ద్వారా నేను ప్రభుత్వాన్ని అడిగేదేమంటే, ఇన్ని వందల వేల కోట్ల రూపాయల విలువైన ఆస్తులను భక్తులు టిటిడికి ఇస్తున్నప్పుడు, భక్తుల మనోభావాలు దెబ్బతినకుండా, వాళ్ల సెంటిమెంటు దెబ్బతినకుండా భవిష్యత్తులో టిటిడి ఆస్తులను ఏ విధంగా పరిరక్షిస్తారని నేను అడుగుతున్నాను.

రెండవది 'బి' ప్రశ్నను చూసినట్లయితే మేము అడిగింది ఒక ప్రశ్న అయితే వారు మరో ప్రశ్నకు సమాధానమిచ్చారు. మేము ఏమడిగామంటే 'మిగిలిన అన్యాక్రాంత ఆస్తులను స్వాధీనం చేసుకోవడానికి టిటిడి చేపడుతున్న చర్యలతోపాటు ఇంత వరకు టిటిడి స్వాధీనం చేసుకున్న అన్యాక్రాంత ఆస్తుల విలువ ఎంత? అని స్పష్టంగా మేము అడిగాము. దానికి మంత్రి గారు ఏమి చెబుతున్నారంటే 'కొన్ని భూఆస్తులను ప్రైవేటు వ్యక్తులకు కాకుండా నిర్దిష్ట ప్రయోజనాల కోసం మాత్రమే ప్రభుత్వ సంస్థలకు కేటాయించడమైంది. అందువల్ల భూములను తిరిగి తీసుకోవడానికి ఎటువంటి చర్య ప్రారంభించలేదు' అని మేము అడిగిన ప్రశ్న ఒకటైతే సమాధానం మరొకటి చెబుతున్నారు. మీరు కూడా ఆ సమాధానాన్ని పరిశీలించండి, వారు ఏమి సమాధానం ఇచ్చారో మీరు కూడా చూడండి అధ్యక్ష.

తిరుమల తిరుపతి దేవస్థానం, శ్రీ వెంకటేశ్వర స్వామి అంటే ప్రపంచ వ్యాప్తంగా ఉన్న భక్తుల్లో ఎంతో సెంటిమెంటు ఉంది. మంచి భక్తి భావాలు ఉన్నాయి. విలువైన కానుకలుగా బంగారాన్ని, భూములను, భవనాలను, షాపింగ్ కాంప్లెక్స్‌లను కూడా భక్తులు ఇస్తున్నారు. మరి ఇన్ని వందల వేల కోట్ల రుపాయాల విలువైన ఆస్తులను ఇస్తున్నప్పుడు, ముగ్గురు ఐఏఎస్, ఒక ఐపిఎస్ అధికారితోపాటు 16 వేల మంది ఉద్యోగులు టిటిడిలో పని చేస్తూ, లా డిపార్ట్‌మెంటు, ప్రాపర్టీ సెల్ కూడా అక్కడ ఉంది. ఆక్రమణదారులు ఆయా ఆస్తులను ఆక్రమించుకొని

నామమాత్రపు అద్దెలను చెల్లిస్తూ ఏళ్లతరబడి అనుభవిస్తున్నారు. అలాంటి ఆస్తులను ఎప్పటిలోగా స్వాధీనం చేసుకుంటారో నిర్దిష్టంగా చెప్పాల్సిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాము. ఇన్ని వేల కోట్ల రూపాయల విలువైన ఆస్తులు, మంత్రి గారే చెప్పారు ఈ ఆస్తుల విలువ రూ.9800 కోట్లుగా ఉందని, మరి ప్రపంచంలోనే విలువైన ఆస్తులు అక్కడ ఉన్నప్పుడు వాటిని పరిరక్షించడంలో ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణిని ప్రదర్శిస్తే భక్తుల మనోభావాలు దెబ్బతింటాయని తమరి ద్వారా ప్రభుత్వానికి నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ పి.మాణిక్యాలరావు(తాడేపల్లిగూడెం): అధ్యక్షా, గౌరవ సభ్యులు అడిగిన ప్రశ్నకు తిరుపతిలో 163 ఎకరాలు ఆక్రమణలో ఉంది. పై ఆస్తులను తిరిగి రాబట్టడం కోసం చట్టపరమైన చర్యలను ఆల్‌రెడీ టిటిడి తీసుకుంటోంది. అలాగే గతంలో మహిళా యూనివర్శిటీకి ఇచ్చిన భూమికి బదులుగా ప్రభుత్వం పేరూరు ట్యాంకు దగ్గర 150 ఎకరాల స్థలాన్ని టిటిడికి ఇవ్వడం జరిగింది. మిగిలిన సభ్యులు సూచించిన విధంగా భక్తులు ఏవైతే ఆస్తులను ఇచ్చారో, ఈ ఆస్తులకు సంబంధించి తప్పకుండా వాటిని పటిష్టపరచి రక్షణకు సంబంధించిన అన్ని చర్యలను తీసుకోవడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది.

డా.పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి(పుంగనూరు) : అధ్యక్షా, ఈరోజు దేశ వ్యాప్తంగానే కాకుండా ఇతర దేశాల్లో కూడా వెంకటేశ్వర స్వామిని ఆరాధించే భక్తులు లక్షల సంఖ్యలో కోట్ల సంఖ్యలో ఉన్నారు. ఎంతో విలువైన ఆస్తులను పెద్ద పెద్ద పట్టణాల్లో కూడా భక్తులు స్వామివారికి ఇవ్వడం జరుగుతోంది. టిటిడి దగ్గర డబ్బులు కూడా ఉన్నాయి. మరి ఆ డబ్బును ప్రభుత్వం ద్వారా టిటిడి నేరుగా ఖర్చు పెట్టి షాపింగ్ కాంప్లెక్సులు గానీ, ఉదాహరణకు చెన్నైలో మౌంట్ రోడ్‌లో చాలా పెద్ద ప్రాపర్టీ ఉంది. ఇవన్నీ మనం అందుబాటులోకి తెచ్చి, వ్యాపారస్తులకు గానీ ఇతరులకు గానీ ఇచ్చినట్లయితే ఇంకా ఎక్కువ ఆదాయం వచ్చే అవకాశం ఉంది. అంతే కాకుండా భక్తులు పవిత్ర ఆశయంతో ఇస్తే, బి ప్రశ్నకు సమాధానంగా మంత్రి గారు నిర్దిష్టమైన ప్రయోజనాల కోసమే ప్రభుత్వం స్థలాలను సంస్థలకు కేటాయించడం జరిగిందని చెప్పడం జరిగింది. మరి భక్తులందరు దేవుడి కోసం ఇస్తే, దేవుడు కోసం ఖర్చు పెట్టకుండా, ఆ భూములన్నీ ఇంతకు ముందు గౌరవ సభ్యులు చెప్పినట్లు మహిళా యూనివర్శిటీకి ఇచ్చి, మేము పేరూరు చెరువు దగ్గర టిటిడికి ఇచ్చామని చెప్పారు. దీని విలువ కోట్ల రూపాయలు ఉంటుంది, దాని విలువ లక్షల రూపాయలు ఉంటుంది. మరి ఈ విధంగా ప్రభుత్వమే దేవుడి సొమ్మును దారి మళ్లిస్తుంటే, విలువైన భూములన్నింటినీ దారి మళ్లిస్తుంటే, దాని పైన చర్యలు తీసుకోకుండా, ఈ ప్రాపర్టీలన్నింటినీ చూడటానికి టిటిడిలో ఒక ఎస్టేట్ ఆఫీసర్ కూడా ఉన్నారు. వారు వారంలో రెండ్రోజులైనా ఇతర రాష్ట్రాలకు వెళ్లి ఏమేమి ప్రాపర్టీస్ ఉన్నాయి, ఎవరెవరు ఆక్యుపై చేసుకున్నారు, దీని పైన చట్టపరంగా ఎటువంటి చర్యలు తీసుకోవాలి అనే ఆలోచన చేయకుండా 24 గంటలు కూడా వారు అధికారులందరూ తిరుపతిలో కూర్చొని దేవుడి చుట్టూ తిరుగుతుంటే పవిత్ర ఆశయం నెరవేరదు. తప్పకుండా మంత్రి గారు దీని మీద పూర్తి

స్థాయిలో స్పందించి ఒక హౌస్ కమిటీని వేసి అన్యాక్రాంతమైన ఆస్తులన్నింటినీ మన శాసనసభ్యులు చూసే విధంగా చర్యలు తీసుకుంటే బాగుంటుందని నేను డిమాండ్ చేస్తున్నాను.

...

శ్రీ చింతల రామచంద్రా రెడ్డి: అధ్యక్షా, తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు వి.ఐ.పి.ల సేవలో తరిస్తున్నారు. శాసనసభ్యులు ఎవరైనా తిరుమలకు పోతే అధికారులు ఏ మాత్రం పట్టించుకోరు. కానీ అనిల్అంబానీ లాంటి వి.ఐ.పి.లు తిరుమలకు వస్తే వారికి రెడ్‌కార్పెట్ స్వాగతం పలికి శ్రీ వెంకటేశ్వరస్వామి దర్శనం చేయిస్తారు. మేం దేశవ్యాప్తంగా తిరుమల తిరుపతి దేవస్థానానికి గల ఆస్తుల వివరాలను తెలియజేయవల్సిందిగా ప్రశ్న వేయగా, గౌరవ మంత్రి గారు కేవలం తిరుపతి నందలి పేరూరు లాంటి ఒకటి, రెండు విషయాల గురించి మాత్రమే వివరించి చెబుతున్నారు.

అధ్యక్షా, దేశవ్యాప్తంగా తిరుమల తిరుపతి దేవస్థానానికి ఎక్కడెక్కడ ఆస్తులున్నాయో వాటి వివరాలను సభకు తెలియజేయాలి, అదే విధంగా తిరుమల తిరుపతి దేవస్థానానికి దేశవ్యాప్తంగా ఉన్న ఆస్తుల పరిరక్షణకు గాను "ఇది తిరుమల తిరుపతి దేవస్థానం ఆస్తి, ఎవరైనా అతిక్రమిస్తే శిక్షార్హులు" అనే బోర్డులను పెట్టవల్సిందిగా తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అసలు తిరుమల తిరుపతి దేవస్థానానికి దేశంలో ఎక్కడెక్కడ ఎంతెంత ఆస్తి ఉందనే విషయం తెలుసో, తెలియదో కూడా అర్థం కావడం లేదు. రూ.9,700.00 కోట్ల విలువ గల ఆస్తి దేవస్థానానికి ఉందని గౌరవ మంత్రి గారు చెప్పారు. ఆస్తిని పరిరక్షించడానికి అవసరమైన చర్యలు తీసుకోకుండా కేవలం తిరుమలకు వచ్చే పెద్ద పెద్ద ప్రముఖులు, పారిశ్రామిక వేత్తలాంటి వి.ఐ.పి.లకు దర్శనాలు చేయించడానికి, వారిచ్చే సిఫార్స్ లేఖలకు బ్రేక్ దర్శనాలను చేయించి పంపడానికే కాలం వృథా చేయడం జరుగుతోంది. ప్రముఖులకు సేవ చేయడానికే తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు తపన పడుతున్నారు తప్ప దేవస్థానపు ఆస్తుల పరిరక్షణకు మాత్రం ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు. ఇది వాస్తవం. కచ్చితంగా ఇది నా ఒక్కడి విశ్వాసమే కాదు, కొన్ని వేల కోట్ల మంది భారతీయుల విశ్వాసం మీద ఆధారపడిన అంశం. దయచేసి ఇప్పటికైనా ప్రభుత్వం ఆస్తులకు సంబంధించిన కోర్టు కేసులు త్వరితగతిన పరిష్కారం పొందే విషయంలో చర్యలు తీసుకోవాల్సిన అవసరముంది. తద్వారా తిరుమల తిరుపతి దేవస్థానం ఆస్తులను స్వాధీనపర్చుకోవాలని తమరి ద్వారా గౌరవ మంత్రి గారిని విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీమతి డి.కె..సత్యప్రభ(చిత్తూరు)ః అధ్యక్షా, సభలో మొదటిసారి ప్రసంగించే అవకాశం కల్పించిన మీకు నా హృదయ పూర్వకమైన నమస్కారాలు తెలియజేస్తున్నాను.

తిరుమల తిరుపతి దేవస్థానం ఆస్తులను పరిరక్షించడానికి గాను అధికారులు మరియు పాలక మండలి అధ్యక్షులు, సభ్యుల ఆధ్వర్యంలో ఒక కమిటీ పర్యవేక్షిస్తుంది. తిరుమల తిరుపతి

దేవస్థానం బోర్డు కార్యదక్షతతో భక్తులకు మరియు దేవస్థానం ఆస్తుల పరిరక్షణకు చర్యలు తీసుకుంటుందనడంలో ఎటువంటి సందేహం లేదు. అక్కడ ఉండే ఐ.ఏ.ఎస్. స్థాయి ఎస్టేట్ అధికారి జాగ్రత్తగా పర్యవేక్షిస్తున్నారు. కేవలం తిరుమల, తిరుపతిలోనే గాకుండా ప్రక్కనున్న తమిళనాడు రాష్ట్ర రాజధాని అయిన చెన్నై నందలి మౌంట్ రోడ్డులో ఉన్నటువంటి తిరుమల తిరుపతి దేవస్థానం ఆస్తులను, భారత దేశ రాజధాని అయిన న్యూఢిల్లీ నందు, కర్ణాటక రాష్ట్ర రాజధాని అయిన బెంగుళూరు నందు చాలామంది దాతలిచ్చినటువంటి డొనేషన్స్/ఆస్తుల వివరాలనన్నింటిని తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు వారి రికార్డుల్లో కట్టుదిట్టంగా భద్రపరిచారు. గతంలో పనిచేసిన సీనియర్ ఐ.ఏ.యస్. అధికారులైన శ్రీ కె.వి.రమణాచారి, శ్రీ ఐ.వై.ఆర్.కృష్ణారావు, శ్రీ జె.సత్యనారాయణ లాంటి వారి పాత్ర అందులో ఉంది. వారి వద్ద పూర్తి వివరాలు ఉన్నాయి. తిరుమలలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ఒక యూనివర్సల్ టెంపుల్ కాబట్టి అక్కడి పరకామణి రోజుకు మూడు లక్షల వరకు ప్రస్తుతం రీచ్ అవుతుంది కాబట్టి దాన్ని సమర్థవంతంగా నిర్వహించడానికి గాను అవసరమైతే ఇంకో ఇద్దరు, ముగ్గురు ఐ.ఏ.యస్. అధికారులను ఏర్పాటుచేసి పారదర్శకతతో పరిపాలించడానికి అవసరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా మీ ద్వారా ప్రభుత్వాన్ని అర్థిస్తున్నాను. తిరుమల తిరుపతి దేవస్థానం ఆస్తులు ఎక్కడ అన్యాక్రాంతం కావడానికి ఏ మాత్రం అవకాశం లేదు కానీ మహాసముద్రం లాంటి తిరుమల తిరుపతి దేవస్థానంలో ఎక్కడో ఒకచోట తిమింగలాలుండడం సహజమే. అధికారుల దృష్టికి రాకుండా దేవస్థానం క్రిందిస్థాయి సిబ్బంది వల్ల కొన్ని తప్పిదాలు జరిగి ఉంటాయనే మాట వాస్తవమే గానీ ఆ విషయంలో కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే సమస్య పరిష్కారం అవుతుంది. కానీ తప్పిదాలు జరుగుతున్న మాట మాత్రం వాస్తవమే. ఎప్పటికప్పుడు అధికారులు తప్పిదాలను అరికట్టే ప్రయత్నం చేస్తున్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో దేశంలోనే గాక ఇతర దేశాల్లో కూడా విద్యాసంస్థలు, యూనివర్శిటీలు, ఆసుపత్రులు నడుస్తున్నాయి. ప్రజా సేవలో తిరుమల తిరుపతి దేవస్థానం నిత్యం తరిస్తున్న మాట కూడా వాస్తవమే. కాబట్టి దేవస్థానం ఆస్తులు అన్యాక్రాంతం కావడానికి అవకాశమే లేదు.

అధ్యక్షా, స్వర్గీయ శ్రీ డి.కె.ఆదికేశవులు నాయుడు గారు తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి అధ్యక్షులుగా ఉన్న కాలంలో 120 కిలోల బంగారాన్ని "ఆనందనిలయం అనంతస్వర్ణమయం" పథకంలో భాగంగా పక్కా లెక్కలతో పకడ్బందిగా ప్రత్యేక అకౌంట్‌లో రిజర్వ్ బ్యాంకు నందు పెట్టడం జరిగింది. అదేవిధంగా ఆరోజు ఉన్న బంగారం విలువ ఎంతుందో, ఆ విలువకు సంబంధించిన రూ.16.00 లక్షలుగా బంగారం విలువను కట్టి బ్యాంకులో భద్రపరిచారు. నా ఊహకందినటువంటి తిరుమల తిరుపతి దేవస్థానానికి సంబంధించిన నిజాలను సభకు వివరిస్తున్నాను. సభలో తిరుమల తిరుపతి దేవస్థానానికి సంబంధించిన ప్రశ్న నిమిత్తం మాట్లాడే అవకాశం కల్పించిన తమరికి మరొకసారి ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

MR.SPEAKER: Minister for Endowments. సభ్యులు వేసిన ప్రశ్నకు సూటిగా సమాధానం చెప్పండి.

శ్రీ పైడికొండల మాణిక్యాలరావు: అధ్యక్షా, సభ్యులు వేసిన ప్రశ్నకు సంబంధించి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 4,657.51 ఎకరాల భూమి తిరుమల తిరుపతి దేవస్థానానికి ఉంది. అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం బయట కర్ణాటక రాష్ట్రంలో 7.90 ఎకరాల భూమి, కేరళ రాష్ట్రంలో 1.27 ఎకరాల భూమి, న్యూఢిల్లీలో 16.82 ఎకరాల భూమి, ఒడిసా రాష్ట్రంలో 1.94 ఎకరాల భూమి, పాండిచ్చేరి రాష్ట్రంలో 0.14 ఎకరాల భూమి, తమిళనాడు రాష్ట్రంలో 71.96 ఎకరాల భూమి, ఉత్తరాఖండ్ రాష్ట్రంలో 14.37 ఎకరాల భూమి, నేపాల్ నందు1.80, గుజరాత్ రాష్ట్రంలో ఒక ఎకరం, మహారాష్ట్ర రాష్ట్రంలో 1.55 ఎకరాల భూమి, హర్యానా రాష్ట్రంలో 5.00 ఎకరాల భూమి తిరుమల తిరుపతి దేవస్థానం పరిధిలో భూములకు సంబంధించిన ఆస్తులున్నాయి. ఆ ప్రకారంగా మొత్తం 123.75 ఎకరాల భూమి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి బయట తిరుమల తిరుపతి దేవస్థానానికి ఉన్నటువంటి భూమి పూర్తి వివరంగా ఉంది. దేవస్థానం ఆస్తి ఎక్కడ కూడ అన్యాక్రాంతం కాలేదు. తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో ఆస్తులన్ని పరిరక్షింపబడుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో దేవదాయ, ధర్మాదాయ శాఖ సేవా కార్యక్రమంలో భాగంగా మాత్రమే చిత్తూరు జిల్లాలో గానీ, ఈ రాష్ట్రంలో గానీ మహిళలకు ఉచితంగా నాణ్యమైన విద్యను అందించాలనే ఉద్దేశంతో ఆనాడు తిరుమల తిరుపతి దేవస్థానం నిర్ణయం తీసుకుని తిరువతి నందలి శ్రీ పద్మావతి మహిళా కళాశాలకు భూమిని కేటాయించడం జరిగింది. ప్రజోపయోగమైన కార్యక్రమాలు నిర్వహించడానికి తిరుమల తిరుపతి దేవస్థానం ఎల్లప్పుడు సిద్ధంగా ఉంటుంది. ప్రస్తుతం సుప్రీం కోర్టు నిర్ణయం రీత్యా ప్రజా ప్రయోజనాల దృష్ట్యా మాత్రమే లీజ్‌కు ఇచ్చే ప్రాతిపదిక క్రింద మాత్రమే భూమిని తిరుమల తిరుపతి దేవస్థానం అందిస్తోంది. అలాగే కడప జిల్లాలోని చినమందం మండలంలో సుమారు 80 ఎకరాల భూమిని ఇటీవల…

మిస్టర్ స్పీకర్: మంత్రి గారు, తిరుమల తిరుపతి దేవస్థానం ఆస్తులు, సొమ్ము అన్యాక్రాంతం అవుతున్నాయనేది సభ్యుల అభిప్రాయం. ఆ అన్యాక్రాంతమైన ఆస్తులను తిరిగి దేవస్థానం స్వాధీనపర్చుకునే విషయంలో ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని సభ్యులు కోరుతున్నారు. దయచేసి అందుకు తగ్గట్టుగా శ్రద్ధ చూపండి. ఈమధ్యే స్పెసిఫైడ్ అథారిటీ కూడా ప్రభుత్వం ఏర్పాటు చేసినట్టుగా ఉంది.

శ్రీ పైడికొండల మాణిక్యాలరావు(తాడేపల్లిగూడెం): అధ్యక్షా, దేవస్థానం ఆస్తుల పరిరక్షణకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం జరుగుతుందని తెలియజేస్తున్నాను. తిరుమల తిరుపతి దేవస్థానానికి స్పెసిఫైడ్ అథారిటీని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. తప్పనిసరిగా ఎక్కడ కూడా

భగవంతుడి భూములను, ఆస్తులను అన్యాక్రాంతం కాకుండా చూడడం కోసం పెద్దయెత్తున ఈ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందనే విషయాన్ని సభాముఖంగా తెలియజేసుకుంటున్నాను.

శ్రీ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి(పుంగనూరు): అధ్యక్షా, మంత్రి గారికి గానీ, ప్రభుత్వానికి గానీ వచ్చే నష్టమేమి లేదు. దేవుడి సొమ్మును మనమందరం కలిసి బాధ్యతాయుతంగా కాపాడాలనే ఒక మంచి ఆలోచనతో ఒక హౌస్ కమిటీని ఏర్పాటు చేయండని ప్రభుత్వాన్ని విన్నవించాను. దేశవ్యాప్తంగా దేవస్థానానికి చాలా విలువైన కోట్ల ఆస్తులున్నాయి. గౌరవ మంత్రి గారు చెప్పినట్టుగా రూ.9,700.00 కోట్ల విలువచేసే ఆస్తులేకాదు దాదాపు రూ.50,000.00 కోట్ల విలువైన ఆస్తులు దేశవ్యాప్తంగా దేవస్థానానికి ఉన్నాయి. ఆస్తుల పరిరక్షణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాల్సి ఉంది.

అధ్యక్షా, ఈమధ్య కాలంలో కొంతమంది కోర్టుల్లో ఆస్తులకు సంబంధించిన కేసుల్లో గెలవలేమనే నెపంతో గానీ, కుటుంబ తగాదాల వల్ల గానీ ఆస్తులకు సంబంధించిన పత్రాలను భక్తులు తీసుకువచ్చి తిరుమల తిరుపతి దేవస్థానం హుండీలో వేస్తున్నారు. ఆ అంశంలో కూడా సరైన చర్యలు తీసుకునే పద్ధతిలో అధికారులు వ్యవహరించడం లేదు. కానీ ఆ పత్రాలను దేవస్థానం ఎస్టేట్ అధికారి గానీ, ఇతర ఉన్నతాధికారులు భద్రపరచి, సత్వర చర్యలు తీసుకోవాల్సి వస్తే, అటువంటి చర్యలను తీసుకోవడం గానీ పరిపూర్ణంగా అక్కడ జరగడం లేదు. అన్నింటిని విచారించే నిమిత్తం హౌస్‌కమిటీని నియమించాలని నేను రిక్వెస్ట్ చేస్తున్నాను.

MR.SPEAKER: Minister garu, Members are asking for a House Committee.

శ్రీ పైడికొండల మాణిక్యాలరావు: అధ్యక్షా, సభ్యులు సూచించే భావన ఏదైతే ఉందో తప్పనిసరిగా భక్తులకు ఏడుకొండల శ్రీ వెంకటేశ్వర స్వామి పైన ఉన్న విశ్వాసాన్ని, నమ్మకాన్ని నిలబెట్టేలాగ ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందనే విషయాన్ని సభాముఖంగా తెలియజేస్తున్నాను. అలాగే దేవస్థానం భూముల విషయంలో కూడా అన్యాక్రాంతమైన ఆస్తులను రాబట్టే దిశగా అన్ని రకాల చర్యలను ప్రభుత్వం తీసుకుంటుందనే విషయాన్ని పరమ పవిత్రమైన వాతావరణంలో గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. భగవంతుడికి సేవలందించాలనే ఆలోచనతో ఈ ప్రభుత్వం ముందుకు పోతుందనే విషయాన్ని కూడా మరొకసారి సభాముఖంగా తెలియజేస్తున్నాను.

**MR.SPEAKER: Question No. 42 (62) Minister for Medical & Health**

ప్రశ్న నెంబరు: **42 (62)**

**శ్రీ కిమిడి కళావెంకటరావు,ఎమ్మెల్యే**

**గౌరవనీయులైన ఆరోగ్య, వైద్య విద్యా శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:-**

అ) కె.జి.హెచ్.ను సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిగా స్థాయిని పెంచడానికి ఏదైనా ప్రతిపాదన ఉన్నదా;

ఆ) అయితే, అందుకు సంబంధించిన వివరాలేమిటి?

**ఆరోగ్య, వైద్య విద్యా శాఖ మంత్రి (డా. కామినేని శ్రీనివాస్) :**

అ) లేదండి

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు

* * *

మిస్టర్ స్పీకర్ః వెంకట్రావుగారూ.

శ్రీ కిమిడి కళావెంకటరావు (ఎచ్చెర్ల): అధ్యక్షా, ఈరోజు కె.జి.హెచ్. ఆసుపత్రి నిర్వహణ పూర్తి అధ్వాన్నంగా ఉంది. అంతేగాకుండా వైద్యం నిమిత్తం వచ్చే వేలాది ప్రజానీకం అక్కడ కనీస సౌకర్యాలు లేనటువంటి పరిస్థితుల్లో ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా పారిశుద్ధ్యం సరిగా లేదు. కె.జి.హెచ్. వైద్య కళాశాలలో కూడా అదే పరిస్థితి ఉన్న కారణంగా వైద్య విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం ప్రత్యేక దృష్టిసారించి వైద్య విద్యార్థులకు వసతులు కల్పించడంతో పాటు వైద్యం కొరకు వచ్చే ప్రజానీకానికి నాణ్యమైన సేవలందించే విధంగా కె.జి.హెచ్.ను తీర్చిదిద్దాలని సభాముఖంగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ వి. జోగేశ్వరరావు(మండపేట): అధ్యక్షా, మా మండపేట నియోజకవర్గంలో ప్రభుత్వాసుపత్రులేవి సరిగా పనిచేయడం లేదు. నియోజకవర్గం హెడ్‌క్వార్టర్స్‌లో 30 పడకల ఆసుపత్రి ఉంది. అందులో డాక్టర్లు కూడా సరిగాలేరు. అదే విధంగా పి.హెచ్.సి.ల్లో కూడా డాక్టర్లు సరిపడా లేరు. మా నియోజకవర్గంలోని ప్రభుత్వాసుపత్రులన్నింటిని ప్రస్తుత స్థాయిని పెంచి, అవసరం మేరకు డాక్టర్లను నియమించి, ప్రజలకు నాణ్యమైన వైద్యాన్ని అందించే దిశగా చర్యలు తీసుకోవాల్సిందిగా సభాముఖంగా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

...

మిస్టర్ స్పీకర్ ః మినిస్టర్ ఫర్ హెల్త్ ..

డా.కామినేని శ్రీనివాస్ (కైకలూరు) ః అధ్యక్షా , ఈ శానిటేషన్ బాగులేదనే ఉద్దేశ్యంతోనే కొత్తగా అవుట్ సోర్సింగ్ పద్ధతి ద్వారా శానిటేషన్ మెరుగుపర్చేందుకు ఏజన్సీకి శానిటేషన్ పనులు అప్పగించాం. శానిటేషన్ మెరుగుపరచడంతోపాటుగా సెక్యూరిటీల నియామక పనులు కూడా ఆప్పగించాము. ఇప్పుడు శానిటేషనల్ పనులు మెరుగైనట్లు సమాచారం ఉంది.

మిస్టర్ స్పీకర్ ః విష్ణు కుమార్ రాజు గారు..

శ్రీ పి.విష్ణుకుమార్ రాజు(విశాఖపట్నం-నార్త్) ః అధ్యక్షా సభకు, మీకు నమస్కారం. కేజిహెచ్. సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ స్థాయిని పెంచడానికి ఏదైనా ప్రతిపాదన ఉందా అనేది ప్రశ్న. మంత్రివర్యులు లేదు అని చెప్పారు. ప్రస్తుతం కనీసం కేజిహెచ్ రూల్స్ ప్రకారం ఉండవలసిన ఎక్యూప్‌మెంట్స్ గానీ, పనిచేయడానికి సరిపడా స్టాఫ్ ఉన్నారా లేదా అనేది కూడా మంత్రి గారు చూడవలసిన అవసరం ఉంది. తమకు ఒక మనవి ఏమనగా ఉన్న వెంటిలేటర్స్‌లో 11 వెంటిలేటర్స్ మాత్రమే పనిచేస్తుండగా మిగిలిన వెంటిలేటర్స్ పనిచేయడం లేదు. ఈ వ్యాధి మామూలు వ్యాధి కాదు. అధ్యక్షా, తమరు కూడా డాక్టర్ కాబట్టి తమరికి తెలుసు. దయచేసి ఆ వ్యాధికి వెను వెంటనే పెన్సిలిన్ టీకా వంటి టీకా ఇప్పిస్తేనే కానీ ఆ వ్యాధి నయం కాదు. ఎంతటి ఘోరం అంటే 1480 మంది నర్సులు లేరు. సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ సంగతి దేముడెరుగు ఉన్న హాస్పటల్‌ను రక్షించుకోవల్సిన బాధ్యత ఉంది. మంత్రిగారు రెండు మూడు సార్లు విజిట్ చేశారు. మనుష్యులు చనిపోయిన తరువాత శవాలు పోస్ట్‌మార్టం చేయడానికి రెండు రోజులసమయం పడుతుంది. చనిపోయిన మనుషులకు కూడా విలువ ఇవ్వకపోతే ఎలా? చనిపోయిన వారి కుటుంబ సభ్యులు చెట్లక్రింద రెండు మూడు రోజులు నిలుచుంటున్నారు. ఈ కేజి హాస్పటల్‌లో పోస్ట్‌మార్టం చేయడానికి సెలవుల దినాల్లో తప్ప మిగిలిన పని దినాల్లో రోజుల్లో 9 నుండి 3 గంటలు సమయం పడుతోంది. సెలవుల దినాల్లో 9 నుండి11 గంటల సమయం పడుతోంది. ఈ సమయాలను నియంత్రించి త్వరగా పోస్ట్‌మార్టం జరిగేటట్లు చూడాల్సిందిగా కోరుకుంటున్నాను. రాత్రి వేళల్లో కూడా బైపాస్ ఆపరేషన్స్ చేస్తున్నారు. ఎప్పుడో సన్‌సెట్ సన్‌రైజ్ ఉన్న కాలాన్ని కూడా ప్రస్తుతం అనుసరిస్తున్నాం. దయచేసి మంత్రిగారు టైమింగ్స్ ఎక్స్‌టెండ్ చేయాలి.

మిస్టర్ స్పీకర్ ః పూర్ణ గారు.. వర్మగారు..

శ్రీ ఎస్‌విఎస్‌ఎన్.వర్మ(పిఠాపురం) ః మా పిఠాపురం ఏరియా హాస్పటల్ పరిస్థితి చాలా అధ్వాన్నంగా ఉంది. ఇది వరకు పనిచేసిన కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అక్కడ పనిచేసిన జిల్లా మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ ఎవరైతే ఉన్నారో వారి మీద ఆ రోజు జిల్లా కలెక్టర్‌గారు 18 అభియోగాలపై రిపోర్ట్ ఇచ్చారు. పాత జనరేటర్స్ కొనుగోలు చేసి క్రొత్త జనరేటర్స్ కొనుగోలు చేసినట్లుగా బిల్లులు పెట్టారు. అదేవిధంగా డిపిసీ అప్రూవల్స్ లేకుండా ఇష్టానుసారంగా పెద్ద

పెద్ద మెడికల్ షాపులు కాకినాడలో ఉండగా విజయవాడలో ఉన్న వారి సొంత మెడికల్ షాప్స్‌నుండి మెడిసిన్స్ తెచ్చుకొని బిల్లులు పెట్టారు. కానీ మందుల మాత్రం ఎక్కడా లేవు. ఇది గడచిన కాంగ్రెస్ ప్రభుత్వంలో స్థానిక జిల్లా మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్‌ను సస్పెండ్ చేయాలని జిల్లా కలెక్టర్ గారు సిఫార్స్ చేసినప్పటికీ ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం ఆ సిఫార్స్‌ను త్రొక్కిపెట్టి ఉంచింది. ఆనాటి వైద్య ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శిగారు కూడా జిల్లా కలెక్టర్ గారి సిఫార్స్‌ల మేరకు సస్పెన్షన్ చేయమని రికమండ్ కూడా చేయడం జరిగింది. ఆ ప్రభుత్వంలో సుమారు రూ.10 కోట్లు అవినీతికి పాల్పడిన అవినీతి చేపలను అప్పటినుండి ఇప్పటి వరకు పోషించు కుంటూ వస్తున్నారు. దానివలన మా జిల్లాలో ఉన్న హాస్పటల్స్ అన్నీ కూడా కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అవినీతికి పాల్పడిన అధికార్లను వెనుకేసుకొని రావడం వలన ఏరియా హాస్పటల్స్ అన్నీ నిర్వీర్యం అయిపోయాయి.

ఎప్పుడైతే ఏరియా హాస్పటల్స్ నిర్వీర్యం అయిపోయాయో అప్పుడు గవర్నమెంట్ హాస్పటల్స్‌పై ఫ్లోటింగ్ ఎక్కువై అది కూడా పాడైపోయే పరిస్థితికి వచ్చింది. అప్పటి ప్రభుత్వంలో ఎందుకు చర్యలు తీసుకోలేదు. ఆ వైద్యాధికారిణి ఎందుకు వెనుకేసుకొచ్చారు. దాని వెనుక ఏ కాంగ్రెస్ నాయకుల వత్తిడి ఉంది. తూర్పుగోదావరి జిల్లాలో పేదవాడికి ఉచిత వైద్యం అంటూ లేకుండా చేసిన ప్రభుత్వం ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం. ఆ అధికారులపై ఏ విధమైన చర్యలు తీసుకుంటున్నారు, మా పిఠాపురం ఏరియా హాస్పటల్స్‌ను ఏ విధంగా అభివృద్ధి చేస్తారు అని గౌరవ మంత్రి గారిని తమ ద్వారా కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : మినిస్టర్ ఫర్ హెల్త్..

డా.కామినేని శ్రీనివాస్ : అధ్యక్షా, గౌరవ సభ్యులు వర్మ గారు చెప్పినట్లు అక్కడున్న జిల్లా వైద్యాధికారిణి పై విచారణ చేపట్టి వారిని అక్కడ నుండి ట్రాన్స్‌ఫర్ చేయడం జరిగింది. ఆ విచారణ పెండింగ్‌లో ఉంది. జరిగిన తప్పులు సరిదిద్దడానికి తప్పకుండా ప్రయత్నం చేస్తాం. అలాగే గౌరవ సభ్యులు విష్ణు కుమార్ రాజు చెప్పినట్లు నేను రెండు సార్లు కెజిహెచ్‌కు వెళ్లాను. నిజంగా బాధాకరంగా ఉంది. అది one of the oldest hospital in the country. In the year 1893, 27ఎకరాల్లో prestigious unit పరిస్థితి ఈరోజు అక్కడ బాగలేదు. డాక్టర్స్‌ను రిక్రూట్ చేయాల్సి ఉంది. నర్సులు బాగా తక్కువుగా ఉన్నారు. దాని Bed Strength 1030 ఐతే 1150 patients ఉన్నారు. ఒక్కొక్క బెడ్‌మీద ఇద్దరు ఉన్నారు. నిజంగా అక్కడ ఇబ్బందికరంగా ఉంది. తప్పకుండా స్పెషాలిటీస్ ఇంప్రూవ్ చేసి కేజిహెచ్ పాత గౌరవాన్ని పునరుద్ధరించడానికి ఈ ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని తెలియపరుస్తున్నాను.

(ఈ దశలో వైఎస్ఆర్. పార్టీ సభ్యులు అధ్యక్షా మా సభ్యునికి మాట్లాడేందుకు అవకాశం ఇవ్వండి అన్నారు. )

**MR.SPEAKER : Question No.210. Minister for Agriculture.**

<u>ప్రశ్న నెంబరు. 210 (63)</u>
శ్రీ ముత్తుముల అశోక్‌రెడ్డి. - ఎమ్మెల్యే

**గౌరవనీయులైన వ్యవసాయశాఖ మంత్రి గారు, దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా.**

ఎ) గిద్దలూరు పట్టణంలో వ్యవసాయ పాలిటెక్నికల్ కళాశాలను మంజూరు చేసిన విషయం వాస్తవమేనా?
బి) అయితే ఎప్పటిలోగా దానిని పూర్తి చేసి, తరగతులను ప్రారంభించడమవుతుంది.?

<u>వ్యవసాయ శాఖ మంత్రి ( శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు):</u>

ఎ) ప్రశ్నకు సమాధానం లేదండి.
బి) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

మిస్టర్ స్పీకర్: అశోక్ రెడ్డి గారు.

శ్రీ ముత్తుముల అశోక్‌రెడ్డి(గిద్దలూరు): అధ్యక్షా, మొదటగా శాసనసభలో నాకు మాట్లాడే అవకాశం కల్పించినందుకు మీకు, అలాగే మా నాయకుడు జగన్మోహన్ రెడ్డి గారికి హృదయపూర్వకమైన ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఇప్పుడు మంత్రిగారు మాట్లాడుతూ, మొదటి ప్రశ్నకు లేదండీ అని సమాధానం చెప్పడం జరిగింది. ఆచార్య ఎన్‌జి.రంగా వ్యవసాయ పరిశోధనా కేంద్రం వారు లెటర్ నెంబరు.2563 తేది.19-9-2013 లో గిద్దలూరు నియోజక వర్గంలో అగ్రికల్చర్ పాలిటెక్నిక్ కళాశాల నిర్మించుటకు ప్రకాశం జిల్లా కలెక్టర్‌గారు 20ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని కేటాయించమని కోరగా, వారు ఆర్‌డిఓ గారి ద్వారా గిద్దలూరు తహసీల్దారు గారికి లెటరు రాసి ఉన్నారు. మంత్రి గారు మాట్లాడుతూ అటువంటి ప్రశ్న ఉత్పన్నం కాదు అని చెప్పడం జరిగింది. మా ప్రాంతంలో ఎక్కువగా వ్యవసాయంపై ఆధారపడి జీవించే రైతులు ఉన్నారు. మా ప్రాంతానికి సంబంధించినంత వరకు మనం ఇప్పుడు వ్యవసాయాన్ని ఒక ఆధునిక పద్ధతుల్లోకి తీసుకొనిపోవల్సిన అవసరం ఉంది అని చెప్పడం జరుగుతోంది. వాటిల్లో mechanization in agriculture, seed testing labs, Mobile testing labs, identification of agro claimatic zones అని ఈ విధంగా టెక్నికల్‌గా మనం వ్యవసాయాన్ని ముందుకు తీసుకొని పోవాలంటే, మా ప్రాంతంలో ప్రభుత్వ అగ్రికల్చర్ పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటు అవసరం ఉంది. దానికి కారణం ఏమిటంటే ప్రభుత్వ అగ్రికల్చర్ కళాశాల ఏర్పాటు అయితే వెనుకబడిన ప్రాంతంలో పేద విద్యార్థులు చదువుకొని ఆ ప్రాంతంలో ఉండేటువంటి

రైతాంగానికి ఆధునిక మెలుకువల్ని అందజేస్తారు. ఈ టెక్నాలజీని ఉపయోగించుకొని అధిక దిగుబడులతో వ్యవసాయం ముందుకు పోయే వీలుంటుందని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను. ఈ లెటర్‌ను తమకు అందజేస్తాను, తప్పకుండా మా ప్రాంతంలో ప్రభుత్వ వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలను ఏర్పాటు చేయవలసిందిగా తమ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ ః చాంద్ బాషా గారు..

శ్రీ ఎ.చాంద్ బాషా(కదిరి) ః అధ్యక్షా, అనంతపురం జిల్లా చాలా వరకు ఎడారి జిల్లా. అటువంటి అనంతపురం జిల్లా కదిరి నియోజక వర్గంలో దాదాపు 40ఎకరాల విస్తీర్ణంలో ఆచార్య ఎన్‌జి.రంగా వ్యవసాయ పరిశోధనా కేంద్రం ఉంది. ఈ పరిశోధనా కేంద్రంలో పండించే వేరుశనగ కాయకు దేశ వ్యాప్తంగా డిమాండ్ ఉంది. ఇందులో ముఖ్యంగా కేసిక్స్ రకం వేరుశనగ విత్తనాలకు దేశ వ్యాప్తంగా అన్నీ రాష్ట్రాల నుండి ముందుగానే ఆర్డర్ పెడతారు. గతంలో ఈ పరిశోధనా కేంద్రానికి అనుసంధానంగా ఒక వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలను ఏర్పాటు చేస్తే గతంలో మంత్రిగా పనిచేసిన రఘువీరారెడ్డిగారు ఆ కళాశాలను మడకశిరకు తరలించుకు పోయారు. ఈ ప్రాంత రైతులు ముఖ్యంగా వేరుశనగ పంటపై ఆధారపడి ఉన్నారు కాబట్టి దీనిని ఆంధ్రప్రదేశ్ గ్రౌండ్‌నెట్ ఇన్‌స్టిట్యూట్‌గా అప్ గ్రేడ్ చేసినట్లైతే రైతులకు చాలా రకాల ఇబ్బందులు తొలుగుతాయి. ప్రభుత్వం దీనిపై చర్యలు తీసుకోగలరని ఆశిస్తున్నాను.

MR.SPEAKER: Minister for Agriculture..

శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు(చిలకలూరిపేట) ః అధ్యక్షా, గిద్దలూరు నుండి గౌరవ సభ్యులు అడిగిన ప్రశ్నకు ప్రభుత్వం వద్ద అటువంటి ప్రతిపాదన ఏమి లేదు. మీరు చెప్పినటువంటి లెటరు జివో నెంబరు యూనివర్శిటీ పరిధిలో మేము ఇక్కడ నుండి ఇష్యూ చేసినటువంటిది కాదు. కేంద్ర ప్రభుత్వ అనుమతి, యూనివర్శిటీ అనుమతులతో వ్యవసాయ కళాశాల ఏర్పాటు అవసరం అనుకుంటే స్థల పరిశీలన చేసి వ్యవసాయ కళాశాల మంజూరు చేయడానికి ప్రభుత్వానికి ఎటువంటి అభ్యంతరం లేదు. రాష్ట్ర విభజన జరిగిన తరువాత మన రాష్ట్రంలో ఎన్ని సీట్లు కేటాయించబడ్డాయి, ఇంకా ఎన్ని సీట్లు రావల్సి ఉందనే దానిపై క్లారిటీ రావల్సి ఉంది. ...

స్టేట్ బైఫర్‌కేషన్ అయిన తర్వాత మన నూతన రాష్ట్రంలో ఎన్ని సీట్లు మనకు కేటాయించబడ్డాయి, ఎన్ని సీట్లకు ఇంకా ప్రొవిజను ఉందో ఒకసారి చూసి.. వీటిపై ఇంకా క్లారిటీ రావలసిన అవసరం ఉంది. ఆ క్లారిటీ వచ్చిన తర్వాత ఏయే జిల్లాలకు పాలిటెక్నిక్ కాలేజీలు అవసరముంటుందో, ఆ జిల్లాలకు తప్పకుండా మంజూరుచేయడం జరుగుతుంది.

రెండవది కదిరి నియోజకవర్గం, గౌరవ శాసనసభ్యులు అడిగిన విధంగా అప్‌గ్రేడేషన్ చేసేందుకు ఏవిధమైన చర్యలు తీసుకోవాలో, తప్పకుండా దానిగురించి కూడా ఒకసారి పరిశీలన చేసి, చర్యలు తీసుకోవడం జరుగుతుందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

**MR. SPEAKER: Q.No.276 (64) postponed at the request of the Member.**

**Now Q.No.178 (65), Minister for Agriculture:**

**సర్వశ్రీ వై. విశ్వేశ్వర రెడ్డి, కాకాని గోవర్ధన రెడ్డి, డేవిడ్ రాజు పాలపర్తి, జంకె వెంకటరెడ్డి, ఎం.ఎల్.ఏ.లు**

**గౌరవనీయులైన వ్యవసాయశాఖ మంత్రి గారు, దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా.**

అ) రాష్ట్రంలోని రైతులకు తగినట్లుగా సబ్సిడీపై విత్తనాలను, రసాయన ఎరువులను సమకూర్చేందుకు ప్రభుత్వం ఏవైనా చర్యలను తీసుకున్నదా?

ఆ) ఇప్పటివరకు సబ్సిడీపై విత్తనాలు, ఎరువులను సమకూర్చబడిన జిల్లావారీ రైతుల సంఖ్య,

ఇ) ఆ వివరాలేమిటి?

**వ్యవసాయ, వ్యవసాయ-ప్రాసెసింగ్ మార్కెటింగ్, గిడ్డంగులు, పశు సంవర్ధన, పాడి పరిశ్రమాభివృద్ధి, మత్స్య పరిశ్రమల శాఖా మంత్రి శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు:**

అ) అవునండీ.

ఆ) విత్తనాలు: 2014 – ఖరీఫ్ కాలంలో 23.08.2014 వరకు రూ.47.94 కోట్ల సబ్సిడీతో సుమారు 7,60,086 మంది రైతులకు 3.56 లక్షల క్వింటాళ్ల మొత్తం పరిమాణంలో వివిధ పంట విత్తనాలను పంపిణీ చేయడమయింది. రసాయన ఎరువులు: 2014 – ఖరీఫ్ కాలంలో, ఆంధ్రప్రదేశ్‌లో 7,82,854 మెట్రిక్ టన్నుల రసాయన ఎరువులను సరఫరా చేయడమయింది.

ఇ) ఆంధ్రప్రదేశ్‌లో జిల్లా వారీగా సరఫరా చేసిన పంటవారీగా విత్తనాలు, ఎరువుల వివరాలను అనుబంధంలో చూపడమయింది.

## సబ్సిడీ విత్తన కార్యక్రమం క్రింద ఖరీఫ్ - 2014 లో వర్తించి లబ్ధిదారు రైతుల, వివిధ పంట విత్తనాల సంఖ్య

### అనుబంధం - I

| వరుస సంఖ్య | జిల్లా | నువ్వులు | | ఆముదం | | దాల్చినచెక్క | | జనపనార | | పిల్లి పెసర | | మొత్తం | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | పరిమాణం | లబ్ధిదారు రైతుల సంఖ్య | పరిమాణం | లబ్ధిదారు రైతుల సంఖ్య | పరిమాణం | లబ్ధిదారు రైతుల సంఖ్య | పరిమాణం | లబ్ధిదారు రైతుల సంఖ్య | పరిమాణం | లబ్ధిదారు రైతుల సంఖ్య | పరిమాణం | లబ్ధిదారు రైతుల సంఖ్య |
| 1 | శ్రీకాకుళం * | 0 | 0 | 0 | 0 | 268 | 672 | 403 | 1347 | 0 | | 36929 | 137497 |
| 2 | విజయనగరం * | 0 | 0 | 0 | 0 | 175 | 1400 | 270 | 2200 | 25 | 800 | 41018 | 72300 |
| 3 | విశాఖపట్నం * | 0 | 0 | 0 | 0 | 173 | 687 | 134 | 533 | 5 | 20 | 18647 | 37510 |
| 4 | తూర్పు గోదావరి | 0 | 0 | 0 | 0 | 130 | 274 | 30 | 90 | 391 | 1541 | 551 | 1905 |
| 5 | పశ్చిమ గోదావరి | 0 | 0 | 0 | 0 | 1550 | 7060 | 740 | 5223 | 130 | 1115 | 2574.3 | 13501 |
| 6 | కృష్ణా | 0 | 0 | 0 | 0 | 7727 | 26978 | 300 | 750 | 2389 | 5970 | 18358 | 52047 |
| 7 | గుంటూరు | 0 | 0 | 0 | 0 | 3800 | 10039 | 1920 | 4016 | 2500 | 6023.00 | 18560 | 46638 |
| 8 | ప్రకాశం | 1.5 | 2 | 0 | 0 | 1362 | 1371 | 1600 | 1732 | 794 | 720 | 4451.74 | 4562 |
| 9 | నెల్లూరు | 0 | 0 | 0 | 0 | 11427 | 44026 | 1642 | 5154 | 3359 | 18153 | 16556 | 70282 |
| 10 | కడప * | 0 | 0 | 0 | 0 | 5610 | 7000 | 1314 | 1500 | 0 | | 15397 | 14800 |
| 11 | కర్నూలు | 0 | 0 | 0 | 0 | 4231 | 12486 | 0 | | 107 | 420 | 8963 | 22501 |
| 12 | అనంతపురము * | 0 | 0 | 63 | 3150 | 100 | | 0 | | 0 | | 128822 | 209542 |
| 13 | చిత్తూరు | 0 | 0 | 0 | | 2411 | 15068 | 2062 | 12887 | 0 | 0 | 45815 | 77001 |
| | మొత్తం | **1.5** | **2** | **63** | **3150** | **38964** | **127061** | **10415** | **35432** | **9700** | **34762** | **356642** | **760086** |

## అనుబంధం - II

| వరుస సంఖ్య | జిల్లా | ఇప్పటివరకు ఖరీఫ్ - 2014 లో సరఫరా చేసిన రసాయన ఎరువులు | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| | | యూరియా | డిఏపి | ఎంఓపి | కాంప్లెక్స్ | ఎస్ఎస్ పి | ఇతరములు | మొత్తం |
| 1 | శ్రీకాకుళం | 27101 | 6290 | 2668 | 5525 | 995 | 561 | 43139 |
| 2 | విజయనగరం | 23657 | 4887 | 2289 | 7377 | 1807 | 500 | 40516 |
| 3 | విశాఖపట్నం | 17648 | 717 | 1651 | 986 | 1636 | 500 | 23138 |
| 4 | తూర్పు గోదావరి | 38602 | 2973 | 3485 | 8725 | 4654 | 265 | 58705 |
| 5 | పశ్చిమ గోదావరి | 59478 | 1581 | 6985 | 22059 | 7686 | 3000 | 100788 |
| 6 | కృష్ణా | 51216 | 3796 | 4071 | 20857 | 12113 | 713 | 92765 |
| 7 | గుంటూరు | 38123 | 7740 | 148 | 22697 | 3896 | 45 | 72648 |
| 8 | ప్రకాశం | 14271 | 645 | 81 | 6017 | 3198 | 1183 | 25396 |
| 9 | నెల్లూరు | 40660 | 2897 | 3276 | 5419 | 3331 | 0 | 55582 |
| 10 | కడప | 58587 | 13450 | 5510 | 69389 | 2408 | 23 | 149367 |
| 11 | కర్నూలు | 23225 | 2676 | 2980 | 22715 | 4624 | 0 | 56220 |
| 12 | అనంతపురము | 14723 | 949 | 1496 | 9973 | 2557 | 0 | 29698 |
| 13 | చిత్తూరు | 18761 | 2004 | 2978 | 8785 | 1664 | 700 | 34892 |
| | మొత్తం | **426052** | **50606** | **37616** | **210523** | **50567** | 7490 | **782854** |

జిల్లాల వారీగా 13 జిల్లాలలో యూరియా 4,26,052 టన్నులు, డిఏపి 50,606 టన్నులు, ఎంఓపి 37,616 టన్నులు, కాంప్లెక్స్ 2,10,523 టన్నులు, ఎస్ఎస్పి 50,567 టన్నులు, ఇతర రకాలన్నీ కలిపి 7,490 టన్నులు, అన్నీ కలిపి మొత్తం 7,82,854 టన్నులు సరఫరా చేయడం జరిగింది.

అదేవిధంగా విత్తనాలను కూడా మొత్తం పరిణామం వచ్చేటప్పటికి 3,56,642 క్వింటాళ్లు, లబ్దిదారుల రైతుల సంఖ్య 7,60,086.

మిస్టర్ స్పీకర్ః విశ్వేశ్వర రెడ్డి గారూ.

శ్రీ వై.విశ్వేశ్వర రెడ్డి (ఉరవకొండ)ః గౌరవ మంత్రిగారు చెప్పిన సమాధానంలో సబ్సిడీ విత్తనాల సరఫరా అనేది బాగా తగ్గినట్లు కనిపిస్తుంది. ఎందుకంటే ఉమ్మడి రాష్ట్రంలో దాదాపు 40 లక్షల క్వింటాళ్ల విత్తనాలను సరఫరా చేసేవాళ్లు. మన రాష్ట్రంలో కూడా ఈరోజు 20 లక్షల క్వింటాళ్ల వరకు ఖరీఫ్, రబీలో సరఫరా చేయవలసిన అవసరం ఉంది. వీటికి సంబంధించి సబ్సిడీ దాదాపు 400 నుంచి 500 కోట్లు వరకు ఇస్తున్నారు. ఈసారి బడ్జెట్లో రూ.212 కోట్లుగా చూపెట్టడం జరిగింది. దీనికి సంబంధించి సబ్సిడీ రైతులకు అందకుండా ఏజెన్సీలకు ఎక్కువగా అందుతుంది. ఎందుకంటే సబ్సిడీ సేకరణ ధర చాలా ఎక్కువుగా ఉంది. రైతులకు పంపిణీ చేసే ధరకు, బహిరంగ మార్కెట్ ధరకు ఏమాత్రం తేడా లేకుండా ఉంది. (బెల్) సర్, విత్తనం చాలా ముఖ్యమైన సబ్జెక్ట్. అందుకే దీనిని సరిచేయవలసిన అవసరం ఉంది.

అదేవిధంగా, ఈరోజు ప్రైవేటు రంగంపైన ఆధారపడటాన్ని చాలా తగ్గించాల్సిన అవసరం ఉంది. అగ్రికల్చర్ యూనివర్సిటీలు, అగ్రికల్చర్ రీసెర్చ్ సెంటర్స్, ఎ.పి.సీడ్ సంస్థలు వీటన్నింటికీ సంబంధించిన పొలాలున్నాయి. అక్కడా కూడా సీడ్ని మనం ఉత్పత్తిచేయవలసిన అవసరం ఉంది. ఆవిధంగా ఒక పెద్ద ప్రయత్నం డా. వై.ఎస్.రాజశేఖర్రెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు చేయడం జరిగింది. దానిని కొనసాగించాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే, ఈరోజు ప్రొడక్షన్, ప్రొడెక్టివిటీని పెంచాలనుకొంటున్నాం. పెద్ద టార్గెట్స్ను పెట్టుకుంటున్నాం.

అదేవిధంగా, మోనోశాంటో కంపెనీకి 2002 సంవత్సరం నుంచి ఇప్పటికి దాదాపు 12 సంవత్సరాలు దాటుతుంది. దానికి ఇప్పటికి కూడా రాయల్టీ చెల్లిస్తున్నాం. ఈరోజు రాయల్టీ చెల్లించాల్సిన అవసరం లేదు. రాయల్టీని ఉపసంహరించాల్సిన అవసరం ఉందని గౌరవ మంత్రిగారు చెప్పాలి.

MR. SPEAKER: Please conclude..

శ్రీ వై.విశ్వేశ్వర రెడ్డిః ఫెర్టిలైజర్స్‌కి సంబంధించి, ఫెర్టిలైజర్స్ కూడా సబ్సిడీ మీద అందించే శాతం బాగా తగ్గిపోతుంది. మార్క్‌ఫెడ్‌ని బలోపేతం చేయాల్సిన అవసరం ఉంది. డా.వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రభుత్వమే మార్క్‌ఫెడ్ సంస్థకు రూ.500 కోట్లను పూచీ పడి ఇప్పించడమే గాకుండా, దానికి సంబంధించి వడ్డీ లేని రుణాలను ఇప్పించింది. అదేవిధంగా నిల్వకు సంబంధించి, రవాణాకు సంబంధించి ప్రభుత్వమే భరించింది.

MR. SPEAKER: Please conclude..

శ్రీ వై.విశ్వేశ్వర రెడ్డిః విచ్చలవిడిగా రసాయన ఎరువులు వాడటం వలన, ఈరోజు ఈ ల్యాండ్స్ అన్నీ డీగ్రేడ్ అయిపోతున్నాయి. వాటిని అరికట్టటానికి ఈరోజు బడ్జెట్ స్పీచ్‌లో కూడా గౌరవ వ్యవసాయశాఖా మంత్రిగారు ఆర్గానిక్ ఫెర్టిలైజర్స్ గురించి, బయోఫెర్టిలైజర్స్ గురించి, వాటన్నిటి గురించీ చెప్పడం జరిగింది. వాటికి సంబంధించిన ఇన్‌గ్రీడియంట్స్‌ను ప్రభుత్వమే సబ్సిడీతో రైతులకు అందించే స్కీమ్ ఏమైనా ఉందా అని ఈ సందర్భంగా నేను కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ః కె. గోవర్ధన్ రెడ్డి గారూ..

శ్రీ కాకాని గోవర్ధన రెడ్డి (సర్వేపల్లి)ః అధ్యక్షా, ప్రధానమైన సమస్య ఏమంటే రైతులకు సబ్సిడీ మీద ఎరువులు అందించాల్సిన పరిస్థితి. ఒకసారి మనం చూస్తే దాదాపుగా డి.ఎ.పి. వెయ్యి రూపాయలు పెరిగింది. పాస్ఫేట్, సూపర్ పాస్ఫేట్ ఇవన్నీ కూడా 168.25 శాతం పెరిగాయి. స్వామినాథన్ కమిటీ స్పష్టంగా వ్యవసాయ ఉత్పత్తులకు మద్దతు ధరలు, వ్యవసాయ ఖర్చులకు అదనంగా 50 శాతం కలిపి ప్రకటించాలని పేర్కొనడం జరిగింది. వరికి 17.74 శాతం, వేరుశెనగ 37.3 శాతం మద్దతు ధర పెంచారు కానీ, ఎరువులు మాత్రం దాదాపు 200 శాతానికి పెరిగాయి. కాబట్టి, బహిరంగ మార్కెట్‌లో వీటిమీద దృష్టిపెట్టి విత్తనాల రేట్లను తగ్గించాల్సిన పరిస్థితి ఉంది. డా.వై.ఎస్. రాజశేఖర్ రెడ్డిగారు బి.టి.ప్రత్తి విత్తనాలను బహిరంగంగా రూ.1800లకు మార్కెట్‌లో అమ్ముతుంటే, సుప్రీం కోర్టు వరకూ వెళ్లి పోరాడి రూ.650 లకే ఇప్పించిన ఘనత డా.వై.ఎస్. రాజశేఖర్ రెడ్డిగారిది. కాబట్టి ఈరోజు మనకు సరిపడా విత్తనాలను, ఎరువులను సబ్సిడీలో అందించనప్పుడు బహిరంగ మార్కెట్‌లో వ్యాపారులు రైతులను దోచుకుంటున్నారు కాబట్టి, దీనిమీద మరింత దృష్టి పెట్టి విత్తనాలకు, ఎరువులకు మరింత సబ్సిడీని పెంచి, రైతాంగాన్ని ఆదుకోవాలని గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ః కె. ఈరన్నగారూ..

శ్రీ కె. ఈరన్న (మడకసిర)ః గౌరవ సభాపతికి, సభ్యులకు మొట్టమొదటిగా నమస్కారం చేస్తూ, గౌరవ సభ్యులు విశ్వేశ్వరరెడ్డిగారు మాట్లాడుతూ ఎరువులు, ఫెర్టిలైజర్స్ గురించి మాట్లాడారు. 2014వ సంవత్సరం ఖరీఫ్ పంటకు గాను, రాష్ట్రంలో సకాలంలోనే విత్తనాలను, ఎరువులను సరఫరా చేశారు. కానీ దురదృష్టవశాత్తు సకాలంలో వర్షాలు పడలేదు. కాబట్టి ప్రభుత్వం రైతులకు పత్యామ్నాయ పంటగా ఎరువులను, విత్తనాలను సరఫరా చేయాలి. ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తారని రైతులు, ప్రజలు ఇప్పటికే మంచి నాయకున్ని ఎన్నుకున్నారు.

(ట్రెజరీ బెంచ్ నుంచి చప్పట్లు) – (ప్రతిపక్షం నుంచి అంతరాయం)

గౌరవ ప్రతిపక్ష సభ్యులు వినండి.. రైతులను అభివృద్ధి చేసే విషయంలో ఈ ప్రభుత్వం ముందు ఉంటుంది. గత ప్రభుత్వం గురించి మీరు కొద్దిగా ఆలోచించండి. గత ప్రభుత్వంలో రైతులు ఎరువులు తీసుకొనేందుకు 'క్యూ' పాటిస్తే, లాఠీ చార్జ్ చేసిన ఘనత గత ప్రభుత్వానిది కాదా అని ఈ సభా ముఖంగా అడుగుతున్నాను. ఏది ఏమైనా రైతులకు విత్తనాలు, ఎరువులను సకాలంలో సరఫరా చేయడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని మనవి చేస్తూ, సెలవు తీసుకొంటున్నాను.

మిస్టర్ స్పీకర్ః జంకె వెంకట రెడ్డి గారూ..

శ్రీ జంకె వెంకటరెడ్డి(మార్కాపురం)ః అధ్యక్షా, ఈరోజు విత్తనాలను, ఎరువులను సరఫరా చేసే దాంట్లో నకిలీవిత్తనాలు, నకిలీ ఎరువులు, క్రిమిసంహారక మందులను సరఫరా చేస్తున్న దళారులను అరికట్టాలని, వాళ్లమీద ఏమైనా చర్యలు తీసుకొంటున్నారా? విత్తనాలు ఇవ్వటానికి కూడా ఇవాళ ఏడు లక్షల మందే లబ్దిదారులున్నారు. లబ్దిదారులని ఇంకా పెంచి మా కరవు ప్రాంతంలో ఉన్న రైతులకు ఇవ్వవలసిందిగా కోరుతున్నాను.

అలాగే ఈనాడు ఎరువులు ఇచ్చేటప్పుడు కూడా ఆ డిపోల నుంచి నిఘా పెట్టి, అక్కడ ఎవరెవరికి అందుతున్నాయో, లేక ఎవరంటే వాళ్లకిస్తే, వాళ్లు తీసుకెళ్లి మరలా మధ్యలో అమ్మడం కూడా జరుగుతుంది. కాబట్టి, ఈనాడు మంచి విత్తనాలు, ఎరువులు, క్రిమిసంహారక మందులు ఇచ్చి, రైతులను ఆదుకోవలసిందిగా కోరుకుంటూ, మా ప్రకాశం జిల్లాలో ఎంతమంది లబ్దిదారులున్నారు? ఎన్ని క్వింటాళ్ళ విత్తనాలు, ఎరువులు సరఫరా చేశారో దయచేసి తెలియజేయాలని మీద్వారా కోరుతున్నాను.

MR. SPEKAER: Minister for Agriculture.

...

శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు(చిలకలూరిపేట)ః అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ విశ్వేశ్వర రెడ్డి గారు అడిగిన ప్రశ్నకు సమాధానం – వేరుశనగ విత్తనాలు 2012 సంవత్సరంలో రూ.105.99 కోట్ల విలువ గల 5,00,007 క్వింటాళ్ళు; 2013 సంవత్సరంలో రూ.84.20 కోట్ల విలువ గల

4,06,000 క్వింటాళ్ళు; 2014 సంవత్సరంలో రూ.29.43 లక్షల విలువ గల 1,78,000 క్వింటాళ్ళు సబ్సిడీ ధరపై పంపిణీ చేయడం జరిగింది.

శ్రీ విశ్వేశ్వర రెడ్డి గారు మాట్లాడుతూ, విత్తన ధరల్లో వ్యత్యాసాలుంటున్నాయి; వాటి ధరను ఏవిధంగా నిర్ణయిస్తారు అని ప్రశ్నించారు. ఏ పంటైనా, అది వరి గానీ, అపరాలు గానీ, వేరుశనగ గానీ ... పంట కోత సమయంలో అధికంగా మార్కెట్ యార్డుకు వచ్చినపుడు, మార్కెట్‌లో ఏదైతే ధర ఉందో దానికి అదనంగా 30 శాతం కలిపి, కొనుగోలు ధరను నిర్ణయించడం జరుగుతుంది. విత్తన కొనుగోలు ధరకు, విత్తన శుద్ధికి అయ్యే ఖర్చులు, ప్యాకింగ్‌కు అయ్యే ఖర్చులు, రవాణాకు అయ్యే ఖర్చులు, డీలర్స్‌కు ఇచ్చే పర్సెంటేజ్‌లు, కార్పొరేషన్ ఇతర ఖర్చులు... మొదలగు ఖర్చుల కొరకు 30శాతం అదనంగా కలిపి విత్తనాలు పంపిణీ చేయడం జరుగుతోంది. అపరాలు పంటకు 20శాతం అదనంగా తీసుకొనబడుతోంది. వేరుశనగకు అయితే, మార్కెట్ ధరకు అదనంగా రూ.600లు కలిపి, ధర నిర్ణయించడం జరుగుతోంది.

అదేవిధంగా కాటన్ పంట విషయానికొస్తే, మోనోశాంటో కంపెనీకి మరియు సీడ్ కంపెనీలకు మధ్య కేసు జరుగుతూ ఉంది. ప్రస్తుతం హైకోర్టులో ఉంది. బి.టి.కాటన్ విషయానికొస్తే, 2వ రకం రూ.930లు/గ్రా.450లు, 1వ రకం రూ.830లు/గ్రా.450లు. 2011-12 సంవత్సరం నుంచి ఒకేరకమైన ధర కొనసాగుతూ ఉంది. దానిలో బి.టి.2వ రకానికి రూ.90లు, బి.టి.1వ రకానికి రూ.50లు రాయల్టీగా సీడ్ కెంపెనీలు, సాంకేతిక సరఫరా కంపెనీ(మోనోశాంటో కంపెనీ)కి చెల్లిస్తూ ఉన్నాయి. ఇది కూడా హైకోర్టులో ఉంది.

అదేవిధంగా శ్రీ గోవర్ధన రెడ్డి గారు ధరలు పెరిగాయి కాబట్టి, సబ్సిడీని ఇంకా పెంచాలి అని అడిగారు. గత యూ.పీ.ఏ. ప్రభుత్వంలోనే ఫెర్టిలైజర్స్ మీద సబ్సిడీ తగ్గించడం వల్ల ధరలు పెరగడం జరిగింది. సబ్సిడీ విషయం మొత్తం కేంద్ర ప్రభుత్వ పరిధిలోనే ఉంది. రాష్ట్ర ప్రభుత్వ కాంపొనెంట్ ఈ విషయంలో లేదు. అదేవిధంగా గౌరవ శాసనసభ్యులు శ్రీ ఈరన్న గారు కూడా మాట్లాడారు. అవన్నీ కూడా సరఫరా చేస్తాం. అదే విధంగా, శ్రీ జంకె వెంకట రెడ్డి గారు మాట్లాడుతూ నకిలీ విత్తనాలమీద చర్యలు తీసుకోవడం జరిగిందా అని అడిగారు. నకిలీ విత్తనాల గురించిన సమాచారం తెలియజేయడానికి జిల్లాల్లో టోల్ ఫ్రీ నెంబర్లను కూడా ఇవ్వడం జరిగింది. రాష్ట్రస్థాయిలో నకిలీ విత్తనాలు, సబ్ స్టాండర్డ్ విత్తనాలు, expired విత్తనాలు ఉన్నాయని, అమ్ముతున్నారని సమాచారం ఎక్కడనుండి వచ్చినా, విజిలెన్స్‌శాఖ ద్వారాగానీ, డిపార్టుమెంటల్ స్క్వాడ్ ద్వారాగానీ, వెంటనే దాడులు చేయడమే కాకుండా, కేసులు బుక్ చేయడం జరుగుతోంది. ఈ విషయంలో ప్రభుత్వం వెనకడుగు వేసే ప్రసక్తే లేదు. సీరియస్‌గా చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

**మిస్టర్ స్పీకర్ః క్వశ్చన్ నెం.73 (66). మినిస్టర్ ఫర్ మెడికల్ అండ్ హెల్త్.**

**ప్రశ్న నెం.73 (66)**

**సర్వశ్రీ గొల్లపల్లి సూర్యారావు – ఎం.ఎల్.ఏ.**

**గౌరవనీయులైన ఆరోగ్యం, వైద్య, కుటుంబ సంక్షేమ శాఖామంత్రి గారు, దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా.**

అ) ఎయిడ్స్‌పై అవగాహన కల్పించడానికి 'ఆశా' కార్యకర్తలను ప్రభుత్వం నియమించిన విషయం వాస్తవమేనా?
ఆ) అయితే, 'ఆశా' కార్యకర్తలకు జీతభత్యాల చెల్లింపుకు గల మార్గదర్శకాలు;
ఇ) 'ఆశా' కార్యకర్తలు వారి జీతాలను పెంచమని ఆందోళన చేస్తున్నారా?;
ఈ) అయితే, వారి జీతభత్యాలను ఏ మేరకు పెంచడమవుతుంది?

**ఆరోగ్యం, వైద్య, కుటుంబ సంక్షేమ శాఖామంత్రి డా.కామినేని శ్రీనివాస్ ః**

అ) అవునండీ.
ఆ) ఆశా కార్యకర్తలు ఉద్యోగులు కానందున జీతభత్యములు చెల్లించుట లేదు. 'ఆశా' కార్యకర్తల యొక్క పనితీరు ప్రాతిపదికన ప్రోత్సాహకాలు చెల్లిస్తున్నారు.
ఇ) లేదండీ.
ఈ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

మిస్టర్ స్పీకర్ః గొల్లపల్లి సూర్యారావు గారు.

శ్రీ గొల్లపల్లి సూర్యారావు (రాజోలు)ః ధన్యవాదములు అధ్యక్షా. ఈ 'ఆశా' వర్కర్లు ప్రైమరీ హెల్త్ సెంటర్లలో పనిచేస్తుంటారు. వీరిని ఆరోగ్య కార్యకర్తలు అనికూడా పిలుస్తుంటారు. 10 సంవత్సరాల క్రితం ఉన్నటువంటి భయంకరమైన ఎయిడ్స్ వ్యాధి నిర్మూలన కోసం, ఆ వ్యాధి గురించి ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చి, ప్రజలు ఈవ్యాధి బారిన పడకుండా ఉండేందుకు, ప్రచారం చేయుట నిమిత్తం ఉపయోగించుకునేందుకు, ఈ 'ఆశా' కార్యకర్తలను నియమించారు. వారికి నెలకు ప్రోత్సాహకాల క్రింద రూ.300ల నుంచి రూ.600ల వరకు ఇస్తున్నారు. ఈ ఆర్థిక ప్రోత్సాహకాలు వారి జీవితావసరాలకు ఏమాత్రం సహకరించే విధంగా లేవు.

ఈ 'ఆశా' వర్కర్లు మన ఆంధ్రప్రదేశ్‌లో సుమారు 5వేల నుండి 6 వేల దాకా పనిచేస్తున్నారు. తూర్పుగోదావరి జిల్లాలో సమారు 1500ల మంది పనిచేస్తున్నారు. వీరికి అన్ని అర్హతలు ఉన్నందున, ప్రోత్సాహకాలిచ్చే పద్ధతిలో కాకుండా, వారిని ఏ.ఎన్.ఎం.లుగా గుర్తించాల్సిందిగా కోరుతున్నారు. వీరంతా చదువుకున్నటువంటి యువత అధ్యక్షా. కనీసం 10వ తరగతి పాసైన వాళ్ళు. ఈ 'ఆశా' వర్కర్లను ఏ.ఎన్.ఎం.లుగా మార్చే ఉద్దేశం ప్రభుత్వానికి ఏమైనా ఉందా? అని ఈరోజు గౌరవ మంత్రి గారిని నేను అడుగుతున్నాను. ఈరోజున కనీసం 21 కార్యక్రమాలను వీరిద్వారా నిర్వహిస్తున్నారు. విధినిర్వహణలో వీరికి అంటురోగాలు కూడా వస్తున్నాయి. కాబట్టి, వీరికి కనీస బీమా సౌకర్యాన్ని కల్పించాలని, ఈ 'ఆశా' వర్కర్లు కోరుతున్నారు. ఈ విధమైన ప్రతిపాదన ఏమైనా ప్రభుత్వం దగ్గర ఉందా? ఉన్నట్లైతే, ఈ వర్కర్లతో ప్రభుత్వం చర్చించి, తగువిధంగా వీళ్ళని ఆదుకోవలసిందిగా నేను గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ః డా.సునీల్ కుమార్.

డా. ఎం.సునీల్ కుమార్ (పూతలపట్టు)ః నమస్కారం అధ్యక్షా. ఎయిడ్స్ పై ప్రజలకు అవగాహన కల్పించే నిమిత్తం ఈ 'ఆశా' కార్యకర్తలను నియమించినట్లు గౌరవమంత్రిగారు చెప్పారు. పలు కార్యక్రమాల్లో పంచాయితీ లెవిల్లో వీళ్ళ సేవలను వినియోగించుకుంటున్నారు. వీళ్ళు ఒక్క డెలివరీ కేసు తీసుకుని వస్తే, వారికి ప్రోత్సాహకంగా రు.300లు, అలాగే రకరకాలుగా వీళ్ళకి ప్రోత్సాహకాలు ఇస్తూ వీళ్ళతో పని చేయించుకుంటున్నారు. సాధారణంగా గ్రామీణ ప్రాంతాల్లో ఈ ప్రోత్సాహకాల రూపంలో వీరికి నెలకు రూ.1000ల నుండి రూ.1500ల వరకు వస్తోంది. అదే గిరిజన ప్రాంతాల్లోనైతే, వీళ్ళు చాలా ఇబ్బందులు పడుతూ, ఒక్కోసారి వారి స్వంత ఖర్చులు పెట్టుకుని డెలివరీ కేసులను తీసుకువస్తున్న పరిస్థితి ఉన్నందున, గిరిజన ప్రాంతాల్లో పనిచేసే వారికి ప్రోత్సాహకాలను పెంచవలసినదిగా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ః మినిస్టర్ ఫర్ మెడికల్ అండ్ హెల్త్.

శ్రీ కామినేని శ్రీనివాస్(కైకలూరు)ః అధ్యక్షా, మన రాష్ట్రంలో 39వేల మంది 'ఆశా' వర్కర్లు ఉన్నారు. 35 నుంచి 40 సంవత్సరాల వయస్సులో ఉండి, 8వ తరగతి పాసైన వారిని మాత్రమే 'ఆశా' వర్కర్లుగా తీసుకోవడం జరుగుతోంది. వారు ఏ గ్రామానికి ఆ గ్రామంలో స్థానికులై ఉండాలి. గ్రామీణ స్థాయిలో వెయ్యిమందికి ఒకళ్ళు, పట్టణ ప్రాంతాల్లో రెండు వేల మందికి ఒకళ్ళు ఉండాలి. వీళ్ళకి 24 రకాలుగా ప్రోత్సాహకాలు వస్తాయి. గౌరవ శాసనసభ్యులు చెప్పినట్లుగా వాళ్ళకి నెలకు సరాసరి రూ.1000లు వస్తోంది. గౌరవ శాసనసభ్యులు చెప్పినట్లు గిరిజన ప్రాంతాల్లో, ఈ ప్రోత్సాహకాలు తక్కువగా వస్తున్నాయి. ఈవిషయమై ప్రభుత్వం ఆలోచన చేస్తోంది.

మిస్టర్ స్పీకర్: క్వశ్చన్ నెం.217 (67), మినిస్టర్ ఫర్ అగ్రికల్చర్.

**ప్రశ్న నెం.217 (67)**

**సర్వశ్రీ గొట్టిపాటి రవికుమార్, ఆదిములపు సురేష్ - ఎం.ఎల్.ఏ.లు**

**గౌరవనీయులైన వ్యవసాయ శాఖామంత్రి గారూ, దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా.**

అ) వ్యవసాయం నిమిత్తం తీసుకున్న పంటరుణాలు, వ్యవసాయ రుణాలు, బంగారంపై రుణాలు మాఫీ చేయుటకు వాస్తవంగా అవసరమైన మొత్తం ఎంత ; జిల్లాల వారీగా ఆ వివరములెవ్వి ;

ఆ) డ్వాక్రా (ఎస్.హెచ్.జి.) రుణాలు మాఫీ చేయడానికి వాస్తవంగా అవసరమైన మొత్తం ఎంత; జిల్లాల వారీగా ఆ వివరములెవ్వి ;

ఇ) రాష్ట్రంలో అన్ని మండలాలలోను రుణాలను రీ-షెడ్యూలు చెయ్యాలని ప్రభుత్వం యోచిస్తున్నదా లేక దుర్భిక్ష పీడిత మండలాలలో మాత్రమే రుణాలను రీ-షెడ్యూలు చెయ్యాలని భావిస్తున్నాదా ; ఆ వివరములెవ్వి ;

ఈ) రుణాల రీ-షెడ్యూలింగ్ కారణంగా వడ్డీభారం పెరుగుతుందనే విషయం వాస్తవమేనా ; అయినచో ఆ మొత్తమెంత ; ఈ అదనపు భారాన్ని భరించడానికి ప్రభుత్వం వద్ద ఏమైనా ప్రతిపాదన ఉన్నదా?

**వ్యవసాయం, మార్కెటింగ్ మరియు గిడ్డంగులు, పశుసంవర్ధక, మత్స్య శాఖామంత్రి శ్రీ ప్రత్తిపాటి పుల్లారావుః**

అ) ఆర్థిక శాఖ జారీ చేసిన జీ.ఓ.ఎం.ఎస్.నెం.174, తేది.14.08.2014 ప్రకారం సదరు జీ.ఓ.లో జతపరచిన నమూనా ప్రకారంగా సమాచారాన్ని సమర్పించాలని బ్యాంకులను కోరడమైనది. బ్యాంకులు అవసరమైన సమాచారాన్ని సమర్పించే ప్రక్రియలో ఉన్నాయి. అటు పిమ్మట మాత్రమే రుణాల మాఫీకి అవసరమైన వాస్తవ మొత్తం తెలియవస్తుంది.

ఆ) బృందాలను ఆర్థికంగా పటిష్టపరచడానికి, డ్వాక్రా గ్రూపుకు రూ.1,00,000లు మించకుండా కొంత మూలధనాన్ని కల్పించాలని మంత్రిమండలి తీర్మానించింది.

ఇ) విపత్తుకు గురైన శ్రీకాకుళం, విజయనగరం, కృష్ణా, నెల్లూరు జిల్లాల్లో లక్ష వరకు స్వల్పకాల వ్యవసాయ రుణాన్ని రీ-షెడ్యూల్ చేయడానికి బ్యాంకులకు రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా అనుమతిని ఇచ్చింది. ఈ వివరాలు క్రింది విధంగా ఉన్నాయి. శ్రీకాకుళం జిల్లాలో ఉన్న మొత్తం 38 మండలాల్లో రీ-షెడ్యూల్ చేయడం జరిగింది.

విజయనగరం జిల్లాలో ఉన్న మొత్తం 34 మండలాల్లో రీ-షెడ్యూల్ చేయడం జరిగింది. కృష్ణా జిల్లాలో 50 మండలాలుంటే, వాటిలో 46 మండలాల్లో రీ-షెడ్యూల్ చేయడం జరిగింది. నెల్లూరులో 46 మండలాలుంటే, వాటిలో రెండు మండలాల్లో రీ-షెడ్యూల్ చేయడం జరిగింది.

ఈ) అవునండీ. రుణాలు రీ-షెడ్యూల్ చేయడం కారణంగా పడే అధిక వడ్డీ రేటు భారాన్ని భరించే ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలో ఉంది.

మిస్టర్ స్పీకర్: రవికుమార్ గారు.

...

శ్రీ గొట్టిపాటి రవికుమార్ (అద్దంకి): అధ్యక్షా, జీ.ఓ.నెం.174 పేద, మధ్య తరగతి రైతులకు చాలా నిరాశ మిగిల్చిందన్న విషయాన్ని మీ దృష్టికి తీసుకొని వస్తున్నాను. ముఖ్యంగా 31-12-2013కు ముందు రుణాలు పొందిన వారు, 31-12-2014 వరకు రుణాలు చెల్లింపులు చేయని రైతులకు మాత్రం వర్తిస్తుందన్నారు. అనగా జనవరి, ఫిబ్రవరి, మార్చి 2014 నెలలలో రుణాలు చెల్లించిన రైతులకు ఈ రుణమాఫీ వర్తించదని ఆ జీ.ఓ.లో ఉంది. మొన్న ఆంధ్రజ్యోతి పత్రికలో దీని గురించి చాలా పెద్దయెత్తున వార్త వచ్చింది. మంచి రైతులకు మాఫీ లేదు, డిసెంబరు 31లోపు బకాయిలు మాఫీ. మార్చి 31 తరువాత కట్టిన రైతులకు మాత్రం ఊరట. మధ్యలో జనవరి, ఫిబ్రవరి, మార్చి నెలలలో మంచి రైతులు, సకాలంలో రుణాలు చెల్లించిన రైతులకు మాత్రం రుణ మాఫీ వర్తించడం లేదు. దీనిపై మంత్రి ఆలోచించాల్సిన అవసరం ఉంది.

ఎన్నికల ముందు రైతులందరికీ షరతులు లేని రుణ మాఫీ చేస్తామని పదే పదే చెప్పారు. జీ.ఓ.లోని నిబంధనలను పరిశీలిస్తే ఒక సామెత గుర్తుకు వస్తుంది "అశ్వత్థామ హతః కుంజరః" అన్నట్లు ఉంది. రుణ మాఫీ అని పెద్ద ఎత్తున ప్రచారం చేసి ఎన్నికలలో గెలిచిన తరువాత వాటిపై వివిధ రకాల షరతులు పెట్టి లక్ష కోట్ల నుంచి రూ.35,000 కోట్లకు తగ్గించుకుంటూ వస్తున్నారు. మొన్న ఉప ముఖ్యమంత్రి ఈ విషయాలు మీ దృష్టికి తీసుకొని వచ్చినట్లు వివిధ వార్తాపత్రికలలో చూస్తున్నాం. కోనసీమలో కూడా రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఈ మూడు నెలల కాలంలో నీతి, నిజాయతీగా ఎవరైతే రుణాలు చెల్లించినవారున్నారో ఆ రైతులకు కూడా రుణమాఫీ వర్తింపచేయాలని కోరుతున్నారు.

ప్రభుత్వ సహకార సంఘాలలోని చిన్న, సన్నకారు రైతులందరూ రుణాలు పొందుతున్నారు. ప్రకాశం జిల్లాలో సుమారు 89,000 మంది రైతులుంటే సుమారు 40,000 మంది రైతులకు ఈ జీ.ఓ.వల్ల దాదాపు రూ.300 కోట్లు నష్టం జరుగుతుంది. ప్రకాశం జిల్లాలో

170 సొసైటీలు ఉంటే అద్దంకి, పర్చూరు నియోజకవర్గాలలో 70 సొసైటీలున్నాయి. ఈ రెండు నియోజకవర్గాలలో రైతులు చాలా ఇబ్బంది పడుతున్నారు.

MR.SPEAKER: Please conclude.

శ్రీ గొట్టిపాటి రవికుమార్: అధ్యక్షా, జీ.ఓ.ఎమ్మెస్.నెం.174 ప్రకారం ఒక్కొక్క రైతు కుటుంబానికి గరిష్టంగా రూ.1,50,000/-లు మాఫీ చేయాలని ఉంది. సకాలంలో చెల్లించిన రైతులు వడ్డీ రాయితీ కోల్పోతారు, పెనాల్టీగా 10.25 శాతం పీనలైజేషన్ చార్జీలు పడి రైతులకు చాలా భారమవుతుంది. ఆ వడ్డీ ప్రభుత్వం కట్టే ఆలోచన ఏమైనా ఉందా, దానిని ప్రభుత్వం కట్టాలని..(మైక్ కట్ చేయబడింది)

MR.SPEAKER: Your time is over. Please be seated. You have taken enough time. Yes, Suresh Garu..

(శ్రీ గొట్టిపాటి రవికుమార్ ఇంకా సమయం కావాలని సభాపతిని కోరసాగారు)

దీనిపై మాట్లాడడానికి చాలా అవకాశాలు వస్తాయి, సమయం వచ్చినపుడు మాట్లాడండి.

డా.ఎ.సురేష్ (సంతనూతలపాడు): అధ్యక్షా, ఈ ప్రశ్నలో భాగంగా నాలుగు ప్రశ్నలు వేయడం జరిగింది. మేము చాలా స్పష్టంగా అడుగుతున్నాం. ప్రశ్నకు సంబంధించిన పూర్వాపరాలు చెప్పాల్సి వస్తుంది. దానిని మీరు గమనించాలి అధ్యక్షా. ఈ ప్రశ్న ముఖ్యోద్దేశం రుణమాఫీ పరిమాణం ఎంత అని అడిగాం. G.O.Ms.No.174 quoted by Minister are only the operational guidelines. ఈ ప్రశ్నకు సమాధానాన్ని లక్షలాది రైతులు ఎదురుచూస్తున్నారు. ఈ రుణమాఫీకి ప్రభుత్వం ఎంత మొత్తాన్ని ఖర్చు చేస్తుంది, ఎప్పటిలోగా, ఎంత మొత్తం రైతులకు అందుతుంది, వారు చాలా ఆత్రుతతో ఎదురుచూస్తున్నారు.

MR.SPEAKER: Put your question.

DR.A.SURESH: Sir, I am putting the question.

డా.ఎ.సురేష్: అధ్యక్షా, ఎస్ఎల్‌బీసీ అనే ఒక వేదిక ఉంది. ప్రభుత్వానికి రుణమాఫీకి సంబంధించిన సమాచారం ఎస్ఎల్‌బీసీకి బ్యాంకర్లు అందజేశారని వార్తాపత్రికలలో వచ్చింది. వారి సమాచారం మేరకు రైతుల రుణాలు మొత్తం ఆంధ్రప్రదేశ్‌లో రూ.87,612 కోట్లు అన్నారు.

MR.SPEAKER: Suresh garu, please do not give speeches.

DR.A.SURESH: Sir, I am not giving speeches. What I want from the Government is ప్రభుత్వం ఇన్ని శ్వేతపత్రాలు విడుదల చేస్తోంది, రుణమాఫీ గురించి కూడా సభ దృష్టికి తీసుకొని రావాలని...

MR.SPEAKER: Suresh garu, please put your question and conclude.

డా.ఎ.సురేష్‌: అధ్యక్షా, రెండే రెండు ప్రధాన అంశాలు అడిగాం. Regarding Re-scheduling the loans, we have specifically asked the Hon'ble Minister. రీషెడ్యూలింగ్ మీరు చేస్తారా, ప్రభుత్వం నియమించిన కోటయ్య కమిటీ చేస్తుందా? Because, they have clearly mentioned.. 572 కరవు మండలాలకు రీషెడ్యూలింగ్ ప్రతిపాదనలున్నాయన్నారు. అనేక పర్యాయాలు రీషెడ్యూలింగ్‌కు ఆర్‌బీఐ సహకరించడం లేదు, వారు సహకరిస్తే, they have given new definition for re-scheduling. Re-scheduling also is a part of loan waiver. ఈ రోజు మంత్రి గారు సమాధానమిస్తూ 160 మండలాలకు రీషెడ్యూలింగ్ చేయడానికి ఆర్‌బీఐ అనుమతిచ్చిందన్నారు. మిగిలిన వాటికి ఎంత మొత్తం ఉంది? చాలాచోట్ల ఎస్‌ఎల్‌బీసీ ఛైర్మన్...

MR.SPEAKER: Please conclude.

DR.A.SURESH: Sir, one minute, we would like to know the quantum. ఎన్ని వేల కోట్లు అవుతుందో తెలుసుకోవాలి కదా! పాత రుణాలు కడితేనే రీషెడ్యూలింగ్ చేస్తాం. అది రైతులు గానీ, ప్రభుత్వం గాని కట్టినా కొత్త రుణాలు ఇవ్వడానికి అవకాశముంటుందని ఎస్‌ఎల్‌బీసీ ఛైర్మన్ అన్నారు. ఇక్కడ నిధుల సమీకరణ ముఖ్యమైంది. మంత్రి గారు అనేక స్టేట్‌మెంట్స్ ఇచ్చారు. ఎర్ర చందనం అమ్ముతామని..(మైక్ కట్ చేయబడింది)

MR.SPEAKER: You have spoken enough, please be seated,

శ్రీ బోండా ఉమమహేశ్వర రావు(విజయవాడ-సెంట్రల్): రైతులు, డ్వాక్రా మహిళల రుణమాఫీపై గౌరవసభ్యులు మాట్లాడుతున్నారు. రైతు రుణమాఫీకి వ్యతిరేకమని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు శ్రీ జగన్మోహన్ రెడ్డి, వారి సభ్యులు రైతు రుణమాఫీ సాధ్యం కాదని మాట్లాడుతూ రైతులను, డ్వాక్రా మహిళలను తప్పుదోవ పట్టించాలని, వారిని రెచ్చగొట్టాలనే ధోరణిలో మాట్లాడుతున్నారు. ప్రభుత్వం చాలా స్పష్టంగా జీ.ఓను ఇచ్చింది.

(వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుంచి సభకు అంతరాయం)

MR.SPEAKER: Please raise your supplementary.

శ్రీ బోండా ఉమమహేశ్వర రావుః కోటయ్య కమిటీ 45 రోజుల రిపోర్టులో లక్ష రూపాయల వరకు రుణమాఫీ చేయవచ్చునని రిపోర్టు ఇస్తే, గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు లక్ష రూపాయలు రుణమాఫీ చేస్తే 83, 84 శాతం మాత్రమే అవుతుందని నూటికి నూరు శాతం లేదా 98 శాతం రైతులకు రుణమాఫీ జరగాలని రూ.1,50,000/-లు అయినా పరవాలేదని ప్రభుత్వం రుణమాఫీ చేసిందన్న విషయాన్ని ఈ సందర్భంగా సగౌరవంగా తెలియజేస్తున్నాను. (అధికారపక్ష శాసనసభ్యులు బల్లలు చరిచారు)

(వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు శ్రీమతి రోజా తన సీటులో నిలబడి (మైక్ లేకుండా) మాట్లాడుతూ రైతులను కొట్టించి, వారిని జైళ్ళో పెట్టిన చరిత్ర తెలుగుదేశం పార్టీదే అన్నారు)

...

శ్రీ బొండా ఉమా మహేశ్వర రావుః అట్లాగే డ్వాక్రా సంఘాలకు లక్ష రూపాయల వరకు రుణ మాఫీ ఇచ్చిన ఘనత మా తెలుగుదేశం పార్టీకే దక్కింది.

(వైఎస్సార్సీపీ సభ్యులచే అంతరాయం )

MR.SPEAKER: Please be seated. దయచేసి కూర్చోండి.....

శ్రీ బొండా ఉమామహేశ్వర రావుః అధ్యక్షా, భారత దేశంలోనే ఎక్కడా లేని విధంగా మొట్టమొదటిసారిగా డ్వాక్రా మహిళా సంఘాలకు చెందిన ఆడపడుచులకు పొదుపు సంఘాల ద్వారా మహిళల ఆర్థిక పరిస్థితులు మెరుగవ్వాలని ఈ డ్వాక్రా సంఘాలు అప్పట్లో పెట్టిందే మా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు అని గుర్తుచేస్తున్నాను.(మైకు ఆపు చేయబడింది.)

MR.SPEAKER: Yes, Minister for Agriculture.

శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు(చిలకలూరిపేట)ః అధ్యక్షా, గౌరవ సభ్యులు రవికుమార్ గారు జనవరి నుంచి మార్చిలోపు తీసుకున్న రుణాల గురించి ప్రశ్నించడం జరిగింది. జీవోలో స్పష్టంగా పేర్కొన్నవిధంగా డిసెంబర్ 31,2013 వరకు తీసుకున్న రుణాలకు ఈ రుణమాఫీ పథకం వర్తిస్తుంది. మార్చి 31 వరకు రుణాలు చెల్లించని వారికి కూడా రుణమాఫీ జరుగుతుంది. జనవరి నుంచి మార్చి 31 లోపు రుణాలు తీసుకొని కట్టిన వారికి కాని, లోన్స్ రీషెడ్యూల్ చేసిన వారికి కాని అవి కోఆపరేటివ్ బ్యాంక్స్ నుంచి కావచ్చు, ఇతర బ్యాంక్స్ నుంచి కావచ్చు, వాటికి కూడా జెన్యూన్‌గా వున్న ఫార్మర్స్‌కి, ఫ్రెష్‌గా తీసుకున్న రుణాలు కాకుండా గతంలో తీసుకొని జనవరి నుంచి మార్చి31 లోపు తీసుకొని కట్టి ఉన్నా, రీషెడ్యూల్ చేసినా వాటికి కూడా ఈ రుణమాఫీ పథకం వర్తిస్తుంది. దీనిలో ఎటువంటి కన్‌ఫ్యూజన్ లేదు. ఈ రుణ మాఫీ పథకం కిందకు మొత్తం రైతులు 42 లక్షల 63 వేల మంది అనగా 96 శాతం మంది రైతులు అంటే రూ.1,50,000 లోపు రుణాలు తీసుకున్న వారు ఈ రుణ మాఫీ పథకం

కిందకు వస్తున్నారు. మా గౌరవ ముఖ్యమంత్రి గారు తీసుకున్న ఈ నిర్ణయం భారతదేశంలోని ఏ ఇతర రాష్ట్రంలో ఏ ముఖ్యమంత్రి తీసుకున్న దాఖలాలు లేవు. మన దేశంలోని 29 రాష్ట్రాలలో కేంద్ర ప్రభుత్వం భాగస్వామ్యం లేకుండా కేవలం రాష్ట్ర ప్రభుత్వాలు భరించిన దాఖలాలు ఈ దేశ చరిత్రలోనే లేవు. తెలుగుదేశం ప్రభుత్వం మాత్రమే ఇలాంటి నిర్ణయం తీసుకుందని నేను గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. అంతే కాకుండా బంగారం మీద తీసుకున్న రుణాలను మాఫీ చేసిన ఘనత కూడా ఈ భారత దేశంలో ఎక్కడా లేదని, ఏ ప్రభుత్వం కూడా నిర్ణయం తీసుకోలేదు. అంతేకాకుండా బంగారం మీద కూడా రుణాల మాఫీ చేసిన ఘన చరిత్ర దేశంలో తెలుగుదేశానికే దక్కుతుంది. అదేవిధంగా లక్షా యాభై వేల రూపాయల వరకు రుణాలు కట్టని వారికే కాకుండా కట్టిన వారికి కూడా రుణమాఫీ పథకం వర్తింప చేసిన ఘనత ఈ దేశ చరిత్రలో ఏ ఒక్క రాష్ట్ర ప్రభుత్వానికి లేదు. అది ఒక మా తెలుగుదేశం ప్రభుత్వానికే దక్కుతుందని, అది మా గౌరవ ముఖ్యమంత్రి గారు తీసుకున్న నిర్ణయం మాత్రమేనని, అది ఈ దేశ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖింపబడగలదని నేను ఈ సందర్భంగా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. (అధికార పక్ష సభ్యుల నుంచి హర్షధ్వానాలు )

**MR.SPEAKER: Question No. 280(68) is postponed at the request of the Member.**

**On Question No. 104(69), the leave of option is granted to the concerned Minister. Question No. 104(69) is postponed at the request of the Member.**

**Question No.79(70) is postponed at the request of the Member.**

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి (పులివెందుల): అధ్యక్షా, వ్యవసాయం నిమిత్తం తీసుకున్న పంట రుణాలు, వ్యవసాయ రుణాలు, బంగారంపై రుణాలు మాఫీ చేయుటకు వాస్తవంగా అవసరమైన మొత్తం ఎంత? జిల్లాల వారీగా ఆ వివరాలేవి? అన్నది ప్రశ్న. క్లియర్‌కట్‌గా స్టేట్ లెవెల్ బ్యాంకర్స్ కమిటీ మీటింగ్‌లో 87 వేల కోట్ల రూపాయల మేరకు వ్యవసాయ రుణాలున్నాయని, రూ.14 వేల కోట్ల మేరకు డ్వాక్రా రుణాలున్నాయని, ఎవరెవరికి ఎంతెంతున్నాయని కూడా క్లియర్‌కట్‌గా రాస్తూ వచ్చారు. అలా రాసినప్పటికి కూడా మీరు ఎలక్షన్ మేనిఫెస్టోలో, హామీలో మీరిచ్చిన దానికి డీవియేషన్ తీసుకుంటూ కేటాయింపులు పూర్తిగా తగ్గించే విధంగా మీరు పరిమితులు విధిస్తూ జీవోలను ఇష్యూ చేశారు. అధ్యక్షా, we are staging, I want to stage a walk out on this. That's why, I am asking for a couple of minutes. అందుకే రెండు నిమిషాలన్నా ఎక్కువ మాట్లాడే అవసరం కూడా లేదు. అందుకే we are staging walkout..... ఇవ్వాళ కూడా పరిమితులు విధిస్తూ దానిని పూర్తిగా ఎలా తగ్గించాలన్న ఆలోచనతో జీవో రిలీజ్ చేస్తున్నారు. రైతుల గురించి పట్టించుకునే పరిస్థితి లేదు. చివరికి ఆ పరిమితుల ప్రకారం కూడా ఎంత సొమ్ము ఇస్తున్నారు......

MR.SPEAKER: Please be brief.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డిః ఎప్పట్లోగా ఇస్తున్నారు అంటే కూడా దానికి సమాధానం లేనే లేదు. బడ్జెట్ కేటాయింపుల్లో కూడా లక్షా రెండు వేల కోట్ల రూపాయలకు సంబంధించి కేవలం ఐదు వేల కోట్ల రూపాయలు మాత్రమే మీరు కేటాయింపులు చేశారు. మీ మాటలు నమ్మిన రైతులకు వడ్డీ రూపాన్నే పోయిన సంవత్సరం లక్షకు పన్నెండు వేల రూపాయల చొప్పున వడ్డీ, ఈ సంవత్సరం మీరు మళ్లీ బడ్జెట్‌లో వడ్డీలకు కేటాయింపులు చేయని కారణంగా మరో పన్నెండు వేల రూపాయల వడ్డీ కలిపి మొత్తం రు. 24 వేల చొప్పున లక్షకు రు. 24 వేల వడ్డీ ఎవరు కడతారని ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. దానికి సమాధానం లేదు. అధ్యక్షా, మాటి మాటికీ సత్యదూరమైన మాటలు చెబుతున్నారు. దానిని క్లారిఫై చెయ్యాల్సిన అవసరముంది. అధ్యక్షా, ఇది మా మేనిఫెస్టో.( అంటూ కొన్ని కాపీలను సభలో చూపిస్తూ ) మా మేనిఫెస్టోలో మేం రాశాము.

MR.SPEAKER: You are not supposed to mention your Agenda. Please conclude. You are not supposed to make speeches on this subject.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డిః అధ్యక్షా, నాలుగే నాలుగు లైన్లు అధ్యక్షా,రాష్ట్ర ప్రభుత్వాలు దారుణంగా విఫలమైనందువల్ల, అన్నదాతలు రుణాల ఊబిలో కూరుకుపోయినందువల్ల, వారిని ఆదుకోవడానికి సరికొత్త రుణమాఫీ పథకాన్ని ప్రకటించాలని కేంద్ర ప్రభుత్వాన్ని వైయస్సార్‌సీపీ పలుమార్లు కోరింది. మరోసారి రుణమాఫీ చేయాలని కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకొస్తామని మేం పదే పదే మా మేనిఫెస్టోలో చెప్పాం.

MR.SPEAKER: Please conclude.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డిః సాధ్యం కాని హామీలు మీరిచ్చి, మీరిచ్చిన హామీలను నెరవేర్చుకోలేని పరిస్థితుల్లో మీరుండి... (మైకు ఆగిపోయింది.)

అధ్యక్షా, దానికి నిరసనగా మేం వాకౌట్ చేస్తున్నాము.

**(సభలో వున్న వైయస్సార్‌సీపీ సభ్యులు రుణమాఫీ చేయాలి, రుణమాఫీ చేయాలి.. అని నినాదాలు చేస్తూ సభ నుండి బయటికి వెళ్లిపోయారు.)**

శ్రీయనమల రామకృష్ణుడు (ఆర్థిక శాఖా మంత్రి)ః అధ్యక్షా, ప్రధాన ప్రతిపక్షం ఈ యొక్క పాలసీపైన మిస్‌లీడ్ చేయాలనే ప్రయత్నం చాలా చేస్తున్నారు. కాని ప్రజలు, రైతాంగం, డ్వాక్రా గ్రూపులు మిస్‌లీడ్ కావడం లేదు. కాని ఏదోవిధంగా వాళ్లను మిస్‌లీడ్ చేసి రాజకీయ లబ్ది పొందాలని చూసే వారి మాటలను ప్రజలు ఎవరూ నమ్మే పరిస్థితి లేదు. దానికి సంబంధించి నేను రెండు మూడు క్లారిఫికేషన్స్ ఇవ్వదలచుకున్నాను. నా క్లారిఫికేషన్స్ విన్న తరువాత బహుశా ప్రతిపక్షాలు వాకౌట్ చేసి వుంటే బాగుండేది. మేం జీవో ఇష్యూ చేశాం, కొన్ని

కండిషన్స్ పెట్టాం అనే రీతిలో ప్రతిపక్ష నాయకులు మాట్లాడారు. జీవో ఇష్యూ చేశాం. ఆ జీవోలో మేం ఏదైతే కేబినెట్‌లో నిర్ణయం తీసుకున్నామో అవన్నీ అందులో పెట్టడం జరిగింది. అదేవిధంగా లక్షన్నర రూపాయలు అని మంత్రి గారు ఏదైతే చెప్పారో ఆ ప్రకారంగా ఇస్తాము. 174 జీవోలో ఏదైతే వుందో దాన్ని మిస్‌లీడ్ చేస్తున్నారు. డిసెంబర్ నుంచి నుంచి మార్చి లోపల ఎవరైతే జెన్యూన్‌గా పే చేశారో వాళ్లకు కూడా వర్తిస్తుందని మంత్రి గారు చాలా స్పెసిఫిక్‌గా చెప్పారు. మరలా ఒకసారి రీయిటరేట్ చేస్తున్నాను. రెండోది వాకౌట్ చేసిన తరవాత ఆ పార్టీకి సంబంధించిన సభ్యులు మరలా వచ్చి సభలో ఎలా కూర్చుంటారు?

...

మిస్టర్ స్పీకర్ః వారు వాకౌట్ చేయలేదేమో!

శ్రీ యనమల రామకృష్ణుడుః అధ్యక్షా, ఆయన వాకౌట్ చేస్తూ సగం దూరం వెళ్లారు, మరలా ఎలా వెనక్కి వస్తారు? వీరికి ఒక సిస్టం లేదు. వాకౌట్ అంటే, కౌల్ అండ్ షక్దర్ అంటే, రూల్స్ అంటే తెలియదు. ఇంచుమించు బయటవరకు వెళ్లి మరలా వెనక్కి వచ్చి సభలో కూర్చున్నారు. వారందరూ వెళ్లిపోయారు. ఈయన ఒక్కరే వచ్చి సభలో కూర్చున్నారు.

(శ్రీ జ్యోతుల నెహ్రూ గారు తనకు మైక్ ఇవ్వాలని కోరసాగారు)

MR.SPEAKER; Nehru garu, Minister............

శ్రీ యనమల రామకృష్ణుడుః అధ్యక్షా, (సభ్యులు శ్రీ జ్యోతుల నెహ్రూను ఉద్దేశించి) మా నాయకుడు వాకౌట్ చేసిన తరవాత నేను వాకౌట్ చేయలేదని గౌరవసభ్యులను చెప్పమనండి. తర్వాత అడగమనండి. నేను అదే ప్రశ్నకు సమాధానం చెబుతుండగా వారు వాకౌట్ చేయడం మరలా తిరిగి సభకు రావడం కరెక్ట్ కాదు, పార్లమెంటరీ సంప్రదాయం అందుకు ఒప్పుకోదు. మా నాయకుడు వాకౌట్ చేశారు, నేను మాత్రం వాకౌట్ చేయలేదని చెప్పమనండి.

MR.SPEAKER: Minister for Finance.................

శ్రీ యనమల రామకృష్ణుడుః అధ్యక్షా, ఆ ప్రశ్నపై ఇంకా నా సమాధానం పూర్తి కాలేదు. ఆ ప్రశ్న మీదే వివరణ ఇస్తున్నాను. ఒకవేళ ఆ సభ్యులు సభలో ఉండాలనుకుంటే నేను వాకౌట్ చేయలేదని, మా నాయకుడు, మా సభ్యులు వాకౌట్ చెప్పమనండి. గౌరవ ప్రతిపక్ష నాయకులు అస్తమానం రూ.5000కోట్లు రుణ మాఫీ కింద పెట్టారని అంటున్నారు. బడ్జెట్ విధానంలో మొత్తం నిధులు పెడతాం, టోకెన్ గ్రాంట్‌గా పెడతాం, లేదా కొద్ది కొద్దిగా కేటాయింపులు చేస్తాం. ఎంత మొత్తం కేటాయించినప్పటికీ టోకెన్ గ్రాంట్‌గా పెడితే పూర్తిగా పెట్టామనే అర్థం. టోకెన్ గ్రాంట్ ఎందుకు పెడతామంటే ప్రొవిజనల్‌గా పెడతాం కాబట్టి It facilitates the Finance Department to release the entire amount. అందుకు amount పెడతాం. ఒకవేళ పెట్టకపోయినా కూడా సప్లిమెంటంరీ గ్రాంట్‌లో కూడా పెట్టి నిధులు విడుదల చేస్తాం. ఫైనాన్స్

సిస్టమ్‌లో ఉన్న కన్వీనియన్స్ ఆయనకు తెలియదు పాపం. బడ్జెట్ గురించి తెలియకపోవచ్చు. రూ.5000కోట్లు రుణ మాఫీ కింద ఎందుకు పెట్టామో నేను చాలా స్పష్టంగా చెప్పాను. రిజర్వ్ బ్యాంక్ అంగీకరించినా, అంగీకరించకపోయినా మా ప్రయత్నాలు మేం చేస్తున్నాం. మా కమిట్‌మెంట్ మాకుంది. సెక్యూరిటైజేషన్ గురించి ఒక కమిటీ వేశాం, దాని గురించి కూడా ప్రయత్నాలు చేస్తున్నాం. ఈ రెండూ జరిగినా, జరగపోయినా total amount will be borne by the Government in the interest of the entire Farmers' Community… అని మరొకసారి చెబుతున్నాను.

మిస్టర్ స్పీకర్‌: జ్యోతుల నెహ్రూ గారూ.

శ్రీ జ్యోతుల నెహ్రూ (జగ్గంపేట): అధ్యక్షా, శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి గారు చెప్పిన దానికి సమాధానం చెప్పడానికి నేను సిద్ధంగా ఉన్నాను. ఇక్కడ వ్యవసాయ రుణాల రద్దు అన్నప్పుడు దాని మీద క్లారిటీ కోసం మేం నిరసన తెలిపి వాకౌట్ చేసిన మాట వాస్తవం. మంత్రి గారు... (అధికారపక్ష సభ్యుల నుంచి అంతరాయం) వినండి, వినే ఓపిక మీకుండాలి. గౌరవసభాపతి గారు నాకు మైక్ ఇచ్చారు. మాట్లాడే హక్కును కల్పించారు. నేను మాట్లాడడానికి సిద్ధమయ్యాను. నేను ఏమి చెప్పానో విని, ఆలోచించిన తరవాత మీరు కామెంట్ చేయండి. రుణ మాఫీ విషయంపై యావత్ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులం మా నాయకుడి ఆదేశం ప్రకారం వాకౌట్ చేసినది మాత్రం వాస్తవం.

MR.SPEAKER: Nehru garu, please listen to me. Please listen to what I would like to say. You have a right to walk out or else stay in the House. There is no doubt about it. But here the question is, that the House is running on an issue pertaining to a question, you have made in the House. The House is debating on that particular question. If you want to stay, please stay back. మీరు సభలో ఉండాలంటే ఉండండి. Nobody, asked you to walk out. సభలో అదే ప్రశ్న నడుస్తుంది కాబట్టి.. (శ్రీ జ్యోతుల నెహ్రూ నుంచి అంతరాయం) మీరు వాకౌట్ చేయకుండా ఉండాలనే నాతోబాటు ఇపుడు సభలో ఉన్న అందరూ అనుకుంటున్నారు. దాని పీద మీరు క్లారిఫై చేసి మాట్లాడండి. (శ్రీ జ్యోతుల నెహ్రూ నుంచి అంతరాయం) That means you are staging a walk out. వాకౌట్ చేస్తే ఇక్కడ ఎందుకున్నారు?

శ్రీ జ్యోతుల నెహ్రూ: అధ్యక్షా, జరిగిన దానికి కారణం చెబుతాను.

మిస్టర్ స్పీకర్‌: మీ ఇతర సభ్యులు కూడా సభలోకి వస్తున్నారు. Please listen. You are a senior Member. ఇపుడు సభ నుంచి వాకౌట్ చేసిన తరవాత ఆ సబ్జెక్ట్ మీద మీరు మాట్లాడడానికి లేదు. ఇంకా ఏదైనా సబ్జెక్ట్‌పై మాట్లాడాలంటే మాట్లాడండి. (శ్రీ జ్యోతుల నెహ్రూ

నుంచి అంతరాయం) Please listen to me. దయచేసి వినండి. మీకు కొంచెం ఓర్పు కావాలి. మీరు ఏ సబ్జెక్ట్ మీద వాకౌట్ చేశారో దాని మీద మీరు మరలా మాట్లాడదలచుకోకపోతే మీరు కూడా వాకౌట్ చేయాలి. ఆ సబ్జెక్ట్ మీద మాట్లాడదలచుకుంటే మీరు వాకౌట్ చేయనట్లు లెక్క. Let me clarify. నేను క్లారిఫై చేసిన తరవాత.. (శ్రీ జ్యోతుల నెహ్రూ నుంచి అంతరాయం) Please listen to me. వాకౌట్ చేయడం, లేదా సభలో ఉండడం మీ ఇష్టం. You have a democratic right ఆ సబ్జెక్ట్ మీద వాకౌట్ చేశారు. మీరు వాకౌట్ చేసిన తరవాత మరలా లోపలికి వచ్చినపుడు వేరే సబ్జెక్ట్ మీద మాట్లాడాలి తప్ప నిరసన చెప్పి వాకౌట్ చేసిన సబ్జెక్ట్ మీద మాట్లాడకూడదు. ఇంకా ఏదైనా ఉంటే మాట్లాడండి. మీరు నేను వాకౌట్ చేయలేదని చెప్పండి. అగ్రికల్చర్ సబ్జెక్ మీద మాట్లాడండి. మంత్రిగారు సమాధానమిస్తారు. దాని మీద వాకౌట్ చేసి మరలా దాని మీదే మాట్లాడతామని చెప్పడం కరెక్ట్ కాదు. The House is still debating on that particular subject. మీరు వివరణ ఇవ్వాలి. కానీ, మమ్మల్ని వివరణ అడగడం కాదు.

శ్రీ జ్యోతుల నెహ్రూః అధ్యక్షా, నేను క్లారిఫై చేయడానికే అడిగాను. సబ్జెక్ట్ ఏదైనా సభ నుంచి వాకౌట్ చేశాం. ఆ సబ్జెక్ట్‌పై సంబంధిత మంత్రి గారు మాకు అక్కడ టీవీలో కనిపించకపోతే ఆ ప్రశ్న పూర్తయింది, తరవాత ప్రశ్న ఉంది కాబట్టి దాని విషయంలో మా బాధ్యత మేం నిర్వర్తించాలనే ఉద్దేశంతో నేను ఇక్కడకు రావడం జరిగింది. అదే విషయాన్ని శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి మాట్లాడుతున్న సందర్భంలో...

MR.SPEAKER: Kindly remember, మంత్రిగారు సమాధానం చెప్పి కూర్చున్నా కూడా.. (శ్రీ జ్యోతుల నెహ్రూ నుంచి అంతరాయం) మీరు దయచేసి వినాలి...........

**(నేను వాకౌట్ చేస్తున్నానంటూ శ్రీ జ్యోతుల నెహ్రూ సభ నుంచి వెళ్లిపోయారు)**

MR.SPEAKER: It is left to you. వ్యవసాయ శాఖ మంత్రి గారు కూర్చున్న తర్వాత కూడా శాసనసభా వ్యవహారాలు, ఆర్థిక శాఖ మంత్రి గారు talking on that particular subject. So, that particular subject is alive.

శ్రీ యనమల రామకృష్ణుడుః అధ్యక్షా, వారి నాయకుడు వాకౌట్ చేస్తున్నామని చెప్పగా అందరితోబాటు నెహ్రూ గారు కూడా సగం దూరం వెళ్లి వెనక్కి వచ్చారు. ఇద్దరూ కలిసే ఉన్నారా లేక వేరు వేరుగా అయ్యారా అనే అనుమానం వస్తోంది. వారిద్దరి మధ్య టసిల్ నడుస్తుందేమో, గొడవలు నడుస్తున్నాయేమో తెలియదు గానీ ఆయన ఒక వాకౌట్, ఈయన ఒక వాకౌట్ అన్నారు. చట్టసభల్లో ఇలాంటి సంప్రదాయం లేదు.

శ్రీ కాలవ శ్రీనివాసులు(రాయదుర్గం)ః అధ్యక్షా, ప్రతిపక్ష పార్టీకి సంబంధించిన వ్యవహారం చూస్తుంటే ప్రశ్నోత్తరాలలో సదరు ప్రశ్నకు స్పష్టమైన సమాధానం వచ్చిన తరువాత, వారి సభ్యులు కూడా సంతృప్తి చెందిన తరవాత, మీరు మరో ప్రశ్నకు వెళుతున్నామని చెప్పిన తరవాత, ప్రతిపక్ష నాయకుడు మైక్ తీసుకొని మేం వాకౌట్ చేస్తున్నామని చెప్పడం సరైన సాంప్రదాయం కాదు.

...

వాళ్ల మేనిఫెస్టోలో చేయలేమని చెప్పారు కాబట్టి, చంద్రబాబునాయుడు గారు అధికారంలోకి వచ్చిన తరువాత ఖచ్చితంగా ఇది చేస్తాము, చేయబోతున్నామని చెప్పి, జీఓలు ఇచ్చి అమలు చేస్తున్న క్రమంలో వాళ్లు జీర్ణం చేసుకోలేక, రాజకీయ స్వప్రయోజనాల కోసం శాసనసభను ప్రతీక్షణం వాడుకోవడమనేది ప్రజాస్వామ్యంలో సరైన సాంప్రదాయం కాదు. వాళ్లకు అనేక వేదికలున్నాయి. ఇక్కడ అర్థవంతమైన చర్చలు జరగాలి. పరిష్కార మార్గం చూపెట్టాలి. అట్లాంటి వేదికలను రాజకీయ స్వప్రయోజనాల కోసం ప్రతీక్షణం వాడుకోవాలని చూస్తున్న వైఎస్ఆర్‌సిపి వైఖరిని నేను తీవ్రంగా ఖండిస్తున్నాను.

## PAPERS LAID ON THE TABLE

**MR.SPEAKER: Now, papers to be Laid on the Table. Yes, Minister for Finance.**

**SRI YANAMALA RAMAKRISHNUDU (On behalf of Minister for Irrigation): Sir, I beg to lay:**

**“A copy of the 39th Annual Report of the Andhra Pradesh State Irrigation Development Corporation Limited, for the year 2012-2013, as required under Section 619-A of the Companies Act, 1956”.**

## MR.SPEAKER: Now, General Discussion on the Budget.

శ్రీ గొల్లపల్లి సూర్యారావు(రాజోలు)ః స్పీకర్ సార్, ప్రశాంతంగా ఉన్న వదనంతో స్పీకర్ గారు నన్ను పిలవడం చాలా సంతోషంగా ఉంది. తమరు డా.కోడెల శివప్రసాద్‌గా నాకు తెలుసు. శాసన సభ్యునిగా మిమ్మల్ని చూశాను, మంత్రిగా చూశాను. ఈరోజు స్పీకర్‌గా మీలో ఉన్న గొప్ప హ్యూమానిటీని, ప్రశాంతతను చూస్తున్నప్పుడు అధ్యక్షా, ఈ ఆంధ్రప్రదేశ్ ప్రజలు...(నవ్వుతూ)

(ఈ సందర్భంలో వైఎస్ఆర్‌సిపి సభ్యులు సభలోకి ప్రవేశించారు)

అదృష్టవంతులని మీకు నేను సవినయంగా మనవి చేసుకుంటున్నాను. నిన్న తమరి ద్వారా ఈ సభ దృష్టికి తీసుకువచ్చినట్లుగా సుదీర్ఘమైన 30 సంవత్సరాల రాజకీయ అనుభవం కలిగిన, ప్రభుత్వంలో వివిధ శాఖలను...

శ్రీ యనమల రామకృష్ణుడుః అధ్యక్షా, బి.ఏ.సి.లో నిర్ణయించిన ప్రకారం 30.08.2014 తేదీన సెషన్ ఉంది. తేదీ 29.08.2014న వినాయకచవితి తరువాత తేది.30.08.2014న సెషన్ ఉంది. తరువాత ఆదివారం సెలవు. నిన్న, మొన్న ప్రతిపక్ష సభ్యులు గానీ, అధికార పక్ష సభ్యులు గానీ మధ్యలో ఒక్క రోజు సెషన్ ఉండటం వలన వెళ్లి మరలా రావడం, మళ్లా వెళ్లి మరలా రావడం ఇబ్బందవుతుంది కాబట్టి శనివారం కూడా శాసనసభకు సెలవు ప్రకటిస్తే బాగుంటుందని కోరడం జరిగింది. సభ్యుల రిక్వెస్ట్‌ను మీ ముందుంచుతున్నాను. సభ అనుమతిస్తే స్పీకర్‌గారు నిర్ణయం తీసుకొని ఆరోజు కూడా సెలవు ఇవ్వడానికి అవకాశం ఉంటుంది.

మిస్టర్ స్పీకర్ః వినాయకచవితి తరువాత షెడ్యూల్‌లో శనివారం సెషన్ ఉన్నట్లుగా నిర్ణయించాము. సభ్యులందరూ మూడు రోజుల సెలవు ఉంటే బాగుంటుంది, ఊరికి వెళ్లి మరలా తిరిగి రావడం కష్టమవుతుందని కోరారని చెబుతున్నారు. If we will give holiday on Saturday, then three consequetive holidays will come.

(శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డిని ఉద్దేశించి) If you agree, then we will proceed with the proposal of declaring Saturday as holiday

**(ఈ సందర్భంలో ప్రతిపక్ష నాయకులు తమ సమ్మతిని తెలియచేశారు)**

**As per the mood of the House, Saturday has been declared as Holiday.**

శ్రీ గొల్లపల్లి సూర్యారావు(రాజోలు)ః అధ్యక్షా, ఏ ముహూర్తాన తమరు సూర్యారావు అని పిలిచి మాట్లాడమని అడిగారో, మీరు పిలిచిన ముహూర్తం మంచిదే కానీ, నేను నిలబడిన ముహూర్తమే మంచిది కాదేమో...(నవ్వుతూ) చివరకు నేను నిలబడిన తరువాతే మా ఆర్థిక మంత్రిగారు వివరణ కోరడం జరిగింది. బహుశా ఇక నా స్పీచ్ కంటిన్యూ అవుతుందని భావిస్తున్నాను. (నవ్వుతూ)

అధ్యక్షా, సహజంగా ఈ బడ్జెట్ ప్రవేశపెట్టిన ప్రభుత్వం............

(ఈ సందర్భంలో శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి మాట్లాడటానికి అవకాశం ఇవ్వమని కోరసాగారు)

MR.SPEAKER: దయచేసి కూర్చోండి. Please continue Surya Rao garu.... ఇప్పటికే 5 సార్లు కూర్చోబెట్టారని ఆ సభ్యులంటున్నారు. No break please.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి(పులివెందుల)ః అధ్యక్షా, ఆయన స్పీచ్ కానివ్వండి. దాని తరువాత కాల్వ శ్రీనివాసులు గారు మాట్లాడాలనుకుంటే ఆయన స్పీచ్‌ను కూడా కానివ్వండి.

No Problem. నేను ఒకే ఒక రిక్వెస్ట్ అడుగుతున్నాను. I need half an hour to conclude my speech. అది కూడా ప్రజలకు సంబంధించి మేము నిజమైన ప్రతిపక్ష పాత్ర పోషిస్తున్నాము. There are so many Grants. బడ్జెట్ కేటాయింపులకు, చర్యలకు పొంతన లేకుండా ఉంది. సభ ద్వారా ప్రజల తరపున నేను మాట్లాడాలి. అందరూ మాట్లాడిన తరువాతనే నాకు అవకాశమివ్వండి.

మిస్టర్ స్పీకర్ః జగన్మోహన్ రెడ్డి గారూ ఈ కంటెక్స్ట్‌లో మీరు గౌరవ సభ్యుణ్ణి కూర్చోబెట్టి మాట్లాడటం కరెక్ట్ కాదు. Let him continue. No interruptions to his speech. I have already given you time. After his speech, we will look into it.

శ్రీ గొల్లపల్లి సూర్యారావుః అధ్యక్షా, సహజంగా బడ్జెట్ ప్రవేశ పెట్టిన ప్రభుత్వం ఆ బడ్జెట్ చాలా అద్భుతంగా ఉందని చెప్పుకోవడం అది సహజమైన మాట. అదేవిధంగా ప్రతిపక్షాలు కూడా ఇది అంకెల గారడీ అనో, మరొకటి, మరొకటనో చెప్పే సహజమైన ధోరణి ప్రతిపక్షం నుంచి వస్తుంది. కానీ నేను మనవి చేస్తున్నాను. నేను బడ్జెట్‌ను నిశితంగా పరిశీలించి ఈ రాష్ట్ర ప్రయోజనాలు రాష్ట్రంలో ఉన్నటువంటి వివధ సామాజిక వర్గాల యొక్క అభివృద్ధి ముఖ్యంగా వెనుకబడిన ప్రాంతాల యొక్క పురోభివృద్ధికి ఏ రకమైన అంశాలను క్రోడీకరించారనే విషయాన్ని ఆలోచిస్తే గత బడ్జెట్‌తో పోలిస్తే, అనేక బడ్జెట్‌లతో పోలిస్తే ఇది ఒక ఖచ్చితమైన, నిర్దిష్టమైన అభిప్రాయంతో రూపొందించిన బడ్జెట్. శూన్యంలో వున్న ఆంధ్రప్రదేశ్‌ని, ఒక దశా, దిశా లేని ఆంధ్రప్రదేశ్‌ని అద్భుతమైన ప్రపంచంగా తీర్చిదిద్దాలనే ఒక లక్ష్యం ఈ బడ్జెట్‌లో కనబడుతోంది. అధ్యక్షా, విషయం చెప్పకపోతే వాకౌట్... వాకౌట్లు చేసి చేసి డకౌట్... ప్రతిపక్ష నాయకులు బడ్జెట్ స్పీచ్‌ను ప్రారంభించేటప్పుడు ఒక నాట్యగత్తెను ఉదాహరణగా తీసుకున్నారు. ఒక నాట్యగత్తెను ఆమె నాట్యాన్ని అవహేళన చేస్తూ..... ఇక్కడ సినీ లెజెండ్ బాలకృష్ణ గారు మావైపు ఉన్నారు. (ఈ సందర్భంలో "నేను కూడా ఉన్నాను" అని గౌరవ సభ్యురాలు శ్రీమతి ఆర్.కె.రోజా అన్నారు) సినిమా ప్రపంచాన్ని, సినిమా రంగాన్ని అత్యధికంగా గౌరవించే సంప్రదాయం కలిగిన ప్రభుత్వం ఇది. (శ్రీమతి ఆర్.కె.రోజాచే అంతరాయం)

MR.SPEAKER: No interruptions please. No comments please.

శ్రీ గొల్లపల్లి సూర్యారావు(రాజోలు)ః తెలుగుదేశం ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఈ బడ్జెట్ తెలుగుజాతి యొక్క భవిష్యత్తును నిర్దేశంచిన బడ్జెట్‌గా ఈ సందర్భంగా నేను మనవి చేస్తున్నాను. ఈ బడ్జెట్‌లో భారత జాతిని ఏకతాటి మీద నడిపించిన మహాత్మాగాంధీ గారి ఆలోచనా విధానం ఉంది.

...

క్రీస్తు పుట్టక మునుపే ప్రపంచ మానవాళికి సమతావాదాన్ని, మానవీయత , ధర్మబద్ధ పాలనను అందించిన గౌతమ బుద్ధుణ్ని కూడా మా బడ్జెట్‌లో ఉటంకిస్తూ.. భారతదేశ ప్రభుత్వాలు ఎప్పటికీ ప్రజలకు జవాబుదారీతనంగా ఉండాలన్న డా.బి.ఆర్.అంబేద్కర్ గారి మాటను ఆధారం చేసుకొని తయారు చేసిన బడ్జెట్ ఈ బడ్జెట్ అని మీకు మనవి చేస్తున్నాను. ప్రతి బడ్జెట్‌కి ఒక సమగ్రమైన ప్రణాళిక, ఆ ప్రణాళికను అమలు చేసే నిర్ధిష్టమైన అభిప్రాయాలు ప్రభుత్వాలకు ఉండాలనే ఏకైక నిర్ణయంతో, ఈనాడు ఉన్న ఈ బడ్జెట్ యొక్క లక్ష్యంగా, ఆ లక్ష్య సాధన స్వర్ణాంధ్రప్రదేశ్ దిశగా ప్రయాణం చేయలన్న ఆలోచనతో ఈ బడ్జెట్ రూపొందించబడింది.

అంతేకాదు, ఆయన ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ బహుదూరపు బాటసారిగా సుమారు మూడు వేల కిలో మీటర్లు పాదయాత్ర చేసి, ఆనాడు ఉన్న ప్రభుత్వం శాంతిభద్రతల పర్యవేక్షణ సందర్భంగా, మీరు పాదయాత్రను విరమించుకోండి అనేక ప్రాంతాల్లో ఉగ్రవాదం లేక ఇతర అనేక రకాల ప్రమాదాలు పొంచి ఉన్న ఈ సందర్భంలో మీరు పాదయాత్ర చేయొద్దని ఆనాటి ప్రభుత్వం చంద్రబాబు నాయుడు గారికి చెప్పినప్పటికీ, సాహసంతో కొండలు కోనలు అటవీ ప్రాంతాలు, అనేక నక్సలిజం పొంచి ఉన్న ప్రాంతాలను కూడా దాటి సుమారు ఆంధ్రప్రదేశ్ అంతా పాదయాత్ర చేసి, ఆనాటి పాలనలో ఉన్న ప్రజల యొక్క స్థితిగతులను స్వయంగా గమనించి, ఆ అనుభవంతో నిర్మితమైన బడ్జెటు ఈ బడ్జెట్ అని నేను మనవి చేస్తున్నాను.

అంతేకాదు కొన్ని సందర్భాల్లో మా నాయకుడు మాకందరికీ కొన్ని విషయాలు చెప్పే వారు. రాష్ట్రం విడిపోయే ముందు రాష్ట్రంలో ఉన్న పరిస్థితులు మనందరికీ తెలుసు. అన్యాయం జరిగిన మాట వాస్తవం. సరైన సమన్యాయం జరగలేదనే మాట వాస్తవం. ఉన్న అప్పులను విభజించే సందర్భంలో జరిగిన అన్యాయం ఇలాంటి అనేకమైన అస్తవ్యస్థమైన పరిస్థితులు ఈ రాష్ట్రంలో ఉన్నప్పుడు, వాటన్నింటినీ గమనిస్తూ మా నాయకులు ఒక మాట అన్నారు. జీవితంలో ప్రతి మనిషికి ఒక క్రైసిస్ వస్తుంది, క్రైసిస్ వచ్చినప్పుడు ధైర్యంగా నిలబడి ముందుకు సాగగలిగిన పరిస్థితుల కొరకు ఎదురు చూసినప్పుడే ఆ సమస్యల నుంచి, ఆ క్రైసిస్ నుంచి నిజమైన భావాలు వస్తాయి. అప్పుడే నీకు సరైన మార్గం లభిస్తుంది. తద్వారా ఒక పరిపూర్ణమైన లక్ష్య సాధనలో నీవు ముందుకు సాగగలవు. క్రైసిస్ నుంచి పారిపోవడం మంచిది కాదు, క్రైసిస్ వచ్చినప్పుడు ధైర్యంగా నిలబడి ఆత్మవిశ్వాసంతో ముందుకు నడవాలి అనే ఒక గొప్ప మాటను మా నాయకుడు చంద్రబాబు నాయుడు గారు చెప్పిన విషయాన్ని ఈ సందర్భంగా జ్ఞాపకం చేస్తున్నాను. ఈరోజు మనందరం క్రైసిస్‌లో ఉన్నాం. రాష్ట్రానికి ఒక దశాదిశా లేనటువంటి పరిస్థితుల్లో ఉంది. దీనికి ఒక రాజధాని లేదు. రాష్ట్ర ప్రజలకు సరైన నిర్థిష్టమైన ఆదేశాలను జారీ చేయాలంటే అధికారులు.. ఇప్పటికీ ఈ రాష్ట్ర విభజన సందర్భంగా ఏ అధికారి ఎక్కడికి వెళతారనే విషయంలో అయోమయమైన పరిస్థితులు ఉన్నాయి.

మనకు ఇజ్రాయిల్ దేశం గురించి తెలుసు. రెండో ప్రపంచ యుద్ధంలో హిట్లర్ నాయకత్వంలో, ఈజిప్టు యొక్క నాయకత్వంలో 40 దేశాలు ఆనాడు ఉన్న యూదుల మీద యుద్ధం చేశాయి. ఆ యుద్ధానికి చెల్లాచెదురైపోయిన యూదులందరూ ఆత్మ విశ్వాసంతో, సమస్య వచ్చింది కష్టాలొచ్చాయని పిరికి వాళ్లుగా పారిపోకుండా, ధైర్యంగా నిలబడి అనతి కాలంలోనే ఇజ్రాయిలు దేశాన్ని ఏర్పాటు చేసుకొని, ఈరోజున ప్రపంచాన్నే శాశించే దేశంగా, ప్రపంచంలో అత్యంత అధునాతనమైన వ్యవసాయ ఉత్పత్తులను తయారు చేసే దేశంగా తయారయ్యింది. మన రాష్ట్రం కూడా అతిత్వరలో భారతదేశంలో ఉన్న రాష్ట్రాల్లో మెరుగైన రాష్ట్రంగా, మంచి రాష్ట్రంగా, ప్రగతి పథంలో నడుస్తున్న రాష్ట్రంగా ముందుకు నడిపించాలన్న ఏకైక లక్ష్యంతో ఈ బడ్జెట్ రూపొందిచండం జరిగిందనే విషయాన్ని సవినయంగా మనవిచేస్తున్నాను. ఆనాడు కేంద్ర ప్రభుత్వం అనుసరించిన విధానాల వలన, మన రాష్ట్రం చాలా వెనుకబడిన రాష్ట్రంగా తయారయ్యింది. పాలించే రాజధాని లేదు. రాష్ట్రాన్ని సరైన పరిస్థితుల్లో నడిపించడానికి సరైన యంత్రాంగం లేని పరిస్థితుల్లో, అన్ని రకాల మౌలిక సదుపాయాలతో కూడుకున్న రాష్ట్రంగా ఈ రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్లాలనే లక్ష్యంతో చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలోని ఈ ప్రభుత్వం ముందుకు సాగుతుందన్న మాట తమరి ద్వారా మనవి చేస్తున్నాను.

మనం ఈ రాష్ట్ర స్థితిగతులను గురించి ఆలోచిస్తే, గత పాలన వలన ఈ రాష్ట్రం ఏ విధంగా నష్టపోయింది, తెలుగుజాతి ఏ విధంగా నిర్వీర్యమయ్యింది, ప్రపంచాన్నే శాశించగలిగిన శక్తి కలిగిన రాష్ట్రంగా ఉన్న తెలుగు ప్రజలతో కూడిన ఈ రాష్ట్రం, ఏ విధమైన పరిస్థితులోకి నెట్టబడిందనే విషయాలను మనం ఒక్కసారి జ్ఞాపకం చేసుకుంటే, అలాంటి దుర్భరమైన పరిస్థితుల్లోకి నెట్టిన ఆనాటి కేంద్ర ప్రభుత్వం యొక్క విధానాలు, కేంద్ర ప్రభుత్వాన్ని శాశించి లేక నిలదీసే శక్తి సామర్ధ్యాలు కలిగిన పాలకులు ఆరోజున లేకపోవడం వలన మనం ఆ రకమైన అన్యాయానికి గురయ్యాము.

అధ్యక్షా, ఆనాడు చంద్రబాబు నాయుడు గారు సమన్యాయం అనే నినాదంతో, ఈ రాష్ట్రంలో జరుగుతున్న అన్యాయాన్ని వెలుగెత్తి చాటుతున్న ఆరోజుల్లో, సమన్యాయం అన్న మాటను చెబుతుంటే చాలామంది హేళన చేశారు. ఆనాడు ఈ రాష్ట్ర ప్రతిపక్ష నాయకుడిగా ఉన్న చంద్రబాబు నాయుడు గారు, తప్పకుండా న్యాయం జరగాలి, సమన్యాయం జరగాలి, విడిపోయే పరిస్థితులే ఏర్పడితే ఇరువురికీ సరైన న్యాయం జరగాలి, అలాంటి న్యాయం జరగని పరిస్థితులే వస్తే ఎలాంటి విభజన మాకు అక్కరలేదని స్పష్టంగా చెప్పిన విషయాన్ని ఈ సందర్భంగా జ్ఞాపకం చేస్తున్నాను. ఆ సమన్యాయం అన్న ఆ నినాదంలో ఆనాటి గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్న సీనియర్ బీజేపీ లీడర్ మోడీగారు, దానిని గమనించి వారు ప్రధానమంత్రి అయిన వెంటనే, మాకు అందించిన మొట్టమొదటి కానుక పోలవరం ప్రాజెక్టు.

ఎప్పుడో మా చిన్నప్పుడు బాక్రానంగల్ ప్రాజెక్టు గురించి వినేవాళ్లం. ఆ ప్రాజెక్టు బహుళ జాతీయ ప్రాజెక్టుగా భారతదేశ ప్రభుత్వం ప్రతి రూపాయిని వెచ్చించి బహుశా ప్రపంచ దేశాల్లోనే ఒక బలమైన ప్రాజెక్టుగా ఉన్న బాక్రానంగల్ ప్రాజెక్టుకి ఏ మాత్రం తీసిపోని సమానమైన ప్రాజెక్టుగా ఉండే ఒక గొప్ప పోలవరం ప్రాజెక్టును మనకు అందించడం, ఇవేళ ఉన్న కేంద్ర ప్రభుత్వాన్ని ముఖ్యంగా మోడీ గారి నాయకత్వాన్ని, ప్రధానమంత్రిగా మోడీ గారిని, సమన్యాయం అన్న మాటతో పోరాటం సాగించిన ప్రస్తుత గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారిని తెలుగు ప్రజలు ఎప్పటికీ మర్చిపోరు. వాళ్లు ఎప్పటికీ తెలుగు ప్రజల హృదయాల్లో స్థిరమైన సుస్థిరమైన స్థానాన్ని సంపాదించుకున్న నాయకులుగా ఉంటారన్న మాటను మీకు సవినయంగా మనవి చేస్తున్నాను.

**(ప్యానల్ స్పీకర్ శ్రీ కాగిత వెంకటరావు గారు అధ్యక్ష స్థానంలో ఉన్నారు)**

అధ్యక్షా, మేము శ్వేత పత్రాలను విడుదల చేస్తే ప్రతిపక్ష పార్టీ వారు పెద్ద గందరగోళం సృష్టించారు. శ్వేత పత్రాలను విడుదల చేయడం ఏదో తప్పు అన్నట్లు మాట్లాడారు. బహుశా ఆ శ్వేత పత్రాలు గత పాలనను ఎత్తి చూపాలి. గత పాలనతో తెలుగు ప్రజలు ఏ విధంగా అన్యాయానికి గురయ్యారు. తెలుగు ప్రజలు ఏ రకమైన అవమానానికి గురయ్యారనే విషయాన్ని ఈనాడు ఉన్న ప్రజలకు తెలియజేయవలసిన అవసరం ఉంది.

...

శ్రీ గొల్లపల్లి సూర్యారావు: అధ్యక్షా, తెలుగు ప్రజలు మోసపోయి, ఆర్థిక ఇబ్బందులకు గురైన పరిస్థితులను గత కాంగ్రెస్ ప్రభుత్వాల కాలంలో మనం చూశాం. కానీ గతంలో చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా పనిచేసిన కాలంలో ప్రపంచ దేశాల్లో తలెత్తుకు తిరిగే స్థాయిలో ఈ తెలుగు ప్రజలు ఉన్న వాస్తవాన్ని కూడా మనం చూశాం. ఆ తరువాత రాష్ట్రాన్ని పరిపాలించిన కాంగ్రెస్ పార్టీ పాలకుల తప్పిదాల వల్ల రాష్ట్ర ప్రజానీకం చాలా ఇబ్బందులకు గురికావడం జరిగింది. అదే కోవలో రాష్ట్రానికి సేవలందించే ఐ.ఏ.ఎస్. అధికారులు, పెద్ద పెద్ద పారిశ్రామికవేత్తలు, రాజకీయనాయకులు, ప్రసుత్త రీజనల్ వై.ఎస్.ఆర్.సి.పి. అధ్యక్షులు కూడా చివరకు జైలు పాలైన సంఘటనలను మనం చవిచూశాం. ఈనాడు సిగ్గుతో తెలుగుజాతి తలదించుకునేలే గత ప్రభుత్వ పాలకుల తప్పిదాలు వెలుగుచూశాయి.

(ప్రతిపక్షపార్టీ సభ్యులచేత సభకు అంతరాయం)

అలాంటి పరిస్థితుల్లో శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు తిరిగి అధికారం చేపట్టడం జరిగింది. నాకు ఊహా తెలిసి నా 33 సంవత్సరాల సుదీర్ఘ రాజకీయ జీవితంలో చూడనటువంటి సంఘటనలను ఈ మధ్య కాలంలో చూడడం జరిగింది. ఏ రాజకీయ పార్టీ అధ్యక్షుడు కూడా ఇంతవరకు సి.బి.ఐ. విచారణ ముందు నిలబడలేదు. పదహారు మాసాలు జైలులో ఉండలేదు.

ఈ భారత దేశంలో ఆర్థిక నేరాల క్రింద ఎ- 1 ముద్దాయిగా పది కేసుల్లో ఉన్నటువంటి వ్యక్తి వల్ల తెలుగు జాతి యొక్క గౌరవం, ప్రతిష్ట అప్రతిష్టపాలు కావడం జరిగింది.

(ప్రతిపక్షపార్టీ సభ్యులచేత సభకు అంతరాయం)

మనిషి అన్న తరువాత కష్టాలొస్తాయి. క్రైసిస్ వస్తాయి. కష్టాల్లో మీరు నిలదొక్కుకోండి. మీరు ఆత్మవిశ్వాసంతో ఉండండి. ఆత్మస్థైర్యంతో మీరు ముందుకు నడవండి తప్పకుండా మీకు క్రైసిస్ నుండి సమాధానం దొరుకుతుంది, మీకు మంచి భవిష్యత్తు ఉంటుందనేటటువంటి మాటలను చెప్పినటువంటి వ్యక్తి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు.

అధ్యక్షా, ప్రతిపక్షపార్టీ సభ్యులు చెబుతున్న మాటలు వాస్తవమే. నేను గతంలో కాంగ్రెస్ పార్టీలో, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో పనిచేశాను. డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి గారి హయాంలో కాంగ్రెస్ పార్టీలో నేను పనిచేసిన మాట వాస్తవమే. "కాంగ్రెస్ పార్టీలో ఎప్పుడైనా ఎవరికైనా అధికారం వస్తే, వ్యక్తులకు ఏదైనా పదవి వస్తే, ఆ పదవి ద్వారా నీవు ప్రజాసేవ చేయమని కాదు, ఆ పదవి ద్వారా నీ బతుకుతెరువు కోసం బాటలు వేసుకోవాలని, ఆస్తులను సంపాదించుకోవాలనే" నినాదాన్ని ఆనాటి దివంగత ముఖ్యమంత్రి గారైన డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి గారి నోటి నుంచి వచ్చిన మాటను నేను విన్నాను.

(ప్రతిపక్షపార్టీ సభ్యులచేత సభకు అంతరాయం)

అందుకే ఈ తెలుగుజాతికి ఇటువంటి దుర్గతి పట్టిందనే విషయాన్ని సభ దృష్టికి తీసుకువచ్చే ప్రయత్నాన్ని నేను చేస్తున్నాను. నేను ప్రసంగించేటప్పుడు ఇలా అభ్యంతరపెట్టడం చాలా దురదృష్టకరం.

(ప్రతిపక్షపార్టీ సభ్యులచేత సభకు అంతరాయం)

చైర్మన్: దయచేసి సభ్యులు మాట్లాడే సమయంలో ఆటంకం కల్గించకండి. మీకు అవకాశం వచ్చినప్పుడు మాట్లాడండి.

శ్రీ గొల్లపల్లి సూర్యారావు(రాజోలు): అధ్యక్షా, 26 సంవత్సరాల రాజకీయ జీవితంలో డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి గారు కేవలం శాసనసభ్యుడిగా, పార్లమెంట్ సభ్యుడిగా, ప్రతిపక్షనాయకుడిగా 1978వ సంవత్సరం నుండి 2004వ సంవత్సరం వరకు ఉన్నారు. కేవలం ఒకటో, ఒకటిన్నర సంవత్సర కాలం మాత్రమే మంత్రిగా పనిచేసిన అనుభవం కల్గినటువంటి రాజశేఖరరెడ్డి గారు 2004వ సంవత్సరంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పుడు రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించడం జరిగింది. కానీ వారి హయాంలో రాష్ట్రం మరొక 30

సంవత్సరాలు వెనక్కువెళ్లిపోయింది. వారి హయాంలో ఆర్థిక నేరాలు, కుంభకోణాలు అనేకం జరిగాయి.

(ప్రతిపక్షపార్టీ సభ్యులచేత సభకు అంతరాయం)

ఏకవాక్యంగా చెప్పాలంటే గతంలో సంపాదించుకున్న రాష్ట్ర ఆర్థిక పురోగతిని, పేదవాడి ఆర్థిక పురోభివృద్ధిని దోచుకునే విధంగా గత పది సంవత్సరాల్లో రాజశేఖరరెడ్డి గారి పరిపాలన జరిగింది. తూర్పుగోదావరి జిల్లాలో జరిగిన ఇసుక కుంభకోణాల విషయమై నేను ఆనాటి ముఖ్యమంత్రి గారైన రాజశేఖరరెడ్డి గారి నోటీసుకు తీసుకువెళ్లిన సందర్భంగా వారు చెప్పిన మాటలను నేను ఈ సందర్భంగా ఊటంకించదలిచాను. "సూర్యారావు, కాంగ్రెస్ పార్టీ ఎప్పుడైనా పదవి ఇస్తే ఆ పదవి ద్వారా నీ బ్రతుకుదెరువు కోసం నీవు ఆలోచించాలి తప్ప ప్రజాసేవ చేయమని కాదు నీకు కాంగ్రెస్ పార్టీ పదవి ఇచ్చేది" అని ఆనాడు వారు చెప్పడం జరిగింది. వారి మాటలను ఈనాడు గుర్తుతెచ్చుకోవడాన్ని చాలా దురదృష్టకరంగా నేను భావిస్తున్నాను. ఆ విధంగా సుడిగుండంలో ఉన్నటువంటి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలనే తపన ఈనాటి ముఖ్యమంత్రి గారిలో స్పష్టంగా కనబడుతోంది.

(ప్రతిపక్షపార్టీ సభ్యులచేత సభకు అంతరాయం)

నిజాలను చెబుతుంటే వాళ్లకెందుకు అంత బాధ. నేను చెప్పే విషయాలు ప్రతిపక్షంలో కూర్చున్న వారికి కూడా బాగా తెలుసు. గతంలో తొమ్మిది సంవత్సరాల పాటు రాష్ట్రాన్ని పరిపాలించినటువంటి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి కాలాన్ని మనం ఈ సందర్భంగా ఒకసారి జ్ఞాపకం చేసుకోవాల్సిన అవసరముంది.

(ప్రతిపక్షపార్టీ సభ్యులచేత సభకు అంతరాయం)

చైర్మన్: దయచేసి ప్రసంగానికి ఆటంకం కల్గించడానికి ప్రయత్నం చేయొద్దండి. సభ్యుడు మాట్లాడుతున్నప్పుడు ఆటంకం కల్గించకూడదు. వారి ప్రసంగాన్ని వినండి మీరు. తరువాత మీకు అవకాశం వచ్చినప్పుడు మీరు చెప్పాలనుకున్న విషయాలను ప్రస్తావించండి. సూర్యారావు గారు మీ ప్రసంగాన్ని కొనసాగించండి.

శ్రీ గొల్లపల్లి సూర్యారావు(రాజోలు): అధ్యక్షా, ప్రపంచంలోనే అత్యంత సంపన్నమైన దేశం అమెరికా దేశం. అట్లాంటి అమెరికా దేశానికి అధ్యక్షుడు, ప్రపంచదేశాలకు నాయకత్వం వహించే నాయకుడిగా శ్రీ బిల్ క్లింటన్ గారు భారత దేశ పర్యటనకు రావడం జరిగింది. పర్యటనలో భాగంగా మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని సందర్శించాలనే కోరికతో వారు మన రాష్ట్రాన్ని సందర్శించడం కూడా జరిగింది. అభ్యుదయ భావాలతో, గ్రామీణ ప్రాంతాలలో నివశిస్తున్నటువంటి మహిళలను చైతన్యపరచి, డ్వాక్రా మహిళలు ఆర్థిక పురోగతి సాధించే

దిశగా మహిళలను ముందుకు నడిపిస్తున్న చంద్రబాబు నాయుడు గారి పాలనను నేను చూడాలి అనే దృక్పథంతో ఎక్కడో అమెరికా రాజధాని వాషింగ్టన్ నుంచి వచ్చినటువంటి దేశాధ్యక్షుడు శ్రీ బిల్ క్లింటన్ గారు రాష్ట్రాన్ని సందర్శించడం జరిగింది. ఏ ఇతర దేశాధ్యక్షులైనా సహజంగా భారత దేశ సందర్శనకు వచ్చినప్పుడు దేశ రాజధాని అయిన న్యూఢిల్లీకి రావడం జరుగుతుంటుంది. కానీ అమెరికా దేశాధ్యక్షుడు శ్రీ బిల్ క్లింటన్ గారు మన దేశ పర్యటనలో భాగంగా మన రాష్ట్రంలోని మారుమూలన ఉన్న చిన్న పల్లెటూరును సందర్శించారు. ఆనాడు గ్రామీణ ప్రాంత స్త్రీలను, డ్వాక్రా మహిళలను బిల్ క్లింటన్ గారికి ఆనాటి ముఖ్యమంత్రి గారైన శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు పరిచయం చేశారు. బిల్ క్లింటన్ గారితో పాటు వారి సతీమణి గారు కూడా రాష్ట్ర సందర్శనకు ఆనాడు రావడం జరిగింది. ఆ సందర్భంగా బిల్ క్లింటన్ గారు గ్రామీణ మహిళలు చేస్తున్న యాక్టివిటీస్ గురించి, పనితనాన్ని గురించి, డబ్బును ఏ విధంగా పొదుపు చేస్తున్న విషయం గురించి, కుటుంబంలో ఏ విధంగా ఆర్థిక పురోగతిని సాధించారనే విషయాన్ని అడగడం జరిగింది. వారు ఇంగ్లీషు భాషలో అడిగిన వాటికి ఆనాటి ఐ.ఏ.ఎస్. అధికారులు తెలుగులో ట్రాన్స్‌లేట్ చేసి గ్రామీణ మహిళలకు తెలియజెప్పడం జరిగింది. అప్పుడప్పుడే రాష్ట్రంలో పునాదులు వేసుకున్న హైటెక్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ద్వారా, అప్పుడప్పుడే ఆ టెక్నాలజీని అర్థం చేసుకునే పరిస్థితుల్లో ఉన్న గ్రామీణ డ్వాక్రా గ్రూప్ మహిళలు కేవలం పది నిమిషాల వ్యవధిలో బిల్ క్లింటన్ గారి డ్రైవింగ్ లైసెన్స్‌ను కంప్యూటర్ నుంచి తీసి వారికి అందించడం జరిగింది. ఆ ఘనత ఆనాటి, ప్రస్తుత ముఖ్యమంత్రి గారికే దక్కుతుందనే విషయాన్ని సభాముఖంగా తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, అదొక్క సంఘటనే కాదు. ప్రపంచంలోనే సాఫ్ట్‌వేర్ రంగంలో పితామహుడు, బిల్‌గేట్స్ కూడా ఆనాడు మన దేశ పర్యటనకు రావడం జరిగింది. సహజంగా బిల్‌గేట్స్ ఇంటర్వ్యూ ఎవరికి కూడా దొరకదు. అలాంటి బిల్‌గేట్స్ దేశ పర్యటనలో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యటనకు వచ్చిన సందర్భంలో ఆనాటి ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు నాయుడు గారిని ప్రక్కన కూర్చోబెట్టుకుని కరచాలనం చేసి మాట్లాడడం జరిగింది. గతంలో తెలుగు విద్యార్థులు ప్రక్కనున్న కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలకు వెళ్లి ఉన్నత విద్యనభ్యశించే పరిస్థితి ఉండేది. ఆ నేపథ్యంలో ఉన్నటువంటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యార్థులు ఇతరరాష్ట్రాలకు ఉన్నత విద్యనభ్యశించేందుకు వెళ్లిపోకుండా ఉండేందుకు హైటెక్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీని రాష్ట్రంలో ప్రమోట్ చేసి విద్యార్థులు ఇక్కడే చదువులు కొనసాగించేందుకు ఆనాటి తెలుగు దేశం పార్టీ ప్రభుత్వం బాటలు వేసిందనడంలో ఎటువంటి సందేహం లేదు. ఆ విషయాన్ని తెలుసుకున్న ప్రపంచ సాఫ్ట్‌వేర్ రంగ పితామహుడు భారత దేశ సందర్శనకు వచ్చారు. చంద్రబాబు నాయుడు గారేమి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సందర్శనకు రమ్మని బిల్ గేట్స్ గారిని కోరలేదు. వారే నేరుగా హైదరాబాద్ నగరానికి వచ్చి సత్యం రామలింగరాజు గారికి ఆనాటి ముఖ్యమంత్రి గారైన శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి మధ్యలో కూర్చోని రాష్ట్రంలో హైటెక్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రంగ విస్తరణకు సంబంధించి మాట్లాడడం జరిగింది. తద్వారా మన రాష్ట్రానికి గొప్ప గౌరవాన్ని

ఆనాటి ముఖ్యమంత్రి గారు సంపాదించిపెట్టారు. తరువాత సత్యం రామలింగరాజు గారి పరిస్థితి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఏ విధంగా మారిందనే విషయాన్ని సభలో లేని గౌరవ ప్రతిపక్ష నాయకుడిని అడగండనే విషయాన్ని మీ ద్వారా ప్రతిపక్షపార్టీ సభ్యులను కోరుతున్నాను.

అధ్యక్షా, ప్రపంచాన్ని శాసించే ప్రపంచ బ్యాంకు ఉంది. ఆనాడు ప్రపంచ బ్యాంకుకు ఉల్ఫిన్స్ అనే వారు అధ్యక్షులుగా ఉండేవారు. ప్రపంచ బ్యాంకు నుండి చాలా దేశాలు, రాష్ట్రాలు ఋణం తీసుకున్నాయి. అలా తీసుకున్న ఋణాన్ని సకాలంలో తిరిగి చెల్లించే దేశాల్లోని భారత దేశంలోని రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఒకటనే విషయాన్ని గ్రహించి, అక్కడకు వెళ్లి చంద్రబాబు నాయుడు గారిని చూడలనే ఆకాంక్షతో ప్రపంచబ్యాంకు అధ్యక్షుడైన ఉల్ఫిన్స్ గారు హైదరాబాద్‌కు వచ్చినటువంటి పాత జ్ఞాపకాలను ఒకసారి గౌరవ సభ్యులు గుర్తుచేసుకోవాలని సభాముఖంగా కోరుతున్నాను. ఢిల్లీకి రావాల్సిన ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడు నేరుగా హైదరాబాద్‌కు వచ్చి రాష్ట్ర ప్రభుత్వాన్ని అభినందించడం జరిగింది. ఆ సంఘటనను ఒకసారి గుర్తుకు తెచ్చుకోమని నేను సభాముఖంగా మరొకసారి ప్రార్థిస్తున్నాను.

(ప్రతిపక్షపార్టీ సభ్యులచేత సభకు అంతరాయం)

చైర్మన్: సభ్యుడిని మాట్లాడనీయండి. ప్రసంగాన్ని అడ్డుకోకండి. మీకు అవకాశం వచ్చినప్పుడు మాట్లాడండి.

శ్రీ గొల్లపల్లి సూర్యారావు: అధ్యక్షా, అటువంటి గొప్ప గౌరవం కల్గిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఎక్కడకు తీసుకుపోయారు? గత పది సంవత్సరాల కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రం నవ్వులపాలైంది. రాష్ట్రంలోని ఉన్నతాధికారులను, రాజకీయ నాయకులను కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం జైళ్ల పాలు చేసింది. ప్రపంచంలో తలెత్తుకు తిరిగే స్థాయిలో ఉన్న తెలుగు జాతి గౌరవం పది సంవత్సరాల కాంగ్రెస్ పార్టీ పాలనలో మంటగలిసిపోయింది. తెలుగు జాతి యావత్తు తలదించుకునేలా కాంగ్రెస్ పాలన రాష్ట్రంలో కొనసాగింది. కోర్టుల చుట్టూ ఐ.ఏ.ఎస్. అధికారులు తిరగడం జరిగింది. ఐ.ఏ.ఎస్. అధికారులంటే మనకందరికి గౌరవం ఉండేది. ఐ.ఏ.ఎస్. అధికారంటే కారణజన్ముడేమో, మేధావేమో అనే భావన మనకు ఉండేది. మనం ఎమ్మెల్యేలమైనా, మంత్రులమైనా, ఏ స్థాయిలో ఉన్నా ఐ.ఏ.ఎస్.అధికారులకు అంత గొప్ప గౌరవాన్ని ఇచ్చే సాంప్రదాయం మనది. కానీ ఆనాటి రాజశేఖరరెడ్డి గారి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో చాలా మంది ఐ.ఏ.ఎస్. అధికారులు జైళ్లపాలయ్యారు.

...

ఐఏఎస్ అధికార్లు అంటే మనందరికి గర్వకారణం గౌరవం. ఐఏఎస్ అధికారిని మనందరం గౌరవిస్తాము. ఒక ఐఏఎస్ అధికారిని చూస్తే ఈయన ఒక కారణ జన్ముడేమో, మేధావి, విద్యావంతుడు గానూ భావించే వారము. మనం ఎంఎల్ఏ అయినా మంత్రులు

అయినా ఎంతటి స్థాయిలో ఉన్నప్పటికీ మనం వారిని గౌరవించాలి. ఆ విధంగా గౌరవం పొందే స్థాయి ఐఏఎస్ అధికారిది. అటువంటిది మన రాష్ట్రంలో ఆనాటి రాజశేఖరరెడ్డి గారి పరిపాలనలో పనిచేసిన ఐఏఎస్ అధికార్లు కోర్టులచుట్టూ తిరుగుతున్నారు. జైలుపాలయ్యారు. మన తెలుగు జాతి తలదించుకునేటట్లు చేశారు.

(వైఎస్ఆర్. కాంగ్రెస్ పార్టీ సభ్యులచే సభకు అంతరాయం )

ఛైర్మన్ ః దయచేసి మాట్లాడనివ్వండి. మీరు మాట్లాడటానికి అవకాశం ఇచ్చినప్పుడు మీరు మాట్లాడండి.

శ్రీ గొల్లపల్లి సూర్యారావు(రాజోలు) ః మన భారతదేశంలో ఆంధ్రప్రదేశ్ అన్ని వసతులు కలిగి ఉంది. నేను చాలా బడ్జెట్‌లు చూశాను. మన బడ్జెట్ చాలా బాగుంది. మన ఆర్థిక మంత్రిగారు 173 సవివరమైన వివరణలతో అరటి పండు ఒలచి పెట్టినట్లుగా విపులంగా బడ్జెట్‌ను ఉంచారు. మన ప్రభుత్వం శ్వేత పత్రం విడుదల చెసింది. అధ్యక్షా ఒక విషయాన్ని తమ ద్వారా మనవి చేస్తున్నాను. హైదరాబాద్ మహా నగరాన్ని నిర్మించింది హైదర్ఆలీ అనే ఒక గొప్ప నవాబు గారు. 400 సంవత్సరాల క్రితం నిర్మించారు. బ్రిటీష్‌వారి పరిపాలనలో సికింద్రాబాద్ పట్టణాన్ని నిర్మించగా, ఆ పట్టణాలకు దీటుగా సైబరాబాద్ పట్టణం 32 సంవత్సరాల చరిత్ర కలిగిన ఈనాటి తెలుగుదేశం పార్టి నిర్మించినదే. ఇదే తెలుగుదేశం పార్టీ గౌరవం, ఖ్యాతి. ఈ ఖ్యాతిని తెలుగు జాతిలో పుట్టిన మనమందరం సగర్వంగా చెప్పుకోవాలి. వాస్తవాలు మాట్లాడుతున్నాను. నేను ఇంకా బడ్జెట్‌లోకి వెళ్లలేదు.

(వైఎస్ఆర్. కాంగ్రెస్ పార్టీ సభ్యులచే సభకు అంతరాయం )

తెలుగు జాతి సిబిఐ కోర్టు ముందు నిలబడే పరిస్థితికి ఆనాటి పాలకులు తీసుకు వచ్చారు. మన రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు, మా నాయకుడు విజన్ అండ్ మిషన్ తో దూరదృష్టి కలిగిన నాయకుడు. ఆ విషయం మీ అందరికీ తెలుసు.

(అంతరాయం )

ఆనాటి ముఖ్యమంత్రి స్వర్గీయ శ్రీ ఎన్‌టి.రామారావు గారు హైదరాబాద్ ట్యాంక్‌బండ్ విస్తరణ చేస్తుంటే ఆనాడు కూడా ఇలాగే గగ్గోలు పెట్టారు. ఈనాడు హైదరాబాద్ నగరంతోపాటు సమైక్యాంధ్రప్రదేశ్‌కు ఒక చూడ చక్కటి సుందరమైన అందమైన ప్రతిరూపంగా ట్యాంక్‌బండ్ ఉంది. వందలాది మంది యువకులు, పిల్లలు, వృద్ధులు, మహిళలు ఉదయం సాయంకాలపు సమయాల్లో ఆహ్లాదకరమైన వాతావరణంలో అటు ఇటు నడుస్తూ ఉండడాన్ని మనం ట్రైన్ దిగి వస్తుంటే చూస్తుంటాము. ఈ సుందరమైన ప్రాంతాన్ని నిర్మించుకున్న జాతి కూడా తెలుగు

జాతి అధ్యక్షా. ప్రపంచ శాంతి దూత బుద్ధుని విగ్రహాన్ని హుస్సేన్ సాగర్‌లో నిర్మించిన ఘనత తెలుగు దేశం పార్టీది. చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలోనే అని కూడా ఈ సందర్భంగా తమ ద్వారా తెలియజేసుకుంటున్నాను.

(ఈ దశలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు కొడాలి శ్రీ వెంకటేశ్వర రావు తమ స్థానం నుండి లేచి అభ్యంతరం వ్యక్తం చేసారు.)

(అంతరాయం )

అదే విధంగా గత ప్రభుత్వాలు రాష్ట్రంలోని మానవ వనరుల అభివృద్ధిని నశింప చేశాయి. పరిశ్రమలు మన రాష్ట్రానికి రావాలంటే పారిశ్రామికులను పరిశీలనకు తీసుకుంటున్నారు. ఎందుకంటే పారిశ్రామిక వేత్తలు జైలు పాలయ్యారు కనుకనే. పరిశ్రమలు ఇస్తామన్న పేరుతో దళితుల భూములు, గిరిజన భూములు ఆక్రమించుకున్నారు. ఇదంతా ఏమిటి అధ్యక్షా.

(ప్రధాన ప్రతిపక్షం వైపు నుండి ఇందులో మీకు పాత్ర ఉంది.)

ప్రతిపక్ష నాయకుడు రాష్ట్రం గ్రోత్ పడిపోయింది, పడిపోయింది అని గగ్గోలు పెడుతూ మాట్లాడారు. పడిపోయిన మాట వాస్తవమే. గత పది సంవత్సరాల పరిపాలనను చంద్రబాబు నాయుడు పరిపాలనతో పోల్చి చూస్తే గత పది సంవత్సరాలుగా రాష్ట్ర ప్రభుత్వ గ్రోత్ పడిపోయిన మాట వాస్తవమే. తమకు మనవి చేస్తున్నాను అధ్యక్షా, ఒకే ఒక్క వ్యక్తి గ్రోత్ రేటు పెరిగింది. ఈ ఆంధ్రప్రదేశ్‌లో శ్రీ వైఎస్.జగన్మోహన్ రెడ్డి ఈనాటి ప్రతిపక్ష నాయకులకు ఆనాడు రూ.11లక్షల రూపాయల ఆర్థిక స్థితి కలిగిన వ్యక్తి ఈయనే.

(ఈ సందర్భంలో వైఎస్ఆర్.కాంగ్రెస్ పార్టీ సభ్యులు కొడాలి శ్రీ వెంకటేశ్వర రావు మరికొంత మంది సభ్యులు లేచి రెండెకరాలున్న చంద్రబాబు వేలకోట్లు ఎలా సంపాదించారు అన్నారు. చంద్రబాబు ఎన్‌టిఆర్.కు ద్రోహం చేశారు అన్నారు. వైఎస్ఆర్. మహనీయులు అన్నారు.)

(అంతరాయం )

నేను అవాస్తవాలేమి మాట్లాడలేదు అధ్యక్షా. కేవలం రూ.11లక్షలు వార్షిక ఆదాయం కలిగిన ఈ జగన్మోహన్ రెడ్డిగారు ప్రభుత్వంలో వారు అధికారంలోకి వచ్చిన తరువాత అధికారాన్ని అడ్డం పెట్టుకొని పేద ప్రజలు, బడుగు బలహీన వర్గాల అభివృద్ధి అనే పేరుతో, జలయజ్ఞం పేరుతో సెజ్‌ల పేరుతో రూ.43వేల కోట్ల రూపాయలకు చేరారు. ఈ విషయాన్ని కోర్టులు నిర్ధారించాయి అధ్యక్షా నేను చెప్పడం కాదు.

(ఈ దశలో వీళ్ల నుంచా మేము నేర్చుకోవాలంటూ వైఎస్ఆర్ పార్టీ సభ్యులు సభకు అంతరాయం కలుగ జేయసాగారు. ఈ సందర్భంలో అధికార పార్టీ సభ్యులు శ్రీ బొండా ఉమా మహేశ్వర రావు (మైకు లేకుండా) సార్ మా సభ్యునిపై వేలు చూపుతున్నారు సార్ అన్నారు. )

(అంతరాయం )

ఈ రాష్ట్రానికి చెందిన అభివృద్ధి గత పాలనలో కుంటుపడింది అని చెబుతున్న తరుణంలో చంద్రబాబు నాయుడు గారు విడుదల చేసిన శ్వేతపత్రం ద్వారా ప్రస్తావిస్తేనే ఇంత బాధపడిపోతున్నారు. ఇక ఏమి మాట్లాడమంటారు చెప్పండి అధ్యక్షా. చంద్రబాబు నాయుడు గారు ప్రభుత్వం బాధ్యతగా విడుదల చేసిన పత్రమే శ్వేతపత్రం అధ్యక్షా. ఇది ప్రజలకు జవాబు దారితనం అధ్యక్షా. ప్రజలకు వాస్తవాలు తెలియజేయాలి అధ్యక్షా. ఈనాడు ఈ భవనం మనకు ఎంతో కాలం ఉండదు అధ్యక్షా మనం ఖాళీ చేసి వెళ్లాల్సి ఉంది. ఆంధ్రప్రదేశ్‌లో మనకున్న 13జిల్లాల్లో ఏదోఒక చోట మనం రాజధానిని నిర్మించుకోవాలి. ఇది పర్మినెంట్ భవనం కాదు. మనం ఒక శూన్యంలో ఉన్నాం. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నాం. అనేకానేక ఇబ్బందులు పడ్డాం. వారసత్వంగా వచ్చాయి, జైలు పాలయ్యాము. కోర్టుల చుట్టూ తిరుగుతున్నాం. మోసగించబడ్డాం. ఐఏఎస్ ఆఫీసర్స్‌ను సమాధి చేసి ఉన్నటువంటి ఈ రాష్ట్రంలో ఈవేళ తెలుగు వాడికి ఆత్మస్థైర్యాన్ని నింపాలి. తెలుగు వాడికి, పేదవాడికి ఒక భవిష్యత్‌ను ఇవ్వాలి. ఒక భరోసాను కల్పించాలి అధ్యక్షా ఈ ప్రభుత్వం.

(అధికార, ప్రతిపక్ష సభ్యులు తమ తమ స్థానాలనుండి లేచి నిలుచున్నారు.)

ఛైర్మన్ః దయచేసి కూర్చోండి. ఒక ఎస్సీ. శాసన సభ్యుడు మాట్లాడుతున్న సమయంలో అడ్డుకోవడం మీకు భావ్యం కాదు. దయచేసి మాట్లాడనివ్వండి. మీకు అవకాశం వచ్చినప్పుడు మీరు మాట్లాడండి.

శ్రీ గొల్లపల్లి సూర్యారావు ః గ్రోత్ రేటు పడిపోయిందని మీరు చెప్పారు. పడిపోయిన సందర్భాన్ని, వాస్తవాల్ని మీకు తెలియపర్చాలి కదా. అది మీరు పడగొట్టారు. రాజశేఖరరెడ్డి కుమారుడు అయిన జగన్మోహన్‌రెడ్డి తండ్రి అధికారాన్ని అడ్డు పెట్టుకొని తన గ్రోత్‌రేట్ పెంచుకున్నారా లేదా?

...

(కొడాలి నానిని ఉద్దేశించి) నీకన్నా నమ్మకద్రోహి ఈ భూమ్మీద ఎవరూ ఉండరు.. నువ్వు ద్రోహివి. ఎటువంటి పరిస్థితిలో నువ్వు తెలుగుదేశం పార్టీ...

(వై.ఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి అంతరాయం)

చైర్మన్ః దయచేసి కూర్చోండి, ప్రతీదానికి లేచి రావొద్దు. నియమాలు పాటించండి.

శ్రీ గొల్లపల్లి సూర్యారావుః అధ్యక్షా, నమ్మకద్రోహానికి మారు పేరు ఈ కొడాలి నాని.

(వై.ఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు మాట్లాడటానికి అవకాశం ఇవ్వాలని కోరారు)

అధ్యక్షా, నేను కొంతకాలం కాంగ్రెస్ పార్టీలో ఉన్నది వాస్తవం. ఆనాడు కాంగ్రెస్ పార్టీ జెండాను పట్టుకోవటానికి, డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డిగారి నాయకత్వంలో ముందుకు సాగడానికి, ఏ ఒక్కరూ ముందుకు వచ్చేవారు కాదు, భయపడేవారు. డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డిగారు ప్రతిపక్షనాయకుడిగా ఉన్నప్పుడు శ్రీ నారా చంద్రబాబునాయుడుగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మా తూర్పు గోదావరి జిల్లాలో రెండు ఉప ఎన్నికలు వచ్చాయి. ఈ రెండు ఉప ఎన్నికల్లోనూ తెలుగుదేశం పార్టీకి వ్యతిరేకంగా కాంగ్రెస్పార్టీ తరపున పోటీ చేశాను. నన్ను రాజకీయాల్లోకి తీసుకొచ్చిన డా.వై.ఎస్.రాజశేఖర్రెడ్డి కుమారుడు అక్కడే ఉన్నారు. నేను, నా తండ్రి కష్టపడి, గోదావరినది మీద పుల్లలు, చేపలు పట్టుకుని, 11, 12 ఎకరాల భూమిని సంపాదించుకున్నాము. డా.వై.ఎస్.రాజశేఖర్రెడ్డిగారు నియమించిన అభ్యర్థిగా నేను పోటీ చేసి ఆస్తులను కోల్పోయిన వ్యక్తిని. నేను నమ్మకద్రోహిని కాదు, ఆత్మద్రోహి, నమ్మకద్రోహి, విశ్వాసఘాతుకులు మీరు.. కొడాలి నానీ గారూ.

(వై.ఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు మా పార్టీలో కూడా దళితులున్నారు, మాట్లాడటానికి అవకాశం ఇవ్వాలని, గౌరవ సభాపతిని కోరారు మరియు ఇది ఇల్లు కాదు, పార్టీ ఆఫీసు కాదని, ఆయన తిడితే తిట్టించుకోవాలా? తనకిష్టమొచ్చినట్టు మాట్లాడటం సరి కాదని కొంతమంది వైఎస్సార్ కాంగ్రెస్ సభ్యులు అన్నారు.)

(వై.ఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి అంతరాయం)

చైర్మన్ః దయచేసి కూర్చోండి.. మీకు అవకాశం వచ్చినప్పుడు మీరు మాట్లాడుదురు గాని, దయచేసి కూర్చోండి.. సూర్యారావుగారూ పూర్తి చేయండి..

శ్రీ గొల్లపల్లి సూర్యారావుః అధ్యక్షా, శ్వేతపత్రాలు విడుదలచేయడం గురించి మాట్లాడుతున్నాను. మానవ వనరుల అభివృద్ధి, పరిశ్రమలు, మౌలిక సదుపాయాలు, సాగునీరు, వ్యవసాయం, విద్యుచ్ఛక్తి, ఆర్థిక వనరుల సమీకరణ అన్నిటిలోనూ గత ప్రభుత్వం ఫెయిల్ అయింది. ఒకటి కాదు, రెండు కాదు. అనేక రంగాల్లో ఈ రాష్ట్రం వెనుకబడటానికి కారణం గత పాలనే అని స్పష్టంగా..

(వై.ఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి అంతరాయం)

ఛైర్మన్ః దయచేసి కూర్చోండి.. మీకు అవకాశం వచ్చినప్పుడు మీరు మాట్లాడుదురు గాని, దయచేసి కూర్చోండి.. సూర్యారావుగారూ పూర్తి చేయండి..

శ్రీ గొల్లపల్లి సూర్యారావుః అధ్యక్షా, శ్వేతపత్రాల గురించి రాష్ట్ర ముఖ్యమంత్రిగారు చెప్పాల్సిన బాధ్యత ఉంది. ప్రభుత్వం ప్రజలకు జవాబుదారీతనం.

(వై.ఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు, శ్రీ కొడాలి నాని గారు మైకు ఇవ్వమని గౌరవ సభాపతిని కోరారు)

ఛైర్మన్ః మీకు మాట్లాడే అవకాశం ఉంది, మీకు అవకాశం వచ్చినప్పుడు గౌరవ సభ్యులు శ్రీ కొడాలి నాని గారు మాట్లాడటానికి అవకాశం ఇవ్వండి. ప్రతిపక్షం వాళ్లూ మాట్లాడాలి, అటు పాలకపక్షం నుంచి కూడా మాట్లాడాలి. దయచేసి మీ సీట్లల్లోకి వెళ్లండి.. దయచేసి మీకు టైం ఇచ్చినప్పుడు మీలో ఎవరు మాట్లాడాలనుకొంటే వాళ్లు మాట్లాడండి. అభ్యంతరం ఉండదు. దయచేసి మీ సీట్లల్లోకి వెళ్లండి. అవకాశం ఇచ్చినప్పుడు మీరు మాట్లాడండి.

(వై.ఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి అంతరాయం)

ఛైర్మన్ః దయచేసి సభ్యులు అర్థం చేసుకోవాలి. సభా సంప్రదాయాలను పాటించండి. రూల్స్ అండ్ రెగ్యులేషన్స్ ఉన్నాయి. అవకాశం వచ్చినప్పుడు మీరు మాట్లాడండి. మీ పేరు ప్రస్తావన వచ్చినప్పుడు మీకు మాట్లాడేందుకు సమయం ఇస్తారు. అప్పుడు మీరు మాట్లాడండి. దయచేసి మీరు కూర్చోండి. గొల్లపల్లి సూర్యారావుగారూ కంటిన్యూ చేయండి.

(వై.ఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి అంతరాయం)

శ్రీ గొల్లపల్లి సూర్యారావుః అధ్యక్షా, శ్వేత పత్రాలను విడుదలచేయడం అన్నది ప్రభుత్వం యొక్క నైతిక బాధ్యత. ఈ రాష్ట్రం విడిపోయిన తర్వాత ఎందుకు ఈ ఆర్థిక ఇబ్బందుల్లో ఉంది?
...

(వై.ఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి అంతరాయం)

ఛైర్మన్ః దయచేసి కూర్చోండి. మేం ఏం చేయాలో అది చేస్తాం, దయచేసి మీరు కూర్చోండి. మీకు అవకాశం వచ్చినప్పుడు మీరు మాట్లాడండి. రూల్స్ ఉన్నాయి. మేం ఏం

చేయాలో నిర్ణయిస్తాం. మీకు అవకాశం వచ్చినప్పుడు మీరు మాట్లాడండి. దయచేసి కూర్చోండి.

ఛైర్మన్ః అచ్చెన్నాయుడుగారూ మాట్లాడండి.

ఛైర్మన్ః ప్రభుత్వంనుంచి సమాధానం చెప్తున్నారు. దయచేసి కూర్చోండి..

శ్రీ కె.అచ్చెన్నాయుడు(టెక్కలి)ః అధ్యక్షా, దయచేసి ప్రతిపక్ష సభ్యులకి నేను చెప్పేదేమంటే బడ్జెట్‌కు సమాధానం చెప్పే ఈరోజు చివరిది. కాబట్టి దయచేసి ప్రతిపక్ష సభ్యులు సహకరించవలసిందిగా కోరుతున్నాను.

(వై.ఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి అంతరాయం)

ఒక్క నిమిషం. వినండి. గాబరా పడకండి. గాబరా పడే మీ నాయకుడు చతికిలపడ్డాడు. వింటే కొంత బాగుపడతారు. (ప్రతిపక్షసభ్యులనుద్దేశించి) మీ నాయకుడు రెండు గంటలపాటు బడ్జెట్‌మీద ప్రసంగించారు. బడుగు, బలహీన వర్గాల గురించి గాని, దళితుల గురించి ఒక్క విషయం కూడా ప్రస్తావనకు తేలేదు.

ఇంకో విషయం ఏమంటే, ఒక దళిత శాసనసభ్యుడు మూడు రోజుల నుంచి మాట్లాడటానికి ప్రయత్నిస్తే, ప్రతిపక్షం వాళ్లు అడ్డుకోవడం ఏం బాగోలేదు. సభ్యులు శ్రీ గొల్లపల్లి సూర్యారావు గారు మాట్లాడిన దాంట్లో ఏమైనా తప్పు ఉందా? సభ్యులు శ్రీ కొడాలి నానిగారు పార్టీ మారలేదా? సభ్యులు శ్రీ గొల్లపల్లి సూర్యారావుగారు ఏమన్నారంటే కొడాలినానిగారు పార్టీ మారారు అని అన్నారు, అది అలిగేషన్ కాదు, వాస్తవమే అది. శ్రీ గొల్లపల్లి సూర్యారావుగారు మాట్లాడిన దాంట్లో అలిగేషన్ ఏమీ లేదు. సభ్యులు శ్రీ కొడాలి నానిగారు తెలుగుదేశం నుంచి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లారు అని అన్నారు. అది వాస్తవమే కదా. దయచేసి సహకరించండి. మీకూ అవకాశం వస్తుంది, మీరు కూడా చెప్పండి. దయచేసి ప్రతిపక్ష సభ్యులు సహకరించి సభను హుందాగా... ఇప్పటికే మన శాసనసభ గౌరవం చాలా దిగజారిపోయే పరిస్థితికి తీసుకొచ్చారు. కనీసం మీ సభ్యులైనా సహకరిస్తే, మళ్లీ మన గౌరవాన్ని మనం పెంచుకుందాం. దయచేసి సహకరించమని కోరుతున్నాను.

(వై.ఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి అంతరాయం)

ఛైర్మన్ ః సూర్యారావుగారూ పూర్తి చేయండి.

శ్రీ గొల్లపల్లి సూర్యారావుః అధ్యక్షా, నేను మూడు రోజుల నుంచి గమనిస్తున్నాను. అధికారపక్షం నుంచి మొట్టమొదటిగా బడ్జెట్ మీద గొల్లపల్లి సూర్యారావుగారు ప్రసంగిస్తారని గౌరవ సభాపతిగారు నా పేరును అనౌన్స్ చేశారు. ఆరోజు నుంచి వీళ్లందరూ ఒక కుట్రతో, ఏవిధంగానైనా నా ఉపన్యాసాన్ని ప్రతిఘటించాలని, నా ఉపన్యాసం ద్వారా ఈ రాష్ట్ర ప్రజలకు వాస్తవాలను తెలియటానికి వీల్లేదని... ఏంటి అధ్యక్షా ఇది? నాకు అర్థం కావటం లేదు. మూడు రోజులనుంచి నేను గమనిస్తున్నాను. డా.వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి కుమారుడు అయిన శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డిగారి గ్రోత్ రేటు పెరిగిందా లేదా? అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ పాలనలో వారన్నట్టుగానే, గత పాలనతో పోలిస్తే, నిన్నటి పాలనలో గ్రోత్ రేటు ఎందుకు పడింది? ఇది వాస్తవమే కదా? ఎందుకు అధ్యక్షా, వాళ్లు ఈరకంగా నన్ను విసుక్కొంటున్నారు? సభ్యులు శ్రీ కొడాలి నానిగారైతే నావైపు వేలెత్తి, చేయెత్తి చూపిస్తూ, నామీద చాలా దుర్భాషలు ఆడుతున్నారు. అవి మైకులలో అయితే రాలేదు కానీ, ఆయన ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారు. సభ్యులు శ్రీ కొడాలి నానిగారు తెలుగుదేశం నుంచి వైఎస్సార్ కాంగ్రెస్‌కి వెళ్లారు. నేను కాంగ్రెస్‌పార్టీ నుంచి తెలుగుదేశం పార్టీకి వచ్చాను. మరి నన్ను ఆయన ఎందుకు వేలెత్తి చూపుతున్నారో తెలియటం లేదు. నేను దళితుణ్ణి అనా? లేకపోతే ఏంటి అధ్యక్షా ఇది. ఒకరోజా, రెండు రోజులా, సుమారుగా మూడు రోజులల నుంచి మాట్లాడాలని ప్రయత్నిస్తున్నాను, ఈరోజు కూడా నన్ను మాట్లాడనివ్వటం లేదు.

(వై.ఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి అంతరాయం)

(వై.ఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు శ్రీ భూమా నాగిరెడ్డిగారు మాట్లాడటానికి అవకాశామివ్వాలని గౌరవ సభాపతిని కోరారు)

ఛైర్మన్ ːదయచేసి కూర్చోండి.. భూమా నాగిరెడ్డి గారూ మీకు అవకాశమిచ్చినప్పుడు మీరు మాట్లాడండి. మీరు దయచేసి కూర్చోండి.. మీ టైం వచ్చినప్పుడు మీరు మాట్లాడండి.

శ్రీ గొల్లపల్లి సూర్యారావు(రాజోలు)ః నేను అసందర్భంగా ఒక్క నాయకుడి పేరుని కూడా నేను ప్రస్తావించలేదు. సభ్యులు శ్రీ కొడాలి నాని గారు నా పేరును ప్రస్తావించారు కాబట్టే నేను ఆయన పేరును ప్రస్తావించాను. ప్రతిపక్ష నాయకుడు మాట్లాడిన పది మాటల్లో, శ్రీ నారా చంద్రబాబునాయుడుగారి (2004వ సంవత్సరం) తర్వాత వచ్చిన ప్రభుత్వాలతో పోలుస్తూ మాట్లాడి, విమర్శిస్తున్నప్పుడు, వాటిలో నేను ఒక్కదానికి కూడా సమాధానం చెప్పకపోతే... ఇంకా నా తర్వాత చాలామంది సభ్యులు మాట్లాడవలసి ఉంది. నేనేమైనా అన్ పార్లమెంటరీ పదాల్ని ఉపయోగించానా? తప్పుడు మాటలు ఏమైనా మాట్లాడానా? లేదంటే ఏమైనా అసత్య ప్రచారాలు చేశానా? డా.వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి గారితో నేను ఉన్నాను అనే చెబుతున్నాను. ఆ సమయంలో వారు ఒకసారి శాసనసభకు, ఒకసారి లోక్‌సభకు, మొత్తం రెండుసార్లు నన్ను

కాం|గెస్‌పక్షాన పోటీ చేయించారు. అప్పుడు తెలుగుదేశం పార్టీకి వ్యతిరేకంగానే పోటీ చేశాను. ఆ సందర్భంగా నేను చాలా ఆస్తులను పోగొట్టుకొన్నాను. నాకు డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డిగారు రుణపడి ఉన్నారు. నేను ఆయనకేం రుణపడి లేను. నేను, నా ఆస్తులను ఫణంగా పెట్టాను. ఆనాడు కనీసం కాం|గెస్‌పార్టీ తరపున పోటీ చేసే అభ్యర్థి లేకపోతే, కాం|గెస్‌పార్టీకి నేను ముందున్నాను అని రొమ్ము చాచుకొని, ఆనాడు తెలుగుదేశం పార్టీ ఒక పెద్ద వటవృక్షం, ఆనాడు ఆ పార్టీకి వ్యతిరేకంగా పోటీచేశాను.

...

(తమ స్థానంలో నిలబడి ఉన్న శ్రీ భూమా నాగిరెడ్డి గారు 'పాయింట్ ఆఫ్ ఆర్డర్' అధ్యక్షా, సబ్జెక్ట్ గురించి మాట్లాడమనండి, అనసాగారు.)

కాం|గెస్ పార్టీ నాకు రుణపడి ఉంది. నేను కాం|గెస్ పార్టీకి రుణపడి లేను. మీరు కావాలంటే గమనించండి నాని(శ్రీ కొడాలి శ్రీవెంకటేశ్వర రావు గారిని ఉద్దేశిస్తూ) గారూ. ఏ వ్యక్తికైనా పార్టీలు మారే హక్కు ఉంది. కానీ, పనిచేసే చోట నిబద్ధతతో పనిచేసే మనస్తత్వం కలిగిన నాయకులుగా ఉండాలి. కానీ వెన్నుపోటు పొడిచే విధంగా కాదు.

(ప్రతిపక్ష సభ్యులకు కేటాయించిన స్థానంలో నిలబడి 'పేరు మెన్షన్ చేశారు కాబట్టి, మైకు కావాలని అడుగుతున్నాం' అధ్యక్షా, అని గౌరవ చైర్మన్ గారిని కోరసాగారు.)

స్వర్గీయ శ్రీ వై.ఎస్.రాజశేఖర రెడ్డి గారు నాకు 1978 నుంచి తెలుసు. 1981 నుంచి మేమిరువురము ముఖాముఖి ఎరుగుదుము. ఆరోజుల్లో ఏ ముఖ్యమంత్రిని ఆయన ప్రశాంతంగా పనిచేయించారు. అధ్యక్షా, విజయభాస్కరరెడ్డి గారిని నిద్రపోనిచ్చారా? నేదురుమిల్లి జనార్ధన రెడ్డి గారిని ప్రశాంతంగా ఉండనిచ్చారా? భవనం వెంకట్రామి రెడ్డి గారిని ప్రశాంతంగా ఉండనిచ్చారా? చెన్నారెడ్డి గారిని... ఆయన మహానుభావుడు, ఏ ముఖ్యమంత్రిని ప్రశాంతంగా ఉండనిచ్చారు. అది వాస్తవం కాదా?

(తమ స్థానంలో నిలబడి శ్రీ మొహమ్మద్ ముస్తఫా షేక్ గారు అవన్నీ ఎందుకు? బడ్జెట్ గురించి మాట్లాడమని చెప్పండి అని గౌరవ చైర్మన్ గారిని కోరారు.)

అధ్యక్షా, నాకు తెలిసి, చాలా మంది దళితులు శాసనసభ్యులుగా కలిగిన పార్టీ వైఎస్సార్‌సీపీ. నేనేమీ కాదనట్లేదు. అంత బలమైనటువంటి సామాజిక వర్గం ఆయన వైపు ఉంటే, ప్రతిపక్ష నాయకులు తమ రెండు గంటలపాటు సాగిన ఉపన్యాసంలో దళితుల గురించి గానీ, దళిత వర్గాల గురించి గానీ కనీసం ఒక్క మాటైనా మాట్లాడలేదు. కనీసం దళిత సోదరులకు మాట్లాడడానికి కూడా ఆయన అవకాశం ఇవ్వట్లేదు. నేనేమైనా అబద్ధం మాట్లాడితే, లేదా అసత్య ఆరోపణలు చేస్తే మీరు నన్ను నిర్బంధించండి అధ్యక్షా, సదా మీ మాటను నేను అంగీకరిస్తాను.

అధ్యక్షా, గత మూడు, నాలుగు రోజుల నుంచి స్పీకర్ గారిని ఎన్ని కష్టాలు పెట్టారు. నా గురించి స్పీకర్ గారిమీద దాడి చేయడానికి ప్రయత్నించారు. స్పీకర్ గారు అవమానభారంతో క్రుంగిపోయినా, ఆత్మవిశ్వాసంతో, ధైర్యంతో ఈ సభను సజావుగా నడపాలని ఎంతో హుందాగా ప్రవర్తించారు. ఆయన మీద దండయాత్ర చేశారు. ఆయన మీద మైకును లాక్కున్నారు. ఒక దళితుడిని ప్రొటెక్ట్ చేస్తున్నాడు అన్న ఒకే ఒక కారణంతో, వాళ్ళందరూ కూడా స్పీకర్ గారిమీద దాడి చేశారు.

(శ్రీ పాశిం సునీల్ కుమార్ గారు ప్రతిపక్ష సభ్యులకు కేటాయించిన స్థానంలో నిలబడి, అధ్యక్షా, మేమూ దళితులమే, దళితులను అవమాన పరుస్తున్నారు, అని పదే పదే అనసాగారు.)

(తమ స్థానంలో నిలబడి శ్రీ మొహమ్మద్ ముస్తఫా షేక్ గారు అన్నీ అవాస్తవాలు మాట్లాడితే ఎలా అధ్యక్షా అనసాగారు.)

అధ్యక్షా, 2004వ సంవత్సరంలో చంద్రబాబు నాయుడు గారు, రాజశేఖర రెడ్డిగారికి హ్యాండోవర్ చేసే సమయంలో మిగులు విద్యుత్‌ను ఇచ్చారు. లేకపోతే రాజశేఖర రెడ్డి గారేమైనా అద్భుతం చేశారనుకుంటున్నారా? చంద్రబాబు నాయుడు గారు విజన్-2020 పేరుతో, విద్యుత్‌ను దాచి, దాచి... మిగులు విద్యుత్‌ను, వేల కోట్ల డబ్బును రాజశేఖర రెడ్డి గారికి అందించారు.

(తమ స్థానంలో నిలబడి శ్రీ పోలుబోయిన అనిల్ కుమార్ గారు శ్రీ వై.ఎస్.రాజశేఖర రెడ్డి గారినుద్దేశిస్తూ.. ఆయన ఓటమి ఎరుగని మహానాయకుడు, ఆయన గురించి ఎందుకు? మీ గురించి చెప్పండి, అని పదే పదే అనసాగారు.)

(తమ స్థానంలో నిలబడి శ్రీ పోలుబోయిన అనిల్ కుమార్ గారు తెలుగుదేశం పార్టీనుద్దేశిస్తూ.. అందుకే 10 సంవత్సరాలు ప్రతిపక్షంలో కూర్చున్నారు అని అన్నారు.)

అధ్యక్షా, రాత్రికి రాత్రే మిగులు విద్యుత్ ఎక్కడైనా పుడుతుందా? ఈరోజు రైతులకు, డ్వాక్రా మహిళలకు రుణమాఫీ గురించి హామీ ఇచ్చారు కాబట్టే, ఆ హామీని నెరవేర్చేందుకు చంద్రబాబునాయుడు గారు ఎంతగానే ప్రయత్నిస్తూ ఉంటే, బ్యాంకు రుణాలివ్వద్దొని బెదిరిస్తూ, డ్వాక్రా మహిళలను బెదిరిస్తూ, అడ్డుగోలు ఉపన్యాసాలు చేస్తున్నారు. ఇది మంచి పద్ధతి కాదని మీద్వారా మనవి చేస్తున్నాను.

(వైఎస్సార్‌సీపీ సభ్యులచే సభకు అంతరాయం)

అధ్యక్షా, శ్వేత పత్రాలంటే వీళ్ళకి ఎందుకింత భయం? గతంలో చంద్రబాబు నాయుడు గారు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కూడా అప్పటి ప్రభుత్వాలు శ్వేతపత్రాలు విడుదల చేయలేదా? అయినా గత ప్రభుత్వం వారసులు వీళ్ళు కాదు కాదా? అది కాంగ్రెస్ పార్టీ, మీది వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ. వాళ్ళు చేసిన పాపాలు, తప్పులు మీరెందుకు వేసుకోవాలి? మరి ఎందుకింత భయం వీళ్ళకి?

(వైఎస్సార్‌సీపీ సభ్యులు కొందరు గ్రోత్‌రేట్ పడిపోయింది అంటూ సభకు అంతరాయం కలిగించసాగారు.)

అవును. గ్రోత్‌రేట్ పడిపోవడానికి కారణం వై.ఎస్.రాజశేఖర రెడ్డి గారి పాలనే. అధ్యక్షా, వ్యక్తిగతంగా మాట్లాడడం నా ఉద్దేశం కాదు. నిన్న మీరు కూడా చూశారు. స్పీకర్ గారు నాకు మాట్లాడడానికి అవకాశం ఇస్తే, నన్ను మాట్లాడనీయకుండా ఏవిధంగా అడ్డుపడ్డారో మీరు కూడా చూశారు . నేను కేంద్ర ప్రభుత్వ ఉద్యోగస్తుడిని. కేంద్ర ప్రభుత్వంలో 8 సంవత్సరాలు ఉద్యోగం చేశాను. ఇండియన్ నేవీలో ఒకటిన్నర సంవత్సరం ఉద్యోగం చేశాను. స్వచ్ఛందంగా ఉద్యోగానికి రాజీనామా చేసి రాజకీయాల్లోకి వచ్చాను. స్వయంకృషితో పైకి వచ్చాను. అంతేగానీ రాజశేఖర రెడ్డిగారి దయతో కాదు. కాంగ్రెస్ పార్టీ దయతో కాదు. నా తల్లి నన్ను ఏ దళిత పేటలో అయితే కన్నదో, ఏ తల్లైతే నాకు వారసత్వంగా కాస్త స్థలాన్ని ఉండడానికి ఇచ్చిందో, అదే స్థలంలో ఉన్నటువంటి నిబద్ధత కలిగిన దళిత నాయకుడిగా .. నా జీవితం ఉంది అధ్యక్షా.

(అధికారపక్ష సభ్యులు బల్లలు చరుస్తూ తమ హర్షాతిరేకాలను వ్యక్తం చేశారు.)

కనీసం పోటీ చేయడానికి ఎవరూ రానటువంటి ఆరోజుల్లో, నేనున్నానంటూ, నా స్వంత ఆస్తులన్నీ అమ్మి .... అడగండీ, నన్ను రాజకీయాల్లోకి తీసుకువచ్చినటువంటి రాజశేఖర రెడ్డి గారి కుమారుడు అక్కడే ఉన్నాడు. అడగండి వారిని. నేను చెప్పింది ఒక్కమాటైనా అబద్ధమైతే నేను స్వచ్ఛందంగా ఇక్కడి నుండి వెళ్ళిపోతాను. ఎందుకు ఒక దళితుడు మాట్లాడుతుంటే ఎందుకు ఇలా గొంతు చించుకుంటున్నారు. ఈ దౌర్జన్యం ఏంటి అధ్యక్షా.

(వైఎస్సార్‌సీపీ సభ్యులచే సభకు అంతరాయం)

...

చైర్మన్: దయచేసి వినండి.

(ప్రధాన ప్రతిపక్ష సభ్యుల నుంచి సభకు తీవ్ర అంతరాయం)

శ్రీ గొల్లపల్లి సూర్యారావు: ఈ దుర్మార్గం, ఈ దౌర్జన్యం ఏమిటి? నా సోదరుడు ఒక పెద్ద ఉద్యమాన్ని నడిపాడు.

(అంతరాయం కొనసాగింపు)

మీరు (వైఎస్సార్‌సీపీ శాసనసభ్యులనుద్దేశించి) రాజకీయాల్లో ఉండండి, మంచి అభివృద్ధిలోకి రండి, మంచి పదవులు స్వీకరించండి మాకు ఏ అభ్యంతరం లేదు. కాని ఒక నిబద్ధత కలిగిన నాయకున్ని నమ్ముకోండి. ఇతను (ప్రధాన ప్రతిపక్ష నాయకుడిని ఉద్దేశించి) తండ్రిని ఏ రకమైన క్షోభకు గురి చేశాడో అతని గురించి ఒకసారి ఆలోచించండి. తండ్రి మరణించిన తరువాత రాష్ట్రం మొత్తం గగ్గోలు పెడుతుంటే, ప్రజలు భయభ్రాంతులవుతుంటే, హెలికాప్టర్ ప్రమాదం నుంచి శ్రీ వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి బయటికి వస్తాడనుకుంటున్న తరుణంలో వారి కొడుకు ముఖ్యమంత్రి కుర్చీ కావాలని సంతకాలు పెట్టించిన అతనిని వారి వారసులని చెప్పుకోడానికి మీకు సిగ్గు లేదా? మాట్లాడడానికి కొన్ని నైతిక విలువలు, ఆత్మ విశ్వాసం ఉండాలి. ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేస్తే శ్రీ జగన్మోహన్ రెడ్డి గారికి భయమేసింది. గ్రోత్ రేటు పడిపోయింది. శ్రీ చంద్రబాబు నాయుడి గారి ప్రభుత్వం అధికారంలో లేక 10 సంవత్సరాలు అయ్యింది. ఆ 10 సంవత్సరాల కాలంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీని మీరు ఒక్క మాట అనలేదు. తెలుగుజాతిని, ఔన్నత్యాన్ని, గౌరవాన్ని, అభివృద్ధిని నాశనం చేసిన కాంగ్రెస్ పార్టీ వారసులుగా మీరు (వైఎస్సార్‌సీపీని ఉద్దేశించి) మాట్లాడుతున్నారా?

(వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యుల నుంచి అభ్యంతరాలు)

ఈ రాష్ట్రాన్ని విచ్ఛిన్నం చేయడానికి మేమే కారకులమని మాట్లాడుతుంటే మేము ఏమని సమాధానం చెప్పమంటారు.

(ప్రధాన ప్రతిపక్ష శాసనసభ్యుల నుంచి సభకు తీవ్ర అంతరాయం)

ఛైర్మన్: గౌరవ సభ్యులు గత ప్రభుత్వం గురించి మాట్లాడుతున్నారు, దయచేసి కూర్చోండి.

శ్రీ గొల్లపల్లి సూర్యారావు: అధ్యక్షా, వైఎస్సార్‌సీపీ సభ్యులు గ్రోత్ రేటు గురించి మాట్లాడుతున్నారు. 2004వ సంవత్సరంలో అంతకు ముందు 10 సంవత్సరాలు తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉంది. ఆనాడు కాంగ్రెస్ పార్టీలోనున్న మేము తెలుగుదేశం పార్టీపై పోటీచేశాం. ఎంతో గొప్పగా చెప్పుకొనే శ్రీ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం 2009 ఎన్నికల్లో 155 సీట్లు మాత్రమే వచ్చాయి. గ్రోత్ రేటు ఎవరికి ఎలా పడిపోయిందో గమనించండి.

దళితవర్గాలకు ఉన్నతమైన భవిష్యత్తు, వారి జీవితం ఆశాజనకంగా ఉండే విధంగా ఈ బడ్జెట్ ఉంది. ఈ ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం పార్టీ పుట్టిన తరువాతే దళితుల సామాజిక స్థితిగతులలో మార్పు వచ్చింది. ఆనాడు ఆంధ్రప్రదేశ్ మొత్తానికి ఒకే ఒక గురుకుల పాఠశాల ఉండేది. శ్రీ నందమూరి తారక రామారావు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి జిల్లాలో షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు జాతులకు గురుకుల పాఠశాలలను ప్రవేశపెట్టారు. ప్రపంచ దేశాలలో దళితులు ఉన్నతమైన స్థానాల్లో ఉన్నారంటే అది తెలుగుదేశం పార్టీ చలువే. గడిచిన 30 సంవత్సరాలలో 15 సంవత్సరాలు అధికారంలోనున్న తెలుగుదేశం పార్టీకి ఉన్న గ్రోత్ రేటును వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు పరిశీలించవలసిందిగా మీ ద్వారా కోరుతున్నాను.

అధ్యక్షా, మేము ఒకరిని కించపరచాలని, వారికి కేటాయించిన సమయం తీసుకోవాలని మా ఉద్దేశం కాదు. శ్వేతపత్రాలు విడుదల చేయడంలో ముఖ్యమంత్రి శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు గారు ఒక ప్రజాస్వామ్యవాది కాబట్టి ప్రజలకు జవాబుదారీగా, ప్రజలకు సమాధానం చెప్పాలన్న నైతిక బాధ్యత ఆయనపై ఉన్నది. అందుకే శ్వేతపత్రాలు విడుదల చేశారు.

(ప్రధాన ప్రతిపక్ష శాసనసభ్యుల నుంచి సభకు అంతరాయం)

ప్రజాస్వామ్యం పట్ల విశ్వాసం, ప్రజలకు జవాబుదారీ అన్న ఆలోచన ప్రతిపక్షంకు ఉంటే శ్వేతపత్రాలను స్వాగతించాలి. గత ప్రభుత్వ పాలనను దృష్టిలో పెట్టుకొని ఈ శ్వేతపత్రాలను విడుదల చేశాం.

ఆనాడు శ్రీ నందమూరి తారక రామారావు గారి ప్రభుత్వంలో రెండుసార్లు మంత్రిగా పనిచేశాను. అవసరమైతే శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు కూడా నాకు మంత్రి పదవి ఇస్తారు.

CHAIRMAN: Please conclude your speech.

శ్రీ గొల్లపల్లి సూర్యారావు: అధ్యక్షా, శాసనసభ్యునిగా నేను చిత్తశుద్ధి కలిగిన వ్యక్తిని.

(ఈ సందర్భంగా శ్రీమతి రోజా మాట్లాడుతూ సెల్ఫ్ డబ్బా కొట్టుకుంటున్నారని అన్నారు.)

జలయజ్ఞం పేరుతో నదులకు ఆనుకొని నిర్మించిన చిన్న, పెద్ద కాలువలు ఈ రోజు వెక్కిరిస్తున్నాయి. జలయజ్ఞంలో ఎంత దోపిడి జరిగిందో అందరికీ తెలుసు. నీటి ప్రాజెక్టుల పేరుతో ఎంత దగా పడ్డామో ఒకసారి ఆలోచించండి. ఆనాటి శ్రీ చంద్రబాబు నాయుడు గారి 9

సంవత్సరాల పాలనలో ఏ ప్రాజెక్టు నిర్మాణం చేపట్టిన తరువాత ఆగిందా చెప్పండి. నా ప్రసంగాన్ని అడ్డుకోవడం మంచిది కాదు.

(అధికార, ప్రతిపక్ష శాసనసభ్యులు వాదోపవాదాలు చేసుకున్నారు)

ఇప్పుడు ఏ గ్రామానికీ మౌలిక సదుపాయాలు లేవు. దీనికి కారణం గత ప్రభుత్వ విధానాలు. దళితవాడల్లో సిమెంట్ రోడ్లు అన్నది ఎప్పుడూ ఊహించలేదు. సిమెంట్ రోడ్లను రూపకల్పన చేసింది శ్రీ నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అని ఘంటాపథంగా చెప్పగలను.

(అధికారపక్ష శాసనసభ్యులు బల్లలు చరిచారు)

తాగునీరు విషయంలో గ్రేట్ లెజెండ్ శ్రీ నందమూరి తారక రామారావు గారి పేరుపై ముఖ్యమంత్రి గారు మంచినీటి పథకాన్ని పెట్టారు. ఎన్నికల ప్రచారానికి మేము గ్రామాలకు వెళుతుంటే నన్ను శాసనసభ్యుడని అనుకొని, మాకు త్రాగడానికి నీరు లేదని గ్రామ ప్రజలన్నారు. నేను ఓట్లు అడగడానికి వచ్చిన కొత్త అభ్యర్థినని చెప్పాను, నన్ను గెలిపిస్తే మంచినీటి సౌకర్యం కల్పిస్తానన్నాను. ఇప్పుడున్న శాసనసభ్యుడిని త్రాగునీటి సదుపాయం కల్పించాలని అడగాలని అంటే శాసనసభ్యుడు కనబడకుండా చాలా కాలమయిందన్నారు.

అధ్యక్షా, ప్రతిపక్షంలో ఉండడమన్నది అదృష్టమే, మేమూ కూడా ప్రతిపక్షంలో ఉన్నాం, ప్రతిపక్షంలో ఉండడమన్నది చిన్నతనం కాదు. కేవలం ప్రభుత్వాన్ని విమర్శించడమే లక్ష్యం కాదు. నేను మొట్టమొదటి బడ్జెట్ 1985 సంవత్సరంలో చూశాను. బడ్జెట్ సమావేశాలలో ప్రతిపక్ష నాయకులుగా శ్రీ బాగారెడ్డి, ఉప నాయకుడిగా శ్రీ కుడిపూడి ప్రభాకరరావు కూర్చున్నారు. డా.ఎన్టీ రామారావు బడ్జెట్ ప్రవేశపెట్టారు.

(ఈ సందర్భంగా శ్రీ భూమా నాగిరెడ్డి మీరు మీరు మాట్లాడుకోండి, ఆనాటి విషయాలు ఈ సభకు అవసరమా అన్నారు)

(ప్రధాన ప్రతిపక్ష శాసనసభ్యుల నుంచి సభకు అంతరాయం)

ఛైర్మన్: వినండి, గతంలో జరిగిన విషయాలు చెబుతూఉంటే దానిపై కూడా విమర్శలు చేస్తే ఎలా, దయచేసి వినిండి. సూర్యారావు గారూ, ముగించండి.

శ్రీ గొల్లపల్లి సూర్యారావు(రాజోలు)ః అధ్యక్షా, ఆనాటి నాయకులు ఎంతో గొప్పవారని చెబుతున్నాను. ఆనాడు ప్రతిపక్ష నాయకులు బడ్జెట్‌ను ప్రశంసించారు. సుధీర్ఘమైన సినీ జీవితం కలిగిన శ్రీ రామారావు గారు ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను చూసిన తరువాత ఏమైన చిన్న చిన్న పొరపాట్లు ఉన్నా సరిదిద్దుకోవచ్చునని ఇలాంటి మంచి బడ్జెట్‌ను ప్రవేశపెట్టినందుకు ప్రతిపక్ష నాయకులు అధికారపక్షాన్ని అభినందించారు. మంచి మాట చెప్పడానికి కూడా వీరికి నోరు రావడం లేదు. ప్రవేశపెట్టిన బడ్జెట్ అంకెల గారడి అని ప్రతిపక్షం వారు అంటున్నారు ఇది వాస్తవమే.

ఛైర్మన్ఃశ్రీ గొల్లపల్లి సూర్యారావు ముగించండి.

శ్రీ గొల్లపల్లి సూర్యారావుః అధ్యక్షా, గత 3 రోజుల నుంచి కనీసం రోజుకు 10 నిమిషాలు మూడు రోజులకు అర గంట మాట్లాడినా నా ఉపన్యాసం అయిపోయేది. నేను మాట్లాడుతుంటే ప్రతిసారి ప్రతిపక్షం అడ్డుతగులుతోంది. రాష్ట్రం చాలా కష్టాల్లో ఉంది, రాష్ట్ర ప్రజలకు మనం భరోసా ఇవ్వాలి. రాష్ట్ర రాజధానిని కూడా నిర్మించుకోవాలి. రైతు రుణాలను మాఫీ చేస్తామని మాట ఇచ్చాం. రైతు రుణాల మాఫీ గురించి సూత్రప్రాయంగా బడ్జెట్‌లో చూపిస్తాం. ఉదాహరణకు ఒక ప్రాజెక్ట్ నిర్మాణానికి రూ.100 కోట్లని బడ్జెట్‌లో ప్రొవిజన్‌గా చూపిస్తాం. భవిష్యత్తులో ఎంత నిధులు ఖర్చు చేసైనా ఆ ప్రాజెక్టును నిర్మిస్తామన్న సూచిక మాత్రమే బడ్జెట్‌లో చూపిస్తాం. రైతు రుణాల కోసం రూ.5,000 కోట్లు బడ్జెట్‌లో ప్రవేశపెడితే. . . .

(అంతరాయం కొనసాగింపు)

...

Where there is a will there is a way. మీకు మనసుండాలి. మీకు మనసుంటే ఏమైనా సాధించగలం. ఏమైనా చేయగలం. మనసుంది తెలుగుదేశం పార్టీకి, తెలుగు దేశం ప్రభుత్వానికి......

చైర్మన్ః సూర్యా రావు గారూ, పూర్తి చేయండి...

శ్రీ గొల్లపల్లి సూర్యారావు ః ప్రజలకిచ్చిన మాట ఎప్పుడూ తెలుగుదేశం వెనక్కు తీసుకోలేదు. రాజకీయంగా నేను ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర రాజకీయాల్లో ఈ స్థాయికి చేరుకున్నానంటే ప్రధానంగా స్థానిక సంస్థలకు సంబంధించిన రాజకీయాల నుంచి వచ్చాను. నేను పూర్వపు సమితి అధ్యక్షునిగా ఉన్నాను. జిల్లా పరిషత్ అధ్యక్షునిగా పోటీ చేశాను. నేను రాజకీయంగా అప్పట్లో మొదట రిప్రజెంట్ చేసిన పార్టీ తెలుగు దేశం పార్టీ. నేను ఆ తరువాత పార్టీ మారినప్పటికీ అక్కడున్న పరిస్థితులను తట్టుకోలేక రాజకీయంగా నేను మొదట ప్రవేశించిన పార్టీలోకే అంటే తిరిగి నా జన్మస్థానానికే వచ్చాను. నేనేమీ తప్పు చేయలేదు...

శ్రీ యనమల రామకృష్ణుడుః అధ్యక్షా, ఇప్పుడు టైమ్ పదకొండున్నర అయ్యింది. నేను పన్నెండున్నరకు బడ్జెట్ రిప్లై మొదలు పెడతాను. దటీజ్ కాన్‌స్టిట్యూషనల్ ఆబ్లిగేషన్. అందుచేత ఎవరు మాట్లాడినా కూడా ఇంకా గంట టైమ్ మాత్రమే వుంది. ఇటువైపు నుంచి ఇంకా ఒక మెంబర్ మాట్లాడాలి. అదేవిధంగా బీజేపీ నుంచి ఒక మెంబర్ మాట్లాడాలి. తరువాత ఇంకా సమయముంటే వాళ్లు మాట్లాడతామన్నారు. అందుచేత దయచేసి టైమ్‌ను ఫాలో అయితే బాగుంటుంది. సభ్యులు మాట్లాడడానికి చాలా సబ్జెక్టులుండొచ్చు కాని మనకు టైమ్ లేదు కాబట్టి తమరు నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నాను.

**Chairman: Tea break for Ten minutes.**

**(The House then adjourned at 11.32 A.M. for ten minutes for Tea Break.)**

**...**

**(THE HOUSE RE-ASSEMBLED AT 11-45 AM WITH HON'BLE SPEAKER IN THE CHAIR)**

MR.SPEAKER: Jyothula Nehru garu.

శ్రీ జ్యోతుల నెహ్రూ(జగ్గంపేట)ః అధ్యక్షా, నిన్న శాసనసభలో జరిగిన సంఘటనలో ప్రతిపక్ష పార్టీకి చెందిన శాసనసభ్యులు శ్రీ శివప్రసాద్ రెడ్డి గారు, శ్రీ మణిగాంధీ గారు మా నాయకుడికి మైక్ ఇవ్వాలని, బడ్జెట్ మీద వివరంగా చెప్పడంకోసం అవకాశం కల్పించాలని మిమ్మల్ని కోరడానికి వచ్చిన సందర్భంలో, ఆందోళన వ్యక్తం చేస్తున్న సందర్భంలో జరిగిన సంఘటనలు చాలా దురదృష్టకరం. వారు అధ్యక్ష స్థానం వద్ద నిలబడి అధ్యక్షస్థానానికి ఇబ్బంది కలిగించేలా వ్యవహరించినందుకు మొదటి సమావేశంలో అలా జరిగినందున మీరు పెద్ద మనసుతో క్షమించాలని, అలా జరగడం మంచి సంప్రదాయం కాదని మేం ప్రత్యేకంగా భావిస్తున్నాం. మీరు మా ఆవేదనను పెద్ద మనసుతో అర్థం చేసుకొని, జరిగిన సంఘటనకు మేం కూడా దురదృష్టంగా చింతిస్తున్నందున ఆ సభ్యులను సభలోకి వచ్చేందుకు దయతో అర్థం చేసుకోవాలని సవినయంగా మనవి చేస్తున్నాను.

రెండోది అదే రకమైన సంఘటన మా మిత్రులు గౌరవ సభ్యులు శ్రీ చెవిరెడ్డి భాస్కరరెడ్డి గారు మిమ్మల్ని............

MR.SPEAKER: These two issues are different. Let us speak about the first issue first.

శ్రీ జ్యోతుల నెహ్రూః అధ్యక్షా, జరిగిన సంఘటనలను దయార్ద్ర హృదయంతో చిన్న తప్పుగా భావించి ఆయన మీద కూడా చర్య లేకుండా చేయాలని ఈ సభకు, మీకు సవినియంగా కోరుతున్నాను. మిమ్మల్ని మరీ ప్రత్యేకంగా కోరుతున్నాను.

శ్రీ పి.విష్ణుకుమార్ రాజు(విశాఖపట్నం నార్త్)ః అధ్యక్షా, జరిగిన సంఘటనలు దురదృష్టకరం. ప్రతిపక్ష పార్టీ సభ్యులు కోరుతున్నందున మీరు కూడా పెద్ద మనసుతో వారి అభ్యర్థనను అంగీకరించవలసిందిగా మేం కోరుతున్నాం. మరొకసారి ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రతిపక్ష పార్టీ సభ్యుల మీద తప్పనిసరిగా ఉంది. ఈ ఒకసారికి దయచేసి తమరు పెద్ద మనసుతో వారిని తిరిగి సభలోకి వచ్చేలా నిషేధాన్ని ఎత్తివేయాల్సిందిగా కోరుతున్నాను. చెవిరెడ్డి భాస్కరరెడ్డి గారు విషయం కూడా ఆలోచించి తగు నిర్ణయం తీసుకోవాల్సిందిగా కోరుతున్నాను.

...

శ్రీ యనమల రామకృష్ణుడుః అధ్యక్షా, గౌరవ సభ్యులు నెహ్రూ గారు అడిగింది సబబుగానే ఉన్నప్పటికీ కూడా ఎప్పుడైనా ఇటువంటి సస్పెన్షన్ జరిగినప్పుడు ఎవరైతే సస్పెండ్ అయ్యారో వాళ్లు సభకు, అధ్యక్షుల వారికి కూడా అపాలజీ చెప్పాల్సిన అవసరం ఉంది. వాళ్లు వచ్చి అపాలజీ చెబితే we have no objection to revoke the suspension.

మిస్టర్ స్పీకర్ః నేను మొదటి రోజే చెప్పినట్లుగా సభ హుందాతనాన్ని కాపాడుకోవలసిన అవసరం ఉంది. సభ్యులు బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే ఇక్కడున్న 175 మంది సభ్యులము 5 కోట్ల మంది ప్రజలకు ప్రతినిధులము. ఆ 5 కోట్ల మంది ప్రజలు మనం ఏమి మాట్లాడుతున్నాం, హావభావాలు ఏమిటి, భాష ఏమిటి ఇవన్నీ గమనిస్తారు. కాబట్టి వాళ్ల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా నడచుకోవలసిన అవసరం ఉంది.

శ్రీ యనమల రామకృష్ణుడుః అధ్యక్షా, నేను ఇందాకే చెప్పాను. It is going to be a conditional suspension. అందువలన వారు రావాలంటే మీరు సస్పెన్షన్ ఎత్తేయాలి. వారు వచ్చిన తరువాత అపాలజీ చెప్పిన తరువాత ఇది అమలులోకి వస్తుంది. వాళ్లు అపాలజీ చెబుతారా లేదా అనే విషయాన్ని ముందు వాళ్ల పార్టీ చెప్పాలి.

శ్రీ జ్యోతుల నెహ్రూః సార్, ప్రతిపక్ష పార్టీ ఉపనేతగా నేను ఈ సభను అభ్యర్థిస్తున్నానంటే అపాలజీ చెప్పినట్లుగానే భావించాలి. అపాలజీ చెప్పడానికైతే వాళ్లకు ఏవిధమైన ఇబ్బంది లేదు. మీ నిర్ణయానికే వదిలేస్తున్నాం.

మిస్టర్ స్పీకర్ః ఆ సభ్యులను రమ్మని చెప్పండి.

SRI YANAMALA RAMAKRISHNUDU: Sir, any stranger can be permitted by the Hon'ble Speaker. వాళ్లను అనుమతించండి. వాళ్లు వచ్చిన తరువాత అపాలజీ చెప్పిన తరువాత రివోక్ చేయండి.

మిస్టర్ స్పీకర్: వాళ్లను సభలోకి రమ్మని చెప్పండి.

శ్రీ జ్యోతుల నెహ్రూ: థాంక్యూ సార్. మా సభ్యులను సభలోకి రావడానికి అనుమతించినందుకు మీకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేసుకుంటున్నాను.

MR.SPEAKER: Let them come first.

శ్రీ యనమల రామకృష్ణుడు: సార్, ప్రివిలేజ్ నోటీసు గురించి నెహ్రూ గారు చెప్పారు. ప్రివిలేజ్ నోటీసుకు ఒక ప్రొసీజర్ ఉంటుంది. మా చీఫ్‌విప్ గారు ఇంతకు ముందే నోటీసు ఇచ్చారు కాబట్టి అది మీ పరిశీలనలో ఉంది. ఆ విషయం సభకు సంబంధం లేదు. మీరే నిర్ణయం తీసుకోవాలి. ఆ ఇష్యూని కమిటీకి పంపిస్తారా లేదా అనేది మీరు నిర్ణయించాలి.

మిస్టర్ స్పీకర్: ముందు ఆ సభ్యులను సభలోకి రమ్మని చెప్పండి.

శ్రీ జ్యోతుల నెహ్రూ: వారు సభలోకి రాగానే అపాలజీ చెప్పడం జరుగుతుంది. వాళ్లు దూరంలో ఉన్నారు. వారు వచ్చిన వెంటనే సభలోకి రాగానే అపాలజీ చెబుతారు.

MR.SPEAKER: The revoking the suspension arises only when they are present in the House. వాళ్లు అందుబాటులో ఉన్నారా లేదా అనే విషయాన్ని చూసుకుని మీరు అడగాలి.

శ్రీ యనమల రామకృష్ణుడు: అధ్యక్షా, వాళ్లు అవన్నీ ఏర్పాటు చేసుకున్న తరువాత రివోక్ చేయమని అడగాలి తప్ప వాళ్లెవరూ ఇక్కడ లేకుండానే రివోక్ చేయమంటే అది కరెక్ట్ కాదు. వాళ్లు వచ్చిన తరువాత అపాలజీ చెబితే సస్పెన్షన్ ఎత్తేయడానికి మాకేమీ అభ్యంతరం లేదు.

MR.SPEAKER: Let them come in due course of the time.

శ్రీ జ్యోతుల నెహ్రూ: సభా సంప్రదాయాన్ని గౌరవించాలనే ఆలోచనతో స్పీకర్ గారి అనుమతి పొందిన తరువాత వాళ్లను సభలోకి తీసుకు రావాలనే విధానంతో వారితో సంప్రదించలేదు. ప్రొసీజర్స్ తెలియకుండా మాత్రం కాదు. తమరు అనుమతించాల్సిన అవసరం ఉంది కాబట్టి తమరు అనుమతించిన తరువాత వారు ఈ సభలోకి వచ్చి అపాలజీ చెప్పే పరిస్థితి ఉంటుంది. నేను వ్యక్తిగతంగా ఒక పార్టీ ఉపనాయకుడిగా నేను అడిగితే దాన్ని మీరు దయార్ద్ర హృదయంతో ఒప్పుకున్నారు. ట్రెజరీ బెంచెస్ కూడా సహకరిస్తారని

అనుకున్నాం. కానీ రామకృష్ణుడు గారికి ఇంకా సంతృప్తి కలుగలేదు. వారు కోరినట్లుగా చేయడానికి మేము సిద్ధం.

మిస్టర్ స్పీకర్: నెహ్రూ గారు, రివోక్ చేయడానికి సభ నిర్ణయం తీసుకున్న తరువాత..

the Members have to come personally to the House and have to place their apologies. It was the particular Members who have committed the mistake, but not yourself. You have not committed any mistake, hence, you are not supposed to say sorry on their behalf. They have to enter the House and have to apologize to the House. Let them come first. సంఘటన సభలో జరిగింది. సభలోకి వాళ్లను అనుమతిస్తున్నాం. వాళ్లు వచ్చి అపాలజీ చెబితే సరిపోతుంది.

శ్రీ జ్యోతుల నెహ్రూ: వాళ్లు సభలోకి రాగానే అపాలజీ చెబుతారు.

**మిస్టర్ స్పీకర్: ఓకె. Now General Discussion on Budget. Sri Kalva Srinivasulu.....**

శ్రీ గొల్లపల్లి సూర్యారావు: అధ్యక్షా, నేను మాట్లాడటం ఇంకా పూర్తి కాలేదు.

మిస్టర్ స్పీకర్: సూర్యారావు గారు అంతా ఇన్‌స్టాల్‌మెంటులో చెబుతున్నారు. ఓకే ప్లీజ్ కన్‌క్లూడ్.

శ్రీ గొల్లపల్లి సూర్యారావు(రాజోలు): అధ్యక్షా, నూతనంగా 13 జిల్లాలతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడింది. నేను కూడా కోస్తా ప్రాంతానికి చెందిన వ్యక్తిని. నేను ఒకసారి న్యూజిలాండ్ వెళ్లాను. న్యూజిలాండ్ మాదిరిగానే మన నెల్లూరు జిల్లా నుంచి శ్రీకాకుళం వరకు ఉన్న సీషోర్ గానీ ఆ ప్రాంతాల యొక్క భౌగోళిక పరిస్థితులు గానీ నేను చాలా చోట్ల గమనించాను. తప్పకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు ఒక విజన్ ఉన్నటువంటి నాయకులు. గతంలో ఆయన పరిపాలన చూశాం. ఎప్పుడో 400 సంవత్సరాల క్రితం హైదరాబాద్ నిర్మితమైతే, 200 సంవత్సరాల క్రితం సికింద్రాబాద్ నిర్మితమైతే వారు ముఖ్యమంత్రిగా 9 సంవత్సరాల కాలంలో అద్భుతమైన ప్రపంచాన్ని హైటెక్ సిటీ, సైబరాబాద్ అనే మహా నగరాన్ని నిర్మించిన నిర్మాత చంద్రబాబు నాయుడు గారు. ఇది చరిత్ర. దీనిని ఎవరూ వక్రీకరించడానికి వీలు లేదు. ఎందుకంటే కొంతమందికి ఇష్టముండవచ్చు, కొంతమందికి ఇష్టం లేకపోవచ్చు. ఇది చరిత్ర . రింగురోడ్డు నుంచి వెళుతుంటే ఒక అద్భుత ప్రపంచం కనిపిస్తుంది. ఈ రాష్ట్రం విడిపోయిన తరువాత మన పరిస్థితి ఏమిటని మనమందరం ఆలోచించాలి. మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు ఇక్కడి నుంచే మన రాజధానిని కొనసాగించాలనే

అభిలాషతో లేరు. ఎంత త్వరగా మన ప్రాంతం వెళితే అంత మంచిది. మనం ప్రగతి పథం వైపు వెళ్లాలి. మనమందరం కలిసి కసిగా పనిచేయాలి. జీవితంలో అనేక ఒడిదుడుకులు వస్తాయి. అన్నీ రోజులు సుఖాలుండవు. ఇలాంటి సమయంలో మనమందరం నిబద్ధతతో నిలదొక్కుకోవాలి అనే ముందుచూపు కలిగిన నాయకుడు ఆయన.

13 జిల్లాల్లో భౌగోళిక పరిస్థితులను గమనిస్తే అనంతపురం అత్యంత స్వల్ప వర్షపాతం కలిగిన జిల్లా. నేను కూడా అనంతపురం జిల్లాకు ఇంఛార్జ్ మంత్రిగా పనిచేశాను. ఇప్పటికీ కూడా కటిక పేదరికాన్ని అనుభవించే గ్రామాలున్న ప్రాంతం అది. కడప జిల్లాను కూడా చూశాను. వర్షపాతం తక్కువ ఉన్నప్పటికీ అక్కడ మామిడి తోటలు, పండ్ల తోటలు విరివిగా ఉన్నాయి.

మిస్టర్ స్పీకర్ః ప్లీజ్ కన్‌క్లూడ్.

శ్రీ గొల్లపల్లి సూర్యారావుః అధ్యక్షా, వాళ్లు నన్ను అసలు మాట్లాడనీయలేదు. మీరు నాకిచ్చిన అవకాశం అంతా వాళ్లు నాపైన దాడి చేయడానికే ప్రయత్నించారు. అధ్యక్షా, నేను అదృష్టవంతుణ్ణి. ఈ 14వ శాసన సభలో నూతనంగా ఏర్పడిన ఈ రాష్ట్రంలో నేను కూడా కోస్తా జిల్లా తూర్పుగోదావరి నుంచి ఒక శాసన సభ్యుడిగా రావడం పూర్వ జన్మసుకృతం. దీనిని నేను అదృష్టంగా భావిస్తున్నాను. మనం ఇప్పుడు పునాది వేస్తున్నాం. నిన్నగాక మొన్న మనం పెద్దాయన జయంతిని జరుపుకున్నాం. ఉమ్మడి రాష్ట్రం ఏర్పడిన తరువాత ముఖ్యమంత్రులుగా పనిచేసిన వాళ్లల్లో మొట్టమొదటి వ్యక్తి నీలం సంజీవరెడ్డి గారు గానీ, బ్రహ్మానందరెడ్డి గారు గానీ, ఎన్‌టి రామారావు గారు.....

మిస్టర్ స్పీకర్ః ప్లీజ్ కన్‌క్లూడ్.

శ్రీ గొల్లపల్లి సూర్యారావు(రాజోలు)ః వీళ్లందర్నీ మనమెందుకు గుర్తు చేసుకుంటున్నామంటే వాళ్లు నిర్మాతలు. చిత్తూరు జిల్లా మన ముఖ్యమంత్రి గారి జిల్లా. నేను కూడా చాలాసార్లు యానిమల్ హజ్‌బెండరీ మంత్రిగా పనిచేసినప్పుడు విజిట్ చేసేవాణ్ణి. ఆ జిల్లా లైవ్‌స్టాక్ మీద ఆధారపడి జీవించే మంచి జిల్లా. ఈ 13 జిల్లాలు ఒక్కో ప్రత్యేకత కలిగిన జిల్లాలు. మంచి సారవంతమైన భూములు కలిగి ఉన్నాయి. మనం ఏ జిల్లా నుంచి వచ్చినా ఏ రకమైన వ్యవసాయం చేసుకుందామనుకున్నా అనువైన భూములు కలిగిన ప్రాంతాలు. నేను ఎందుకు మనవి చేస్తున్నానంటే మన ముఖ్యమంత్రి గారికి ఒక విజన్ ఉంది. పోటీగా ఏమైనా మనం సాధించాలనే తపన కలిగిన నాయకుడు. మా మంత్రిగారు మానవ హృదయాల్లో మానవ విలువలను పెంపొందించే బడ్జెట్‌గా, ఒక లక్ష్యంతో నిర్మించిన బడ్జెట్ ఇది. మొన్న ప్రతిపక్ష నాయకులు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు గారి తమ్ముడి గురించి ప్రస్తావించారు. నేను చాలా బాధపడ్డాను. కానీ దానికి నేను రిప్లై ఇవ్వాలని కాదు. మానవ విలువలను మనం

కాపాడుకోవాలి. అధ్యక్షా, ప్రతిపక్ష నాయకుడంటే అందరం గౌరవించదగ్గ నాయకుడిగా ఉండాలి. ఆయన అసందర్భంగా చంద్రబాబు నాయుడు గారి తమ్ముడు గురించి మాట్లాడటాన్ని నేను జ్ఞాపకం చేస్తున్నాను. అది మంచిదేనా మీరే నిర్ణయించుకోండి. మానవ సంబంధ విలువలతో కూడుకున్న బడ్జెట్‌ను మన ఆర్థిక మంత్రి గారు ప్రవేశ పెట్టారు. ప్రతిపక్ష నాయకుని గురించి మాట్లాడాలంటే మేము చాలా మాట్లాడాల్సి వస్తుంది. వారి చిన్నాన్నను ఆయనేమి చేశారు, వాళ్ల మేనమామను ఏమి చేశారు చాలా విషయాలు మాట్లాడవచ్చు. వీటి వివరాల్లోకి నేను పోను.

మనది 13 జిల్లాలతో కూడుకున్న రాష్ట్రం. అభివృద్ధి పథంలో 13 జిల్లాలను నడిపించాలనే విజనరీ ఉన్నటువంటి మన నాయకుడు చంద్రబాబు నాయుడు గారు. మనమందరం నూతన రాష్ట్రంలో మొదటి శాసన సభలో సభ్యులం. ఈ నిర్మాణంలో నిర్మాతలుగా మనమందరం ఉండాలి. ఈ ఆంధ్రప్రదేశ్ రాజధాని నిర్మాణంలో భాగస్వాములు కాబోయే మొట్టమొదటి జనరేషన్ మనం. ఆ సెంటిమెంటుతో నేను మాట్లాడుతున్నాను. దానిని మనం ఏ రకంగా గౌరవించాలి, ఏ రకంగా దానిని కాపాడుకోవాలనే మాట కోసమే నేను చెబుతున్నాను. ప్రభుత్వం వైపునుంచి మేమంతా వళ్లు దగ్గర పెట్టుకుని మాట్లాడటానికే ప్రయత్నం చేస్తాము.

...

అంతేకాకుండా, మంచి సారవంతమైన భూములు ఉండటం వలన అనేక రకాలైన పంటలను, మానవుడికి అవసరమైన ప్రతి పంటను పండించుకోగలిగిన గొప్ప అవకాశాన్ని దేవుడు మనకు ఇచ్చాడు. వరి, పత్తి, మిరప, మొక్క జొన్న, కొబ్బరి ఈ విధంగా అనేక రకాలైన పంటలను మనం పండిస్తున్నాము. మానవ వనరులు మరియు ప్రకృతి వనరులతో మిళితమైన ప్రాంతం మనది. అలాంటి ప్రాంతాన్ని అతి త్వరలో మనం అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లబోతున్నాం. అందుకే మా ముఖ్యమంత్రి గారు అంటుంటారు. ప్రతి ఒక్కరినీ మనం భాగస్వాములను చేయాలి. రాష్ట్రంలో ఉన్న యువతను మనం అప్రమత్తం చేయాలి. యువత యొక్క ఆలోచనా విధానాన్ని మనం తీసుకోవాలి. తద్వారా పారిశ్రామిక విధానాల వైపు ప్రయాణం చేసే వారిగా వాళ్లను మనం ప్రోత్సహించాలి. ఈవిధంగా ఒక గొప్ప రాష్ట్రాన్ని తొందరలోనే మనం నిర్మించుకోవాలి. ఎక్కువ కాలం ఇక్కడే ఉండాలన్న ఆలోచనతో మనమెవ్వరం ఉండకూడదు అనే మాటలను వారు చెబుతుంటారు.

(బెల్)

మీరు బెల్లు కొడితే తప్పకుండా మిమ్మల్ని నేను గౌరవించాలి. ఎందుకంటే నేను ముందే చెప్పాను. తమరు నాకు డాక్టర్ కోడెల శివ ప్రసాదరావుగా తెలుసు, ఎమ్మెల్యేగా తెలుసు, మంత్రిగా తెలుసు, ప్రతి రంగంలోనూ మీకు ఉన్న ఒక గొప్ప వైవిధ్యాలను చూసిన వ్యక్తిని నేను. స్పీకర్‌గా మీరు చూపిస్తున్న సహనం గానీ, వాత్సల్యంగానీ, గొప్ప మానవీయతను గానీ బహుశా నేను ఊహించలేదు. ఒక గొప్ప వ్యక్తిని మా ముఖ్యమంత్రి గారు ఆ సీట్లో కూర్చోబెట్టారు. నేను

మొట్టమొదటే చెప్పాను. A right person sitting in a right place. అధ్యక్షా మీరు రాష్ట్రం యొక్క ప్రగతిలో.. మీరు నడిపించే తీరే మమ్మల్ని ముందుకు నడిపిస్తుందన్న విషయాన్ని సవినయంగా మనవి చేస్తున్నాను. భవిష్యత్తు తరాలకు తెలుగుదేశం పార్టీ ఒక మార్గాన్ని చూపిస్తుంది. ఒక భవిష్యత్తుని ఇస్తుంది. ఒక భరోసాను ఇస్తుంది. ఎప్పుడైనా భవిష్యత్తులో ఉండే తెలుగు జాతిని మీ వారసత్వం ఏమిటి అనంటే మా వారసత్వం తెలుగుదేశం పార్టీ అనేటువంటి మాట చెప్పుకునే రోజులు చాలా దగ్గరలోనే ఉన్నాయనే విషయాన్ని మీకు మనవి చేస్తున్నాను. ప్రతి కుటుంబానికి, ప్రతి సామాజికవర్గానికి ఒక ఇలవేల్పు ఉంటుంది. మనది తెలుగుజాతి. ఇది 2500 సంవత్సరాల పాటు పేరు ప్రఖ్యాతులను గడించిన రాష్ట్రం. తెలుగు జాతి ప్రపంచ దేశాల్లో ఉన్న జాతి మనది. ప్రపంచ దేశాల్లో ఉండటానికి తెలుగుదేశం పార్టీ చూపించిన ఐటీ విధానమే కారణం. ప్రపంచ దేశాల్లో ఏ దేశం వెళ్లినా.. నేను మొన్న సౌత్ ఆఫ్రికా వెళ్లాను, అక్కడ డర్బన్ అనే సిటీకి వెళితే ఆ యూనివర్సిటీలో మన తెలుగు విద్యార్థులు రీసెర్చ్ చేస్తున్నారు. కాబట్టి ఈ తెలుగు ప్రజలకి ఇలవేల్పు తెలుగుదేశం పార్టీ అని మీకు నేను మనవి చేస్తున్నాను.

దూరదృష్టితో, అభ్యుదయ భావాలతో, ఇది మనది, మొట్టమొదటి జనరేషన్ మనం, ఈ రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రప్రదేశ్ వైపు తీసుకెళ్లాలి, ఈ రాష్ట్ర నిర్మాణంలో పాలక పక్షమా ప్రతిపక్షమా లేక ఏ పార్టీ అన్నది ప్రక్కనబెట్టి పౌరుషంగా, ఐక్యతతో తెలుగు వాళ్లందరూ ఎప్పటికీ ఒక్కటే అన్న ఒకే ఒక్క నినాదంతో మనం ముందుకు వెళదాం. రాజకీయాలను ప్రక్కన పెడదాం. మనం సమైక్యతతో ముందుకు వెళదాం. ఇప్పటికే మనం అనేకం కోల్పోయాం. అనేక రకాల అసమర్థతలతో, భేదాభిప్రాయాలతో అనేక రకాల పరిస్థితులు మన వెనుక ఉన్నప్పటికీ, మనందరం కలిసి ఉందాం. ఒకే ఆలోచనతో ముందుకెళదాం. తెలుగువాడి ఖ్యాతిని, కీర్తిని ప్రపంచ దేశాలకు మనం చాటి చెబుదాం. అతి త్వరలో, 2022వ సంవత్సరానికి మన భారతదేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 75 సంవత్సరాలు అవుతుంది. అప్పటికి భారతదేశంలో ప్రగతి సాధించిన మూడు రాష్ట్రాల్లో ఒక రాష్ట్రంగా మన తెలుగు రాష్ట్రం, నూతన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఉండాలనే లక్ష్యంతో మనందరం ముందుకు సాగుదాం అనే మాటను తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

నేను భగవంతుడ్ని ప్రార్థిస్తున్నాను. మా ఆర్థికశాఖ మంత్రి గారు సహనశీలుడు, మంచి దూరదృష్టి ఉన్న వ్యక్తి. అదేవిధంగా గౌరవ ముఖ్యమంత్రి గారు కూడా ఆయన కష్టపడి ముందుకు నడిచే వ్యక్తి, కష్టం నుంచే మనం సుఖాలను తీసుకోవాలి, సుఖం ద్వారా కష్టాలను కొని తెచ్చుకోకూడదు, మనందరం కష్టపడదాం సుఖాలను అనుభవిద్దాం అనే వ్యక్తి.

(అంతరాయం)

తప్పకుండా, ఏదో ఒక రోజు ఆంధ్రప్రదేశ్ ప్రజలందరూ, మా ఇలవేల్పు తెలుగుదేశం పార్టీ, మాకందరికీ ఈ విధమైన మహత్తరమైన లక్ష్య సాధనతో కృషి చేసి, ఇంత సౌభాగ్యవంతమైన రాష్ట్రాన్ని నిర్మించిన నిర్మాత చంద్రబాబు నాయుడు గారు, తెలుగుదేశం పార్టీ అని తప్పకుండా ప్రతి తెలుగు ఇంట ఈ మాటను వినే రోజులు దగ్గర్లోనే ఉన్నాయనే విషయాన్ని మనవి చేసుకొంటూ, మీరిచ్చిన ఈ సమయానికి మీకు ధన్యవాదాలను తెలుపుతూ సెలవుతీసుకుంటున్నాను.

(ఈ సందర్భంలో తమకు అవకాశం ఇవ్వాల్సిందిగా సభ్యులు శ్రీ భూమా నాగిరెడ్డి గౌరవ సభాపతిని అభ్యర్థించసాగారు)

శ్రీ కాలవ శ్రీనివాసులు(రాయదుర్గం): నమస్కారం సార్. ఆంధ్రప్రదేశ్ శాసనసభ తొలి బడ్జెట్ సమావేశాల్లో బడ్జెట్ మీద జరిగే చర్చలో పాల్గొనే అవకాశం కల్పించిన మీకు కృతజ్ఞతలను తెలుపుకుంటూ, రాష్ట్రం విడిపోయిన తర్వాత, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అనేక సమస్యలతో సతమతమవుతోంది. ఈరోజు రాష్ట్రానికి రాజధాని లేదు. ఆర్థిక పరిస్థితి చాలా అధ్వాన్నంగా ఉంది. హైకోర్టు లేదు, సచివాలయం లేదు, రాజధాని నిర్మాణం ఎక్కడ జరుగుతుందో తెలియదు. ఇలాంటి అనేకమైన సమస్యల మధ్య ఈ రాష్ట్రం అంటే క్రొత్త రాష్ట్రంగా తెలంగాణా అవిర్భవించినప్పటికీ, మనదే క్రొత్త రాష్ట్రమని చెప్పక తప్పదు. ఒక రాష్ట్రానికి ఉండాల్సిన కనీస సౌకర్యాలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి లేవు. ఎన్నికల సందర్భంగా తెలుగుదేశం పార్టీ అనేక వర్గాలకు, ప్రధానంగా రైతులకు, బడుగు బలహీనవర్గాలకు స్పష్టమైన హామీలను ఇచ్చి, వాళ్ల ఆశీస్సులతో చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో ప్రభుత్వం ఏర్పాటై మూడు నెలలు కూడా గడవక ముందే, దురదృష్టమేమంటే నిర్మాణాత్మకమైన ప్రతిపక్ష పాత్రను పోషించాల్సిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ, తొలి రోజు నుంచే, ఈ ప్రభుత్వం మీద ఏ విధంగా బురద చల్లాలి, ఏదో ఒక బట్టకాల్చి వాళ్ల మెకానేస్తే తుడుచుకుంటారు, నల్లగా కనిపిస్తారు, ప్రజలు భ్రమపడతారనే విధానంలో ముందుకు పోతున్నారు.

...

అధ్యక్షా, ప్రతిపక్షనాయకులు శ్రీ జగన్మోహన్‌రెడ్డి గారు గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానం సందర్భంగా సభలో ఏ విధంగా ఏ మాటలైతే చెప్పారో ఆ మాటలనే మళ్లీ చర్వితచరణంగా ఎక్కడి నుంచి ఆ లెక్కలను తీసుకువచ్చారో మాకైతే తెలియదు గానీ అవే లెక్కలను బడ్జెట్ ప్రసంగంలో చెబుతూ మరల ఈ సభను, ఈ రాష్ట్రాన్ని తప్పుదోవ పట్టించడానికి ఒక ప్రయత్నం చేశారు. గౌరవ ప్రతిపక్ష నాయకుడు బడ్జెట్ పైన గం.1.40 ని.లు ప్రసంగించారు. ప్రతిపక్ష పార్టీ సభ్యులకు బడ్జెట్‌పైన ప్రసంగించేందుకు గాను గంటన్నర సమయాన్ని గౌరవ సభాపతి గారు కేటాయిస్తే, ఆ సమయాన్ని గౌరవ ప్రతిపక్షనాయకుడు ఒకరే ఆ సమయాన్ని వినియోగించుకోవడం జరిగింది.

(ప్రతిపక్షపార్టీ సభ్యుల చేత సభకు అంతరాయం)

దయచేసి నేను చెప్పే విషయాలను వినే ప్రయత్నం చేయండి. కొంచెం కూడా ఓపికె లేకుంటే ఎట్లా? ప్రతిపక్షపార్టీ నేత ఆ పార్టీ లోని ఇతర సభ్యులకు మాట్లాడే అవకాశం ఇవ్వకుండా ఏకపక్షంగా మాట్లాడడం జరిగింది. ప్రతిపక్షానికి ఇచ్చిన మొత్తం సమయాన్ని తానే వాడుకుని, ఆ సమయాన్ని కూడా ప్రజలకు ఉపయోగపడే సూచనలు గానీ, సలహాలు గానీ ప్రభుత్వానికి ఇవ్వకుండా ప్రసంగాన్ని ముగించడం జరిగింది. ప్రతిపక్షనాయకుడు ఒక సామెత చెప్పాడు. "ఆత్మ స్తుతి పర నింద" అనే సామెతను వారి ప్రసంగంలో ప్రస్తావించారు. కానీ ఆయన ప్రసంగం విన్న తరువాత నాకైతే అనిపించేదేమిటంటే, "**అబ్బ స్తుతి పర నింద**" లాగా ఉన్నట్టుగా అనిపించింది. వారి తండ్రి గారి హయాంలో ఈ రాష్ట్రంలో ఏదో అద్భుతం జరిగిపోయిందని, స్వర్ణయుగాన్ని తలపించే విధంగా పరిపాలన సాగిందని రాష్ట్ర ప్రజానీకాన్ని మరొకసారి భ్రమలో ముంచెత్తే ప్రయత్నాన్ని వారి హావభావాలతో, అద్భుతమైన నటనాకౌశల్యంతో సభలో ప్రదర్శించే ప్రయత్నాన్ని గౌరవ ప్రతిపక్షనాయకుడు చేశాడు. కానీ మేం గడిచిన దశాబ్ధకాలాన్ని దగాపడ్డ దశాబ్ధంగా అభివర్ణిస్తున్నాం.

అధ్యక్షా, ఈ రాష్ట్రంలో 2004వ సంవత్సరంలో జరిగిన సాధారణ ఎన్నికల దరిమిళా ఆనాటి వై.ఎస్.రాజశేఖరరెడ్డి గారి నేతృత్వంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రైతుల పేరు చెప్పి, బడుగు, బలహీన వర్గాల పేరుతో రాష్ట్రాన్ని భ్రష్టుపట్టించారు. ఆనాడు ఎన్నికలకు ముందు రాజశేఖరరెడ్డి గారు రాష్ట్ర వ్యాప్తంగా పాదయాత్ర చేశారు. పాదయాత్ర సందర్భంగా మంచి పాటను వినిపించేవారు. "పల్లె కన్నీరు పెడుతోంది" అనే పాటను పాదయాత్ర సందర్భంగా వినిపించేవారు. ప్రపంచీకరణ నేపథ్యంలో కుల వృత్తులకు, చేతి వృత్తులకు జరిగిన అన్యాయానికి చంద్రబాబు నాయుడు గారే కారణమన్నట్టుగా, గ్రామాల్లో చెరువులు నీరు లేక ఎండిపోతే అందుకు చంద్రబాబు నాయుడు గారే కారణమన్నట్టుగా, బోర్లల్లో నీరు రాకుంటే కూడా చంద్రబాబు నాయుడు గారే కారణమన్నట్లు, అయ్యో నీ బోరులో నీరులేకపోవడానికి కారణం చంద్రబాబు నాయుడు గారే కారణమన్నట్లుగా ప్రజానీకం ఎదుట మొసలి కన్నీరు కార్చి ప్రజానీకాన్ని భ్రమల్లో ముంచి తీరా అధికారంలోకి వచ్చిన తరువాత తొమ్మిది గంటల పాటు వ్యవసాయానికి ఉచితంగా విద్యుత్‌నిస్తానని చెప్పిన ఆనాటి ముఖ్యమంత్రి, తాను ప్రమాణ స్వీకారం చేసిన తరువాత ఈ రాష్ట్రంలో ఏ ఒక్క రైతు అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకోకూడదనే విషయాన్ని ప్రమాణ స్వీకార వేదిక మీద ఆర్భాటంగా ప్రకటించుకున్న ఆనాటి ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి గారి పాలనలో ఈ దేశంలోని ఏ రాష్ట్రంలో జరగనన్ని రైతు ఆత్మహత్యలు మన రాష్ట్రంలో గడిచిన దశాబ్ధ కాలంలో జరిగాయి. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 32,000 మంది అన్నదాతలు అర్ధాంతరంగా అసువులుబాసారు. అన్నపూర్ణలాంటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అన్నదాతల ఆత్మహత్యల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంగా మార్చింది ఆనాటి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం.

(ప్రతిపక్షపార్టీ సభ్యుల చేత సభకు అంతరాయం)

అట్లాగే చివరకు రైతులు ఎరువుల బస్తాలు కావాలంటే కూడా "ఒక బస్తా ఎరువుకు రెండు లాఠీలు ఫ్రీ" అనే చందంగా ఆనాడు మొట్టమొదటిసారిగా ఈ రాష్ట్రంలో ఎన్నడూ లేని రీతిలో పోలీస్ స్టేషన్లల్లో ఎరువుల బస్తాలను ఉంచి రైతులకు సరఫరా చేసే పరిస్థితిని 2008-09వ సంవత్సర మధ్య కాలంలో మనం చూశాం. రాత్రింబవళ్లు రైతులు ఎరువుల కోసం, విత్తనాల కోసం పడిగాపులు పడిన పరిస్థితిని మనం చూశాం.

అధ్యక్షా, గడిచిన దశాబ్ద కాలంలో నిరుద్యోగులకు ఏమైనా మంచి జరిగిందా అంటే అది కూడా జరగలేదు. 2004వ సంవత్సరంలో జరిగిన సాధారణ ఎన్నికల సందర్భంలో ప్రతియేట డి.యస్.సి.ని నిర్వహించి ఉపాధ్యాయ పోస్టుల భర్తీని పూరిస్తామని, మూడేళ్ల కాలంలో పది లక్షల మంది నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పిస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ, నిరుద్యోగ యువతకు "రాజీవ్ యువశక్తి పథకం" ద్వారా రూ.640.00 కోట్లు కేటాయిస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ, ఎన్నికల అనంతరం అధికారంలోకి వచ్చిన తరువాత దారుణంగా నిరుద్యోగులను మోసం చేసింది. పది సంవత్సరాల కాలంలో మూడు డి.యస్.సి.లు నిర్వహిస్తే, ఆ డి.యస్.సి.ల నిర్వహణను ఒక ప్రవాసంగా మార్చి నిరుద్యోగుల జీవితాలతో ఆనాటి పాలకులు ఆడుకున్నారు. అంతకు ముందు రాష్ట్రంలో సాగిన చంద్రబాబు నాయుడు గారి పాలనలో క్రమం తప్పకుండా ప్రతియేట డి.యస్.సి.లను నిర్వహించి, వారి హయాంలో ఒక లక్ష అరవై వేల ఉపాధ్యాయ పోస్ట్లను భర్తీ చేసిన ఘనత ఆనాటి తెలుగుదేశం పార్టీ ప్రభుత్వానిది, చంద్రబాబు నాయుడు గారిదనే విషయాన్ని సభాముఖంగా తెలియజేస్తున్నాను. అంత నిజాయితీతో ఉపాధ్యాయ పోస్టులను గానీ, ఉద్యోగ ఉపాధి అవకాశాలను కల్పించడంలో ఆనాటి ప్రభుత్వం కృషిచేస్తే తరువాత సాగిన పది సంవత్సరాల కాంగ్రెస్ పార్టీ కాలంలో వచ్చిన ప్రభుత్వం నిరుద్యోగులతో ఆటలాడుకున్నది.

అధ్యక్షా, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో నిరుద్యోగం జాతీయ స్థాయిలో 31.50% ఉండగా, రాష్ట్రంలో ఆ శాతం 33.70% ఉండేది. ఉద్యోగాల పేరుతో ఉపాధి కల్పనకు పెద్ద పీట వేస్తామని నిరుద్యోగులను మభ్య పెట్టి, సెజ్ (SEZ) లను ఆనాటి ప్రభుత్వం ఏర్పాటు చేసింది. దేశంలో ఎక్కడా లేనన్ని "ప్రత్యేక ఆర్థిక మండళ్లు" ఒక ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే ఏర్పాటయ్యాయి. పది సంవత్సరాల కాలంలో రాష్ట్రంలో 119 ప్రత్యేక ఆర్థిక మండళ్లను ఆనాటి ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగింది. పేద దళితులకు, నిరుపేదలకు గత ప్రభుత్వాలిచ్చిన భూములు, నిరుపేద రైతులకుండే ఒకటి, రెండు ఎకరాల చొప్పున సాగుచేసుకునే భూములు, బడుగు, బలహీన వర్గాలకు సంబంధించిన భూములు ఎక్కడెక్కడ ఉన్నాయో లెక్కలు తీసి వారి అనుయాయులకు, వాళ్ల అనుచరులకు, పార్టీ కార్యకర్తలకు, అటు వైపు, ఇటు వైపు ఉన్న

పెద్దలకు, వాళ్ల కుటుంబ సభ్యులకు "క్విడ్‌ప్రోకో" క్రింద కమీషన్లు ఇచ్చే వారికందరికి సెజ్‌ల పేరుతో దాదాపు 85,000 ఎకరాల భూమిని ఆనాటి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అప్పనంగా కట్టబెట్టింది. అందులో 76 సెజ్‌లు నోటిఫై అయినాయి. ఈ 76 సెజ్‌ల ద్వారా రాష్ట్రంలోని 25 లక్షల మంది నిరుద్యోగులకు ఉద్యోగాలిస్తామని చెప్పినటువంటి పెద్ద మనుషులు కనీసం ఒక లక్ష మంది నిరుద్యోగులకు కూడా ఉద్యోగాలు కల్పించకుండా ఆ సెజ్‌లన్నింటిని అయిన వారికి కట్టబెట్టిన ఘనత ఆనాటి పాలకులకే దక్కుతుంది. రాజశేఖరరెడ్డి గారికి అత్యంత ఆప్తులైన వాళ్లకు, ఆయన్ను నమ్ముకున్న వాళ్లకు, ఆయన కొడుకున్న సంస్థల్లో పెట్టుబడులు పెట్టిన వాళ్లకు ఎక్కువగా ఈ ప్రత్యేక ఆర్థిక మండళ్లు దక్కాయనే విషయాన్ని ఈ సభ ద్వారా రాష్ట్ర ప్రజానీకానికి మీ ద్వారా ప్రభుత్వం చెప్పదలచుకున్నది.

అధ్యక్షా, మా అనంతపురం జిల్లాలోనే "లేపాక్షి నాలెడ్జ్ హబ్" పేరుతో ఒక సెజ్ ఉంది. ఆ సెజ్ ఏర్పాటు నిమిత్తం ఎనిమిది వేల ఎకరాల భూమిని ఆనాటి ప్రభుత్వం సేకరించింది. ఎనిమిది వేల ఎకరాల భూమి అంత కూడా హరిజన, బడుగు, బలహీన వర్గాలకు సంబంధించిన భూమి. యాభై వేల నుంచి ఒకటిన్నర లక్ష రూపాయలను ఎకరం భూమికి డబ్బులిచ్చి, అధికారులను, పోలీసులను వారిపైన బలవంతంగా ప్రయోగించి తద్వారా పేదవారి భూములను ప్రభుత్వం లాక్కుని, ఆ భూములను బ్యాంకుల్లో తాకట్టు పెట్టి వందల కోట్ల రూపాయల అప్పులను తెచ్చుకుని వాటిని ఇతరత్రా అవసరాలకు వాడుకున్న ఘన చరిత్ర ఆనాటి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ పాలకులకు, రాజశేఖరరెడ్డి గారి అనుయాయులకు దక్కుతుందనే విషయాన్ని ఈ సందర్భంగా తమ ద్వారా సభ దృష్టికి తీసుకువస్తున్నాను. ఆ విధంగా వ్యవసాయాన్ని నాశనం చేశారు. పది సంవత్సరాల కాలంలో ఉత్పాదకత పెరగలేదు. ఆ కాలంలో వ్యవసాయోత్పత్తుల పరిమాణం కూడా తగ్గిపోయింది. తమరికి అన్ని విషయాలు తెలుసు. వ్యవసాయ విభాగానికి సంబంధించి తెలుగు దేశం పార్టీ తరఫున చైర్మన్‌గా పనిచేశారు. అనేక చోట్ల తమరి నాయకత్వంలో మేం కూడా రాష్ట్ర వ్యాప్తంగా తిరిగాం. మొట్టమొదటి సారిగా తూర్పు గోదావరి జిల్లాలో 86,000 ఎకరాలకు పంట విరామాన్ని ప్రకటించిన సందర్భంగా రాష్ట్ర చరిత్రలో లేదు. అట్లాంటి కాలాన్ని ఉదాహరణగా ప్రతిపక్షనాయకుడు తీసుకురావడం దురదృష్టకరం. వ్యవసాయాన్ని నాశనం చేసి, రైతులు ఆత్మహత్యలకు పాల్పడే విధంగా ఉసిగొల్పి, వ్యవసాయ రంగాన్ని భ్రష్టు పట్టించి, అపరాత్రి, అర్ధరాత్రి ఆనాటి ప్రభుత్వం ఇచ్చిన కరెంటు సరఫరా వలన జరిగిన కరెంటు కాట్లకు, పాముకాట్లకు బలైన 350 మంది రైతుల గురించి ప్రస్తావించకుండా, వ్యవసాయాన్ని పండుగగా చేశామనే విషయాన్ని ఆ పెద్దమనుషులు చెప్పుకుంటుంటే, ఎవరిని మోసం చేయడానికి మీరు ఈ మాటలు చెబుతున్నారని ఈ సందర్భంగా నేను ప్రతిపక్షాన్ని తమరి ద్వారా ప్రశ్నిస్తున్నాను. ఈ పాపాలన్నింటికి కారణమైన తల్లి కాంగ్రెస్‌ను, దాని నుంచి పుట్టుకొచ్చిన పిల్ల కాంగ్రెస్‌ను కూడా మేం అడుగదలచుకున్నాం.

...

( ఈ సందర్భంలో ప్రధాన ప్రతిపక్ష పార్టీ సభ్యులచే సభకు అంతరాయం )

తల్లి కాంగ్రెస్‌ను తిడుతుంటే పిల్ల కాంగ్రెస్ మంచి ఉడుకు మీద ఉంది అధ్యక్షా..

మిస్టర్ స్పీకర్ : నో క్రాస్ టాక్ ప్లీజ్..

శ్రీ కాలవ శ్రీనివాసులు : మీరు ఇక్కడ నుండి పోయారు. మీ తండ్రి గారికి, మీకు రాజకీయంగా జన్మనిచ్చింది తెలుగు దేశం పార్టీ.

(ఈ దశలో వైఎస్ఆర్. పార్టీ సభ్యులు శ్రీ పి. అమర్ నాథ్ రెడ్డి (మైకు లేకుండా ) తమ స్థానం నుండి లేచి నిలుచొని స్పీకర్ సార్, నాపేరు ప్రస్తావిస్తున్నారు సార్ అన్నారు. మైకు ఇవ్వండి సార్ ఆ పార్టీ ఏం చేసిందో మేము కూడా చెప్పాలి కదా.)

మిస్టర్ స్పీకర్ : అమర్‌నాథ్ రెడ్డి గారు, పేరు తీసుకున్నారు కానీ వారు విమర్శ చేయలేదు కదా ప్లీజ్..

శ్రీ కాలవ శ్రీనివాసులు (రాయదుర్గం) : వ్యవసాయం తర్వాత విద్యుత్ రంగం 1995వ సంవత్సరంలో శ్రీ నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయ్యే నాటికి ఈ రాష్ట్రంలో కేవలం 5వేల మెగావాట్ల పైచిలుక సామర్థ్యం ఉన్న విద్యుత్ ఉండేది. ఆయన విద్యుత్ రంగంలో అనేక సంస్కరణలు తీసుకువచ్చి, పెట్టుబడులు పెట్టి 10వేల మెగావాట్ల స్థాపక సామర్థ్యానికి ఈ రాష్ట్రంలో విద్యుత్‌ను పెంచిన ఘనత తెలుగు దేశం పార్టీకి చంద్రబాబు నాయుడు గారికి దక్కుతుంది. విద్యుత్ పరిస్థితి మెరుగు పడిన తర్వాత ఉచిత విద్యుత్ పేరుతో దాన్ని రోజుకు 9 గంటలు విద్యుత్ సరఫరా చేస్తామని 7 గంటలకు కుదించి, పంచపాండవులు మంచం కోళ్ల లాగా ముగ్గురని చెప్పి 2 వేళ్లు చూపించిన చందంగా రోజుకు మూడు గంటలు నాలుగు గంటలు కూడా విద్యుత్ ఇవ్వకుండా ఈ రాష్ట్రంలో బోర్ల కింద ఉన్న పంటల నష్టానికి కారకులు అయ్యారు ఆనాటి కాంగ్రెస్ పార్టీ పాలకులు. ఇట్లా అడుగడుగునా వైఫల్యాలు. ఇక జలయజ్ఞం, ధనయజ్ఞం ఉంది అధ్యక్షా, కొంత మంది అధికార పార్టీకి సంబంధించిన వారు, ముఖ్యమంత్రులు, మంత్రులను నమ్ముకున్నవారు ప్రజాసొమ్మును జలగల్లా పీడించి జలయజ్ఞాన్ని ధనయజ్ఞంగా మార్చి వేల కోట్ల రూపాయల ప్రజాధనాన్ని యథేచ్ఛగా దోపిడీ చేసిన సందర్భాన్ని మనం చూశాం.

పది సంవత్సరాల పాటు వీళ్ల అవినీతి మీద, వీళ్ల అక్రమాల మీద, వీళ్ల పాపాల మీద పోరాటం చేసిన ఏకైక పార్టీ తెలుగు దేశం పార్టీ చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో అడుగు అడుగునా వీళ్ల అక్రమాలను అడ్డుకోడానికి ప్రతిపక్ష పార్టీగా తెలుగుదేశం పార్టీ తరఫున నిర్విరామంగా పోరాటం చేసిన విషయాన్ని ఈ సందర్భంగా తమ ద్వారా సభ దృష్టికి తీసుకువస్తున్నాను.

(ఈ దశలో ప్రధాన ప్రతిపక్ష నాయకులు శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి మరియు సభ్యులు కొడాలి శ్రీ వెంకటేశ్వర రావు సభలోకి వచ్చి తమ స్థానంలో కూర్చున్నారు. )

జలయజ్ఞంలో 86 ప్రాజెక్టులు చేపడితే దానికి సంబంధించి రూ.1,25,609 కోట్లు అంచనా వ్యయంతో చేపట్టిన ఈ ప్రాజెక్టులు ఇప్పటికీ సగం కూడా పూర్తి కాకుండా పూర్తి అయినట్లుగా చెబుతున్న ప్రాజెక్టులు ఎకరాకు కూడా నీళ్ల ఇవ్వలేదు. ఎందుకు చెబుతున్నానంటే హంద్రీనీవా ప్రాజెక్టు కింద 2007 నాటికి నీళ్లిస్తామని ప్రకటించారు ఆనాటి ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి గారు. తరువాత రోశయ్య గారు, కిరణ్‌కుమార్‌రెడ్డి గారు, నీళ్లిస్తామని ప్రకటించారు. అందరి కంటే ఘనుడు ఆధ్యంత మల్లన్న అన్నట్లు ఒకరి తరువాత ఒకరు నీళ్లిస్తాం, నీళ్లిస్తాం, అని ప్రకటించారు. వాళ్ల ప్రకటనలు కాగితాలకే పరిమితం అయ్యాయి తప్పా ఒక్క ఎకరానికి కూడా నీళ్లివ్వని సందర్భం అనంతపురం జిల్లాలో మేము కళ్లారా చూస్తున్నాం. కాబట్టి కాగ్ నివేదికల్లో చూస్తే ప్రతి సంవత్సరం వందల వేల కోట్ల రూపాయలు మొబిలైజేషన్ పేరుతో రియల్ ఎస్టేట్ పెట్టుబడులుగా మారాయని అట్లాగే జలయజ్ఞం పేరుతో జరిగిన ప్రాజెక్టుల డబ్బులన్నీ కొంతమంద జేబుల్లోకి వెళ్లాయని కాగ్ నివేదికల్లో స్పష్టం చేస్తున్నప్పటికీ కూడా చివరికి కాగ్ వినోద్ రాయ్ గారే ఆనాటి ముఖ్య మంత్రికి రాజశేఖరరెడ్డి గారికి లేఖ రాసిన విషయాన్ని కూడా మీ దృష్టికి తీసుకు వస్తున్నాను.

ఇలా వ్యవసాయాన్ని విద్యుత్‌ను, నీటి పారుదల రంగాన్ని ఎన్ని రకాలుగా కావాలంటే అన్ని రకాలుగా భ్రష్టు పట్టించిన కాంగ్రెస్ పరిపాలన అద్భుతంగా ఉందని అభివర్ణించగల శక్తి సామర్థ్యాలు ఒక్క జగన్మోహన్ రెడ్డి గారికి తప్ప ఈ రాష్ట్రంలో మరెవరికి ఉండబోవని చెప్పి మీ ద్వారా నేను మనవి చేస్తున్నాను.

(ఈ దశలో ప్రధాన ప్రతిపక్ష పార్టీచే సభకు అంతరాయం)

MR.SPEAKER :Please take your seats.

శ్రీ కాలవ శ్రీనివాసులు : ప్రతిపక్షనాయకులు జగన్మోహన్ రెడ్డి గారికి గంటన్నర సమయం ఇవ్వగా ఈ రాష్ట్రంలో 30 సంవత్సరాల పాటు జరిగిన అంశాలను సభదృష్టికి తీసుకు వచ్చే నెపంతో మాట్లాడారు. ఇది చిన్న రాష్ట్రం. అనేక సమస్యలతో సతమతమౌతున్న రాష్ట్రం. ఈ రాష్ట్రంపై వారికి అనుభవం లేకపోయినా మెంటార్‌తోనో లేకపోతే ఆపార్టీకి సంబంధించిన అనుభవజ్ఞులైన నాయకులతో సలహాలు చెప్పించుకొని ఈ సభద్వారా ప్రధాన ప్రతిపక్ష నేతగా జనన్మోహన్ రెడ్డి గారు నాలుగైనా మంచి సలహాలు ఇస్తారేమోనని మేమందరం కూడా ఆశించాము. ఎందుకంటే ఈ రాష్ట్రం బాగుండాలి, ఒక మంచి నాయకుడి చేతిలో ఈ చిన్న రాష్ట్ర ప్రస్థావన ప్రారంభం అయ్యింది. దగాపడ్డ దశాబ్దం నుంచి కొత్త రాష్ట్ర ప్రజానీకాన్ని ఏ విధంగా

అభివృద్ధి దిశగా ముందుకు తీసుకుపోవాలి, ఇప్పుడిప్పుడే పరిపాలన గాడిలో పడుతోంది. కుప్పకూలిన రాజ్యాంగ వ్యవస్థలన్నింటినీ కూడా ఒక గాడిలో పెట్టి వాటికి కొత్త శక్తినిచ్చే ప్రయత్నం చంద్రబాబు నాయుడు గారు చేస్తున్నారు. ఎందుకు అంటున్నాను అంటే ఆరోజు 2006-07వ సంవత్సరంలో పెద్దాయన కులదీప్‌నాయర్ అనే ప్రముఖ జర్నలిస్ట్ ఈ రాష్ట్రంలో అప్పుడున్న రాజశేఖరరెడ్డి గారి పరిపాలన గురించి అభివృద్ధి గురించి ఒక వ్యాసం రాశారు. ఒక ప్రభుత్వంలో బంధుప్రీతి ఉంటుంది, ఒక ప్రభుత్వంలో అవినీతి ఉంటుంది, ఇంకొక ప్రభుత్వంలో అసమర్థ పాలన ఉంటుంది. ఐతే అవినీతి బంధుప్రీతి, అసమర్థ పాలన అన్నీ కలగలసిన ప్రభుత్వాన్ని మనం ఒక్క ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలోనే చూడగలుగుతామని పాలన లేని చోట న్యాయపాలన అని జాతీయ స్థాయిలో ప్రఖ్యాతి గాంచిన ఒక జర్నలిస్ట్ ఆనాటి పరిపాలన గురించి చేసిన వ్యాఖ్య ఈ సందర్భంగా సభ దృష్టికి తీసుకువస్తున్నాను. అలాగే విచ్చల విడిగా పెరిగిపోయిన అవినీతి గురించి కూడా వికీలీస్ అనే సంస్థ అమెరికాకు కేబుల్ పంపించింది.

"A cable was sent as early as on October 22, 2007 to the U.S.Government. Then the U.S.Consulate General in Chennai, David Hopper said: The YSR led Congress Government in Andhra Pradesh was engaged in corruption beyond the norms in India, though the Chief Minister had spent billion dollars on politically popular social programmes. The U.S. official felt that many sections of the society were disgusted by the level of corruption in YSR led Congress Government."

ఇది మేము ఆనాడు ప్రతిపక్ష పార్టీగా మేము చెప్పింది కాదు. ఆనాడు మేము ప్రతిపక్షంలో ఉన్నప్పుడు "రాజా ఆఫ్ కరెప్షన్" అనే ఒక పుస్తకం వేశాము. అలాగే ఒక ఫాక్షనిస్ట్ రాష్ట్రంలో ముఖ్యమంత్రి అయితే పరిపాలన ఎలా ఉంటుందో చెప్పాము. మేము చేసిన ఆరోపణలు చేసిన విమర్శలను ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీ రాజకీయ విమర్శ చేస్తుందని చెప్పారు. 2007లో వికీలీస్ ద్వారా ఇది బయటకు వచ్చింది కాబట్టి వివిస్ ట్రాన్స్‌లేట్ పంపిన కాలాన్ని తెలుగు దేశం పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పటి కాలాన్ని ఊటంకించాను తప్ప మరొకటి కాదు.

...

ఇలాంటి అస్తవ్యస్త విధానాలతో, అవినీతి పరిపాలనతో, అసమర్థ విధానాలతో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లోనూ, అన్ని రకాలుగా భ్రష్టు పట్టించిన దశాబ్దాన్ని అద్భుతంగా ఉందీ, అని చెప్పగలిగిన ప్రతిపక్షనాయకుడికి ఏమని కితాబు ఇవ్వాలో మాకైతే అర్థంకావడం లేదు.

(ప్రతిపక్ష సభ్యులు శ్రీ శ్రీకాంత్‌రెడ్డిగారు బడ్జెట్‌పై చర్చించాలి సర్ అని అన్నారు)

ఈ సందర్భంగా మాకొకటి అనిపిస్తుంటుంది. మనుషుల్లో రకరకాల మనస్తత్వం ఉండటం సహజం. ఒక తండ్రికి నలుగురు కొడుకులుంటే, నలుగురూ కూడా ఒకే రకమైన మనస్తత్వంతో

ఉండాలని ఎక్కడా లేదు. అట్లాగే శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డిగారిది కూడా ఒక విపరీతమైన మనస్తత్వం అనిపిస్తుంది. నేను విమర్శించటానికి చెప్పటం లేదు. ఆయన అబద్ధాలను, అసత్యాలను అద్భుతంగా చెబుతూ ఉంటారు. మాటిమాటికీ మీ గెజిట్ ఈనాడు దినపత్రిక అని ఆయన ఒక వ్యాఖ్య చేశారు. ఈనాడు దినపత్రిక ఎప్పుడో 1974వ సంవత్సరంలో ప్రారంభమయింది. విశాఖపట్టణంలో ప్రారంభమై, ఈ తెలుగు ప్రజల జన జీవితాలతో పెనవేసుకుని, వాళ్లతోపాటు నలభై సంవత్సరాలపాటు ప్రయాణం చేసి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే కాదు, దేశంలోనే అత్యధిక సర్క్యులేషన్ కలిగిన రెండవ దినపత్రికగా పేరుగాంచిన ఒక పత్రిక విశ్వసనీయతను దెబ్బతీయడానికి ఆనాడు డా.వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డిగారు ప్రయత్నంచేశారు, అదే దారిలో శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డిగారు కూడా ప్రయాణం చేస్తున్నారు.

అట్లాగే, ఆంధ్రజ్యోతి పత్రిక మీద కూడా. ఎవరైతే నిజాలు చెబుతారో.. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఇటువంటివి మంచిది కాదు. మీ పద్ధతులు మార్చుకోండి. శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డిగారు కూడా జగతి పబ్లికేషన్స్ పేరుతో సాక్షి దినపత్రికను పెట్టారు. ఆ సాక్షి పత్రిక 12,86,000లతో సర్క్యులేషన్ ప్రారంభమైనట్లు ఉంది. తర్వాత 15 లక్షల వరకూ చేరుకుని, 2003వ సంవత్సరంలోనే ప్రారంభించిన నాటికంటే ఇంకా తక్కువ సర్క్యులేషన్‌కి పడిపోయింది. ఎందకు ఇలా జరుగుతోంది? ఈ పెట్టుబడులకు అర్థమేంటి? ఈ సర్క్యులేషన్ తగ్గిపోవటానికి అర్థం ఏమిటి? మనకూ మనస్సాక్షి అంటూ ఒకటి ఉంటుంది. ఆ మనస్సాక్షి చెప్పినట్టు మనుషులు నడుచుకుంటే బాగుంటుంది. కానీ, రాజకీయ ప్రయోజనాల కోసం, ఒక విపరీతమైన మనస్తత్వంతో నేను చెప్పింది మాత్రమే జరగాలి, నాకు చట్టాలు, నియమాలు లేవని, నిబంధనలు వర్తించవు అనే విపరీతమైన మనస్తత్వంతో మనిషి వెళ్లాలి అనుకొంటే, ప్రజాస్వామ్య వ్యవస్థ అందుకు అంగీకరించదు. అది చెప్పడానికే శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డిగారికి సూచిస్తున్నాను. ఎందుకంటే, మనం ప్రజాస్వామ్య వ్యవస్థలో ఉన్నాం. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఇతరుల అభిప్రాయాలను, ఆలోచనలను గౌరవించాలి. 1989వ సంవత్సరంలో భారత్ బంద్ జరిగితే, పులివెందుల పట్టణంలో రాజారెడ్డిగారి కాలేజీని కూడా మూసివేయించాలని, నారాయణరెడ్డి, మరొకరు ప్రయత్నం చేస్తే, వారం తిరగకముందే శ్రీ రాజారెడ్డిగారు వాళ్లిద్దరినీ చంపేశారని, పౌర హక్కుల సంఘం వాళ్లు ఒక పుస్తకాన్ని పబ్లిష్ చేశారు. అంటే మా కాలేజీనే మూసించవేయడానికి వస్తారా అని.. అంటే ఒక విపరీతమైన మనస్తత్వం. ఇట్లాంటి విపరీతమైన మనస్తత్వాలు ప్రజాస్వామ్య వ్యవస్థలో మంచిది కాదు. మీరు ఇతరుల అభిప్రాయాలను, ఆలోచనలను కూడా గౌరవించాలి. మీరు అనుకున్నది జరగడానికి ఇది మీ జాగీరు కాదు. మేం గడిచిన ఐదారు రోజులుగా గమనిస్తున్నాం. శాసనసభ కార్యకలాపాలను, ఆయన వ్యవహారశైలిని గమనిస్తున్నాం. మేం వేరే రకంగా చెప్పటం లేదు. వ్యవహారశైలిని మార్చుకోమని విజ్ఞప్తి చేస్తున్నాం. మీ హావభావాలు, మీ వ్యవహారశైలి, మీ పార్టీ సభ్యులు వెనుక ఏం మాట్లాడుకుంటున్నారో, వాళ్ల ఆలోచనలు ఏంటి, ఇవన్నీ తెలుసుకోమని నేను చెబుతున్నాను.

ఈ రాష్ట్రం ఒక సంక్లిష్టమైన సమయంలో ఉన్నప్పుడు, ఒక మంచి మార్గంలో ఈ రాష్ట్రం ముందుకు పోవడానికి చేసే ప్రయత్నంలో భాగంగానే, రానున్న 7 నెలల కాలానికి గౌరవ మంత్రి శ్రీ యనమల రామకృష్ణుడుగారు బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. ఈ బడ్జెట్‌లో ప్రాధాన్యమున్న రంగాలను, వ్యవసాయం, నీటిపారుదల, విద్యుత్, బడుగు, బలహీన వర్గాల సంక్షేమాన్ని ఎక్కడా కూడా విస్మరించలేదు. విస్మరించకపోగా, గడిచిన మూడు సంవత్సరాల కాలంలో ఆయా శాఖలు ఎంతమేరకు ఖర్చుపెట్టగలిగాయి? ఆ ఖర్చులన్నిటినీ తీసుకుని వాస్తవ విషయాలను పరిగణలోకి తీసుకుని, ఎంతమేరకు ఖర్చుపెట్టగలరో, దానికి సంబంధించిన బడ్జెట్‌ను రూపకల్పన చేసి, సభ ముందు పెట్టారు. అట్లాంటి ఒక మంచి బడ్జెట్‌ను గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడిగారి నాయకత్వంలో, నూతన రాష్ట్ర నిర్మాణం జరుగుతున్న సమయంలో అందరూ కూడా.. మనం ఎక్కడైనా చూశామా? ప్రజలు అంటే ప్రభుత్వం నుంచి అనేక రకాల సహాయాలను ఆశిస్తూ ఉంటారు. ఒక మంచి నాయకుడు ముఖ్యమంత్రి అయితే, ప్రజలు ఎంత పాజిటివ్‌గా స్పందిస్తారు అనే దానికి గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడిగారు గడిచిన రెండున్నర నెలల కాలంగా జరుగుతున్న పరిణామాలను మనం ఒక్కసారి పరిశీలిస్తే, చాలామంది మధ్యతరగతి వాళ్లు, పారిశ్రామికవేత్తలు, వ్యాపారులు, ఉద్యోగులు అందరూ కూడా రాష్ట్ర రాజధాని నిర్మాణానికి వందలు, వేలు, లక్షలు, కోట్ల రూపాయలను విరాళంగా ఇస్తున్నారంటే, మేం కష్టపడి సంపాదించిన పది రూపాయలను గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడిగారి చేతిలో పెడితే, అది సద్వినియోగం అవుతుందని ఒక నమ్మకం. ఒక నాయకుడిమీద ప్రజలకున్న నమ్మకానికి ఇది నిదర్శనం.

MR. SPEAKER: Please conclude..

శ్రీ కాలవ శ్రీనివాసులుః ప్రజలే స్వచ్ఛందంగా వచ్చి, విరాళాలు ఇవ్వడమనేది ఎప్పుడూ జరగలేదు. డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వ ధనాన్ని, ప్రజల ధనాన్ని, అనుయాయులకు, అనుచరులకూ దోచిపెడితే, ప్రజలే గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడిగారి దగ్గరికి వచ్చి ఈరోజు ఈ రాష్ట్రాన్ని పునర్నిర్మించండి, రాష్ట్ర బాగోగులను చూడండీ అని ప్రజలే స్వచ్ఛందంగా విరాళాలు ఇస్తున్న సందర్భాన్ని మనం చూస్తున్నాం. అలానే, 60 రోజుల పనితీరుతో విద్యుత్ పనితీరు బ్రహ్మాండంగా మెరుగుపడింది.

రాయలసీమలోగాని, తెలంగాణలో గాని, ఉత్తరాంధ్రలో గాని, సామాజికంగా బడుగు, బలహీనవర్గాలను తరతరాలుగా అణిచివేసిన ఒక దుర్మార్గమైన అగ్ర వర్ణానికి చెందిన వీళ్లు ఆ సగంమందికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు.

(ట్రెజరీ బెంచ్ నుంచి చప్పట్లు)

బీసీలను, బడుగు, బలహీన వర్గాలను తరతరాలుగా అణిచివేసి, శ్రీ స్వర్గీయ ఎన్.టి.రామారావుగారు ఈ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీని పెట్టకపోయి ఉంటే, నాలాంటి వాళ్లు ఈ చట్టసభల్లోకి వచ్చే అవకాశమే లేకుండా పోయేది. ఎవరైతే రాజకీయ ఆధిపత్యం కోసం గ్రామాల్లో పెత్తనం చేశారో, ఎవరైతే వాళ్ల ఆధిపత్యానికి అడ్డుపడుతున్న వాళ్లని యథేచ్ఛగా హత్యలు చేశారో, గృహ దహనాలు చేశారో వాళ్లకి వారసులు వీళ్లు. ఈరోజు మమ్మల్ని ప్రశ్నించే అర్హత వీళ్లకి ఎక్కడుందని మేం అడుగుతున్నాం. రాయలసీమలో తీసుకున్నా, తెలంగాణలో తీసుకున్నా రెడ్డి, కరణాలు వ్యవస్థను రద్దు చేయకపోతే, ఈరోజుకి కూడా పెత్తందారుల, బూర్జువాల చేతుల్లో పూర్తిగా గ్రామాలన్నీ విలవిల్లాడిపోయేవనే విషయాన్ని ఈ సందర్భంగా మీకు మనవిచేస్తున్నాను. ఎన్.టి.రామారావుగారు ప్రారంభించిన మంచి రాజకీయ వ్యవస్థను ఈరోజు గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడిగారి చేతుల మీదుగా బలహీనవర్గాలకు అన్ని రకాలుగా అవకాశాలను ఇస్తుంది. ఉత్తరాంధ్రలో మాకు జాతీయ స్థాయిలో రాజకీయాలను నిలిపిన స్వర్గీయ కె. ఎర్రంనాయుడు మావారు. అలాగే స్పీకర్ స్వర్గీయ జిం.ఎం.సి. బాలయోగి, ప్రస్తుత శాసనసభకి ఆర్థికంగా ఈ రాష్ట్రానికి ఒక దిశను నిర్దేశం చేసే గౌరవ ఆర్థికమంత్రి శ్రీ యనమల రామకృష్ణుడు కూడా ఒక బి.సి. నాయకుడు అని గర్వంగా చెప్పుకుంటున్నాం.

...

(వైఎస్సార్‌సీపీ సభ్యులచే అంతరాయం కలుగసాగింది)

రాయలసీమ నుంచి మూడు దశాబ్దాలుగా రాజకీయాల్లో ఉంటున్నటువంటి, శ్రీ కే.ఈ.కృష్ణమూర్తి గారు, ఒక బి.సి. వర్గానికి చెందిన నాయకుడు, ఈ రాష్ట్రంలో ఉపముఖ్యమంత్రి అయ్యారని మేము గర్వంగా చెప్పుకుంటున్నాం. మీ పార్టీ ఒక దళిత వ్యతిరేక పార్టీ. బి.సి.ల వ్యతిరేక పార్టీ. మీ పార్టీ, మీ నాయకుడు దురహంకార పూరితంగా, దుర్మార్గమైన చర్యలతో బడుగు, బలహీన వర్గాలను అణచివేసే చర్యలకు పాల్పడుతున్నారు. ప్రజాస్వామ్యం గురించి, శాసనసభలో విలువల గురించి మాట్లాడే అర్హత మీకెక్కడుంది.

(వైఎస్సార్‌సీపీ సభ్యులచే అంతరాయం)

మూడు రోజులుగా చూస్తున్నాం. ఒక దళిత నాయకుడికి మాట్లాడడానికి అవకాశం ఇస్తే, ఆయన గొంతు నొక్కడానికి వీళ్ళు చేయని ప్రయత్నం లేదు. విశ్వ ప్రయత్నాలు చేసి ఆయన గొంతులోంచి మాట బయటకు రాకుండా చేసిన సందర్భాన్ని మనం చూశాం. బి.సి.లను అడుగడుగునా అణచివేస్తున్న వీళ్ళు, నవ్యాంధ్ర నిర్మాణం కోసం, ఈ రాష్ట్రంలో పేదరికం లేకుండా చేయాలని చూస్తున్న ఒక ముఖ్యమంత్రి పక్షాన నిలబడి మాట్లాడుతున్న మమ్మల్ని ప్రశ్నించి, మేము మాట్లాడడానికి అడ్డుపడడం ఎంతవరకు సమంజసమో ఒక్కసారి ఆలోచించండి అని నేనడుగుతున్నాను.

(వైఎస్సార్‌సీపీ సభ్యులచే అంతరాయం కొనసాగుతోంది)

కాబట్టి, అధ్యక్షా, మీద్వారా ఈ రాష్ట్ర ప్రజానీకానికి ఒక విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ రాష్ట్రం ఒక మంచి నాయకుడి చేతిలో ఉంది. బడుగు, బలహీన వర్గాలు ఆదరించిన ఒక పార్టీ ఈ రాష్ట్రంలో అధికారంలో ఉంది. అన్ని విధాలా ప్రజలకు న్యాయం చేయడానికి నిరంతరం శ్రమించే ఒక సేవకుడిగా పనిచేసే ఒక నాయకుడు, ముఖ్యమంత్రిగా అధికారంలోకి వచ్చాడు. ఆయన నాయకత్వంలో, ఈ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడానికి ప్రజలు తమ వంతుగా సహకరించడానికి సిద్ధంగా ఉన్నారు. బాధ్యతాయుతమైన ప్రతిపక్షపార్టీగా అవకాశముంటే, మంచిదనిపిస్తే మీరు నిర్మాణాత్మకమైన సలహాలివ్వండి. అంతేగానీ, అడుగడుగునా ఈ ప్రభుత్వ కార్యకలాపాలకు అడ్డుతగులుతూ రాష్ట్రానికి ఒక నెగటివ్ సంకేతాలను పంపుతూ, ఈ రాష్ట్ర ప్రజల్ని, రైతులను, మహిళలను ఆందోళనకు గురిచేసే భ్రమలను కలిగించే ప్రయత్నాలను మానుకోమని ప్రతిపక్షానికి విజ్ఞప్తి చేస్తూ, రాష్ట్ర ప్రజానీకం కోసం ఒక మంచి బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన శ్రీ యనమల రామకృష్ణుడి గారికి, రాష్ట్ర ప్రజానీకం తరపున కృతజ్ఞతలు తెలియజేస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

(తమకు మాట్లాడే అవకాశం ఇవ్వవలసిందిగా శ్రీ యనమల రామకృష్ణుడు గారు గౌరవ సభాపతి గారిని కోరారు.)

మిస్టర్ స్పీకర్: ఎస్. యనమల రామకృష్ణుడు గారు.

శ్రీ యనమల రామకృష్ణుడు: అధ్యక్షా, బడ్జెట్ ప్రసంగాల్లో తనకు కావలసిన సమయం తీసుకోవడానికి ఆర్థిక శాఖామాత్యులు గారికి స్వేచ్ఛ ఉంటుంది. 12.30గంటలకు నాకు సమయం ఇవ్వవలసిందిగా తమరికి ఇంతకు ముందే తెలియపరచడంజరిగింది. ఇప్పటికే సమయం గం.12.43ని.లు కావస్తోంది. కాబట్టి నాకు త్వరలో సమయం కేటాయించవలసినదిగా కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్: ఓ.కే. విష్ణుకుమార్ రాజు గారు.

శ్రీ పి. విష్ణుకుమార్ రాజు(విశాఖపట్నం నార్త్): అధ్యక్షా, మేము భారతీయ జనతా పార్టీ తరపున ఎన్నికై ఈ శాసనసభకు వచ్చాము. అత్యంత క్రమశిక్షణ కలిగిన పార్టీ మాది. మీరు ఎంత సమయం కేటాయిస్తే, అంతసేపే మాట్లాడతాం...

మిస్టర్ స్పీకర్: వీలైనంత త్వరలో పూర్తిచేయండి.

శ్రీ పి. విష్ణుకుమార్ రాజు: ...మీరు రెండు గంటలిస్తే, రెండు గంటలసేపు మాట్లాడతాం. పది నిమిషాలు ఇస్తే, పది నిమిషాలే మాట్లాడతాం.

మిస్టర్ స్పీకర్: మీరు పది నిమిషాల్లో ముగించగలిగితే మేమూ సంతోషిస్తాం.

(సభలో నవ్వులు)

శ్రీ పి. విష్ణుకుమార్ రాజు: అధ్యక్షా, కొంచెం చిన్న చూపు చూస్తున్నారు.

(సభలో మళ్ళీ నవ్వులు)

అయినా, నేను ఒప్పుకున్నాను కాబట్టి, 10 నిమిషాల్లోనే పూర్తిచేస్తాను. రాష్ట్రవిభజన అంశం వచ్చేనాటికి, ఆంధ్రరాష్ట్రం అంతాకూడా పొలిటికల్‌పార్టీలతో సంబంధం లేకుండా... వైఎస్సార్‌సీపీ కానివ్వండి, కాంగ్రెస్‌పార్టీ కానివ్వండీ, తెలుగుదేశం కానివ్వండీ... అందరూకూడా, రాష్ట్ర విభజన మాకొద్దు, మాకు న్యాయం కావాలి అని ఎంతో వ్యయప్రయాసలకోర్చి ఉద్యమాలు చేయడం జరిగింది. అద్భుతమైన ఉద్యమం. ఎప్పుడూ, ఆంధ్ర రాష్ట్రంలో చూడలేదు. వ్యాపార రంగంలో ఉన్న నేను కూడా విశాఖపట్నానికి నాన్‌పొలిటికల్ జే.ఏ.సీ.కి జనరల్ సెక్రటరీగా ఉంటూ, 3,4 నెలలు వ్యాపారానికి దూరంగా ఉంటూ, ఉద్యమాన్ని నడిపించాను. నేను ఐ.టి.పార్కు అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా ఉండి, ఐ.టి. రంగం తరపున కూడా మేము ఉద్యమించడం జరిగింది. ఇంత జరిగినా సరే, కాంగ్రెస్ ప్రభుత్వం, వారి స్వలాభ రాజకీయాల గురించి రాష్ట్రాన్ని నిట్టనిలువుగా చీల్చేసింది. ఆ బాధతోనే నేను రాజకీయాల్లోకి వచ్చాను.

(వైఎస్సార్‌సీపీ సభ్యుల నుంచి అంతరాయం)

ఉండండి సార్. తొందరపడకండి. (వైఎస్సార్‌సీపీ సభ్యులనుద్దేశించి) దయచేసి మాట్లాడేప్పుడు అడ్డుతగలకండి. మేము మీకు కూడా సహకరిస్తున్నాం. గుర్తుంచుకోండి. (అధికారపక్ష సభ్యులు వాళ్ళకి మాత్రమే కోఆపరేట్ చేస్తారా? అని అడగ్గా...), అయ్యో... మీకూ సహకరిస్తున్నాం, కేంద్రం తరపునుండి మేము వస్తున్నాం. మీరూ తొందరపడకండి.

అధ్యక్షా, ఆరోజు రాష్ట్ర విభజనకు వ్యతిరేకంగా, అన్ని పార్టీలు కలిసి ఉద్యమించాయి. కానీ, ఈ సభలోకి వచ్చేసరికి మళ్ళీ కొట్టుకోవడం మొదలుపెట్టాయి. సభ సజావుగా జరిగేందుకు సహకరించవలసిన బాధ్యత శాసనసభ్యులందరికీ ఉంది. తమరు ఎంతో ఓపిగ్గా, నేర్పరితనంతో సభ సజావుగా జరగాలనే ఉద్దేశంతో చేస్తున్న ప్రయత్నం ఎంతో అభినందనీయం. ఈరోజు భారతదేశానికి శ్రీ నరేంద్రమోదీ గారు ఒక ఆశాజ్యోతి. అదేవిధంగా, రాష్ట్ర విభజన జరుగుతున్న

ప్రక్రియలో వెంకయ్యనాయుడు గారు పోషించిన పాత్ర అత్యద్భుతం. ఆయన్ను మాత్రం మనస్ఫూర్తిగా తెలుగుజాతి అంతా అభినందించవలసిన అవసరముంది.

అలాగే, ఎన్నికలు పూర్తయ్యాయి. ఎన్నికల్లో గెలుపు, ఓటములు సహజం. శ్రీ నారా చంద్రబాబునాయుడు గారిని ఆశాజ్యోతిగా భావించి, ఆయనను, తెలుగుదేశం పార్టీని గెలిపించి, ఒక ముఖ్యమంత్రిగా ఎన్నుకోవడం జరిగింది. అదేవిధంగా వైఎస్సార్‌సీపీ నాయకుడు, శ్రీ వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి గారిని ఒక మంచి ప్రతిపక్షనేతగా ఆంధ్రరాష్ట్ర ప్రజలు ఎన్నుకొని ఈ సభకు పంపారు. అదేవిధంగా, తెలుగుదేశం పార్టీకి మిత్రపక్షంగా మేము కూడా కొంతమంది ఎన్నికై ఇక్కడకు రావడం జరిగింది. ఇప్పుడు మన ముందు, ఆంధ్రరాష్ట్రాన్ని ఏవిధంగా ముందుకు తీసుకువెళ్ళాలి అనే బాధ్యత ఉంది. కాబట్టి, అన్ని పక్షాలు, అన్ని పార్టీలు సహకరించుకుని చంద్రబాబునాయుడు గారిని ముందుకు తీసుకువెళ్ళాల్సిన బాధ్యత మనందరిమీద ఉంది.

నిర్మాణాత్మకమైన విమర్శ తప్పనిసరిగా ఉండాలి. ఆ విమర్శే లేకపోతే పాలన సరైన దారిలో వెళ్ళలేదు. మేము ఆ విధమైన నిర్మాణాత్మకమైన విమర్శ చేయాల్సిన సందర్భంలో ఏమాత్రం వెనకాడబోమని సభకు తెలియజేస్తున్నాను. గౌరవనీయులైన మంత్రి శ్రీ యనమల రామకృష్ణుడు గారు మంచి బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. కానీ, సమస్యేమిటంటే, మనకున్న బడ్జెట్ తక్కువ. మనకు కావలసిన వనరులు చాలా ఎక్కువ. దాని కారణంగా కొన్నింటిలో సరైన కేటాయింపులు జరగలేదని మేము భావిస్తున్నాం. ఉదాహరణకు ఐ.టి. రంగానికి రూ.111కోట్లు కేటాయించారు. కానీ, మనం అనుకున్నదీ, శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు సాధించాలనుకున్నదీ చూస్తే, కేటాయించాల్సిన మొత్తం ఇంకా ఎక్కువగా ఉండాల్సి ఉంది. తప్పనిసరిగా గౌరవనీయులైన మంత్రులు కొంచెం ఎక్కువగా కేటాయించవలసిన అవసరముందనే విషయం గౌరవ మంత్రివర్యులు తమ దృష్టిలో ఉంచుకోవలసిందిగా కోరుతున్నాను. వివరంగా అన్ని విషయాల గురించి చెప్పాలంటే, చాలా ఉంది. కానీ తమరు నాకు ఇచ్చిన సమయం కేవలం 10 నిముషాలు...

మిస్టర్ స్పీకర్ః మీ సమయం అయిపోయింది.

(సభలో నవ్వులు)

శ్రీ పి. విష్ణుకుమార్ రాజుః అధ్యక్షా, సమయమింకా పూర్తి కాలేదు. తాత్కాలిక రాజధాని గురించి గౌరవ ముఖ్యమంత్రిగారు చెప్పడం జరిగింది. దానిని మేము పూర్తిగా స్వాగతిస్తున్నాం. ఈ రాజధాని నిర్మాణం కొరకు పూర్తిగా మనం కేంద్ర ప్రభుత్వంపై ఆధారపడకుండా,

డ్రాయింగ్స్, ఆర్కిటెక్ట్స్ వంటి వాటి కొరకైనా మన బడ్జెట్‌లో కేటాయిస్తే బాగుంటుంది. ఆవిధమైన కేటాయింపులు చేయవలసిందిగా నేను కోరుతున్నాను.

...

నీటిపారుదల పథకాలను గురించి మాట్లాడాల్సి వస్తే, నీరు లేకుండా కాలువలు త్రవ్వి, పంపింగ్ సిస్టమ్‌తో చేద్దామనే ప్రక్రియ గతంలో జరిగింది. ఇరిగేషన్ ప్రాజెక్టులను ప్రారంభిస్తే అన్ని కోణాల్లో ఆలోచించి చేయాలని కోరుతున్నాను. కేంద్ర ప్రభుత్వం మొదటి కేబినెట్ మీటింగులోనే పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయడానికి అంగీకరించారు. దీనికి గాను కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుకోవల్సిన బాధ్యత మనకు ఉంది.

విద్యలో నైతిక విలువలు తగ్గాయి. ఇదివరలో ఇంజనీరింగ్ పూర్తి అయిన తరువాత గర్ల్‌ఫ్రెండ్ అంటే కొద్దిగా భయం వేసేది. కాని ఇప్పుడు పదవ తరగతి చదువుతున్న విద్యార్థికి గర్ల్‌ఫ్రెండ్ ఉంటే ఒక ఆభరణంగా భావిస్తున్నారు. నేను ప్రాక్టికల్‌గా చూశాను. దీనిపై కూడా ప్రభుత్వం చర్య తీసుకోవల్సిన బాధ్యత ఉంది.

విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం ప్రజలు చాలా సాధువులు. మా సంస్కృతి యాపిల్‌పండ్లు, అరటిపండ్లను తినడం. బాంబుల సంస్కృతి మాకు లేదు. బాంబులు ఎప్పుడూ చూడలేదు.

(సభలో నవ్వులు)

విశాఖపట్నం ప్రజలు చాలా సున్నితమైన వారు. కనుక ఎప్పుడూ వారికి అన్యాయం జరుగుతుంది. విశాఖపట్నం జిల్లాకు ఐఐటీని కేటాయించవలసిందిగా మీ ద్వారా ప్రభుత్వానికి విన్నవించుకుంటున్నాము. ఐఐటీని కేటాయించమని మా మంత్రివర్యులను అడిగితే ఐఐఎం చాలా మంచిదని దానిని కేటాయిస్తామంటున్నారు. ఐఐఎం తిరుపతిలో ఉంటే బాగుంటుంది, మాకు మాత్రం ఐఐటీని కేటాయించాలని కోరుతున్నాను. తిరుపతికి 180 కిలోమీటర్ల దూరంలో చెన్నైలో ఐఐటి ఉంది. అటువంటప్పుడు తిరుపతిలో పెట్టటం కన్నా విశాఖపట్నంలో పెడితే బాగుంటుంది. విమ్స్‌కు కూడా రూ.12 కోట్లు మాత్రమే బడ్జెట్‌లో కేటాయించారు. ముఖ్యమంత్రి గారు చెప్పిన విధంగా రూ.60 కోట్లు కేటాయించాలన్నారు. మిగిలినది కూడా విమ్స్‌కు కేటాయించాలని కోరుతున్నాను.

అధ్యక్షా, లిక్కర్ పాలసీ చాలా ముఖ్యమైంది. కేరళ రాష్ట్రంలో ఆదివారం లిక్కర్‌కు సెలవుదినం.

(సభలో నవ్వులు)

కేరళలో ఆదివారం నాడు అందరూ వారి వారి కుటుంబాలతో సంతోషంగా గడుపుతున్నారు. మన రాష్ట్రంలో మాత్రం ఆదివారం కాదు కదా చివరకు అక్టోబర్ 2న కూడా లిక్కర్ అమ్ముతుంటారు.

(సభలో నవ్వులు)

లిక్కర్ పాలసీని సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు పెడితే అద్భుతంగా ఉంటుంది. వచ్చే సంవత్సరం బడ్జెట్‌లో అయినా ఆ విధంగా చేయాలని కోరుతున్నాం.

(బెల్)

విశాఖపట్నంలో అద్భుతమైన ఐటీ హబ్స్ పెడతామన్నారు. కాని బడ్జెట్ కేటాయింపుల్లో కనిపించలేదు. దయచేసి దానిపై కూడా దృష్టి సారించవలసిందిగా కోరుతున్నాం.

MR.SPEAKER: Please conclude.

శ్రీ పి.విష్ణుకుమార్ రాజు: రుణమాఫీ గురించి చాలా మాట్లాడాలనుకున్నాను కాని ఇంతకుముందే గౌరవసభ్యులందరూ మాట్లాడారు.

(సభలో నవ్వులు)

రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రిపై అమితమైన అభిమానం, గౌరవం ఉన్నాయి. శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ఈ రాష్ట్రాన్ని ఖచ్చితంగా అత్యద్భుతంగా తీర్చిదిద్దుతారు. దానికిగాను మా పార్టీ తరపున, కేంద్ర ప్రభుత్వం నుంచి కూడా సహకారముంటుంది.

ఇటీవల శ్రీ జైపాల్‌రెడ్డి గారు ఒక సభలో మాట్లాడుతూ కాంగ్రెస్ (కాంగ్రెస్ అంటే వైఎస్సార్ కాంగ్రెస్ కాదు) ప్రభుత్వం ఒక పక్షి లాంటిదని అది కాలిపోయినా దానికి మళ్ళీ జీవం వస్తుందని ఒక సామెత చెప్పారు. కాని ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం కాంగ్రెస్ బూడిదలాగే మిగలాలని మేము కోరుకుంటున్నాం.

(అధికారపక్ష, ప్రతిపక్ష సభ్యులు బల్లలు చరిచారు)

అధ్యక్షా, చిన్న విన్నపము, ఎమ్మెల్యేలకు ఇంతకుముందు కోటి రూపాయల కాన్‌స్టిట్యుయన్సీ డెవలప్‌మెంట్ ఫండ్ ఉండేది. దానిని ఇవ్వవలసిందిగా కోరుతున్నాను.

(ప్రధాన ప్రతిపక్ష సభ్యులు బల్లలు చరిచారు)

అధికారపక్ష సభ్యులకు కూడా కాన్స్టిట్యుయన్సీ ఫండ్ డెవలప్మెంట్ కావాలని మనసులో ఉంది కాని ఎవరూ చప్పట్లు కొట్టడం లేదు. (అధికారపక్ష సభ్యులు బల్లలు చరిచారు) **(బెల్)** నాకు ఈ అవకాశాన్ని ఇచ్చినందుకు ధన్యవాదాలు.

MR.SPEAKER: Rajanna Dora garu, 10 minutes for you.

(ఈ సందర్భంలో ప్రధాన ప్రతిపక్ష నాయకుడు శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి తాము మాట్లాడేందుకు అవకాశమివ్వాలని గౌరవ సభాపతిని కోరసాగారు)

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి(పులివెందుల)ః అధ్యక్షా, పూర్తిగా సహకరిస్తామని, చివరిలో మంత్రి గారు సమాధానం ఇవ్వకముందు అరగంట సమయం కేటాయించమని అడిగాం. ఇంతవరకు చాలామంది సభ్యులు మాట్లాడారు. ప్రజల అవసరాలకు సంబంధించి బడ్జెట్ కేటాయింపులపై మాట్లాడలేదు.

MR.SPEAKER: Jagan Mohan Redy garu, the business is going on as per the agreement arrived at by your Deputy Leader. Why are you intervening?

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డిః అధ్యక్షా, నేను స్పీచ్ మొదలు పెట్టాలి కదా, నేను మాట్లాడానికి మీరు అవకాశం ఇస్తున్నారా? లేదా?

MR.SPEAKER: There is no speech. As per the agreement, the business is going on. There is no time for your speech now. You ask your Deputy Leaders. You have to ask only clarifications.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డిః అధ్యక్షా, నేను మాట్లాడానికి అవకాశం ఇస్తున్నారా? లేదా?

MR.SPEAKER: An opportunity is given to your Member. శ్రీ రాజన్న దొర గారు, మాట్లాడండి.

(వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కొందరు సభ్యులు వారి వారి స్థానాల్లో నిలబడి మాట్లాడుతూ అధికారపక్షం వారు గంటల కొద్ది మాట్లాడాడానికి మైక్ ఇస్తారు, ప్రధాన ప్రతిపక్ష నాయకుడు 10 నిమిషాలు మాట్లాడడానికి అవకాశం ఇవ్వరు అని అన్నారు)

The business is going on as per the agreement by your Deputy Leader. please be seated.

మీ ఉప నాయకులు మాట్లాడింది ఏమిటి ఇక్కడ జరుగుతున్నదేమిటి? It is going on as per the agreement by your Deputy Leaders.

(ప్రధాన ప్రతిపక్ష సభ్యుల నుంచి సభకు తీవ్ర అంతరాయం)

Today the discussion will come to an end with the reply by the Finance Minister. ఈ రోజు ఆఖరు రోజు, మీరు డిస్టర్బ్ చేస్తే సమాధానానికి అడ్డం వస్తుంది. You allow your Esteemed Member Rajanna Dora garu to speak. Your Deputy Leader has agreed for that. Why are you intervening? Why are you interfering with the speech made by Sri Rajanna Dora. శ్రీ రాజన్న దొర గారు, మాట్లాడండి. Let your Member speak, otherwise, we will go for the reply by the Finance Minister.

(ఈ సందర్భంగా శ్రీమతి రోజా మాట్లాడుతూ మా నాయకుడు ఒక లైన్ మాట్లాడితే మంత్రి గారు మాట్లాడుతారు, మా గొంతు నొక్కడానికి ప్రయత్నిస్తారు అని అన్నారు)

శ్రీ రాజన్న దొర గారిని మాట్లాడమనండి. This is an agreement from your side. If he is not prepared, then the Finance Minister will start his reply. What else can I do? Rajanna Dora garu, if you do not speak, the Finance Minister will start his reply. శ్రీ రాజన్న దొర గారు మీరు మాట్లాడితే మాట్లాడండి, లేకపోతే ఆర్థికశాఖామాత్యులు సమాధానం ఇస్తారు.

(ఈ సందర్భంలో శ్రీ భూమా నాగిరెడ్డి మా నాయకుడు 10 నిమిషాలు పూర్తిగా మాట్లాడిన సందర్భాలున్నాయా, ముగింపు స్పీచ్‌లు ఉన్నాయా, మాట్లాడేటప్పుడు మైక్ కట్ చేస్తారు అని అన్నారు)

శ్రీ రాజన్నదొర పీడిక (సాలూరు)ః అధ్యక్షా, మా నాయకుడికి 10 నిమిషాలు మాట్లాడడానికి అవకాశమివ్వండి. 10 నిమిషాల తరువాత నేను మాట్లాడుతాను.

...

MR. SPEAKER: One thing. Rajanna Dora garu, if you do not speak the Finance Minister will start the reply.

(Interruptions)

మీరు ఒప్పుకున్న దానికి కట్టుబడి ఉండాలి. కట్టుబడకపోతే నేను ఏమి చేయగలను? మీరు ఒప్పుకున్న మేరకు దానికి కట్టుబడి ఉండాలి కదా? .....

(వైఎస్సార్సీపీ సభ్యుల నుంచి అంతరాయం కొనసాగింపు)

No Please. Otherwise, we will go to the reply.

(వైఎస్సార్సీపీ సభ్యుల నుంచి అంతరాయం కొనసాగింపు)

No recommendations please. The opportunity is given to you. It is left for you whether to utilize the opportunity or not. It is the question. If you do not speak, then Finance Minister will starts his reply.

(Interruptions)

No, please. This is your option whether to speak or not to speak. Nagi Reddy garu, your people have agreed for this. The schedule has been agreed by you. మీరు ఒప్పుకున్న దానికి కట్టుబడి ఉండాలి కదా? If you do not stick on to, it I cannot help. మీ పార్టీకి చెందిన ట్రైబల్ మెంబర్‌ను మాట్లాడమనండి. If you do not start your speech, the Finance Minister will start his reply. The business has to go as per the schedule. It has to go as per the schedule. దయచేసి ఏదో ఒక నిర్ణయం త్వరగా తీసుకోండి.... Only three to four minutes time is there for you. Your Deputy Leader has agreed. మీ డెప్యూటీ లీడర్ ఒప్పుకున్న మేరకే మీకు అవకాశమిస్తున్నాను కదా. మరి మాట్లాడమని చెప్పండి.

(Interruptions)

No. ఇది మంచి పద్ధతి కాదు. దయచేసి సహకరించండి... Your Deputy Leaders have agreed for the reply. We are going as per the business proceed with his reply.

(Interruptions)

శ్రీ యనమల రామకృష్ణుడుః అధ్యక్షా, వాళ్ల ట్రైబల్ మెంబర్ మాట్లాడతారంటే గిరిజనులకు సంబంధించిన సమస్యల గురించి ప్రస్తావిస్తారని, వాటిని నోట్ డౌన్ చేసుకొని దానికి అవసరమైన సమాధానాలు చెప్పడానికి, తగిన యాక్షన్ తీసుకోవడానికి మేం ఉదారంగా సరే అన్నాము.

(Interruptions)

MR. SPEAKER: Rajanna Dora garu, option is yours. Nagi Reddy garu, if you allow the Member he will speak. If you do not allow him we will go with the reply. It is as simple as such. Please co-operate. Kindly allow your Member to speak. The option is yours. ఆయనతో మాట్లాడిస్తారా లేదా అన్నది మీ ఇష్టం. A responsible Leader of the Opposition has agreed for the schedule,

but you are not sticking on to the schedule. If you do not allow your tribal Member to speak, we will go with the reply. It is that simple as such.

(Interruptions)

What do you want to tell? Leader of the Opposition would like to tell something.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి(పులివెందుల): అధ్యక్షా, మీరిచ్చిన హామీల మేరకు డిపార్ట్‌మెంట్స్ వైజ్‌గా ఏ మేరకు కేటాయింపులు జరిగాయి, ఏ రకమైన అవసరాలున్నాయి, సబ్ ప్లాన్ మీద ఏ మేరకు కేటాయింపులు చేశారు...

MR. SPEAKER: You have taken two hours' of time on that. మీ మెంబర్స్ ఒప్పుకున్న దానికి మీరు కట్టుబడి ఉండకపోతే What message are you going to communicate to the people?

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి: అధ్యక్షా,

MR. SPEAKER: What is your protest? Kinldy tell me.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి: అధ్యక్షా, Page- 59 (151 (3)) Rule position. "Six days shall be allowed for the general discussion on the budget and eighteen days for the voting of Demands for Grants. Sir, It is not 'may'', It is 'shall'. But In spite of that, ఇవ్వాళ ఇక్కడ ఉన్నది ఒక్కటే ప్రతిపక్ష పార్టీ. ఆ ఒక్క ప్రతిపక్షానికి ఇచ్చింది ఒకటిన్నర గంట. నిజంగా హామీలకు, కేటాయింపులకు వున్న వ్యత్యాసాల గురించి చెబితే వినడానికే మీకు ఇష్టం లేకపోతే, కనీసం వినాలన్న ఆలోచన కూడా చేయకపోతే ఇక డెమోక్రసీలో మనం ఉన్నామా లేదా అన్నది ఒకసారి ఆలోచన చేసుకోవాలి.

అధ్యక్షా, నా స్పీచ్ ఇంకా కన్‌క్లూడ్ చేయక ముందే మైక్ కట్ చేశారు. ఇవ్వాళంతా మీరు కోరినట్లుగానే, మీరు అడిగినట్లుగానే కోఆపరేట్ చేశాము. ఇంకా మీరు మాట్లడేటప్పుడు ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డి గారా లేక ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు గారా అన్న డౌట్ వచ్చినా కూడా కోఆపరేట్ చేశాము. కేటాయింపులు, హామీల మధ్య వ్యత్యాసాల గురించి మాట్లాడుతున్నాను. దాని మీద ఒక అరగంట సేపు వినడానికి ఓపిక తెచ్చుకోండి అని అడుగుతుంటే దానికి కూడా ఓపిక లేకపోతే We are not left with no other option but to stage a protest.

MR. SPEAKER: I want to make one thing clear. In Kaul and Shakdhar there is a clear mention that in general discussion on the budget a Member shall be given 15 minutes' of time. The only exception is the Finance Minister. He has no time limit. But if the Leader of the Opposition or any leader of a particular party would like to speak, they will be given the maximum time of

30 minutes. You have already taken more than that time and you are saying that injustice is caused to you in the House. This is not correct.

(Interruptions)

Whatever you want, you can do. But, this is the time specified. I will read out if you want.

There is a mention in Page 746 in Kaul & Shakdhar. "During the general discussion, the Speaker normally prescribes the time limit for the speeches. The time limit is usually 15 minutes for each Member, except the leaders of the parties and the Finance Minister. The former can have 30 minutes, within the overall time limit available to their parties, while the Finance Minister is allowed as much time as he likes, for reply to the debate.

Now, you tell me how much time is given to you and actually, how much time is stipulated. Please tell me.

(Interruptions)

It is left to you. Your Deputy Leader has specified and agreed to a schedule. But, you are not sticking on to the schedule. Please tell me. Nagi Reddy garu, you tell me.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డిః అధ్యక్షా, ఇదే హౌస్‌లో గతంలో ప్రతిపక్షనాయకులుగా చంద్ర బాబు నాయుడు గారు బడ్జెట్ స్పీచ్ సమయంలో ఎన్ని గంటల సమయం మాట్లాడారో ఒక్కసారి రికార్డులు తిరగేయండి. ఇదే అసెంబ్లీలో గత పదేళ్ల కాలంలో ప్రతిపక్ష నాయకులు బడ్జెట్ మీద ఎన్ని గంటల పేపు మాట్లడారో ఒక్కసారి వీక్షించండి, చూడండి. ఇక్కడున్నది ఒకే ఒక ప్రతిపక్షనాయకుడు. ఆ ప్రతిపక్షనాయకునికి బడ్జెట్ మీద మాట్లాడడానికి గంటన్నర సమయం ఇవ్వడమే గొప్ప అన్నట్లుగా చెబుతుంటే, గంటన్నర కంటే ఎక్కువ సమయం ఇవ్వను అనేటట్లుగా అయితే మాత్రం we will stage protest and walk out అధ్యక్షా.

MR. SPEAKER: You have mentioned it. ప్రొటెస్ట్ చేస్తామన్నదానికే కదా మీకు మాట్లాడడానికి అవకాశమిచ్చింది.

SRI Y.S. JAGAN MOHAN REDDY: We will stage a protest and walk out.

MR. SPEAKER: Protesting and walking out are left to you. It is your right. Out of four days you have wasted two days.

(Interruptions)

It is left to you. The schedule is agreed upon by your Members. దానికి మీరు కట్టుబడి ఉండనందున టైమ్ వేస్ట్ అయ్యింది. Otherwise, you should have got more time. Now, I cannot help.

శ్రీ యనమల రామకృష్ణుడుః అధ్యక్షా, ప్రతిపక్ష నాయకులు నిమిషానికొకసారి వాకౌట్ చేస్తామంటే మాకేమీ అభ్యంతరం లేదు. ప్రజలే చూస్తున్నారు ఈయన వాకౌట్‌లు ఎట్లా ఉన్నాయో, వాకౌట్ల యొక్క వాలిడిటీ కూడా ఎట్లా వుందో కూడా తెలుస్తోంది. ముఖ్యంగా టైమింగ్స్ గురించి కాని, రూల్స్ గురించి కాని చెబుతున్న ప్రతిపక్ష నాయకులకు నేను ఒక విషయాన్ని మనవిచేయదలచుకున్నాను.

...

ఆ రోజున బీఏసీలో చాలా స్పష్టంగా నిర్ణయించడం జరిగింది. అందుచేత ఈ రూల్స్ మీద ఓవరాల్ అథారిటీ స్పీకరుకు ఉంది. సభాపతికి ఈ సభ కట్టబెట్టిన అధికారాలు. అందుచేత ఏ రూల్ అయినా రెసిడ్యుయరీ పవర్ కింద, రూల్ 360 కింద సభాపతి గారికి ఉంటుంది. ఏదైనా ఇబ్బంది ఎదురైనపుడు సభాపతిగారు ఆ అధికారాన్ని ఉపయోగించి మిగతా సెషన్ నడపడానికి అవకాశం ఉంటుంది. ఆ రోజు బీఏసీలో ప్రధాన ప్రతిపక్ష నాయకులతోబాటు వారి పార్టీకి చెందిన మరొక నాయకుడస కూడా అటెండ్ అయ్యారు, మేమూ హాజరయ్యాం. బీఏసీలో అజెండా నిర్ణయించినపుడు ఆ నిర్ణయాల మీద సంతకం పెట్టారు. మరలా అజెండా అంతా కూడా ఈ సభలో చదివాం. కానీ మరలా ఇపుడు రాలేదంటే ఎలా? మీరు సమావేశానికి వచ్చిన ఫోటోలు, వీడియోలు కుడా ఉన్నాయి, కావాలంటే సమర్పించగలం. మీరు రాలేదంటే ఎలా కుదురుతుంది? మీరు ఏయే సమస్యలు చర్చించాలన్నారో అవి కూడా రికార్డులలో ఉన్నాయి. మీరు బీఏసీలో ఒప్పుకున్నారు, మరుసటి రోజు సభా నాయకుడు బీఏసీలో నిర్ణయించిన టైంటేబుల్‌ను సభ ముందుంచారు. అందుచేత ఆరు రోజులను నాలుగు రోజులుగా, ఎనిమిది రోజులను ఆరు రోజులుగా నిర్ణయించడం జరిగింది. శనివారం సభకు విరామం కావాలని సభ్యులందరూ కోరడంతో ఆ రోజును కూడా సరిచేశాం. అలా సరిచేసే, సవరించే అధికారం సభాపతికి ఉంది. సభ్యులందరూ కోరడంతో సభాపతిగా మీ అధికారాన్ని ఉపయోగించి ఆరు రోజులను నాలుగు రోజులు, ఎనిమిది రోజులను ఆరు రోజులుగా మార్పు చేశారు.

ప్రతిపక్ష నాయకుడు గంటా నలభై అయిదు నిమిషాలు మాట్లాడి ఎనిమిది రోజులను ఆరు రోజులకు ఎందుకు తగ్గించారని అనడం కరెక్ట్ కాదు. The House has to run as per the system, as per the practice, and as per the agreement made in the meeting of the BAC. It is my request. రెండోది, కౌల్ అండ్ షక్దర్‌లో చాలా స్పష్టంగా ఉంది. ఆర్థిక మంత్రిగా ఎవరున్నా వారు ఎంతసేపు ప్రసంగించాలని అనుకుంటే అంతసేపు కేటాయించాల్సిన అవసరముందని చెప్పారు. సుమారు 12.30 గంటలకు మొదలుపెడితే రెండు గంటల వరకు సభ వాయిదా పడుతుంది కాబట్టి నాకు అవకాశమివ్వండని నేను తమరికి

సూచించాను. అవసరమైతే అయిదు, పది నిమిషాలు వారికి క్లారిఫికేషన్స్ కోసం సమయమివ్వమని కూడా స్పష్టంగా చెప్పడం జరిగింది. కానీ ఇప్పటివరకు నాకు మాట్లాడే అవకాశమే రాలేదు. రెండు గంటలు దాటితే మాట్లాడడానికి సిస్టం ఒప్పుకోదు. నాకు ఇచ్చే సమయంలో కూడా వారు చర్చ చేపట్టి నా సమయాన్ని తీసుకోవడం కరెక్ట్ కాదు. మీరు అనుమతిస్తే నేరుగా I will start my reply.

MR. SPEAKER: Jagan Mohan Reddy garu, please remember that I never denied your rights, privileges or opportunities. ఇపుడు మీరు కావాలంటే రాజన్న దొరగారికి అవకాశమిస్తాను. If he does not want to speak we will straight away go to the reply.

(Interruptions)

Otherwise, we will go to the reply.

**(ప్రతిపక్ష నాయకుడు వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి సభకు నమస్కారం పెడుతూ సభ నుండి నిష్క్రమించారు. వారి పార్టీ సభ్యులు కూడా వారి నాయకుడిని అనుసరిస్తూ సభనుంచి వెళ్లిపోయారు)**

Now, reply by the Minister for Finance.

శ్రీ యనమల రామకృష్ణుడుః అధ్యక్షా, ఇంతకు ముందు ఒకసారి చెప్పాను. నేను గత 30 సంవత్సరాలుగా ఈ సభలో ఉన్నాను. మంత్రిగా చేశాను, స్పీకర్‌గా పనిచేశాను. అదే విధంగా కౌన్సిల్‌లో ప్రధాన ప్రతిపక్షనేతగా చేశాను. 30 సంవత్సరాలుగా పార్లమెంటరీ విధానాల మీద నాకు అవగాహన ఉంది. చాలా సందర్భాలలో నేను అనేక మంది ప్రతిపక్ష నాయకులను చూశాను గానీ ఇటువంటి ప్రతిపక్ష నాయకుడిని ఎక్కడా చూడలేదు. ప్రతిపక్ష నాయకులు ఏదైనా ప్రజాసమస్యల మీద వాకౌట్ చేసిన సందర్భాలున్నాయి. ప్రతిపక్ష నాయకులు వాకౌట్ చేసే ముందు ఎందుకు చేస్తున్నామో, ఏ విధంగా ప్రజలకు ఇబ్బంది, అన్యాయం జరుగుతుందో చెబుతారు. ఈ ప్రతిపక్ష నాయకుల పద్ధతేమిటో తెలియడం లేదు. వాకౌట్ చేస్తున్నామని చెప్పకుండా సభ నుంచి వెళ్లిపోతున్నారు. వారి సభ్యులకు కూడా ఎందుకు వాకౌట్ చేస్తున్నామో, ఏమిటో తెలియడం లేదు. వారి వెనకాల వెళ్లిపోతారు. మధ్యలో ఒకరు లోపలికి వస్తారు. ప్రతిపక్ష సభ్యుల పాత్ర ఏమిటో అర్థం కావడంలేదు. వారు పాటిస్తున్న విధానం సరైనది కాదు. చాలా స్పెసిఫిక్‌గా అన్ని విషయాలు సభ ముందు ఉంచుతున్నా కూడా ఈ విధంగా ప్రవర్తిస్తున్న ప్రతపక్ష నాయకులను ఎక్కడా చూడలేదు. పార్లమెంట్‌లో గానీ ప్రపంచవ్యాప్తంగా పార్లమెంటరీ ప్రాక్టీసెస్ చదివినా గానీ ఎక్కడా ఇటువంటి నాయకుడిని చూడలేదు. ఈయనకు ప్రజాస్వామ్య విలువంటే తెలియదేమో. ఓ కోవలో పెరిగితే ఆ కోవే ఇక్కడ జరుగుతుందనుకంటే ఇక్కడ

జరగదు. ఎవరైనా ప్రజాస్వామ్య పద్ధతుల్లో పార్లమెంటరీ ప్రాక్టీసెస్ ప్రకారం సభ నడవాలి తప్ప ఇంటి దగ్గర చేసుకున్నట్లు చేస్తాననుకుంటే జరగదు. హౌస్ అంటే ఆయన హౌస్ అనుకుంటున్నారు. అసెంబ్లీ హౌస్ అంటే వేరు. ఇక్కడ హౌస్ అంటే అసెంబ్లీ, ఆయన సొంత హౌస్ కాదు, నా సొంత హౌస్ కాదు. దీనికి పర్టిక్యులర్ ప్రొసీజర్ ఉంది. హౌస్ అంటే తన హౌస్‌లో ఉన్నట్లు భావించి ఇక్కడ కూడా అలా మాట్లాడతామనుకుంటే కరెక్ట్ కాదు.

(వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు శ్రీ జంకె వెంకటరెడ్డి, శ్రీ పాలపర్తి డేవిడ్ రాజు సభలోకి వచ్చి తమ పార్టీ సభ్యులు సభలో లేకపోవడంతో సభ నుంచి వెళ్లిపోయారు)

అధ్యక్షా, ప్రతిపక్ష నాయకులు వాకౌట్ చేసేది, ఇలా వ్యతిరేకంగా మాట్లాడేది ఎందుకంటే వారి గ్రూపులోని సభ్యులు ఎక్కడ విడిపోతారో అని భయంతో వారిని కాపాడుకోవడానికి ప్రయత్నం చేస్తున్నారు. కానీ ఆ డోర్ నుంచి, ఈ డోర్ నుంచి లోపలికి రావడానికి వారి సభ్యులు ప్రయత్నం చేస్తున్నారు. వారు ఎంత పట్టుకున్నా వారు ఆ పార్టీలో ఉండే పరిస్థితి లేదు. ప్రతిపక్ష నాయకులు మోనార్కిజంతో వెళితే ప్రజాసామ్య వ్యవస్థలో పార్టీలు నిలబడవు. ఎస్టీ శాసనసభ్యులకు మాట్లాడడానికి మేం జనరస్‌గా టైమ్ ఇవ్వండని అంటే అది కూడా ఇవ్వలేదు. ఇది చట్ట సభ కాబట్టి ఒక విధానం, పద్ధతి ఉంటుంది.

ఏది ఏమైనప్పటికీ  చిట్టచివరిగా నాకు సమయం ఇచ్చినందుకు చాలా సంతోషం . దీని మీద ప్రతిపక్ష నాయకులు జగన్మోహన్ రెడ్డిగారు, గొల్లపల్లి సూర్యారావు గారు, కాల్వ శ్రీనివాసులు గారు, విష్ణుకుమార్ రాజు గారు మాట్లాడారు.  ఇంకా ఎక్కువ మంది సభ్యులు మాట్లాడి ఉంటే బాగుండేది.  ఆరు రోజులకు కుదించుకున్నాం కాబట్టి సమయం లేదు. అలా తగ్గించడానికి కూడా కారణాలున్నాయి. ఆ విషయాలను సభా నాయకుడు, ముఖ్యమంత్రి గారు చెప్పారు. ఆ విధంగా సభా పనిదినాలను కుదించాల్సి వచ్చింది.  ఈ సభలో ఉన్నాం కానీ ఈ కుర్చీలు మనవి కావు. మనం ఇక్కడ తాత్కాలికంగా కూర్చొని మాట్లాడుకుంటున్నాం. రాష్ట్ర విభజన తరవాత మనకు అనేక సమస్యలు వచ్చాయి. ఈ సభను, భవనాలను పంచుకోవడంలో కూడా మనకు సమస్యలు వచ్చాయి. వీలైనంతవరకు అవతలి పక్షంతో మాట్లాడుకొని సార్టవుట్ చేసి సరి చేసుకుంటున్నాం,  కానీ ఎవరినీ ఇబ్బంది పెట్టడం లేదు.

ప్రతిపక్ష నాయకులు మాట్లాడుతూ బడ్జెట్ కేటాయింపుల గురించి మాట్లాడారు. బడ్జెట్ అనేది మొట్టమొదటగా వీరు చూసి ఉంటారు. అంతకు ముందు ఎపుడూ చూసి ఉండరు. వారు సభలో లేకుండా ఎక్కువగా విమర్శించడం కూడా సరైన విధానం కాదు. చాలా కేటగారికల్‌గా అన్ని శాఖలకు, అన్ని రకాల పథకాలకు కేటాయించిన నిధులు ఆయా డిమాండ్లలో వస్తాయి. బేసిక్‌గా డిపార్టుమెంట్లకు సంబంధించి అలకేషన్ ఇవ్వగలుగుతాం. ఆర్థికశాఖ నుంచి ప్లాన్ బడ్జెట్ గానీ, నాన్‌ప్లాన్ బడ్జెట్ గానీ ఇచ్చాం.  ఇపుడు మన రాష్ట్రానికి

ఆర్థిక ఇబ్బందులున్న పరిస్థితుల్లో అడ్జస్ట్ చేసుకొని ఇచ్చాం. సభ్యులందరికీ మనవి చేసేదేమంటే, ఉన్న నిధులలోనే సరిచేసుకోవడానికి ప్రయత్నించాం. ఈ ప్రయత్నం కూడా పకడ్బందీగా చేయడం వల్ల ఖర్చులను గానీ, విధానాన్ని గానీ కొంతవరకు స్ట్రీమ్‌లైన్ చేశాం కానీ పూర్తిగా స్ట్రీమ్‌లైన్ చేశామని చెప్పడం లేదు. ఉన్న దాంట్లో సరిదిద్దుకోవలసిన అవసరముంది. రాష్ట్రం విడిపోయిన తరువాత ఆర్థికంగా కష్టాలు వచ్చాయి. కొంతవరకు కేంద్ర ప్రభుత్వం మీద ఆధారపడుతున్నాం. అక్కడ నుంచి నిధులు వస్తాయని ఆశిస్తున్నాం. కొంతవరకు కేంద్రం నుంచి వచ్చే నిధులను కూడా పరిగణనలోకి తీసుకొని బడ్జెట్ తయారుచేశాం. బడ్జెట్‌లో అన్ని శాఖలకు నిధులు ఇచ్చాం. మా సహచర మంత్రులు కూడా తమ శాఖలకు తక్కువ నిధులు కేటాయించారని అడుగుతున్నారు. అచ్చెన్నాయుడు గారు తమ క్రీడా శాఖలకు నిధులు తక్కువగా కేటాయించారని అడిగారు. మేం ఏమీ చేయలేని పరిస్థితి. ప్రభుత్వం వద్ద నిధులు పుష్కలంగా ఉంటే ఇవ్వగలం తప్ప ఎక్కువగా ఇచ్చే పరిస్థితి లేదు. ప్రయారిటీ కూడా చూడాలి. ముఖ్యమంత్రి గారు గతంలో ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నప్పుడు పాదయాత్ర సందర్భంలో ఇచ్చిన హామీలతోబాటు డిక్లరేషన్ ఇచ్చాం. వాటిని మా మేనిఫెస్టోలో పొందుపరచాం. పాదయాత్ర సందర్భంలో వివిధ వర్గాల ప్రజలు ఆయనను కలిసినపుడు వారి కష్టాలు చెప్పినపుడు వారి అవసరాలను దృష్టిలో పెట్టుకొని డిక్లరేషన్ తయారుచేశాం. ఆ డిక్లరేషన్‌లోని అంశాలే మా మేనిఫెస్టోలో వచ్చాయి. ఆ మేనిఫెస్టోలోని అంశాలే బడ్జెట్‌లోకి వచ్చాయి.

ఏవైతే ఫ్లాగ్‌షిప్స్ కింద గానీ మేము ఏవైతే హామీలిచ్చామో ఆ హామీలన్ని దృష్టిలో పెట్టుకుని ఈ బడ్జెట్‌ను తయారు చేయడం జరిగింది. ఆ ప్రకారంగానే బడ్జెట్ ఉంది తప్ప ఎవరికీ తక్కువ చేయాలి గానీ ఏ స్కీముకి తక్కువ బడ్జెట్ ఇవ్వాలనే ఉద్దేశం కూడా లేదు. మాకు ఉన్న పరిస్థితుల్లో ఈ బడ్జెట్‌ను పకడ్బందీగా చేయడం జరిగింది. దానిని సభ ముందుంచడం జరిగింది. ప్రతిపక్ష నాయకులు బి.ఇ. ఒకలాగే ఉంది. ఆర్.ఇ. ఒకలాగే ఉంది, అకౌంట్స్ తేడా ఉన్నాయి అని చెప్పారు. బి.ఇ.కి, ఆర్.ఇ.కి సంబంధించినంత వరకూ ఆరోజున్న ఓట్ ఆన్ అకౌంట్‌లో వాళ్ల తల్లి ప్రభుత్వమే బడ్జెట్ ప్రవేశపెట్టింది. అందుచేత ఓట్ ఆన్ అకౌంట్‌లో ఉన్న ఆర్.ఇ. ఇక్కడ రిపీట్ అయింది తప్ప మేము కొత్తగా పెట్టినది కాదు. ఎందుచేతనంటే సెప్టెంబర్ వరకూ ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ నడుస్తుంది. అక్టోబర్ నుంచి కొత్తగా వచ్చిన బడ్జెట్ ఇంప్లిమెంటేషన్‌లోకి వస్తుంది. అందువలన కేవలం 10 మాసాలకు సంబంధించి మాత్రమే ఈ బడ్జెట్‌ను ప్రవేశ్ పెట్టడం జరిగింది. ఆ 10 మాసాల్లో డిపార్ట్‌మెంట్స్ ఎంత వరకు ఖర్చు పెట్టగలరో అంచనా చేశాం. దాని ప్రకారమే వాళ్లు గత మూడు సంవత్సరాల్లో ఎంత వరకు ఖర్చు పెట్టగలిగారు, ఏమి ఖర్చు పెట్టగలిగారో చూసి వీలైనంత వరకూ కొన్ని డిపార్ట్‌మెంట్లకు ప్రాధాన్యత ఇవ్వడం జరిగింది.

అధ్యక్షా, సభ్యులందరూ ముఖ్యంగా ప్రతిపక్ష నాయకులు ఒక విషయం గుర్తు పెట్టుకోవలసిన అవసరం ఉంది. మేము ఇచ్చిన హామీలకు సంబంధించి రుణమాఫీకి చాలా హెవీ

బర్డెన్ ఉంది. ఇందాక వ్యవసాయ శాఖ మంత్రి గారు కూడా చాలా స్పష్టంగా చెప్పారు. ఇప్పటికే మేము చాలా ప్రయత్నాలు చేస్తున్నాం. ముఖ్యమంత్రి గారు రిజర్వ్ బ్యాంకు గవర్నర్ గారితో, కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడుతున్నారు. అవి సక్సెస్ అయినా కాకపోయినా రాష్ట్ర ప్రభుత్వం రైతాంగానికి ఇచ్చిన, డ్వాక్రా మహిళలకు ఇచ్చిన హామీని నెరవేర్చడానికి చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలోని తెలుగుదేశం ప్రభుత్వం కట్టుబడివుందని మీకు ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ఒకవేళ ఆర్‌బిఐ రీషెడ్యూల్ చేస్తే కొంత వరకు వెసులుబాటు వస్తుంది. ముఖ్యమంత్రి గారు సెక్యూరిటైజేషన్ క్రింద కమిటీ వేశారు. ఆ కమిటీ పనిచేసి మనకు రిజల్ట్ వస్తే కొంత వరకు ఉపయోగపడుతుంది. కానీ ఏదేమైనప్పటికీ బాధ్యత ప్రభుత్వానికుంది కాబట్టి, ఆరోజున ప్రతిపక్ష నాయకుడిగా ముఖ్యమంత్రి గారు హామీ ఇచ్చారు కాబట్టి ఆ హామీని నెరవేర్చవలసిన బాధ్యత ఉందనే ఉద్దేశంతో టోకెన్ గ్రాంటుగా రూ.5000 కోట్లు రుణ మాఫీ కొరకు కేటాయించడం జరిగింది. రూ.5000 కోట్లు టోకెన్ గ్రాంటు అని చెప్పినా ప్రతిపక్ష నాయకులకు అర్థం కాదు. ఇందాక కూడా నేను క్లారిఫై చేశాను. మేము అన్ని రకాల ప్రయత్నాలు చేస్తున్నాము. అందుచేత మా ఆలోచన ఒక్కటే. రైతు కష్టాల నుంచి బయటకు రావాలి. రైతుకు రిలీఫ్ జరగాలి. రైతు వ్యవసాయం లాభసాటిగా ఉండాలి. వ్యవసాయం నుంచి తప్పించుకుని ఇంకొక ప్రొఫెషన్‌కు వెళ్లకుండా చూడాలి. అగ్రికల్చర్ ప్రొడక్ట్స్ మనకు బాగలేకపోతే భవిష్యత్తులో మనకు ఫుడ్ సెక్యూరిటీ సమస్య వస్తుంది. అందుచేత అగ్రికల్చర్ ప్రొడక్షన్‌ను మనం పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా పోల్చుకోవాలంటే అగ్రికల్చర్ గ్రోత్ ఉండాలి. ప్రైమరీ సెక్టార్‌లో గ్రోత్ ఇంజన్లన్నీ ఐడెంటిఫై చేశాము. ఆ ఇంజన్ల ద్వారా అగ్రికల్చర్ గ్రోత్ శాశ్వతంగా ఉండాల్సిన అవసరం ఉంది. అగ్రికల్చర్ ప్రైమరీ సెక్టార్ గ్రోత్ ఏదైతే ఉందో ఫైనల్ గ్రోత్ జిఎస్‌డీపి మీద పడుతుంది. ఎప్పుడైతే మనకు కరువు వచ్చిన సందర్భాల్లో సహజంగానే మన గ్రోత్ తగ్గిపోతుంది. అందువలన అగ్రికల్చర్ గ్రోత్ గానీ ప్రైమరీ సెక్టార్ గ్రోత్ రేటు గానీ నెగటివ్ వస్తే ఆ ఎఫెక్ట్ అంతా over all growth మీద అంటే జిఎస్‌డిపి మీద పడుతుంది. ఇటువంటి పరిస్థితులు రాకుండా భవిష్యత్తులో చంద్రబాబు నాయుడు గారు కలలు గంటున్న స్వర్ణాంధ్రప్రదేశ్ మనకు రావాలనుకున్నప్పుడు వ్యవసాయ రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. డ్రౌట్ ప్రూఫింగ్ ఎందుకు చేస్తున్నామంటే ప్రతీ రెండు సంవత్సరాలకి ఒకసారి అంటే ప్రతీ 5 సంవత్సరాల్లో దాదాపు 2 సంవత్సరాలు మన రాష్ట్రంలో ప్రకృతి వరదలు వస్తాయి. ఈ వరదలను ఎదుర్కోవడానికి డ్రౌట్ ప్రూఫింగ్ చేయాలనుకుంటున్నాం. ఒక క్రాప్ దెబ్బతిన్నప్పుడు రెండవ క్రాప్ కాంపన్సేట్ చేయవలసిన అవసరం ఉంది. అందుకనే డెయిరీ, ఫిషరీస్ ప్రధానంగా చూస్తున్నాం. కాటన్ గానీ రాయలసీమ జిల్లాల్లో చూస్తే వేరుశెనగ పంటకు టాప్ ప్రయారిటీ ఇచ్చి ఎప్పుడన్నా paddy growth rate తగ్గితే మిగతా పంటలన్నీ బాగుండాలి కన్‌సిస్టెంట్‌గా ఉండటం ద్వారా ముఖ్యమంత్రి గారు అనుకుంటున్నట్లుగా రాబోయే 5 సంవత్సరాల్లో 9 నుంచి 10 శాతం గ్రోత్ రేటు సాధించాలని ప్రభుత్వ లక్ష్యమని మనవి చేస్తున్నాను.

వాస్తవానికి ఈరోజున గ్రోత్ రేటు పడిపోయింది. ప్రతిపక్ష నాయకులు గ్రోత్ రేటు గురించి మాట్లాడారు. వాళ్ల గ్రోత్ రేట్లు బాగున్నాయి. ఛార్జిషీటులో గ్రోత్ రేటు చూస్తే ఏ ప్రతిపక్ష నాయకుడు కూడా 10 ఛార్జిషీట్లు పెట్టుకుని సభలోకి వచ్చిన సంఘటనలు ఎక్కడా లేవు. దురదృష్టం మన సభలోనే మనం చూస్తున్నాం. 10 ఛార్జిషీట్లు ఒకటి కాదు, ఒకదాని తరువాత ఒకటి చొప్పున ఛార్జిషీట్లలో గ్రోత్ రేటు బ్రహ్మాండంగా పెరిగింది. అన్ని ఛార్జిషీట్లలో మనం చూశాం. అన్నింటిలో 420గా ఉన్నారు. ఏదేమైనప్పటికీ మేము ఆరోజు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మీరు కూడా ఉన్నారు. ఎలిగేషన్స్ ఎవరి మీదన్నా చేసినప్పుడు ఆ ఎలిగేషన్స్ నిరూపించగలిగాం. ఈరోజున రూ.43,000 కోట్ల వరకు అవకతవకలు జరిగాయని సిబిఐ ఐడెంటిఫై చేసింది. అదేవిధంగా దాదాపు రూ.1100 కోట్లు మరియు మొన్న వాన్‌పిక్‌కు సంబంధించి రూ.800 కోట్లు ఈ విధంగా దాదాపు రూ.1900 కోట్లు అటాచ్‌మెంటు చేశారంటే నాకు తెలిసినంత వరకూ భారతదేశంలో ఏ ప్రతిపక్ష నాయకుడి ప్రాపర్టీ ఇంత పెద్ద మొత్తంలో అటాచ్ చేసిన సందర్భం లేదు. అటువంటి ప్రతిపక్ష నాయకుడు ఇక్కడున్నారు. ఆయన ఎంత జాగ్రత్తగా మాట్లాడాలి. ఒకవైపు 16 మాసాలు జైల్లో ఉన్నారు. జైల్లో ఎందుకున్నారో ఎవరికీ చెప్పవలసిన అవసరం లేదు. ప్రజలకు ఆయన సమాధానం చెప్పాలి. ఈ సభకు ఆయన సమాధానం చెప్పాలి. తెలుగుదేశం ప్రభుత్వం గత పది సంవత్సరాల్లో అధికారంలో ఉన్నట్లు మేము గ్రోత్ పాడుచేసినట్లు ఆయన మాట్లాడుతున్నారు.

అధ్యక్షా, నేను ఒక్కటే మనవి చేస్తున్నాను. ప్రతిపక్ష నాయకులు సభలో లేనప్పటికీ ఆయన తెలుసుకోవలసిన అవసరముంది. 1995వ సంవత్సరం నుంచి 2003వరకూ ఏవిధమైన క్రెడిబులిటీ, ఏవిధమైన బ్రాండ్ ఈ రాష్ట్రానికి వచ్చింది. ఆరోజున ఆంధ్రప్రదేశ్ అంటే ఇన్వెస్టర్స్ అందరూ వచ్చేవారు. ఆరోజున ఆంధ్రప్రదేశ్ అంటే అందరూ ఇన్వెస్ట్ చేసేవాళ్లు. ఆంధ్రప్రదేశ్ అంటే చాలా గొప్పగా మనం ఎక్కడకి వెళ్లినా హైదరాబాద్ నుంచి వచ్చారనే ఘన కీర్తి మనకుండేది. కానీ గత పది సంవత్సరాల్లో, రాజశేఖర్ రెడ్డి గారి హయాంలో ఆయన తనయుడు చేసిన కార్యక్రమాలు చూస్తే మన బ్రాండ్ ఎక్కడుందంటే పాతాళంలోకి వెళ్లిపోయింది. ఎవరైనా హైదరాబాద్ నుంచి వచ్చారని చెప్పినా, ఆంధ్రప్రదేశ్ నుంచి వచ్చారని చెప్పినా వెకిలిగా చూడటం మొదలు పెట్టారు. ఎందుకంటే ఇక్కడున్నటువంటి అవినీతి కేసులు మరెక్కడా బయటకు రాలేదు. అంత విపరీతంగా భారతదేశంలో ఒక రాష్ట్రంలోనే లక్ష కోట్ల రూపాయల అవినీతి జరిగిందంటే ఇంత కంటే దారుణమైన పరిస్థితి మరెక్కడా లేదు. అందువలన వాళ్ల పర్‌క్యాపిటా ఇన్‌కమ్ గ్రోత్ రేటు బాగుండి ఉండవచ్చు. వాళ్ల అవినీతి గ్రోత్ రేటు బాగుండి ఉండవచ్చు. వాళ్ల దోపిడీ గ్రోత్ రేటు బాగుండవచ్చు గానీ ఈనాడు మన రాష్ట్రం యొక్క 2013-14 గ్రోత్ రేటు చూస్తే కేవలం 6 శాతానికి వచ్చింది. అందుకనే ముఖ్యమంత్రి గారు ఆలోచిస్తున్నారు. ఈనాడు వైట్ పేపరు పబ్లిష్ చేయడానికి కూడా అదే కారణం. ఈనాడు మిషన్లు పెట్టడానికి కారణం కూడా అదే. ఈ 10 సంవత్సరాల్లో ఈ రాష్ట్రాన్ని ఏవిధంగా సర్వనాశనం చేసారో చెప్పడానికే ఆ వైట్ పేపర్లు తప్ప మరొకటి కాదని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

.....

గౌరవ ప్రతిపక్షనాయకుడు పర్-క్యాపిటా ఇన్‌కమ్ గురించి తన బడ్జెట్ ప్రసంగంలో ప్రస్తావించారు. ఆయన పర్-క్యాపిటా ఇన్‌కమ్ బ్రహ్మాండంగా పెరిగింది. ఆయన గారి ఎలక్షన్ అఫిడవిట్‌ను పరిశీలిస్తే ఎంత డబ్బు ఆయన పేరిట ఉంది, ఈరోజున ఆయన ఆస్తి ఎంత ఉందో చూస్తే ఆయన పర్-క్యాపిటా ఇన్‌కమ్ దాదాపు కోటి రూపాయలున్నా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదు. అదే విధంగా పేదవాడి పర్-క్యాపిటా ఇన్‌కమ్ చూసినట్లైతే రోజుకు రూ.30/-, 40/- లు మాత్రమే ఉంది. అందుచేత పేదవాడి రోజుకున్న పర్ క్యాపిటా ఇన్‌కమ్ ముప్పై రూపాయలెక్కడ? దాదాపు రోజుకు కోటి రూపాయలు పర్‌క్యాపిటా ఇన్‌కమ్ ఉన్న జగన్మోహన్ రెడ్డి గారెక్కడ? అందుచేత ఆయన పర్‌క్యాపిటా ఇన్‌కమ్ పెరగొచ్చుగానీ పేదవాడి పర్‌క్యాపిటా ఇన్‌కమ్ ఎక్కడా పెరగలేదు.

అధ్యక్షా, పేదవాడి పర్‌క్యాపిటా ఇన్‌కం పెరగాలనే ఆలోచనలో చంద్రబాబు నాయుడు గారు ఉన్నారు. కాబట్టి ప్రస్తుతం మనం లెక్కించే పర్ క్యాపిటా ఇన్‌కమ్ మెథడాలజి విధానం కరెక్టు కాదు. దానిపైన కూడా అనేక చర్చలు జరుగుతున్నాయి. ఎందుకంటే పెద్ద వాళ్ల ఇన్‌కమ్ అంతా తీసుకువచ్చి దీంట్లో చేరుస్తున్నారు. దాదాపు పర్ క్యాపిటా ఇన్‌కమ్ రూ. 73,000/- లు, రూ.75,000/- లు ఉందనే విధంగా చెబుతున్నారు. ఈ రూ.75,000/- ల సొమ్ము నంతా మనం సంపాదించుకున్న సొమ్ము కాదు. పెద్దవాళ్లందరు కూడా సంపాదించిన మొత్తంతో జనాభాను భాగిస్తే వచ్చేదే పర్ క్యాపిటా ఇన్‌కమ్ క్రింద ఉంది. కానీ ఈ మెథలాడజి కరెక్టు కాదనేదే గౌరవ ముఖ్యమంత్రి గారి ఆలోచన. అందుకే పేదవాడి పర్‌క్యాపిటా ఇన్‌కమ్ పెరగాలనుకుంటాం. పర్‌క్యాపిటా ఇన్‌కమ్ సేవింగ్స్ కెపాసిటీ పెరగాలి. ఆ విధంగా సేవింగ్స్ పెరిగిన తరువాత అతనికి మార్కెట్‌లో ఇన్వెస్ట్‌మెంట్ చేసుకునేటటువంటి కెపాసిటీ రావాలి. మార్కెట్లో ఇన్వెస్ట్‌మెంట్ చేసే కెపాసిటీ అతనికి వస్తేనే, He is going to be part of G.S.D.P. or Economic growth. ఆ కోణంలో ప్రభుత్వం ప్రయత్నం చేస్తోంది. అప్పుడే inclusive growth వస్తుంది తప్ప మరొకటి కాదు. ఆ విధానాన్ని అవలంభించకపోవడం వల్లే టోటల్‌గా యు.పి.ఏ. 2 ప్రభుత్వం పడిపోవడానికి గల కారణం. యు.పి.ఏ.2 ప్రభుత్వం పేద వాళ్ల సంక్షేమం, ఆదాయం గురించి దృష్టిసారించలేదు. ఎంతసేపు పై వాళ్ల ఆదాయాన్ని, వాళ్ల సంక్షేమాన్ని చూశారే తప్ప క్రింది వాళ్ల గురించి చూడకుండా కరప్షన్ పైనే యు.పి.ఏ. 2 ప్రభుత్వం దృష్టి సారించింది. క్రింది వాళ్ల గురించి యు.పి.ఏ.2 ప్రభుత్వం దృష్టి.సారించలేదు. కానీ చూడాల్సిందంతా క్రింది సర్కిల్‌నే అనే వాస్తవాన్ని గ్రహించాలి.

అధ్యక్షా, వ్యవసాయం గురించి ఇందాక ప్రస్తావించాను. అగ్రికల్చర్ ఇన్‌కమ్ పెరిగితే తప్ప రూరల్ ఎకానమి పెరగదు. అగ్రికల్చర్ లాభసాటిగా ఉంటే తప్ప రూరల్ ఎకానమి పెరగదు. అగ్రికల్చర్ లాభసాటిగా ఉంటే దాదాపు 73% పాపులేషన్‌ను కవర్ చేయడానికి అవకాశం ఉంటుంది. దాని క్రిందకు అగ్రికల్చర్ లేబర్ వస్తారు, రైతులు వస్తారు. కాబట్టి వాళ్లందరి ఇన్‌కమ్

పెరిగితే, వాళ్ల సేవింగ్స్ పెరిగితే ఇన్వెస్ట్ చేయడానికి అవకాశం ఉంటుంది. అదేవిధంగా ఇన్వెస్ట్ చేసేటప్పుడు ప్రభుత్వం తరఫున కూడా కొంత ఎకనామిక్ సపోర్ట్‌ను వాళ్లకు ఇవ్వాలనేటటువంటి ఆలోచన కొంత జరుగుతోంది. ఈ రెండింటితో వాళ్లు ఏదైనా ఇన్వెస్ట్ చేసుకున్నప్పుడు వాళ్ల ఆదాయ, వ్యయాలు కూడా జి.యస్.డి.పి., జి.డి.పి.లో కలుస్తాయి. అప్పుడే inclusive growth వస్తుంది. ఆ వైపునే మా ప్రభుత్వం ఆలోచన చేస్తోంది. తెలుగుదేశం పార్టీ యొక్క పాలసీ చాలా క్యాటగారికల్‌గా మా ఎన్నికల మేనిఫెస్టోలో మెన్షన్ చేయడం జరిగింది. పేదరికం లేనటువంటి సమాజం ఉండాలి. మన వ్యవస్థాపక నాయకులు కూడా చెప్పారు. "సమాజమే ఒక దేవాలయం, పేద ప్రజలే దేవుళ్లు" అని చెప్పడం జరిగింది. అందుచేత ఈరోజున పేదరికం లేని సమాజం పెరగాలంటే ఆర్థికాభివృద్ధిలో వీళ్లు భాగస్వామ్యులు కావాలి. అందులో రైతులు భాగస్వామ్యులు కావాలి. అదే విధంగా ఇక్కడున్నటువంటి పేదవాళ్లు భాగస్వామ్యులు కావాలి. ఏవైతే targeted subsidiary groups ఉన్నాయో అవి కూడా దాంట్లో భాగస్వామ్యులు కావాలంటే, వాళ్ల ఆర్థిక వ్యవస్థ బాగుపడలాంటే ముఖ్యంగా అగ్రికల్చర్ ఎకానమి, రూరల్ ఎకానమి అనేది ప్రధానమనే విషయాన్ని ఈ సందర్భంగా గౌరవ సభ్యులకు తమరి ద్వారా మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, రూరల్ ఎకానమి బాగుపడడానికే ప్రభుత్వం అన్ని చర్యలు కూడా తీసుకోవడం జరుగుతోంది. అందుకే అగ్రికల్చర్ మిషన్ అనే ఒకదాన్ని తయారు చేయడం జరిగింది. గౌరవ ముఖ్యమంత్రి గారు ఆవైపు ప్రత్యేక దృష్టి సారించారు. దానితోపాటు మరో ఆరు మిషన్లు కలిపి మొత్తం ఏడు మిషన్లలోని ప్రధాన కార్యక్రమమేమిటంటే, "పేదరికం లేనటువంటి సమాజం ఈ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఏర్పడాలనేదే" ప్రధాన ఉద్దేశం. ప్రభుత్వ ఏకైక లక్ష్యం కూడా అదే ననే విషయాన్ని ఈ సందర్భంగా సభ ద్వారా ఆంధ్రప్రదేశ్ ప్రజానీకానికి తెలియజేస్తున్నాను. కేవలం పేదరికం లేనటువంటి సమాజం ఏర్పడడమే కాదు, రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దాలి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రప్రదేశ్ రాష్ట్రంగా తీర్చిదిద్దడానికి ఈనాడు భారత దేశంలోనే కాదు ప్రపంచంలో ఉండే అనేకరకాల ఎక్సపర్‌మెంట్స్ గానీ, టెక్నాలజీ గానీ, సైన్స్‌లో ఉండే ఎక్స్‌పర్‌మెంట్స్‌ను మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తీసుకువచ్చి మన రాష్ట్రాన్ని అభివృద్ధి పథం వైపు నడిపించాలనే ఆలోచన గౌరవ ముఖ్యమంత్రి గారైన శ్రీ చంద్రబాబు నాయుడు గారికి ఉంది కాబట్టి ఆ ఏడు మిషన్లను ఏర్పాటు చేయడానికి గల ప్రధాన ఉద్దేశమని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ప్రభుత్వం ఏడు మిషన్స్‌ను ఏర్పాటు చేయబోతోంది. ఏడు మిషన్స్ యొక్క ప్రధానోద్దేశ్యం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రప్రదేశ్ రాష్ట్రంగా తీర్చిదిద్దాలనేదే. స్వర్ణాంధ్రప్రదేశ్ రాష్ట్రంగా తయారుకావాలంటే ఎవరైతే పేదవారున్నారో, పేదరికం లేనటువంటి సమాజం ఉండాలి, అదే విధంగా ఇన్వెస్ట్‌మెంట్స్ బాగా పెరగాలి, మనకుండే సహజ వనరులను (Natural Resources) ఉపయోగించుకోవాలి. మనకు గ్యాస్ నిక్షేపాలు గోదావరి జిల్లాల్లో అపారంగా ఉన్నాయి. అదే విధంగా మనకు పోర్ట్స్ ఉన్నాయి. ఏయిర్‌పోర్ట్స్‌ను మనం నిర్మించుకోవాలి. వాటి తయారీకి ఏడు మిషన్లన్ని కూడా ఉపయోగపడతాయనే విషయాన్ని మరొకసారి ఈ

సందర్భంగా సభ ద్వారా రాష్ట్ర ప్రజానీకానికి తెలియజేస్తున్నాను. అందుచేత ఈనాడు రాష్ట్రం స్వర్ణాంధ్రప్రదేశ్ రాష్ట్రంగా తయారుకావాలంటే అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉంది.

అధ్యక్షా, గౌరవ ప్రతిపక్షనాయకులు సభలో Human Development Index గురించి ప్రస్తావించారు. నేనేదో బడ్జెట్ ప్రసంగంలో తప్పు చెప్పినట్టుగా సభలో చిత్రికరించే ప్రయత్నాన్ని వారు చేశారు. 2011వ సంవత్సరపు All India Human Development Index కు సంబంధించిన రిపోర్ట్ ఏదైతే ఉందో దాన్ని ఒకసారి తీసుకుని ప్రతిపక్షనాయకుడిని చూడమని చెప్పండి. 2007-08వ సంవత్సరంలో ఈ రాష్ట్రం ఎవరి ఆధీనంలో ఉంది? మీ నాన్న గారు ఆ కాలంలో ముఖ్యమంత్రిగా ఉన్నారు. వారి ఆధీనంలో రాష్ట్రం ఉండింది. Human Development Index విషయంలో 2007-08వ సంవత్సరంలో దేశంలో పదహేనవ స్థానంలో మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఉండింది. ఆ విషయాన్ని ప్రతిపక్షనాయకులు కాదని అంటున్నారు. కావాలంటే నేను రిపోర్ట్‌ను వారికి పంపిస్తాను. ఒకసారి పరిశీలించమని సభాముఖంగా వారిని కోరుతున్నాను. ఆయనెక్కడో ట్యూటర్ చెప్పిన మాటలను సభలోకి తీసుకువచ్చి చెప్పడం జరిగింది. ఎవరో చెప్పింది ట్యూటరింగ్ చేసి సభలో చెప్పడం జరిగింది. తద్వారా ట్రాన్స్‌మిషన్ లాసెస్ ఉంటాయి. ప్రతిపక్షనాయకుడికి అనుభవం లేదు కాబట్టి అక్కడ వినేదొకటి, ఇక్కడ చెప్పేదొకటి జరుగుతోంది. కానీ నేను ఎవరి మీద ఆధారపడలేదు. రిపోర్ట్స్ అన్ని తీసి చెబుతున్నాను. కావాలంటే నేను ఇప్పుడే షీట్ పంపిస్తాను. షీట్ తీసుకుని చూసుకోండి. మీ నాన్న గారు ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో మన రాష్ట్ర Human Development Index చూసినట్లైతే దేశంలోని ఇండెక్స్‌లో 2007-08 సంవత్సరంలో పదహేనవ ర్యాంక్‌లో ఉంది. తరువాత మళ్లీ పన్నెండవ స్థానానికి హెచ్.డి.ఐ. వచ్చింది. ఇప్పుడు రాష్ట్ర విభజన జరిగింది. కాబట్టి మనం రేపొద్దున ఏ స్థానంలో ఉంటామో తెలియదు. ఇంకా రిపోర్ట్ తయారుచేసుకోవాల్సినటువంటి అవసరముంది. Human Development Index లో మనం ముఖ్యంగా చూసినట్లైతే ఒక విషయం గమనించాల్సి ఉంటుంది. అందులో ముఖ్యంగా లిట్రసీ ఉంటుంది. గతంలో చంద్రబాబు నాయుడు గారు లిట్రసీ విషయంలో 16% గ్రోత్ రేట్‌ను పెంచారు. "Back to School" వంటి అనేక కార్యక్రమాలను, పథకాలను ప్రవేశపెట్టి అమలుచేసిన కారణంగా ఆ కాలంలో విపరీతంగా గ్రోత్ రేట్ వచ్చింది కాబట్టే అప్పటికే మనం లిట్రసీ రేట్‌ను విపరీతంగా పెంచుకున్నాం. లేకపోయినట్లైతే ఆనాడు around 50% లోపే ఉండింది. తరువాత 64%కు గ్రోత్ రేట్ పెరిగింది. రేపు నూరు శాతం లిట్రసీ రేట్ సాధించడానికి ఈనాటి తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం ప్రయత్నం చేస్తోంది, తప్పకుండా సాధిస్తామనే విషయాన్ని నేను ఈ సందర్భంగా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, పాపులేషన్ గ్రోత్ రేట్ కూడా మనం ప్రస్తావించుకోవాలి. దశాబ్దకాలంలో పాపులేషన్ గ్రోత్ రేట్ దాదాపు 23% ఉండేది. చంద్రబాబు నాయుడు గారి తొమ్మిది

సంవత్సరాల కాలం చివర్లో చూసినట్లైతే దాదాపు 1.3 or 1.4% కు వచ్చింది. ఏ విధంగా పాపులేషన్ తగ్గిందో ఒకసారి ఆలోచన చేయండి. తొమ్మిది సంవత్సరాల చంద్రబాబు నాయుడు గారి పరిపాలనలో ఒకవైపు పాపులేషన్ గ్రోత్ రేట్ తగ్గింది మరో వైపు పర్‌క్యాపిటా ఇన్‌కమ్ గ్రోత్ రేట్ పెరిగింది. అదేవిధంగా మనకున్న ఆదాయం పెరిగింది. ఈ విధంగా పెరిగిన గ్రోత్ రేట్‌నంతా మొత్తం కలెక్టివ్‌గా దోచుకున్న వ్యవస్థ ఎవరిదంటే, ఒక రాజశేఖరరెడ్డి గారి ప్రభుత్వానిదే అనికూడా మీకు ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. అటువంటి దోపిడి ప్రభుత్వం నుంచి ఈనాడు మనం బయటకొచ్చాం. అదేవిధంగా మనం ప్రజలను కూడా బయటకు తీసుకువచ్చాం. ఇప్పుడున్న ఈ పరిస్థితుల్లోనే రాష్ట్ర విభజన కూడా జరిగింది. తద్వారా మన రాష్ట్రానికి కొన్ని సమస్యలు ఉన్నాయి. ఆర్థికపరమైన కొన్ని సమస్యలు మన రాష్ట్రానికున్నాయి. బహుశా కౌన్సిల్‌లో ఒక సభ్యుడు మాట్లాడుతూ ఒక మాట అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం మీద ఆధారపడి ఉందనే విధంగా కౌన్సిల్ నందు ఒక సభ్యుడు మాట్లాడారు. సహజంగానే రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్ర ప్రభుత్వాల పైన ఆధారపడతాయి. మనకుండే ఫెడరల్ వ్యవస్థలో కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి పనిచేయాల్సిన అవసరముంది. కేంద్రంలో ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పటికి రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంతో కలిసి పనిచేయాల్సి ఉంటుంది. ఎందుకంటే ఇంతకు ముందు ఉండే సిస్టమ్ ప్రకారం కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు తెచ్చుకునే పరిస్థితి ఉండేది. ప్లానింగ్ కమీషన్, ఫైనాన్స్ కమీషన్ లాంటివి కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఉండేవి. మనం రెప్రజెంట్ చేసి నిధులను రాష్ట్రానికి తెచ్చుకునే పరిస్థితి ఉండేది కానీ మనం ఇప్పుడున్న ప్రత్యేక పరిస్థితుల్లో రాష్ట్ర విభజన జరిగిన తరువాత మనకు అన్యాయం జరిగింది. జరిగిన అన్యాయాన్ని కొంత వరకు గుర్తించారు. కొన్నింటిని గుర్తించి స్టేట్ రీ ఆర్గనైజేషన్ చట్టంలో పొందుపర్చారు. ఆ చట్టంలో పొందుపర్చిన అంశాలను నివృత్తి చేయాలని మనం కేంద్రాన్ని అడుగుతున్నాం. అది మనకున్నటువంటి హక్కు. మనమేమి కేంద్రం వద్దకు బెగ్గింగ్‌కు పోవడం లేదు. కాకపోతే సాధారణ ఎన్నికల్లో మనతో కలిసి పోటీ చేసినటువంటి, అలెయన్స్ ఉన్నటువంటి ఎన్.డి.ఏ. ప్రభుత్వం కేంద్రంలో అధికారంలో ఉంది. అందులో మనం భాగస్వామ్యులుగా ఉన్నాం కాబట్టి మన రాష్ట్రాన్ని కొంత లిబరల్‌గా చూసే అవకాశం అదృష్టవశాత్తుగా ఉంది. రాష్ట్ర విభజన జరిగిన తరువాత ఈనాడు కొన్ని కొన్ని వెసులుబాటు కల్పించే అంశాలను State Re-organization Act, 2014 లోనే పొందుపరిచారు. ఆ చట్టం కూడా ఆనాటి U.P.A.IIలో తయారైంది. ఆనాడున్న పరిస్థితుల్లో యు.పి.ఏ.2 ప్రభుత్వం కొన్ని తప్పిదాలు కూడా చేసింది. ఆ తప్పిదాల్లో కొన్నింటిని రెక్టిఫై చేయడానికి కూడా మేం కొన్ని ప్రయత్నాలు చేశాం. ఉదాహరణకు ఖమ్మం జిల్లా భద్రాచలం ముంపు ప్రాంతాలకు సంబంధించిన ఆర్డినెన్స్‌ను తీసుకురావడం జరిగింది. భద్రాచలం దగ్గర్లోని పోలవరం ప్రాజెక్టు క్రింద ఉన్న ఏడు మండలాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కలపాలని, లేకపోతే పోలవరం ప్రాజెక్టు నిర్మాణం జరిగేటటువంటి పరిస్థితి లేదనే విషయంలో గౌరవ ముఖ్యమంత్రి గారి ఎఫర్ట్స్ వల్లే ఆర్డినెన్స్ వచ్చిందనే విషయంలో ఏ విధమైన అనుమానం లేదనే విషయాన్ని కూడా నేను ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

(సభలో అధికారపక్ష సభ్యుల నుంచి చప్పట్లు)

ఈనాడు మనకు స్పెషల్ స్టేటస్ కూడా రావాల్సి ఉంది. ప్రస్తుతం లోక్‌సభలో ఉండే బి.జె.పి. సభ్యులు కూడా మన రాష్ట్రానికి స్పెషల్ స్టేటస్ ఇవ్వడానికి ఒప్పుకున్నారు. ఆనాటి యు.పి.ఏ. 2 ప్రభుత్వం కూడా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి స్పెషల్ స్టేటస్ ఇవ్వడానికి ఒప్పుకుంది. అదే విధంగా మనం కూడా డిమాండ్ చేశాం. పదిహేను సంవత్సరాల పాటు రాష్ట్రానికి స్పెషల్ స్టేటస్ ఉండాలనే విధంగా మనం డిమాండ్ చేస్తున్నాం. బి.జె.పి.జాతీయ నాయకులు మరియు రాజ్యసభ సభ్యులు శ్రీ యం. వెంకయ్యనాయుడు గారు కూడా ఆనాడు రాజ్యసభలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పది సంవత్సరాల పాటు స్పెషల్ స్టేటస్ ఇవ్వాలని యు.పి.ఏ.2 ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అది మన రీజనబుల్ డిమాండ్. రాష్ట్రానికి స్పెషల్ స్టేటస్ ఇచ్చినప్పుడు మనకు కొన్ని బెనిఫిట్స్ వస్తాయి. ఆ బెనిఫిట్స్ మనకు రావాలంటే కేంద్రప్రభుత్వం మనకు స్పెషల్ స్టేటస్ ఇవ్వాలి. ఆ విషయం నిన్న గౌరవ ముఖ్యమంత్రి గారు ఢిల్లీ వెళ్లినప్పుడు కూడా భారత దేశ ప్రధానమంత్రి గారితో మాట్లాడారు. అదే విధంగా కేంద్ర ఆర్థిక శాఖ మంత్రితో మాట్లాడారు. ఎన్.డి.ఏ. ప్రభుత్వం కూడా సుముఖంగా ఉన్నట్టుగా మనం దినపత్రికల్లో చూశాం. స్పెషల్ స్టేటస్ గురించి మనం కొత్తగా అడగడం లేదు. రాష్ట్ర విభజన జరిగిన తరువాత, erstwhile residuary Andhra Pradeshకు అన్యాయం జరిగింది కాబట్టి ఆ లోటును పూడ్చడానికి అవసరమైనవాటిల్లో 1) Special Status; 2) Special Development package; 3) Special Tax Intensives to Industry. ఈ మూడు మనకు రావాల్సి ఉంది. ఈ మూడింటితో పాటు నాల్గవ అంశంగా 14th Finance Commission recommendations. 14th Finance Commission recommendations 2015-16వ ఆర్థిక సంవత్సరంలో అమలులోకి వస్తాయి. అందువల్ల 14th Finance Commission recommendations గురించి State Re-organization Act, 2014లోనే ఆనాటి యు.పి.ఏ. 2 ప్రభుత్వం పొందుపర్చడం జరిగింది.

...

రాష్ట్ర విభజన జరిగిన తరువాత రెసిడ్యూయరీ ఆంధ్రప్రదేశ్‌కు అన్యాయం జరిగింది కాబట్టి దాన్ని పూడ్చడానికి చేసేది 1.స్పెషల్ స్టేటస్ 2.డెవలప్‌మెంట్ ప్యాకేజ్ 3.ట్యాక్స్ ఇన్‌సెన్‌టీవ్స్ టు ఇండ్రస్టీ ఈ మూడు రావాలి. ఈ మూడిటితోపాటు నాల్గవది చూసినట్లైతే 14వ ఫైనాన్స్ కమిషన్ 2015 నుండి రికమండ్ చేసినటువంటివి అన్నీ కూడా అఫెక్ట్ లోకి వస్తాయి. అంటే 14వ ఫైనాన్స్ కమిషన్ యాక్ట్ లోనే పెట్టారు. ఎప్పుడైతే ఈ చట్టం అయిందో ఆ ప్రకారం ప్రెసిడెంట్ గారు 14వ ఫైనాన్స్‌కు రిఫరెన్స్ ఇవ్వాలి, స్పెషల్‌గా అవార్డ్ ఇవ్వాలనేది చట్టంలోనే ఉంచారు. మనం ఏమి చట్టంలో లేనివి అడగడం లేదు. ఈ నాలుగు ఇష్యూస్ మీద పాజిటివ్‌గా ఆలోచించాలి. అందుచేత మాకు బెనిఫిట్ ఇవ్వాలని అడుగుతునాం. We are hoping in a positive way that we will get all the benefits and these four schemes we are in ఆయనకు బహుశా బడ్జెట్ అంటే ఏమిటో తెలియదు. ఎప్పుడూ చూచి ఉండరు. బహుశా

ఆయన బడ్జెట్ అయినా చూచుకున్నాడో లేదో. ఆయన బ్యాలెన్స్ చూసేవారు విజయ సాయి అని వేరేగా ఉన్నారు. అంటే మానిప్లేట్ చేయగలిగే సత్తా కలిగిన విజయసాయిరెడ్డి గారు ఆయన బ్యాలెన్స్ షీట్స్ చూస్తుంటారు. అందుచేత ఈ పబ్లిక్ సిస్టం అంతా తెలియక పోవచ్చు. తెలియక మాట్లాడిన మాటలే.

ఈనాడు రెవెన్యూ డెఫిసిట్ ఉంది ప్లాన్ వచ్చి గ్రాంట్ ఇన్ ఎయిడ్ చాలా ఎక్కువుగా ఉంది. ప్లాన్‌కు, నాన్ ప్లాన్‌కు సంబంధం లేదు అనే విధానంలో మాట్లాడుతున్నారు. ఎవరు ట్యూటర్ చేశారో ఏమో తెలియదు అని సోమయాజులు గారు అంటున్నారు. ఆయన బాగానే ట్యూటర్ చేసి ఉంటారు. ఆయన కూడా ఎకనామిక్స్ విశ్లేషకులే. నేను చెప్పినట్లు ట్రాన్స్‌మిషన్ లాస్ ఈయనకు అర్థం అయ్యి ఉండదు. అర్థమయ్యేట్లు ఆయన చెబుతుంటారు. అర్థం కాకుండా ఇక్కడ మాట్లాడుతుంటాడు. ఏదైతే గ్రాంట్స్ ఇన్ ఎయిడ్ ఎందుకు పెరుగుతుందంటే ఇంతకు మునుపు నేను చెప్పినట్టు గానే సెంట్రల్ సేల్స్ ట్యాక్స్ కింద మనకు రూ.7000 కోట్లు రావాలి. ఎందుచేత నంటే వాళ్లకు మొత్తం వ్యాట్ ఇంట్రడ్యూస్ చేసినప్పుడు కేంద్రప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వానికి ఒక అగ్రిమెంట్ ఉంది. ఆ అగ్రిమెంట్‌లో 2010 వరకు కూడా కాంపెన్‌సేషన్ ఇవ్వాలి. ఇటీవల జరిగిన రాష్ట్రాల ఆర్థిక మంత్రుల సమావేశం అయినప్పుడు కూడా చాలా స్పష్టంగా చెప్పాము. దాదాపు దేశ వ్యాప్తంగా సుమారుగా రూ.35000 కోట్ల వరకు కాంపెన్‌సేషన్ బకాయి ఉంది. యూనియన్ ఫైనాన్స్ మంత్రిగారు అరుణ్‌జెట్లీ గారు సమావేశానికి వచ్చారు. నేను వారితో చెప్పాను మా రాష్ట్రానికి సంబంధించినంత వరకు రూ.7000కోట్లు రావాలి, మాకు ఫైనాన్షియల్ ప్రాబ్లమ్ ఉంది త్వరగా రిలీజ్ చెయ్యండి అని చెప్పాము.

దాంట్లో కొంత మొత్తాన్ని ఈ గ్రాంట్ ఇన్ ఎయిడ్‌లో చూపించుకోవడం జరిగింది. అదే విధంగా ఇంకో మొత్తం వచ్చే సరికి దాదాపు రూ.16000 కోట్ల రూపాయలు రెవెన్యూ గ్యాప్ వస్తోంది. ఆ రెవెన్యూ గ్యాప్‌ను కూడా దాంట్లో చూపించాం. ఎందుచేతనంటే రెవెన్యూ గ్యాప్ అంత కూడా చట్టంలోనే అంటే ఏదైతే రీఆర్గనైజేషన్ యాక్ట్ ఉందో ఆ యాక్ట్ లోనే ప్రొవిజన్ చూపించారు. రెవెన్యూ గ్యాప్ ఎంత ఉందో అంత మొత్తం కేంద్రప్రభుత్వం ఇస్తామని చెప్పారు. మనకు ఉండేటటువంటి రైట్స్ ప్రకారం లీగల్‌గా అడుగుతున్నాం మనకు దగ్గర దగ్గర రావాల్సిన రూ.16000 కోట్లు రెవెన్యూ గ్యాప్ కింద రావాలనే ఉద్దేశ్యంతో కొంత వరకు ఈ గ్రాంట్ ఇన్ ఎయిడ్‌లో పెట్టుకోవడం జరిగింది. అదేవిధంగా సెంట్రల్లీ స్పాన్సర్డ్ స్కీమ్స్‌లో ఉన్నవి కూడా కొంత వరకు పెట్టుకోవడం జరిగింది. ఈ విధంగా పెట్టుకుంటే దాదాపు రూ.28000కోట్ల రూపాయలు గ్రాంట్ ఇన్ ఎయిడ్ కింద వస్తుంది. మీ ప్లాన్ రూ.26000కోట్లే ఉంది. మీ గ్రాంట్ ఇన్ ఎయిడ్ రూ.28000 కోట్లు ఉందంటే, అధ్యక్షా కేంద్రం నుండి వస్తుందని ఏదైతే expect చేస్తామో, అది కొంత వరకు నాన్ ప్లాన్‌లో అడ్జస్ట్ అవుతుంది, కొంతవరకు ప్లాన్‌లో అడ్జస్ట్ అవుతుంది. బహుశా ఈ విషయాలు ఆయనకు తెలియవు. ఈ విషయాల్లో ఆయన ట్యూటరింగ్ తీసుకోలేదేమో. ఈ విధంగానూ గ్రాంట్ ఇన్ ఎయిడ్ ఎక్కువే అడిగాము అడిగింది

కూడా ఏదో మొక్కుబడిగా అడగలేదు. మనకు రావల్సినటువంటివి అని అడిగాము. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఎంతవరకు ఇస్తారో చూడవలసిన అవసరం ఉంది. అందుచేతనే నాన్ ప్లాన్‌లో దాదాపు రూ.85000 కోట్లుకు పైగా పెట్టాము. ప్లాన్ చూస్తే దాదాపు రూ.26000 కోట్లు పైగా పెట్టాము.

మేము బూస్టప్ చేసి పెట్టాలంటే పెట్టొచ్చు. మా ముఖ్యమంత్రి గారు బడ్జెట్ తయారు చేసేటప్పుడు ఒక్కటే చెప్పారు. మనం ఏదీ బూస్టప్ చేయద్దు. అందుకనే మనం వైట్ పేపర్స్ ఇచ్చాము. వైట్ పేపర్స్ అంటే ఇందాక ఎవరో చెప్పారు. వైట్ పేపర్స్ అంటే ఎల్లో పేపర్స్ కాదు. బహుశా అయనకు ఎల్లో జనరలిజం అలవాటు అయిపోయింది. సాక్షి పేపర్‌కు కానీ సాక్షి టివీకి కానీ అలవాటు అయిపోయింది. ఆయన ఈఎల్లో పేపర్స్ అనుకుంటున్నారు. మూడు రకాల పేపర్స్ ఉంటాయి అధ్యక్షా, ఒకటి వైట్ పేపర్ అంటే అర్థమేమంటే ఉన్నటువంటి నిజాలను ప్రజలముందు పెట్టడం, రెండవది బ్లూ పేపర్ ఉంటుంది. బ్లూ పేపర్ అంటే అపోజిషన్ ఏదైనా పెట్టాలనుకుంటే దాన్ని బ్లూపేపర్ అంటారు. ఇదంతా యూకె.సిస్టం అధ్యక్షా. మూడవది గ్రీన్ పేపర్. గ్రీన్ పేపర్ అంటే ఎవరైనా ఎక్సఫర్ట్స్ గవర్నమెంట్‌కు సజిషన్ ఇవ్వాలనుకుంటే ఆ సజిషన్స్ ఇచ్చే దానిని గ్రీన్ పేపర్ అంటారు. ఇవి తెలుసుకోవల్సిన విషయాలు. ప్రతిపక్ష నాయకులు తెలుసుకోవాల్సిన అవసరం ఉంది. అంతేకానీ వైట్ పేపర్ అంటే ఎల్లో పేపరు, ఎల్లో పేపర్ అంటే మా పేపరు, మా సాక్షి, మా టీవి అనుకోకూడదు. అధ్యక్షా, ఆయనకు అలవాటు అయిపోయింది కాబట్టి పచ్చ కామెర్లు వానికి లోకమంతా పచ్చగా కనిపిస్తోంది అన్నట్లుగా ఆయనకు లోకమంతా అట్లాగే కనిపిస్తోంది.

వైట్ పేపర్స్ చాల స్పష్టంగా ముఖ్యంగా ఫైనాన్స్‌కు సంబంధించినంత వరకు ముఖ్యమంత్రి గారు చాలా స్పష్టంగా చెప్పారు. ఏమంటే మనం ఎక్కడా కూడా బూస్టప్ చేయ వద్దు అని చెప్పారు. ఎందుచేతనంటే యూజువల్‌గా టోటల్ బడ్జెట్ ప్లాన్‌లో 34 శాతం ఉంటే ఈ రోజున 25 శాతం అంటున్నారు SUBJECT TO CONCERN. YES మేము కావాలనే పెట్టాము. మాకు రిసోర్సెస్ సరిగా లేవు కాబట్టి ప్లాన్ ఉన్నదాంట్లోనే ADJUST చేశాం. కానీ నాన్‌ప్లాన్ వచ్చే సరికి రెవెన్యూ expenditure విపరీతంగా పెరిగింది. ఈ రెవెన్యూ expenditure విపరీతంగా పెరగడానికి లెక్కలు చూస్తే గత 10 సంవత్సరాలే కారణం. విపరీతంగా రెవెన్యూ expenditure పెరిగింది. ఎందుచేతనంటే ఎక్కడ చూసినా దోపిడి. inevitable expenditure చూస్తే సుమారు70 percent ఉండొచ్చు. మిగతాది అంతా ఏదో రకంగా ఖర్చు పెట్టి దాంట్లో కమిషన్ చేసేటువంటి ప్రభుత్వం గత 10 సంవత్సరాల్లో నడిచింది కాబట్టి మొత్తం రాష్ట్ర ట్రెజరీ అంతా కూడా ఈ కమీషన్ల ద్వారా zero లోకి వచ్చిందని కూడా మనవి చేస్తున్నాను. అందుచేత దానిని సరిదిద్దాల్సిన అవసరం ఉంది. ఒక వైపు ట్రెజరీస్‌ను set right చేసుకోవాలి. మరొవైపు కేంద్ర ప్రభుత్వం నుండి సహాయం అందుకోవల్సిన అవసరం ఉంది. ఇవన్నీ వచ్చిన తరువాత

వచ్చే సంవత్సరం నుండి ఇంకా పకడ్బందిగా బడ్జెట్‌ను తయారు చేసుకోవాల్సినటువంటి అవసరం ఉంది.

అందుచేత డెవలప్‌మెంట్ ఓరియంటేషన్‌గా మేము ఇస్తున్నటువంటి ప్రయారిటీస్‌ను గురించి మా ముఖ్యమంత్రి గారు వైట్ పేపర్‌లో చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది. రేపు అక్టోబర్ 2వ తేది నుండి గృహాలకు పరిశ్రమలకు 24గంటలు విద్యుత్ సరఫరా చేస్తామని చెప్పారు. అందుకు కేంద్ర ప్రభుత్వం కూడా సహకరిస్తుంది. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడి గారికి కూడా అభినందనలు చెప్పవల్సిన అవసరం ఉంది. సభ ఏకగ్రీవంగానే మోడీ గారికి కూడా అభినందనలు తెలియపరుచుకుంటున్నామని ఈ సందర్భంగా తెలియజేసుకుంటున్నాను. కేంద్రం ముందుకు వచ్చి చాలా వరకు సహాయం చేస్తుంది. especially Power, Infrastructure.

ఈనాడు కొత్త స్కీమ్స్ ప్రధానమంత్రి జన్‌ధన్ అనే స్కీమ్ ద్వారా చాలా మంది పేదవారు బెనిఫిట్ పొందుతారు. ఇవన్నీ చూసుకున్న తరువాత ఇది ఒక ఆరంభం మాత్రమే రేపు జరగబోయే రోజుల్లో చంద్రబాబు నాయుడు గారి ప్రభుత్వం ప్రజలకు అభివృద్ధిని చేసి చూపిస్తుంది. అతి త్వరలోనే స్వర్ణాంధ్రప్రదేశ్ ఏర్పడుతుందని కూడా ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. దాంట్లో ఉన్నటువంటి ప్రధానాంశాలు పేదరిక నిర్మూలన, ముఖ్యంగా వ్యవసాయం లాభసాటిగా ఉండడం, విద్యుత్ సరఫరా నిరంతరం ఇవ్వడం, మనకుండేటటువంటి Natural Resources అన్నీ కూడా ఉపయోగించుకోవడం, తద్వారా రెవెన్యూ పెంచుకోవడం. పెరిగిన రెవెన్యూను పెంచుకోవడంతోపాటు ట్యాక్స్‌ను పెంచకుండా ఉండడం. ఒక్క రూపాయి ట్యాక్స్ కూడా పేద వారిమీద వేయకుండా రెవెన్యూస్ పెంచుతామని కూడా ఆంధ్రప్రదేశ ప్రజలకు హామీ ఇస్తున్నాను.

రెవిన్యూ పెంచుకోడానికి అనేక విధానాలున్నాయి. వాటిని అవలంభిస్తాం. అధికంగా గ్రాంట్స్ తెచ్చుకోవడం జరుగుతుంది. వాటికి కావల్సిన మ్యాచింగ్ గ్రాంట్స్ ఇస్తాం. అందుచేత ఆంధ్రప్రదేశ్‌కు బ్రహ్మాండమైన భవిష్యత్ ఉంది. ఆ బ్రహ్మాండమైన భవిష్యత్‌లో స్వర్ణాంధ్రప్రదేశ్ achieve చేయడానికి అన్నీ విధాలుగా కృషి చేస్తున్నాం. ఇది నాంది మాత్రమే అని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాము. అంతే కాకుండా చంద్రబాబు నాయుడు గారు అపోజిషన్‌లో ఉన్నప్పుడు, పాదయాత్రల చేపట్టిన సమయంలోనూ, ఒకటే చెబుతున్నారు. పెరిగినటువంటి రెవెన్యూస్‌ను రీ డిస్ట్రిబ్యూట్స్ చేయవల్సిన అవసరం ఉంది అని చెబుతున్నాం. ఈనాడు చూస్తే గత 10 సంవత్సరాలుగా రెవెన్యూస్ విపరీతంగా పెరిగాయి. average గా commercial tax చూస్తే 19-21 percent పెరిగింది. అదే విధంగా ఎక్సైజ్ పెరిగింది. ఇంతకు మునుపు సభ్యులు విష్ణు కుమార్ రాజు గారు చెప్పారు. రాబోయే ఎక్సైజ్ ఇయర్‌కు కొత్త పాలసీ తీసుకురావలని కూడా ఈ ప్రభుత్వం ఆలోచిస్తుందని వారికి ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. త్రాగుబోతులు కాదు, వారందరు కూడా ఈ ప్రజాస్వామ్యంలో బలపడాలనే ఈ ప్రభుత్వం యొక్క లక్ష్యం.

అందుకు గాను ఏదైతే చెడ్డ అలవాట్లు ఉన్నాయో అవన్నీ మాన్పించి, వారిని main stream లోకి తీసుకువచ్చి economic policy లో economic development లో వారందర్ని భాగస్వామ్యుల్ని చేయాలనేది తెలుగుదేశం ప్రభుత్వం లక్ష్యం. అందుకనే ఏవైతే belt shops ఉన్నాయో వాటన్నింటిని close చేయడానికి ఆదేశాలిచ్చాం. close చేశారు. దాదాపు 600 కేసులు కూడా పెట్టడం జరిగింది. రాబోయే రోజుల్లో excise policy కూడ Reorient చేస్తామని కూడా ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

ఈనాడు మనం ట్యాక్స్‌లు వేసి ఆదాయం పెంచవల్సిన అవసరం ఉంది. Non tax Revenue ఉంది. అది చాలా low ఉంది. గ్రోత్ తగ్గుతుంది. Non tax revenue మీద concentration చేస్తాం. అదేవిధంగా sand ఉంది. దాంట్లో కూడా special mafia తయారు అయ్యారు. sand mafia, excise mafia, mines mafia ఈ ఆంధ్రప్రదేశ్‌లో రౌడీలు ఎంతమంది ఉన్నారో మొత్తం రౌడీయిజం అంతా కూడా surples అయ్యారు గత 10 సంవత్సరాల కాలంగా మనం చూస్తునే ఉన్నాం అందులో భాగంగా హౌస్‌లో మనం చూస్తున్నాం. ప్రజాస్వామ్యానికి విలువ లేదు. రౌడీయిజానికే విలువ ఉన్నట్లుగా ఉంది. రౌడీలదే పెత్తనం లాగా కనిపించేటట్లుగా ఉంది. అందుచేత తమరు కూడా గట్టిగా ఉండాల్సిన అవసరం ఉంది. ఇటువంటి వాళ్లను అణచి వేయాలి.

...

ప్రజాస్వామ్యబద్ధంగా, ప్రజల సమస్యల గురించి మాట్లాడితే ఎవరికీ అభ్యంతరం లేదు. కానీ సభను చేతిలోకి తీసుకొంటాను అంటే మాత్రం we don't accept. అటువంటి పరిస్థితి రాకుండా చూడాల్సిన బాధ్యత మీమీద ఉందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

మాఫియాలను ఐరన్‌హేండ్‌తో గౌరవ ముఖ్యమంత్రిగారు అణిచివేయటానికి ప్రయత్నాలు చేస్తున్నారు. ఎన్ని రకాలుగా ఎదురొచ్చినా కూడా, ఈ మాఫియాలు ఎవ్వరూ ఉండటానికి వీల్లేదు. ఈ మాఫియా వల్ల సమాజం అంతా కూడా కుళ్లిపోయే పరిస్థితి ఉంది. సమాజాన్ని పాడుచేసే పరిస్థితి ఉంది. గూండాయిజానికి, మాఫియాలకి తావివ్వం. రాష్ట్రానికి వచ్చే మొత్తం రెవెన్యూ అంతా ప్రభుత్వానికే రావాలి. ప్రభుత్వానికి వచ్చే రెవెన్యూ అంతటినీ కూడా పేదవారికి, రైతాంగానికి, మహిళలకు, వాటిని పంచిపెట్టడమే గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడిగారి ప్రభుత్వం లక్ష్యం అని మరొక్కసారి ఈ సందర్భంగా మనవిచేస్తూ ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలుపుకొంటూ సెలవు తీసుకొంటున్నాను.

మిస్టర్ స్పీకర్ః వర్మగారూ..

శ్రీ ఎస్.వి.ఎస్.ఎన్.వర్మ(పిఠాపురం)ః అధ్యక్షా, సుదీర్ఘంగా 3,000 కిలోమీటర్ల మేర పాదయాత్ర చేసి, రైతులను, బడుగు, బలహీన వర్గాలను, యువకులను అందర్నీ కూడా దగ్గరగా చూసి, వారి సమస్యలను దృష్టిలో పెట్టుకుని, ఈ బడ్జెట్‌ని తయారుచేసిన ఆర్థికశాఖా మంత్రి శ్రీ యనమల రామకృష్ణుడుగారికి మరియు ముఖ్యమంత్రిగారికి ధన్యవాదాలు తెలుపుతున్నాను.

ఇరిగేషన్‌కి సంబంధించి డా.వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డిగారి ప్రభుత్వంలో మొబిలైజేషన్ అడ్వాన్సులు తీసుకుని, ఏవైతే లాభసాటి వర్క్స్ ఉన్నాయో, కాంట్రాక్టర్సు డిగ్గింగ్ వర్క్స్‌పైన దృష్టి పెట్టి, వాటిని చేసి, స్ట్రక్చరల్ వర్క్స్‌ను వదిలివేయడం వలన, అంచనాలు పెరిగిపోయి, మెటీరియల్ కాస్ట్ పెరిగిపోవడం వలన ప్రభుత్వానికి నష్టం వాటిల్లుతుంది. వీటిమీద ఎంక్వయిరీ చేసి, అటువంటి కాంట్రాక్టర్ల దగ్గర్నుంచి రికవరీ చేసి ఆ నిధులతో ప్రాజెక్టులను పూర్తిచేసే విధంగా ఆలోచించాలని కోరుతున్నాను.

అదేవిధంగా బడ్జెట్‌లో రూ.8,465 కోట్లు కేటాయించడం హర్షణీయం. దీనివలన రైతాంగానికి రాబోయే రోజుల్లో సాగునీరు అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది. అంతే గాకుండా గత ప్రభుత్వం 10 సంవత్సరాల్లో డా.వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డిగారి హయాంలో మొబిలైజేషన్ అడ్వాన్స్‌లు తీసుకున్నారు, నేనెందుకు చేయాలని చెప్పి మాజీ ముఖ్యమంత్రి శ్రీ కె. రోశయ్యగారు వదిలేశారు. వాళ్లిద్దరి హయాంలో మొబిలైజేషన్ అడ్వాన్స్‌లు తీసుకున్నారని మాజీ ముఖ్యమంత్రి శ్రీ ఎన్. కిరణ్‌కుమార్ రెడ్డిగారు నేను ఈ ప్రాజెక్టులను చేయలేనని వదిలేశారు. అందుచేత గత పది సంవత్సరాలలో జరిగిన ఈ ఇరిగేషన్ వర్క్స్ మీద ఎంక్వయిరీ వేసి, రాబోయే రోజుల్లో రైతులకు న్యాయపరంగా పని చేయాలని కోరుకుంటున్నాను.

అదేవిధంగా, కేంద్రంలో ఎన్.డి.ఎ. ప్రభుత్వం ఉన్నప్పుడు నేషనల్ హైవేలు బ్రహ్మాండంగా వేయడం జరిగింది. ఇప్పుడు కూడా మన అలయన్స్ ప్రభుత్వం ఉంది కాబట్టి, రాబోయే రోజుల్లో రోడ్లు మీద దృష్టి పెట్టి, మన రాష్ట్రానికి సంబంధించిన రోడ్లన్నిటినీ ఎన్.డి.ఎ. ప్రభుత్వంలో చేసినవిధంగా, పనులు చేయించుకోవాలని కోరుతూ, రోడ్లు, భవనాలకు, రింగు రోడ్లకు కేటాయించిన బడ్జెట్ ఉపయోగపడేవిధంగా ఉంది.

అన్నిటికంటే ముఖ్యంగా పింఛన్లు. గత పదేళ్లలో రూ.200 ల పింఛనుతో సరిపెట్టిన డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డిగారు ఏరోజూ కూడా వాళ్ల గురించి ఆలోచించలేదు. ముసలివాళ్లకి కనీసం హార్లిక్స్ బాటిల్ కూడా రాని పరిస్థితిలో పింఛను రూ.200 లు ఇచ్చేవాళ్లు. తమ పాదయాత్రలో ఆడపడుచులు, వృద్ధుల గోడు విని గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడుగారు వృద్ధులకు, వితంతువులకు 1,000 రూపాయలు, వికలాంగులకు రూ.1500 ల చొప్పున పింఛను ఇవ్వాలని నిర్ణయించడం చాలా గొప్ప విషయం. మేం

కోరేదేమంటే ఇందులో వయసు గుర్తింపు విధానంలో కొన్ని లోటుపాట్లు వలన అప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం పిల్లలకు కూడా పింఛను ఇచ్చేవారు. వీటిమీద పారదర్శక విధానాన్ని చేపట్టి, అర్హతలేని వాళ్లను తొలగించి, అసలైన వారికి లబ్ధి చేకూరే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

ఒక నాయకుని మీద ఉన్న నమ్మకం గురించి మాట్లాడాలంటే, అధికారంలోకి వచ్చిన 70 రోజుల్లోనే హార్డ్‌వేర్ పార్క్‌లు, పోర్టులు, ఎన్నో కంపెనీలు రాష్ట్రానికి వచ్చేవిధంగా ముందుకు తీసుకువెళ్లడం జరుగుతుంది. ఇక్కడ దురదృష్టం ఏమిటంటే, ఈ రాష్ట్రం ముందుకు వెళ్లకూడదూ, ఏ కంపెనీ రాకూడదు, ఉన్న ప్రభుత్వానికి మంచి పేరు రాకూడదని ప్రతిపక్షం ఎప్పుడూ కోరుకుంటోంది. అన్నిటికంటే బాధాకరవిషయం ఏమంటే, వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి ఎక్కడవస్తుందేమోనని భయపడి చాలామంది ఐ.ఏ.ఎస్. ఆఫీసర్లు, తెలంగాణా రాష్ట్రానికే ఆప్షన్ పెట్టుకొన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే జైలుకి వెళ్తామనే భయంతో తెలంగాణాలో పనిచేయడానికి ఆప్షన్ ఇచ్చామని, తెలుగుదేశం ప్రభుత్వంలో పనిచేయాలని చాలామంది ఐ.ఏ.ఎస్. ఆఫీసర్లు కోరుకుంటే ప్రత్యూష సిన్హా కమిటీ దానికి ఒప్పుకోలేదు. అటువంటి బ్రిలియంట్ ఆఫీసర్లు ఎవరైనా మనకు టీం వర్క్‌కు ఉపయోగపడితే వాళ్లమీద దృష్టి పెట్టాలని మా అధ్యక్షుల్ని కోరుతున్నాను.

అంతేగాకుండా, రైతుల రుణమాఫీ గురించి. రైతులకు గిట్టుబాటు ధర లేకుండా రైతులు ఆత్మహత్యలు చేసుకుంటే, పది సంవత్సరాల నుంచి కూడా జలయజ్ఞం మీద దృష్టి పెట్టి, రైతుల మీద ఏమాత్రం దృష్టి పెట్టని ఈ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ, రైతులకు రుణమాఫీ చేస్తే, ఆ పార్టీ గల్లంతయిపోతుందని, ఎన్ని రకాలుగా ధర్నాలు చేసినా రైతులు సహకరించలేదు. ఎందుచేతనంటే, వాస్తవ పరిస్థితులు, నాయకుడు మీద ఉన్న నమ్మకాన్ని దృష్టిలో పెట్టుకుని, తెలుగుదేశం ప్రభుత్వం ఏనాడైనా రుణాలను మాఫీ చేస్తుందని, ప్రాసెస్‌లో భాగంగా ఒకదాని తర్వాత ఒకటి అవుతున్నాయి. బడ్జెట్‌లో రైతులకు రూ.5,000 కోట్లను కేటాయించడం హర్షణీయంగా ఉంది. అందుచేత దీనిమీద కూడా పారదర్శకతను పెట్టాలని కోరుతున్నాను.

అదేవిధంగా ఎన్.టి.ఆర్. సుజలస్రవంతి పథకాన్ని కూడా పెట్టడం స్వాగతించవలసిన విషయం. చాలా పల్లెటూళ్లల్లో మంచినీటి సమస్య చాలా ఎక్కువగా ఉంది. ఎన్.టి.ఆర్. సుజలస్రవంతి పథకం ద్వారా నాణ్యమైన మంచినీటిని ఇవ్వటాన్ని స్వాగతించవలసిన విషయం.

అదేవిధంగా మరుగుదొడ్ల నిర్మాణానికి, స్థలం లేనివారికి ఏవిధంగా చేయాలో ఆలోచించవలసిన ఆవశ్యకత ఉందని మీ అందర్నీ కోరుకుంటూ, ఈ అవకాశం ఇచ్చిన అధ్యక్షులవారికి ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకొంటున్నాను.

(తెలుగుదేశం పార్టీ సభ్యులు శ్రీ బగ్గ రమణమూర్తిగారు మైకు ఇవ్వమని గౌరవ సభాపతిని కోరడమైనది)

మిస్టర్ స్పీకర్: రమణమూర్తిగారు..

శ్రీ బి. రమణమూర్తి (నర్సన్నపేట): అధ్యక్షా, గౌరవ ఆర్థికశాఖామంత్రిగారు ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్‌ను చూసి యావత్తు రైతాంగం ఆనందిస్తుంది. ముఖ్యమంత్రిగా శ్రీ నారా చంద్రబాబునాయుడుగారు వచ్చారు, రైతుల కష్ట సుఖాలను చూసి ఈరోజు ప్రత్యేకంగా అగ్రికల్చర్ బడ్జెట్ ప్రవేశపెట్టారని ఎంతో ఆనందపడుతున్నారు. ఈ కరవు కాటకాలతో, ఎంతో ఇబ్బందులతో ఉన్న రైతులను ఆదుకోవడానికి రుణమాఫీ కార్యక్రమం, గడిచిన 10 సంవత్సరాల్లో విద్యుత్ కోతల వలన పంటలు చేతికి రాక, ఎంతోమంది ఆత్మహత్యలు చేసుకున్న పరిస్థితుల్లో ఈ 70 రోజుల్లోనే నాణ్యమైన విద్యుత్‌ను ఏడు గంటల చొప్పున రైతాంగానికి ఇవ్వడం జరుగుతుంది. రైతాంగాన్ని ఆదుకున్న ప్రభుత్వం ఈ తెలుగుదేశం ప్రభుత్వమే అని రైతాంగం అంతా గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడుగారిని కొనియాడుతున్న పరిస్థితిలో బడ్జెట్ ప్రసంగంలో ప్రతిపక్ష నాయకుడు అడుగడుగునా అడ్డు తగులుతూ, రాష్ట్ర అభివృద్ధికి సరైన సూచనలు చేయకుండా, ఈరోజు వ్యహరించే తీరును ప్రజలంతా చూస్తున్నారు. ఈ రాష్ట్రం విడిపోయింది. ఈ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయాలి. మంచి రాజధానిని నిర్మించాలి. ఇవాళ 70 శాతం మంది వ్యవసాయంపైన ఆధారపడి ఉన్నారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల, ఇవాళ రైతుల పరిస్థితి చాలా ఘోరంగా ఉంది. ఇవాళ అందరికీ అన్నం పెట్టే రైతే ఆకలితో ఉండే పరిస్థితి ఉంది. వీటికి సరైన సూచనలు చేయాలి. వ్యవసాయాన్ని లాభసాటిగా తీసుకెళ్లాలి. దీనికి కావలసిన కార్యక్రమాలను ప్రభుత్వం ఇప్పటికే చేపట్టింది. పొలం బడి, నీరు– చెట్టు కార్యక్రమాలను, ఇవాళ ఎన్నో కార్యక్రమాలను ఈ ప్రభుత్వం బడ్జెట్ ద్వారా ప్రవేశపెట్టింది.

మా పార్టీ నాయకులు గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడుగారు ముఖ్యమంత్రి అయిన తర్వాత మహిళలను చైతన్యపరిచారు. స్వయం సహాయక సంఘాలను తయారుచేశారు. డ్వాక్రా గ్రూపులను నిర్మించారు. ఈ సమాజంలో సగభాగం అయిన మహిళలకు ఒక గౌరవం, గుర్తింపు ఇచ్చారు. ఇవాళ మహిళా లోకానికి ఈ డ్వాక్రా రుణాలను తీసుకున్న వారిని ఆదుకోవడానికి లక్ష రూపాయలు మంజూరు చేశారు. ఇవన్నీ బడ్జెట్‌లో పొందుపరిచారు. ఇవాళ ఈ రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్లాలని, ప్రగతిపథంలో తీసుకెళ్లాలని, ఈ బడ్జెట్‌ని తయారుచేసి, అహర్నిశలూ కృషి చేస్తూ, ఏడు మిషనరీస్‌ను ఇవాళ ప్రారంభించారు. అన్ని రంగాలనూ అభివృద్ధి చేయాలి, అందర్నీ ఆదుకోవాలనే ఒక కృత నిశ్చయంతో ఈ ప్రభుత్వం పాటుపడుతుంది. అందువల్ల సభ్యులంతా పార్టీలకతీతంగా ఫలవంతమైన చర్చ చేసి ఈ రాష్ట్రాన్ని ముందుకుతీసుకువెళ్లే పరిస్థితిలో ప్రతిపక్షం వాళ్లు చూపించే విధానానికి ప్రజానీకం

అంతా బాధపడుతున్నారని, ఈ సభ ద్వారా తెలియజేస్తూ, నాకు ఈ అవకాశం ఇచ్చిన గౌరవ సభాపతికి ధన్యవాదాలు తెలియజేస్తూ ముగిస్తున్నాను.

(బిజెపి సభ్యులు శ్రీ విష్ణుకుమార్‌రాజు మైకు ఇవ్వమని గౌరవ సభాపతిని కోరారు)

మిస్టర్ స్పీకర్‌ః విష్ణుకుమార్ రాజు గారు..

...

శ్రీ పి.విష్ణుకుమార్‌రాజు(విశాఖపట్నం నార్త్)ః అధ్యక్షా, తెలుగు ప్రజలందరూ కూడా నారా చంద్రబాబునాయుడుగారు ముఖ్యమంత్రి అయిన తరువాత మనఃశాంతిగా ఉన్నారు. ఇందులో ఏవిధమైన సందేహం లేదు.

(అధికారపక్ష సభ్యులు బల్లలు చరచడం ద్వారా తమ హర్షాన్ని వ్యక్తం చేశారు.)

ఇదేదో నేను ముఖ్యమంత్రి గారిని పొగడడానికో, లేదా వేరే ఉద్దేశంతోనో మాట్లాడడం లేదు. ఉన్న వాస్తవాన్ని ప్రజాప్రతినిధిగా చెప్పాల్సిన బాధ్యత ఉంది కాబట్టి చెబుతున్నాను. మీ ద్వారా ముఖ్యమంత్రిగారిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. నిజంగా ఈరోజు ఈరాష్ట్రానికి శ్రీ నారా చంద్రబాబునాయుడుగారు ముఖ్యమంత్రి కాకపోయి ఉంటే, ఒక్కసారి ఆలోచించుకుంటే ఎటువంటి విపత్కర పరిస్థితుల్లో ఉండాల్సివచ్చేదో అని, చాలా భయంకరంగా... నిద్రకూడా పట్టదు. అటువంటి పరిస్థితుల్లో భగవంతుడు పంపిన మహానుభావుడిలా చంద్రబాబునాయుడు గారు వచ్చారు. అదేవిధంగా రాష్ట్ర ప్రజల్ని కూడా అభినందించవలసిన బాధ్యత కూడా నామీద ఉంది. ఈసభ ద్వారా ఈరాష్ట్ర ప్రజల్ని కూడా అభినందిస్తున్నాను.

అదేవిధంగా ఒక సూచన కూడా చేయదలిచాను. (శాసనసభా మందిరంలోని గౌరవ సభాపతి స్థానానికి వెనుక, పైభాగమును చూస్తూ...) అధ్యక్షా, అక్కడ 'సత్యమేవ జయతే' అని బోర్డు ఉంది. దయచేసి మరొక్క సూక్తి అయిన 'తన కోపమే తనకు శత్రువు, తన శాంతమే తనకు రక్ష' ని కూడా పెట్టించవలసిందిగా అభ్యర్థిస్తున్నాను. (సభలో నవ్వులు) ఈరోజు (వైఎస్సార్‌సీపీ సభ్యులు శాసనసభలో కూర్చునే స్థానాలను చూపిస్తూ) ఇక్కడ మొత్తం అంతా ఖాళీగా ఉంది, అధ్యక్షా. ఎప్పుడూ నేనొక్కడినే ఉంటాను. కొంచెం భయమేస్తోంది. ఎవ్వరూ ప్రక్కన ఉండడంలేదు.

అదేవిధంగా, సినిమా నటీనటులకు చాలా మంది అభిమానులుంటారు. మన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారి అభిమానులు మాత్రం రాజ్యాధినేతలు. బిల్ క్లింటన్, బిల్‌గేట్స్ మొలగువారు. అలాగే తప్పనిసరిగా ఈ రాష్ట్రాన్ని మన ముఖ్యమంత్రిగారు అత్యద్భుతంగా తీర్చిదిద్దుతారనడంలో ఏమాత్రం సందేహం లేదు. **(బెల్)** ఇంకొక్క చిన్న

విషయం ఉంది అధ్యక్షా. ముఖ్యమంత్రిగారు రోజుకు 18 గంటల పాటు కష్టపడుతున్నారు. దయచేసి ఆదివారమన్నా కనీసం విశ్రాంతి తీసుకోవాల్సిందిగా నేను వారిని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్: శ్రీ యనమల రామకృష్ణుడు గారు.

శ్రీ యనమల రామకృష్ణుడు: అధ్యక్షా, శ్రీ విష్ణుకుమార్ రాజు గారు మొన్నటి రోజున మాట్లాడుతూ, 'ఈ ప్రక్కన ఒకళ్ళు పొడుస్తున్నారు, ఆ ప్రక్కన ఒకళ్ళు పొడుస్తున్నారు' అని అన్నారు. ఇవాళ మాట్లాడుతూ 'ఆ ప్రక్కనా లేరు, ఈ ప్రక్కనా లేరు' అంటున్నారు. (నవ్వుతూ) ఇంతకీ వారు ఏది కోరుకుంటున్నారో చెప్పాలి. (సభలో నవ్వులు) అదేవిధంగా ఇంతకు మునుపు ఇద్దరు గౌరవ సభ్యులు మాట్లాడుతూ, కొన్ని సలహాలు ఇచ్చారు. వాటన్నింటిని నోట్ చేసుకోవడం జరిగింది. తదనుగుణంగా చర్యలు తీసుకుంటాం.

**MR. SPEAKER : Now, moving of Demands for Grants for the year 2014-15.**

SRI K.MRUNALINI (MINSITER FOR RURAL DEVELOPMENT): Sir, with your permission, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.808,29,18,000/ under Demand No. XVIII (18) –Housing"

SRI RAVELLA KISHORE BABU(MINISTER FOR SOCIAL WELFARE) :Sir, with your permission, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.2656,94,66,000/- under Demand No. XXI(21)- Social Welfare."

That the Government be granted a sum not exceeding Rs. 1150,03,84,000 under Demand No. XXII (22) Tribal Welfare".

SRI KOLLU RAVINDRA (MINISTER FOR B.C.WELFARE) : Sir, with your permission, I beg to move :

"That the Government be granted a sum not exceeding Rs. 3130,24,68,000 under Demand No. XXIII (23) Backward Classes Welfare".

SRI PALLE RAGHUNATHA REDDY,(MINISTER FOR INFORMATION AND PUBLIC RELATIONS) on behalf of Minister for Irrigation: Sir, with your permission , I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 370,92,87,000/- under Demand No. XXIV (24) – Minority Welfare".

SMT.PEETHALA SUJATHA (MINISTER FOR WOMEN AND EMPOWERMENT) Sir, with your permission, I beg to move

"That the Government be granted a sum not exceeding Rs.1131,97,26,000/- under demand No. XXV (25) –Women, Child and Disabled Welfare ".

**MR. SPEAKER : Demands moved**.

The House stands adjourned to meet tomorrow at 9.00 AM.

**(The House then adjourned at 2.15pm to meet again at 9.00 AM on Thursday, the 28th of August 2014)**